మెయిల్ గత వారంరోజుల్లో జరిగిన విశేషాలు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

13-1-2023 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 344, పేజీలు : 10+6 వెల : 6.50



కేంద్ర మాజీ మంత్రి శరద్ యాదవ్ కన్నుమూత

2లో



గురువారం శ్రీకాకుళం జిల్లా తాళ్లవలస వద్ద జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్, పెద్దసంఖ్యలో హాజరైన ప్రజలు

## జనసేనవస్తే ఉత్తరాంధ్ర ఆర్థిక రాజధాని

### యువశక్తి భారీసభలో పవన్ కల్యాణ్

### ఇది కళింగాంధ్రకాదు.. కలియబడే ఆంధ్ర

### మూడుముక్కల ముఖ్యమంత్రికి భయపడేదిలేదు: పవన్

**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా) జనవరి 12ప్రభాతవార్త:** జనసేన పార్టీ అధికారంలోకి వస్తే ఉత్తరాంధ్రను ఆర్థిక రాజధానిగా చేస్తానని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ అన్నారు. శ్రీకాకుళం జిల్లా లావేరు మండలంలోని తాళ్లవలస వద్ద గురువారం వివేకానంద జయంతి సందర్భంగా జనసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యువశక్తి భారీ సభలో ఆయన మాట్లాడారు. ఉత్తరాంధ్ర పోరాట గడ్డ...ఇది కళింగ ఆంధ్ర కాదు .... కలియబడే ఆంధ్ర ... తిరగబడే ఆంధ్ర గిడుగు రామ్మూర్తి వంటి మహానుబావులనే ఆదర్శంగా తీసుకొని రాజకీయాల్లోకి వచ్చానని జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ అన్నారు. శ్రీకాకుళం జిల్లా ఇంకెన్నాళ్లు వెనుకబడిన ప్రాంతంగా ఉండాలని పాలకలకు నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రాంతంలో ఉపాధి కరువై వలసలు పోతున్నారని విమర్శించారు. నేను చివరి శ్వాసవరకు రాజకీయాలను వదలనన్నారు. ప్రస్తుతం రాష్ట్రాన్ని మూడు ముక్కల ముఖ్యమంత్రి పాలిస్తున్నారని జైలుకు వెళ్లొచ్చిన వ్యక్తి తన గురించి మాట్లాడటం ఏంటని ఆయన ధ్వజమెత్తారు. తాను ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్సార్‌ను ఎదుర్కొన్న వాడినని.. వీళ్లకు ఎలా భయపడతానని ≫2

# పెట్టుబడుల వరద

## యేడాదికి సగటున రూ. 11,994 కోట్లు రాక

### మార్చి 3-4న విశాఖలో గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సు

### త్వరలో జరిగే రెండు సదస్సులపై సిఎం జగన్ సమీక్ష



**విజయవాడ, జనవరి12, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి పెట్టుబడులను విరివి పెట్టేందుకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక సంస్థలు ముందుకు వస్తున్నాయని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఈ క్రమంలోనే విశాఖలో మార్చి 3-4 తేదిల్ల గ్లోబల్ ఇన్వెస్టర్లు సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సదస్సులో మన రాష్ట్రంలో వనరులగురించి, రాష్ట్రంలో పెట్టుబడులగురించి వివరిస్తామని, అవకాశాలను కృత్యాలను ఏర్పాటు చేస్తామన్నారు. విశాఖ పట్టణంలో త్వరలో జరగనున్న జి-20 వర్కింగ్ గ్రూపు సన్నాహక సమావేశం, గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ -2023 ఏర్పాట్లుపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తన మజిలీ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్షను నిర్వహించారు. అంతకు ముందు ఈ సదస్సులకు సంబంధించి ఏర్పాటు చేసిన నమునా కృత్యాలను, ప్రచారంశాల నమునాలను సిఎం జగన్ పరిశీలించారు. అనంతరం మార్చి 3-4 తేదిల్లో విశాఖలో జరగనున్న గ్లోబెల్ ఇన్వెస్టర్స్ సదస్సు ఏర్పాట్లుపై సిఎం జగన్ మాట్లాడుతూ పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ఇవి ఉండాలన్నారు. 2014-2019 మధ్య రూ.18.87 లక్షల కోట్లుకు ఎంఒయూలు చేసుకుంటే వాస్తవానికి ఆ మధ్య కాలంలో గ్రౌండ్ అయిన పెట్టుబడుల్లో ఏడాదికి సగటున రూ.11,994 కోట్లు పెట్టుబడులు వచ్చాయని అధికారులు సిఎం జగన్‌కు వివరించారు.

2019-2022 మధ్య గ్రౌండ్ అయిన పెట్టుబడుల్లో సగటున ఏడాదికి పెట్టుబడులు సగటున. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.15,693 కోట్లు వచ్చాయని వెల్లడి చేసారు. 2019 నుంచి ఇప్పటి వరకు ఎస్ఐపీబీ ఆమోదించిన ప్రతిపాదనలు రూ.1,81,821 కోట్లు, ఈ పెట్టుబడులన్ని వేర్వేరు దశల్లో పురోగతిలో ఉన్నాయని, వీటి ద్వారా 1,40,903 మందికి ఉద్యోగ కల్పన జరుగుతొందన్నారు. వాస్తవిక పెట్టుబడులు లక్ష్యంగా సదస్సు ముందుగా సాగాలన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, రాష్ట్రంలో ఉన్న అపార అవకాశాలను సమగ్రంగా వివరించేలా కార్యక్రమం రూపొందించాలన్నారు. కొత్తతరహా ఇంధనాల తయారీసహా ప్రపంచవ్యాప్తంగా కొత్త తరహా ఉత్పత్తుల తయారీకి ఎపి వేదిక కావాలని సిఎం జగన్ తెలిపారు. దీనికి గ్లోబల్ ఇన్వెస్టర్ సదస్సు ఊతం ఇవ్వాలన్నారు. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు సందర్భంగా వివిధ దేశాల్లో రోడ్‌షోలు నిర్వహిస్తామన్నారు. విదేశాలకు వెళ్తున్నప్పుడు అక్కడున్న పారిశ్రామికవాడలను పరిశీలించాలని ముఖ్యమంత్రి జగన్ అన్నారు. వాటి నిర్వహణపై అవగాహన పెంచుకోవాలన్నారు. అలాగే ఆ దేశాల్లో ఎంఎస్ఎంఇలు నడుస్తున్న తీరు అధ్యయనం చేయాలని సిఎం జగన్ అన్నారు. వాటి నిర్వహణ పద్ధతులపై అవగాహన పెంచుకుని మన దేశంలో అమలు చేసే ప్రయత్నం చేయాలన్నారు. విదేశాల నుంచి వచ్చే ప్రతినిధులకు మన దగ్గర ≫2

## జిఒ-1 తాత్కాలికంగా నిలిపివేత : హైకోర్టు

**విజయవాడ,జనవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం రోడ్లపైన, మూలాల్లో అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీను నిర్వహిం చడాన్ని నిలిపివేస్తూ జారీ చేసిన జీవో నెంబరు -1 ఏపీ హైకోర్టు తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ నెల 23వ తేది వరకు జీవో నెంబరు1పై హైకోర్టు తాత్కాలిక స్టే విధించింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఎపి ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 20కి వాయిదా వేసింది. హైకోర్టు విచారణలో భాగంగా ప్రభుత్వం తరపున ఏజీ శ్రీరాం వాదనలు వినిపించారు. పిల్‌పై ప్రభుత్వానికి ఎటువంటి సమాచారం లేదన్నారు. నిబంధనలు ప్రకారం ఈ కేసులో రోస్టర్ రావడానికి ఆస్కారం లేదన్నారు.

వేకేషన్ బెంచ్ విధాన నిర్ణయాల కేసులను విచారించకూడదన్నారు. జడ్జీలను ఎంపిక చేసుకోవడంలో భాగంగా ఒక రాజకీయ పార్టీ దీన్ని ఉపయోగించుకుంటోందని స్పష్టం చేసారు. కందుకూరు, గుంటూరుల్లో ఒక రాజకీయ పార్టీ నిర్వహించిన కార్యక్రమాల్లో 11మంది మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం జీవో నెంబరు1 ని తీసుకుని వచ్చింది. దీనిపై సీపీఐ నేత కె,రామకృష్ణ హైకోర్టు ఆశ్రయించారు. ఈ క్రమంలో హైకోర్టు జీవోనెం1పై తాత్కాలిక నిలిపివేత ఉత్తర్వులు ఇచ్చింది.

## ఎపి కేడర్ ఐఎఎస్‌లకు తెలంగాణలో ఇక్కట్లు!

### హైకోర్టు తీర్పు నేపథ్యంలో తప్పని పాలనా సమస్యలు

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు, తదనంతర పరిణామాలు తెలంగాణ సర్కార్ ఇరకాటంలో పడింది. ఇదే సమయంలో రాష్ట్రంలో పని చేస్తున్న ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు కేటాయించిన ఐఎఎస్ అధికారులకు కలవరపాటుకు గురి చేస్తున్నాయి. సోమేశ్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి బాధ్యతలతో పాటుగా, పరిపాలనలో కీలకమైన రెవెన్యూ, ఎక్సైజ్, సిసిఎల్ఎ, వాణిజ్య పన్నుల శాఖలే కాకుండా గనుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, రెరా ఛైర్మన్ బాధ్యతలను అదనంగా నిర్వహిస్తూ వచ్చారు. ప్రస్తుతం ఆ శాఖలు, బాధ్యతలు ఖాళీగా ఉన్నాయి. దీంతో ఇప్పుడు ఈ కీలక శాఖల బాధ్యతన్నింటినీ ఎవరికి అప్పగించాలనే దానిపై సర్కార్ మల్లగుల్లాలు పడుతోంది. కొన్ని శాఖలు ఒకరికి, మరికొన్నింటి ఇంకొకరికి అప్పగించాలా లేక సిఎస్‌కే అదనపు బాధ్యతలు ఇవ్వాలా అనేది ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఇప్పటికే ఐఎఎస్‌ల కొరతతో సతమతమవుతున్న ప్రభుత్వం ఇన్‌చార్జ్‌లు, అదనపు బాధ్యతలతో నెట్టుకొస్తోంది. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖలో చూస్తే ప్రస్తుతం ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న ఐఎఎస్ అధికారి బిసి కార్పొరేషన్, గురుకులాలు, ఎంబిసి కార్పొరేషన్ ఇలా వివిధ విభాగాలకు ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

వాస్తవానికి వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖకు ప్రిన్సిపల్ సెక్రటరీ, ఒక కమిషనర్, బిసి, ఎంబిసి కార్పొరేషన్లకు ఎండిలు, బిసి కమిషన్‌కు సెక్రటరీలుగా ఐఎఎస్ అధికారులు ఉండాలి. కానీ వీటన్నింటినీ ఒకే అధికారి అదనపు బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. కళాశాల విద్య, సాంకేతిక విద్య కమిషనర్ నవీన్‌మిట్టల్ అదనంగా ఇంటర్ బోర్డు కార్యదర్శిగా కూడా పనిచేస్తున్నారు.

ఇక అరవింద్‌కుమార్ ప్రస్తుతం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీతో పాటుగా, సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్‌గాకూడా వ్యవహరిస్తున్నారు. అలాగే ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్‌శర్మ అదనంగా తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ కార్పొరేషన్ డైరక్టరు, హౌసింగ్ శాఖ కమిషనర్‌గాను, పరిశ్రమల శాఖ కార్యదర్శి జ్యోతి బుధప్రకాశ్‌కు అదనంగా హ్యాండ్లూమ్, టెక్స్‌టైల్స్‌తో పాటు, రవాణాశాఖ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అదేవిధంగా హైదరా ≫2



సిఎం జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సోమేశ్

## ప్రభుత్వానికి రిపోర్ట్ చేసిన సోమేశ్

### సిఎం జగన్‌తో భేటీ

**విజయవాడ,జనవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణా ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి, సీనియర్ ఐఎఎస్ అధికారి సోమేశ్‌కుమార్ ఎపి ప్రభుత్వానికి జాయినింగ్ రిపోర్టును అందజేసారు. ఎపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎపి సిఎస్ జవహర్‌రెడ్డిని కలిసి సర్వీసుల్లో చేరికకు సంబంధించిన పత్రాన్ని అందజేసారు. సిఎస్ అనంతరం సోమేశ్ సిఎం జగన్మోహనరెడ్డితో మర్యాద పూర్వకంగా సమావేశమయ్యారు. తెలంగాణలో సోమేశ్‌కుమార్ కొనసాగింపును ఇటీవల ఆరాష్ట్ర హైకోర్టు కొట్టివేసింది. విభజన సమయంలో ఆయన్ను ఎపికి కేంద్ర ప్రభుత్వం కేటా ≫2

## తిరుమలలో గదుల 'అద్దె' రగడ!

### 170 గదుల ఆధునీకరణ!

### విఐపిల వసతి అద్దె మాత్రమే పెంపు



**తిరుమల,జనవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థమ్ తిరుమలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం విఐపిలు బసచేసే గదుల "అద్దె"పెంపుపై రభస మొదలైంది. ఏకంగా 150 రూపాయలు అద్దె ఉన్న గదిని 1,700 రూపాయలకు పెంచడం, 750 రూపాయలు అద్దె గది 1,700 రూపాయలకు పెంచడంతో వసతి భారంగా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే ఇదే విశ్రాంతి భవనాల్లో కార్నర్ సూట్ గదుల అద్దె 250 రూపాయల నుంచి 2,200 రూపాయలకు , స్పెషల్ టైప్ కాటేజీలో గదుల అద్దె 750 రూపాయల నుంచి 2,200 రూపాయలకు టిటిడి పెంచడం పెద్ద దుమారాన్నే రేపుతోంది. అయితే కొండపై ఉన్న 7,500 గదుల్లో ఇక సామాన్య భక్తులు బసచేసే 50రూపాయలు, 100 రూపాయలు అద్దె ఉన్న 5వేల గదులు పెరగలేదు. పాత అద్దెలనే కొనసాగిస్తున్నారు. మిగిలిన 2,500 గదుల్లో మూడు విశ్రాంతి భవనాలు నారాయణగిరి ,వివిఆర్‌హెచ్, స్పెషల్‌టైప్ విశ్రాంతి భవనాల్లోని 170గదులను 8 కోట్ల రూపాయలతో ఆధునీకరించి గీజర్లు, ఏసిలు, నాణ్య మైన కొయ్య మంచాలు, దివాన్, టివి తదితర వసతులు కల్పించారు. వసతులు కల్పించి ≫2



13-01Pg2exHMNWJQE:Layout 1 1/13/23 12:20 AM Page 1





సిఎం జగన్‌తో కేంద్ర ప్రభుత్వ సీనియర్ ఐఎఎస్ అధికారులు

## సిఎం జగన్‌ను కలిసిన కేంద్ర ప్రభుత్వ సీనియర్ ఐఎఎస్ అధికారులు

**విజయవాడ,జనవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వ ఐఎఎస్ అధికారులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని గురువారం ఆయన మజిలీ క్యాంప్ లయంలో కలుసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్‌తో వారు పలుఅంశాలపై సౌహార్ద పూర్వకంగా మాట్లాడారు. ఆయనను కలుసుకున్న అధికారులలో కేంద్ర ప్రభుత్వ డిఓపిటిజి కార్యదర్శి వి.శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి ఎస్‌డిఎస్ రాజ్‌పుత్. ఏపీ జీఏడీ స్పెషల్ సీఎస్ కె.ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.

# ఆర్థిక రాజధాని

≫ఆయన ప్రశ్నించారు. నేను ఒకే కులానికి చెందిన నాయకుడును కాను. తాను ఆంధ్ర, తెలంగాణ తెలుగు ప్రజలు బాగుండాలనే కోరుకున్న వ్యక్తినన్నారు. నవరత్నాలు అని చెప్పే మూడు ముక్కల ముఖ్యమంత్రి పథకంతో డబ్బును అందించి మద్యంతో అదే డబ్బును లాగేసు కుంటున్న ఈ ప్రభుత్వం అవసరమాంటూ ఎద్దేవ చేశారు. నాకు సాటి మనిషి కోసం బతకడమే ఇష్టం. ప్రజా పోరాటంలో తానెవరికీ బయపడబోనని అవసరమైతే ప్రజల కోసం తన ప్రాణాలు కూడా అర్పిస్తానన్నారు. రాజు సరిగా లేకపోతే రాజ్యం నాశనమౌతుందని మనం మేల్కోకపోతే మన వాక్కులను పరిరక్షించుకోకపోతే, జనసేన పార్టీకి మీరు అండగా నిలబడకపోతే మీ జీవితాలు మారవన్నారు. జనసేన పార్టీ అధికారంలోకి వస్తే ఉత్తరాంధ్రను అభివృద్ధి చేస్తామన్నారు. ఉత్తరాంధ్రలో ఉపాధి లేక యువత గంజాయి సాగులో నలిగిపోతుందని విమర్శించారు. నాకు అధికారంకన్నా మీ జీవితాలు బాగుండాలని కోరుకుంటు న్నానన్నారు. ప్రజాస్వామ్యదేశంలో అందరూ సమాన మేనని తప్పుచేసినవాళ్ల నాయకులైనా సరే నిలదీయాల్సిందేనని పవన్ అన్నారు. ఇప్పాటైనా రాష్ట్ర ప్రజలు వైఎస్సార్‌సిపి బుద్ధి చెప్పాలన్నారు. జనసేన పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. తాను చంద్రబాబుతో మాట్లాడితే బేరాలు కుదిరిపోయాయని వైఎస్సార్సీపీ మంత్రులు చులకన రాజకీయాలు చేస్తున్నారని ఇటువంటి చిల్లర వైఎస్సార్సీ పార్టీని రాష్ట్ర ప్రజలు తరిమికొట్టాలన్నారు. పంచాయతీల్లో నిధులను వైఎస్సార్సీ ప్రభుత్వం దారిమళ్లించడంతో అభివృద్ధి కుంటిపడిందని సర్పంచ్, ఎంపిటిసీలు వాపోతున్నారని, జనసేన పార్టీ అధికారంలోకి వస్తే పంచాయతీల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులను ఇస్తామన్నారు. తాను దశాబ్ద కాలం పాటు ఒంటరిగా పోరాడాను. ఈసారి కూడా జనసేన పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రజలు అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ సభలో పార్టీ పిఏసి సభ్యులు కె నాగబాబు, పార్టీ నేత నాదేండ్ల మనోహర్, హైపర్ ఆది తదితరలు పాల్గొన్నారు.

# పెట్టుబడుల వరద

≫పెట్టుబడి అవకాశాలు,రోడ్లు,జల,ఉపరితల రవాణా వ్యవస్థల గురించి వివరించాలన్నారు. మన రాష్ట్రం సాధిస్తున్న విజయాలు వివరించాలన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమం,అభివృద్ధి లక్ష్యంగా పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా,వైద్య రంగాలను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు.గత మూడేన్నర ఏళ్ల కాలంలో రైతులకు వివిధ పథకాలు ద్వారా రూ.1.30లక్ష కోట్ల ఆర్థిక ప్రయోజనం కల్పించామన్నారు. విద్యా,వైద్య,ఆరోగ్యం,వ్యవసాయరంగాలకు ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు.పేద,బడుగు,బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ఇదే సందర్భంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వ కృషి చేస్తోందన్నారు...రాష్ట్ర వ్యాప్తంగా ఇల్లులేని వారి కోసం ఇళ్ల పట్టాల కార్యక్రమం ద్వారా 31లక్షల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేపట్టామన్నారు.రెండో దశలో పేదలకు ఇళ్ళు అందించే కార్యక్రమాలు పూర్తి చేస్తామన్నారు. ప్రతి నెలా ఒకటో తేదినే అర్హులందరికి పెన్షన్లు అందిస్తున్నామన్నారు.పేదలకు ఇళ్లకరణలో భాగంగా రూ.30వేల కోట్లకు పైగా ఇళ్ల నిర్మాణం కోసం వెచ్చించామన్నారు. రూ.23,535 కోట్ల విలువైన భూమిని పేదలకు అందించామన్నారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా అయిదు కోట్ల మందికి అందించామన్నారు. రైతు భరోసా కింద ఇప్పటి వరకు రూ.23వేల కోట్లకుపైగా అందించినట్లు చెప్పారు. విత్తనాల దగ్గర నుంచి పురుగుమందులు, ఎరువులు ఏదైనా సరే రైతులు కొనుగోలు చేసేటప్పుడు రైతులు నష్టపోకూడదన్నారు. నాణ్యతలేని వస్తువులు రైతులు కొనుగోలు చేసే పరిస్థితి ఇకపై ఉండకూడదన్నారు. అందుకు అనుగుణంగా రైతు భరోసా కేంద్రాలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. విత్తనాన్ని, ఎరువులను, పురుగు మందులను గవర్నమెంట్ టెస్ట్ చేసి, గ్యారంటీ ఇచ్చిన ఈ-క్వాలిటీ స్టాండర్డ్ మీద గవర్నమెంట్ స్టాంప్ వేసి,వాటిని గ్రామాల్లో రైతుల దగ్గర ఆర్డర్ ప్లేస్ చేసిన వెంటనే 48గంటల నుంచి 72 గంటల్లోపు పూర్తిగా అందుబాటులోకి తీసుకుని వచ్చి గ్రామాల్లో రైతులకు ఇచ్చే పరిస్థితి కల్పిస్తున్నామన్నారు. తద్వారా కల్తీలేని విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు రైతులకు ఇవ్వాలనే తాపత్రయంతోనే అత్యంత పకడ్బందీగా రైతు భరోసా వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్టు వివరించారు. ఇప్పుడు ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలు కన్పిస్తున్నాయన్నారు. ఇదే ఆర్బీకేల్లోనే వ్యవసాయ సహాయకులు అందుబాటులో ఉంటున్నారన్నారు. ఈ- క్రాపింగ్ విధానం ఇక్కడ నుంచే జరుగుతుందన్నారు.ఇదే కేంద్రాల పరిధిలోని ఏ పంటలకు కనీస గిట్టుబాటు ధరలు మార్కెట్‌లో లభిస్తున్నాయనే అంశంపై అవగాహన లభిస్తోందన్నారు,సాగు నుంచి ఉత్పత్తి వరకు వ్యవసాయదారులకు గిట్టుబాటు ధర దృష్టిలో ఉంచుకుని గిట్టుబాటు ధర ఉంటుందన్నారు.ఇందుకు అనుగుణంగా ప్రతి రైతు భరోసా కేంద్రంలో గిట్టుబాటు ధరలను వివరించే పోస్టర్లు అందుబాటులో ఉంటుందన్నారు.ఎవ్వరైనా రైతు ఆగ్రహంలో గిట్టుబాటు ధరలకు భిన్నంగా తక్కువ ధర పంటను అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉంటే,మార్కెటింగ్ శాఖ జోక్యం చేసుకుని గిట్టుబాటు ధరను ఇప్పిస్తోందన్నారు.అలా కాని పక్షంలో గిట్టుబాటు ధరకు మార్కెటింగ్ శాఖ నేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు.సమగ్ర భూసర్వే విధానం అమలులో ఉందన్నారు.అన్ని రంగాల్లోనూ రాష్ట్రం అభ్యున్నతి దిశలో ఉందన్నారు.విశాఖ పట్టణంలో జీ20 సన్నాహక సదస్సు కోసం ఏర్పాట్లు తదితరంశాలపై సిఎం జగన్ మాట్లాడుతూ ఈ సదస్సుకు ప్రపంచ దేశాలనుంచి 250మంది ప్రతినిధులు హాజరవుతారన్నారు. ఒక్కొక్క జీ-20 సభ్యదేశం నుంచి ఆరుగురు చొప్పున హాజరవుతారని తెలిపారు.అంతర్జాతీయ సంస్థల నుంచి నలుగురు చొప్పున హాజరవుతారన్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి మరో 100మంది ప్రతినిధులు హాజరవుతారన్నారు.మార్చి 28-29 మధ్య ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వర్కింగ్ గ్రూప్ సమావేశం జరుగుతుందన్నారు. సమావేశం కోసం విశాఖ నగరాన్ని అందంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రధాన జంక్షన్లు,సాగరతీరాలను సుందరీ కరించాలన్నారు. వీటిని శాశ్వత ప్రతిపాదికన అభివృద్ధి చేయాలన్నారు. ఆతిథ్యం, రవాణా ఏర్పాట్లలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ఇందుకు వీలుగా ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశాలకు వచ్చే వారి సౌలభ్యం కోసం మెడికల్ యూనిట్లు అందు బాటులో ఉంచాలన్నారు. ప్రతినిధులు పర్యాటకప్రదేశాలను సందర్శించేటప్పుడు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా పర్యాటక ప్రదేశాల వద్ద ఆహ్లాదకర పరిస్థితులుండాలన్నారు. ఉప ముఖ్యమంత్రులు పీడిక రాజన్నదొర, బూడి ముత్యాలనాయుడు,మంత్రులు తానేటి వనిత,బొత్స సత్యనారా యణ, బుగ్గన రాజేంద్రనాథ్, గుడివాడ అమర్నాథ్,ఆదిమూలపు సురేష్,పినిపె విశ్వరూప్,దాడిశెట్టి రామలింగేశ్వర రావు(రాజా),చెల్లుబోయిన వేణుగోపాల్ కృష్ణ, విడదల రజనీ,సీఎస్ డాక్టర్ జవహర్‌రెడ్డి,డీజీపీ కసిరెడ్డి రాజేంద్రనాథ్‌రెడ్డి, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.లక్ష్మీ, పరిశ్రమలశాఖా ఎస్‌సీఎస్ కరికాల వలవన్,ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్,పర్యాటక సాంస్కృతి శాఖ ఎస్‌సీఎస్ రజత్‌భార్గవ్, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు,ఐఅండ్‌పీఆర్ కమీషనర్ తుమ్మా విజయకుమార్‌రెడ్డి, ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె,శ్యామలరావు,మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమీషనర్ ప్రవీణ్‌కుమార్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ సృజన తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



గ్లోబల్ ఇన్వెస్టర్లు,జీ-20 దేశాల సదస్సులకు సంబంధించి వివిధ ఉత్పత్తులను పరిశీలిస్తున్న సిఎం జగన్

## కేంద్ర మాజీమంత్రి శరద్ యాదవ్ కన్నుమూత

**న్యూఢిల్లీ, జనవరి 12:** కేంద్ర మాజీ మంత్రి ఆర్జేడి నేత శరద్‌యాదవ్ గురువారం కన్నుమూసారు. ఆయనకుమార్తె సుహాసిని యాదవ్ ఆయన మరణ వార్తను సోషల్‌వెబ్‌సైట్ ఫేస్‌బుక్‌లో ధృవీకరించారు. నా తండ్రి ఇకలేరు అని ఆమె ఫేస్‌బుక్‌లో పోస్టుపెట్టారు. ఏడుపర్యాయాలు లోక్‌సభకు ఎన్నికయిన శరద్‌యాదవ్ రాజ్యసభకు కూడా జెడియు నుంచి మూడుసార్లు ఎన్నికయ్యారు. జనతాదళ్ యునైటెడ్ పార్టీకి మొట్టమొదటి జాతీయ అధ్యక్షుడుగా పనిచేసారు.

2003లో ఆపార్టీ ఆవిర్భావం నుంచి 2016వరకూ పార్టీ అధ్యక్షుడుగానే కొనసాగారు. తదనంతరం రాజ్యసభనుంచి అనర్హత పొంది పార్టీ నాయకత్వం, ఇతర పార్టీపదవులనుంచి కూడా వైదొలగాల్సి వచ్చింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆయనపై అభియోగాలు నమోదయ్యాయి. సోషలిస్టు నాయకునిగా శరద్ యాదవ్‌కు పేరుంది. తాను ఇటీవలే స్థాపించిన లోక్‌తాంత్రిక్ జనతాదళ్(ఎల్జెడి)ని రాష్ట్రీయ జనతాదళ్‌లో విలీనంచేసారు. 2018లో ఆయన జెడియుతో విభేధించి సొంతంగా ఎల్జేడీని స్థాపించారు. తర్వాత ఈపార్టీని కూడా లాలూ ప్రసాద్‌యాదవ్ తనయుడు అధినేతగా ఉన్న రాష్ట్రీయజనతాదళ్‌లో విలీనంచేసారు.

## విజయవాడ డివిజన్‌లో పలు రైళ్లు రద్దు

**విజయవాడ,జనవరి12,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ డివిజన్‌లో గురువారం పలు రైళ్ళు రద్దయ్యాయి.దీంతో ప్రయాణీకులు ఇబ్బందులు పడ్డారు.ట్రాక్ నిర్వహణ పనులు కారణంగా రైళ్ళను రద్దు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు.13.14వ తేదిల్లో కొన్ని రైళ్ళను రద్దు చేసామని వారు తెలిపారు.విజయవాడ - బిట్రగుంటరైలు, కాకినాడ పోర్టు- విశాఖపట్టణం, విజయవాడ- గూడూరు నేడు రద్దయ్యాయి..13న బిట్రగుంట- చెన్నయి సెంట్రల్, చెన్నయి సెంట్రల్-బిట్రగుంట ,విజయవాడ- ఒంగోలు.విజయవాడ-భద్రచలం ప్యాసింజరు రద్దు అయ్యాయి.13,14న బిట్రగుంట- చెన్నయి,.13న గూడూరు -విజయవాడ,రైలు రద్దయ్యాయి.

### వారం - వర్జ్యం

13-1-2023 శుక్రవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
పుష్య మాసం, కృష్ణ పక్షం, కార్తి ఉత్తరాషాఢ
షష్ఠి మ.01-48; ఉత్తర మ.12-58
వర్జ్యం రా.09-44 ల 11-24
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:12/01/23

DAY - SINGAM SERIES Dr No:169
1st Prize Rs.100000/- 687592
2nd Prize Rs.7000/- 68487
3rd Prize Rs.3500/-
06197 07200 08085 17384 29259
30024 63111 72200 74305 84464
4th Prize Rs.200/-
1397 2505 2754 2765 3939 6039 6905
7151 7953 9080
5th Prize Rs.100/-
1732 1972 2570 4174 4529 4621 5208
6136 9112 9519
6th Prize Rs.50/-
0006 2304 3754 4398 5820 7672 8708
0219 2343 3788 4817 5907 7699 8780
0393 2531 3806 4860 5986 7788 9027
0509 2598 3816 4869 6012 7814 9060
0765 2608 3826 4987 6046 7902 9428
0875 2637 3857 5058 6161 7923 9775
0890 2733 3897 5140 6181 7977 9799
0952 2781 3951 5161 6220 8183 9875
1252 2921 4009 5216 7156 8215 9962
1313 2956 4049 5454 7232 8329 9966
1396 2973 4081 5468 7241 8334
1431 3204 4139 5626 7430 8385
2147 3223 4307 5659 7454 8525
2196 3511 4332 5679 7521 8532
2302 3732 4355 5704 7639 8664

DAY - KUIL SERIES Dr No:169
1st Prize Rs.100000/- 584949
2nd Prize Rs.7000/- 26008
3rd Prize Rs.3500/-
08093 11113 21490 29507 36236
36929 48290 52658 61104 87523
4th Prize Rs.200/-
0806 2204 2393 2473 3080 3870 6487
7562 9176 9983
5th Prize Rs.100/-
0621 1378 1420 1821 4320 4862 7214
7859 8095 9022
6th Prize Rs.50/-
0118 1281 3006 4589 6476 7695 9115
0172 1321 3150 4642 6531 7813 9152
0190 1342 3156 4754 6674 7814 9225
0207 1526 3474 4807 6901 7821 9251
0208 1635 3524 4920 7078 7877 9314
0250 1839 3593 4932 7157 8010 9493
0395 2102 3604 4994 7186 8062 9555
0460 2236 3702 5001 7346 8133 9632
0697 2266 3836 5032 7388 8241 9636
0753 2316 3844 5035 7406 8301 9672
0765 2676 4011 5553 7508 8650
0780 2684 4019 5733 7535 8751
0834 2699 4059 5884 7563 8791
0966 2797 4330 6019 7566 8956
0978 2915 4449 6139 7618 9042

ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:12/01/23

DAY - ROSA SERIES Dr No:169
1st Prize Rs.100000/- 719428
2nd Prize Rs.7000/- 93908
3rd Prize Rs.3500/-
08837 14271 26113 31393 38801
44630 66327 69675 75651 90831
4th Prize Rs.200/-
1709 1981 2182 3191 5165 6204 6342
7237 7777 8957
5th Prize Rs.100/-
0468 1441 1733 4018 5408 5718 6956
8426 8893 9505
6th Prize Rs.50/-
0458 1817 2927 4724 6102 7873 9263
0649 1858 2973 4906 6186 7982 9341
0672 1965 3097 4913 6348 8174 9346
0722 1986 3241 5161 6391 8537 9369
0817 2118 3268 5175 6566 8639 9712
0938 2129 3451 5384 6756 8746 9755
0950 2269 3549 5388 6879 8763 9833
1059 2326 3557 5430 6987 8860 9853
1157 2368 3984 5733 7010 8898 9890
1163 2381 4126 5818 7013 8902 9950
1289 2504 4166 5843 7072 8945
1341 2555 4213 5870 7267 9062
1360 2598 4546 5873 7306 9081
1742 2626 4636 5892 7507 9095
1783 2884 4667 6097 7760 9129

DAY - DEER SERIES Dr No:169
1st Prize Rs.100000/- 823477
2nd Prize Rs.7000/- 09999
3rd Prize Rs.3500/-
12983 24372 36614 36812 54988
68697 73029 80989 82243 84099
4th Prize Rs.200/-
0551 0622 1978 4614 4841 5037 6623
7479 8650 9208
5th Prize Rs.100/-
1315 1393 1697 2133 2378 3001 3357
5753 6875 9629
6th Prize Rs.50/-
0111 1071 3146 4585 5939 7464 8565
0175 1129 3280 4738 6038 7621 8798
0370 1347 3333 4833 6059 7679 8833
0408 1381 3586 4912 6077 7694 9183
0415 1385 3590 5016 6304 7834 9277
0439 1523 3623 5132 6461 7837 9410
0483 1732 3686 5262 6565 7878 9719
0534 2065 3765 5376 6791 8078 9821
0667 2118 3821 5379 6897 8124 9878
0720 2396 3907 5402 6943 8196 9983
0747 2816 3909 5589 6948 8199
0786 2817 4162 5726 7050 8223
0852 2952 4245 5756 7210 8237
0921 2956 4369 5890 7290 8297
0976 3064 4465 5893 7395 8311

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:12/01/23

DAY - THANGAM SERIES Dr No:169
1st Prize Rs.100000/- 398936
2nd Prize Rs.7000/- 13843
3rd Prize Rs.3500/-
02220 30300 52463 70549 73521
84731 87018 88183 96372 96705
4th Prize Rs.200/-
3327 4231 4524 5105 5246 6445 6745
8791 9291 9680
5th Prize Rs.100/-
0693 0891 1574 2469 4543 5321 6399
7468 8020 8753
6th Prize Rs.50/-
0160 2065 3879 5547 6587 7402 9232
0334 2097 3881 5565 6718 7405 9453
0713 2291 4012 5599 6811 7498 9457
1190 2350 4155 5686 6844 7584 9550
1201 2489 4338 5956 6919 8254 9774
1410 2492 4594 5974 6929 8363 9775
1573 2545 4833 6130 6977 8603 9823
1652 2566 4875 6243 7027 8660 9878
1715 2842 4999 6247 7054 8825 9917
1740 3132 5012 6249 7154 8844 9948
1983 3369 5058 6297 7198 8853
1992 3620 5124 6402 7227 8863
2033 3685 5172 6427 7260 8886
2055 3703 5279 6466 7262 9023
2064 3789 5292 6478 7362 9224

DAY - VAIRAM SERIES Dr No:28
1st Prize Rs.50000/- 275763
2nd Prize Rs.7000/- 03694
3rd Prize Rs.3500/-
10008 26277 37636 50784 64143
65277 79221 89451 91586 95897
4th Prize Rs.200/-
0382 0773 0968 1865 1899 2943 5941
5947 6424 8254
5th Prize Rs.100/-
0470 0990 1800 4539 6635 7281 8428
8522 8778 9830
6th Prize Rs.50/-
0241 1612 2964 4173 5512 7208 9286
0297 1652 3106 4180 5653 7228 9288
0437 2039 3148 4328 5895 7254 9357
0438 2046 3165 4344 5959 7480 9435
0461 2048 3300 4402 6258 7566 9487
0535 2140 3350 4591 6304 7641 9555
0689 2260 3356 4609 6314 8038 9766
0746 2559 3387 4620 6414 8196 9784
0814 2607 3563 4676 6439 8372 9833
0986 2707 3574 4856 6733 8535 9883
1153 2718 3668 4857 6781 8588
1239 2802 3675 5138 6807 8644
1253 2914 3721 5209 6834 8851
1488 2929 3723 5328 6860 8926
1558 2936 3790 5419 7016 9120

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:12/01/23

DAY - NALLANERAM SERIES Dr No:169
1st Prize Rs.50000/- 615917
2nd Prize Rs.7000/- 16041
3rd Prize Rs.3500/-
09472 10523 38971 42026 51735
59818 65380 81123 93790 93865
4th Prize Rs.200/-
1040 1897 1955 3126 3998 5059 6496
6972 7432 9231
5th Prize Rs.100/-
1318 1388 2327 3973 4119 4442 4674
4837 9421 9951
6th Prize Rs.50/-
0120 1405 2477 4380 5785 7635 8960
0203 1491 2508 4775 5829 7709 9062
0290 1505 2548 4856 5969 7796 9095
0359 1547 2569 4858 6032 7832 9215
0404 1577 2948 4900 6045 7891 9493
0510 1742 3047 5010 6135 7898 9522
0554 1852 3187 5118 6349 8045 9671
0807 1952 3414 5231 6663 8101 9710
0842 2006 3483 5258 6885 8267 9759
0955 2181 3713 5287 6921 8404 9775
1172 2204 4033 5361 6982 8617
1197 2216 4035 5475 7020 8626
1204 2220 4127 5575 7225 8767
1357 2318 4128 5751 7274 8804
1385 2416 4272 5772 7362 8949

DAY - MANI SERIES Dr No:28
1st Prize Rs.50000/- 193807
2nd Prize Rs.7000/- 40406
3rd Prize Rs.3500/-
05381 06263 12978 18267 18446
19722 29852 90750 93665 98858
4th Prize Rs.200/-
1009 1212 1308 1588 2801 3965 4149
4626 6574 8755
5th Prize Rs.100/-
2037 2211 3798 7109 7458 7656 8238
9112 9324 9854
6th Prize Rs.50/-
0131 1488 2864 4448 5553 7267 9197
0169 1501 2943 4453 5635 7304 9268
0212 1642 3068 4520 6098 7586 9285
0265 1728 3202 4621 6127 7734 9355
0294 1916 3254 4835 6258 7774 9357
0364 1918 3451 4899 6383 7879 9404
0523 1930 3556 4912 6445 8235 9405
0678 1937 3877 4925 6530 8254 9438
0893 1938 4114 4930 6565 8256 9641
0951 1993 4192 5002 6628 8406 9699
0964 1997 4204 5075 6734 8815
1002 2435 4305 5089 6781 8992
1253 2458 4318 5167 6960 9052
1280 2716 4326 5321 6965 9081
1383 2765 4405 5342 7243 9149

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:12/01/23

DAY - KUMARAN SERIES Dr No:169
1st Prize Rs.50000/- 926262
2nd Prize Rs.7000/- 35457
3rd Prize Rs.3500/-
06753 21423 25573 44741 46319
61712 62704 69414 73757 92038
4th Prize Rs.200/-
1324 3046 3111 5089 5281 7247 7358
7402 8500 9986
5th Prize Rs.100/-
0895 3211 3259 3273 4116 4934 7177
8076 8581 8597
6th Prize Rs.50/-
0226 1993 3750 4961 5822 7151 9016
0461 2059 3811 4980 5931 7279 9107
0558 2273 3885 5049 5960 7334 9144
0596 2342 3897 5182 5990 7434 9172
0648 2563 3969 5252 6198 7473 9229
1032 2730 4075 5333 6235 7674 9432
1144 2756 4380 5413 6252 7702 9574
1415 2824 4422 5435 6325 7762 9597
1438 3074 4456 5507 6347 7975 9677
1628 3180 4585 5604 6395 7976 9933
1634 3290 4639 5625 6514 8097
1747 3368 4643 5667 6589 8332
1854 3478 4647 5738 6865 8629
1857 3619 4728 5754 6962 8768
1871 3635 4837 5820 7077 8940

DAY - VISHNU SERIES Dr No:169
1st Prize Rs.50000/- 373644
2nd Prize Rs.7000/- 62346
3rd Prize Rs.3500/-
18600 20186 22010 30764 33851
43263 67198 75517 84148 96582
4th Prize Rs.200/-
0770 0894 3139 3482 6914 7035 7134
7145 8211 9777
5th Prize Rs.100/-
1226 3291 4896 5065 6638 6692 6768
7009 9511 9955
6th Prize Rs.50/-
0254 1710 3049 4762 6274 7574 8620
0264 1851 3271 4867 6448 7576 8905
0467 1857 3289 4945 6492 7742 8913
0632 2102 3354 4973 6517 7827 9255
0744 2216 3541 5088 6523 7837 9430
0856 2243 3562 5355 6640 7864 9487
0880 2356 3632 5565 6797 7992 9661
0915 2405 3810 5687 6944 8061 9691
0951 2431 3855 5806 6950 8063 9724
1271 2457 4097 5822 6963 8145 9864
1356 2648 4208 5843 7048 8209
1379 2783 4513 5878 7333 8305
1600 2810 4522 5983 7349 8310
1601 3029 4629 6166 7352 8354
1660 3045 4761 6259 7433 8532

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:12/01/23

SWARNALAXMI SERIES Dr No:169
1st Prize Rs.50000/- 262718
2nd Prize Rs.7000/- 73104
3rd Prize Rs.3500/-
16432 16950 27535 38416 49217
51105 62422 73911 84396 95481
4th Prize Rs.200/-
1244 2170 2304 2962 4411 4750 5832
7150 9365 9861
5th Prize Rs.100/-
0038 0328 2275 2710 3059 3553 3675
8035 8695 9858
6th Prize Rs.50/-
0065 1722 2795 4489 5787 7198 8816
0203 1822 2908 4553 5808 7607 8883
0236 1904 2923 4643 5840 7608 9162
0245 1980 2925 4694 5926 7679 9245
0500 2018 3100 4799 6005 7729 9352
0569 2040 3201 4952 6050 7920 9516
0664 2056 3626 4958 6065 7944 9676
0736 2145 3882 5082 6183 8185 9685
0912 2152 3942 5178 6205 8186 9722
1068 2236 4020 5221 6365 8188 9923
1086 2297 4119 5432 6664 8408
1146 2332 4178 5496 6835 8444
1349 2347 4235 5502 6967 8768
1392 2378 4259 5641 7000 8783
1482 2383 4338 5682 7142 8796

DAY - LION SERIES Dr No:28
1st Prize Rs.50000/- 315330
2nd Prize Rs.7000/- 61161
3rd Prize Rs.3500/-
15991 26934 37987 48267 48977
59496 61938 72924 83596 94323
4th Prize Rs.200/-
0003 0670 1259 2107 2674 2868 5095
7771 8233 9413
5th Prize Rs.100/-
1548 1875 2363 2898 4219 5306 5326
6079 9052 9729
6th Prize Rs.50/-
0006 1576 3030 5119 6780 7851 9358
0094 1641 3190 5361 6860 7942 9372
0196 1704 3227 5397 6868 8026 9395
0298 1773 3284 5653 6882 8069 9436
0680 1895 3366 5784 6910 8114 9482
0876 2143 3368 5854 7044 8154 9549
0888 2157 3856 6015 7054 8284 9563
1010 2266 3869 6111 7124 8341 9565
1182 2321 4061 6151 7356 8402 9706
1216 2371 4259 6210 7453 8403 9981
1338 2439 4353 6267 7494 8427
1404 2492 4363 6500 7575 8436
1517 2555 4976 6581 7669 8688
1535 2936 4997 6594 7835 9082
1574 2984 5100 6738 7843 9088

# తెలంగాణలో ఇక్కట్లు!

≫బాద్, మ మేడ్చల్ తదితర జిల్లాలకు పూర్తి స్థాయి కలెక్టర్లు కాకుండా ఇన్‌ఛార్జులే ఉన్నారు. ఈ విధంగా ఒకరికే పలు అదనపు బాధ్యతలు అప్పగించి పరిపాలనను సాగిస్తున్న తరుణంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యవహారంలో కోర్టు తీర్పు, అందుకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వ సిబ్బంది వ్యవహారాలు, శిక్షణ విభాగం (డిఒపిటి) ఆ వెనువెంటనే రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వాన్ని గందరగోళంలో నెట్టేశాయి. మిగిలిన అధికారుల విషయంలోనూ ఇదే తరహా వైఖరిని అనుసరిచే అవకాశం ఉందని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. అదే జరిగితే ఉమ్మడి రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు కేటాయింపులు జరిగినా కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ (క్యాట్) స్టేతో తెలంగాణలో కొనసాగుతున్న 8 మంది ఐఏఎస్‌లకూ ఇబ్బందులు తప్పకపోవచ్చని ఉన్నతాధికారవర్గాల్లో విస్తృతంగా చర్చ జరుగుతోంది. ప్రధానంగా వాణీప్రసాద్, ఎం ప్రశాంతి, వాకాటి కరుణ, రోనాల్డ్ రోస్, కాటా అమ్రపాలి తదితర ఐఏఎస్‌లు ఆంధ్రప్రదేశ్‌కు కేటాయింపులు జరిపినా క్యాట్ స్టేతో తెలంగాణలో కొనసాగుతున్నారు. ఇప్పుడు వీరందరి పరిస్థితి ఏమిటనేది అటు ఐఎఎస్ అధికారవర్గాల్లోనూ, మరోపక్క ప్రభుత్వంలోనూ సందిగ్ధత నెలకొంది.

# తిరుమలలో గదుల 'అద్దె' రగడ!

≫ధరలను పెంచడంపై గత కొద్దిరోజులుగా వస్తున్న ఆరోపణలు,విమర్శలను టిటిడి అధికారులు తప్పుపడుతున్నారు. విఐపిలు బసచేసే గదుల్లో అద్దె వ్యత్యాసం లేకుండా చేసేందుకే అద్దె నిర్ణయించామనే వాదన టిటిడి అధికారులు వినిపిస్తున్నారు. ఆధునీకరించిన గదుల్లో విద్యుత్ ఛార్జీలు, ఇతర నిర్వహణ ఖర్చుగా రోజుకు 600 రూపాయలు వరకు వ్యయం అవుతుందని, సామాన్యభక్తులు కోసం ఉన్న 50,100 రూపాయలు గదుల్లో అన్ని సౌకర్యాలు కల్పించడంతో విద్యుత్ ఛార్జీలు. ఇతర నిర్వహణ ఖర్చులు రోజుకు 250 రూపాయలు వ్యయం అవుతుందని టిటిడి అధికారుల సమాచారం. ఈ నేపథ్యంలోనే విఐపిలు బసచేసే విశ్రాంతి భవనాల గదుల అద్దెమాత్రమే పెంచడం జరిగిందని టిటిడి వెల్లడించింది.

**రూ.120కోట్లతో కాటేజీల అద్దెగదుల ఆధునీకరణ!:**

ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న సామాన్యభక్తులు బసచేసే జిఎన్‌సి, ఏఎన్‌సి, ఎస్ఎన్‌సి, ఎస్ఎంసి, టిబిసి, రాంభగీచా,సప్తగిరి విశ్రాంతి భవనాల్లోని 5వేల వరకు గదులు అద్దె రోజుకు 50రూపాయలు, 100 రూపాయలు గదులను 120కోట్ల రూపాయలతో గీజర్లు, ఫర్నీచర్, ఫ్లోరింగ్ తదితర ఆధునీకరణ పనులు చేపట్టినా అద్దె పెరగలేదు. తిరుమలలో పద్మావతి విచారణ కార్యాలయం పరిధిలోని అతిథి గృహాలు గదులు గాక విఐపిలకు కేటాయించే నారాయణగిరి 1,2,3,4 విశ్రాంతి గృహాలు, ఎస్వీఆర్‌హెచ్, స్పెషల్‌టైప్, వివిఆర్‌హెచ్ విశ్రాంతి గృహాల్లో 170 గదులు ఆధునీకరించడంతోనే అద్దెలను 1,700 రూపాయలు, 2,200 రూపాయలకు పెంచారు. ఈ గదుల అద్దెతో బాటు కాషన్ డిపాజిట్ కూడా అంతే మొత్తంలో భక్తులు చెల్లించాల్సి రావడం భారంగానే భావిస్తున్నారు. ఇప్పటికే తిరుమలలో సామాన్య భక్తులకు నాలుగు వసతి సముదాయల్లో దాదాపు 7,400 లాకర్లులో దాదాపు 15వేల మంది వరకు భక్తులకు ఉచితంగా బస కల్పిస్తోంది. ఇంకా తిరుమలలో భక్తులకు కల్పిస్తున్న అన్నప్రసాద వితరణ. జలప్రసాదం, ఉచిత బస్సుల రవాణా, ప్రతి భక్తునికి ఒక ఉచిత లడ్డూ పంపిణీ వంటి సదుపాయాలు భక్తులకు టిటిడి కల్పిస్తున్నా, గదుల అద్దెల పెంపుపై దుమారం రేపడాన్ని టిటిడి అధికారులు, ఉద్యోగులు, కొందరు భక్తులు కూడా తప్పుపడుతున్నారనేది టిటిడి ఉన్నతాధికారుల వాదన. మొత్తం మీద గతంలో ఎన్నడూలేని విధంగా గదులు ఆధునీకరించి, అత్యాధునిక సౌకర్యాలు కల్పించడంతోనే అద్దె పెంపు జరిగిందనేది టిటిడి కొసమెరుపు సమాధానం.

**100 కోట్లతో పిఎసి 5 నిర్మాణం!:**

సాధారణంగానే తిరుమలగిరులు రోజూ లక్షమంది వరకు భక్తుల తాకిడితో కిటకిటలాడుతుంటుంది. ఇక్కడకు వచ్చిన భక్తులకు 30వేలమందివరకు వసతి కల్పించే అవకాశం ఉంది. ఈ సంఖ్య దాటితే గదుల కొరత ఏర్పడుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఇప్పటికే సామాన్యభక్తుల సౌకర్యార్థం తిరుమలలో యాత్రికుల ఉచిత వసతి సముదాయాలు పిఏసి 1,2,3లో 15వేలమంది వరకు భక్తులు బసచేసినా ఉచితంగా గదులు, లాకర్లు, మరుగుదొడ్లు, స్నానపగదులు కల్పించారు. ఇదే తరహాలోనే త్వరలోనే మరింతమంది సామాన్య భక్తులకు ఉచిత వసతి కల్పించే యోచనతో టిటిడి 100 కోట్ల రూపాయలతో పిఏసి 5 నిర్మాణం చేపట్టడంపై దృష్టిపెట్టింది. ఇందుకోసం ప్రతిపాదనలు కూడా సిద్ధం చేసి కార్యాచరణ చేపట్టింది.

# ప్రభుత్వానికి రిపోర్ట్ చేసిన సోమేశ్

≫ యించగా, కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ (క్యాట్) తెలంగాణకు మార్చింది. దీనిపై కేంద్ర ప్రభుత్వం 2017 తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దానిపై విచారణ జరిపిన న్యాయస్థానం క్యాట్ ఉత్తర్వులను కొట్టేసి సోమేశ్‌కుమార్ ఎపిలో రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. ఈ తీర్పు వచ్చిన గంటల వ్యవధిలోనే కేంద్రసిబ్బంది,శిక్షణ వ్యవహారాల శాఖ (డిఒపిటి) ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సోమేశ్‌కుమార్ ఎపి ప్రభుత్వానికి రిపోర్టు చేసారు. తనకు అప్పగించే బాధ్యతల్లో కొనసాగాలని ఆయన భావిస్తున్నట్లు సమాచారం. మరో వైపు సోమేశ్‌కుమార్ స్థానంలో తెలంగాణా కొత్త సిఎస్‌గా శాంతి కుమారిని నియమించారు.సోమేష్‌కుమార్ విఆర్ఎస్ తీసుకుంటారని ప్రచారం జరిగింది.అయితే ఆయన ఇంకా తనకు ఆలోచనలేదని తెలిపారు.ప్రభుత్వం తనకు ఏ పనిని అప్పగిస్తే అది చేస్తానని తెలిపారు.ప్రభుత్వ సర్వీసుల్లో బాధ్యతలను సరిగ్గా నిర్వహించడం ముఖ్యమన్నారు.తనకు సముచితమైన బాధ్యత ఎపి ప్రభుత్వం అప్పగిస్తుందని భావిస్తున్నట్లు తెలిపారు.

### వార్తాఫలం

**మేషం:** కుటుంబంలో మనస్పర్థలుంటాయి. వృత్తి కళాకారులకు లాభదాయకం.

**వృషభం:** బ్యాంకు రుణాలు మంజూరు. సోదరుల మధ్య ఐకమత్యం లోపిస్తుంది.

**మిథునం:** సామాన్యంగా ఉంటుంది.ఉద్యోగులకు స్థాన చలన సూచనలున్నాయి.

**కర్కాటకం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఆకస్మిక ప్రయాణ సూచనలున్నాయి.

**సింహం:** దైవ చింతన అలవడుతుంది. శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు.

**కన్య:** వృత్తి వ్యాపారులకు బాగుంటుంది. సామాన్య ధన లాభ సూచనలున్నాయి.

**తుల:** చిరు వ్యాపారులకు సామాన్యం. పెట్టుబడులు వాయిదా వేయడం మంచిది.

**వృశ్చికం:** నిరుద్యోగులకు ఉద్యోగం లభిస్తుంది. కుటుంబ ఖర్చులు అధికం.

**ధనుస్సు:** శుభ కార్యాలకు హాజరవుతారు. ధార్మిక చింతన అలవడుతుంది.

**మకరం:** స్త్రీలకు సామాన్యం. ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తవుతాయి.

**కుంభం:** సాహిత్య సభలకు హాజరవుతారు. ఉద్యోగులకు పనిభారం అధికం.

**మీనం:** ప్రారంభించిన పనులు వాయిదా. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు సామాన్యం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### కరోనా సమాచారం


**ప్రపంచంలో**
మొత్తం బాధితులు
67.01 కోట్లు
మరణాలు-67.21 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 196
మరణాలు -0

**తెలంగాణలో**
తాజా కేసులు- 5
మృతులు -0

# సామాన్య భక్తులపై 'అద్దె'భారం లేదు!

## టిటిడిపై దుష్ప్రచారం నమ్మొద్దు: ఇఒ ధర్మారెడ్డి



**తిరుమల, జనవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకొండపై అద్దె గదుల ధరలు పెంచామని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, పూర్తి సమాచారం తెలుసుకోకుండా మాట్లాడటం బాధాకరమని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అన్నారు. తిరుమలలో గదుల అద్దె పెంచారని విమర్శలు వస్తుండటం, రాజకీయంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో గురువారం సాయంత్రం అన్నమయ్యభవనంలో టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి , జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహకిశోర్‌తోకలసి మీడియాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. తిరుమలలో 7,500 గదులు ఉన్నాయని, వీటిలో సామాన్యభక్తులు బసచేసే కాటేజీల గదుల అద్దె 50,100 రూపాయలు గత40 సంవత్సరాలుగా అలగే ఉందని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక 116 కోట్ల రూపాయలతో గదులు ఆధునీకరణ చేశామన్నారు. తిరుమలలో సామాన్యభక్తులు బసచేసే 50 రూపాయలు గదిని ప్రైవేటు హోటళ్ళలో 2వేల రూపాయలకు కేటాయిస్తారన్నారు. ఒక్కో గదికి ఆధునీకరణకు 5లక్షలు రూపాయలు ఖర్చుచేశామన్నారు. పెరిగిన అద్దె ధరల వల్ల టిటిడికి ఆదాయం నామమాత్రమే. సామాన్యభక్తుల కోసం టిటిడి అందిస్తున్న సౌకర్యాలకు నెలకు 30కోట్లు రూపాయలు ఖర్చుచేస్తోందన్నారు. టిటిడిపై విమర్శలనూ ఆయన ఖండించారు. టిటిడిపై విమర్శలు చేసేవారిని సాదరంగా ఆహ్వానిస్తున్నామని, తిరుమలకు వచ్చి స్వయంగా పరిశీలించవచ్చన్నారు. సామాన్యభక్తుల గదుల అద్దె పెరగలేదని, విఐపిలు బసచేసే విశ్రాంతి భవనాల అద్దె మాత్రమే పెంచామన్నారు. పద్మావతి, ఎంబిసి ప్రాంతాల్లో సౌకర్యాలు ఎక్కువగా ఉన్న గదుల అద్దె ఎక్కువగా ఉంటుందన్నారు. టిటిడి మాజీ ఛైర్మన్ టిటిడి నిర్ణయాలపై విమర్శించడం సరైన విధానం కాదన్నారు. వైకుంఠ ఏకాదశి వైకుంఠద్వార దర్శనాలు పదిరోజులు చేసి వ్యాపార కేంద్రంగా మార్చారని విమర్శలు చేయడం సబబు కాదన్నారు. దీనిపై చర్చకు సిద్ధంగా ఉన్నామని, టిటిడి మాజీ ఛైర్మన్ చర్చకు రావాలని ఇఒ ఆహ్వానించారు. మఠాధిపతులు, పీఠాధిపతులతో చర్చించి సాంప్రదాయం ప్రకారం తీసుకున్న నిర్ణయాలను తప్పు పడుతూన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైష్ణవ సాంప్రదాయం కావున 32మంది పీఠాధిపతులు, అనేకమంది ఆచార్యులు చెప్పిన తరువాతే పదిరోజులు వైకుంఠద్వార దర్శనం అమలుచేస్తున్నామన్నారు. పదిరోజులు పాటు వైకుంఠ దర్శనాలు 6.9లక్షలమంది భక్తులకు కల్పించామన్నారు.

అనంతరం మీడియా ప్రతినిధులను వెంటబెట్టుకుని ఆధునీకరించిన నారాయణగిరి, స్పెషల్‌టైప్, వివిఆర్‌హెచ్, స్పెషల్‌టైప్ విశ్రాంతి గదులను అక్కడి సౌకర్యాల గురించి వివరించారు. తిరుమల, తిరుపతిలో టిటిడి చేపట్టిన సౌకర్యాలు, చేపడుతున్న సామాజిక కార్యక్రమాలను ఇఒ ధర్మారెడ్డి వివరించారు. ఈ మీడియా సమావేశంలో ఎస్వీబిసి సిఇఓ షణ్ముఖకుమార్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ2 జగదీశ్వర్‌రెడ్డి, డిప్యూటీ ఇఒలు హరీంద్రనాథ్, భాస్కర్, పిఆర్ఓ డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు.



వివేకానంద స్వామికి నివాళిని అర్పిస్తున్న సిఎం జగన్

## స్వామి వివేకానంద జీవితం నేటి తరానికి స్ఫూర్తి: సిఎం జగన్

**విజయవాడ,జనవరి12, ప్రభాతవార్తప్రతినిధి:** స్వామి వివేకానంద జీవితం నేటి తరానికి స్ఫూర్తి దాయకమని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. తన కార్యాలయం ప్రాంగణంలో ఏపీ సీఎం జగన్ వివేకానందుని జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. యువత శక్తివంతమైతే వ్యవస్థ అన్ని దిశలో దృఢపడుతుందన్నారు. రాష్ట్రంలో విద్యార్థి, యువతకు ప్రభుత్వం అత్యంతర స్ఫూర్తిదాయకమై సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. చదువు పూర్తయిన వెంటనే ఉద్యోగ అవకాశాలను అందించే దిశలో విద్యావ్యవస్థను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. నైపుణ్యాభివృద్ధి కళాశాలను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. జిల్లాకు ఒక వైద్యకళాశాల ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉపాధి ఆధారిత విద్యను కళాశాల స్థాయిలో అందిస్తున్నామన్నారు. ఐటిఐ. పాలిటెక్నికల్ విద్యలో అత్యాధునీక కోర్సులు తీసుకుని వస్తున్నామన్నారు. వివేకానందుడు చెప్పినట్లు విద్యార్థి, యువత బాధ్యతను గుర్తించాలన్నారు. ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 28న మినీబ్రహ్మోత్సవంపై సమీక్ష

**తిరుమల,జనవరి 12ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ వైకుంఠం సప్తగిరుల్లో 28వతేదీ సూర్య జయంతి సందర్భంగా రథసప్తమి పర్వదినం వేడుకలు నిర్వహణపై గురువారం సాయంత్రం అన్నమయ్య భవనంలో టిటిడిఇఒ ఎవి ధర్మారెడ్డి సమీక్షించారు. ఒకేరోజు సప్తవాహనాలపై ఏడు కొండలదేవుడు ఊరేగనుండటం, ఉదయం తొలి వాహనంగా సూర్యప్రభవాహనం, రాత్రి చివరగా చంద్రప్రభ వాహనంతో ముగుస్తాయి. ఈ ఒకేరోజు వేడుకలకు అశేషసంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో ఏర్పాట్లపై ఇఒ ధర్మారెడ్డి సమీక్షించారు. ఈ సమావేశంలో టిటిడి జెఇఒలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహకిశోర్, తిరుమల అదనపు ఎస్పీ మునిరామయ్య, ఎస్వీబిసి సిఇఓ షణ్ముఖకుమార్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ2 జగదీశ్వర్‌రెడ్డి, డిప్యూటీ ఇఒలు హరీంద్రనాథ్, భాస్కర్, పిఆర్ఓ డాక్టర్ తలారి రవి పాల్గొన్నారు.

## రైతులకు సకాలంలో బిందుసేద్య పరికరాలు అందించాలి

### -చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో సర్వే వేగవంతం చేయాలి!

### ఎపిఎంఐపి రాష్ట్ర ప్రాజెక్ట్ అధికారి హరినాథ్‌రెడ్డి




సమావేశంలో ప్రసంగిస్తున్న ఎపిఎంఐపి రాష్ట్ర ప్రాజెక్ట్ అధికారి హరినాథ్‌రెడ్డి

**కుప్పం, జనవరి 12 ప్రభాతవార్త :** బిందుసేద్యం పరికరాలకు దరఖాస్తులు చేసుకున్న రైతులకు సకాలంలో పరికరాలు అందించాలని రాష్ట్ర మైక్రోఇరిగేషన్ ప్రాజెక్ట్ అధికారి హరినాథ్‌రెడ్డి ఆదేశించారు. గురువారం చిత్తూరు జిల్లా కుప్పంలోని సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల పరిధిలోని పిడిలు, ఎపిడిలు, డిడిలు,ఎడిహెచ్‌లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిందు, తుంపర్ల సేద్యం రాయితీలకు దరఖాస్తు చేసుకున్న రైతుల భూముల ప్రాథమిక సర్వే, పరికరాల పంపిణీ వేగవంతం చేయాలని ఆదేశించారు. చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో బిందు సేద్యం పథకం అమలుకు ఎంఐ కంపెనీలు, మైక్రో ఇరిగేషన్ సిబ్బంది, రైతు భరోసా కేంద్రాల సిబ్బంది సర్వేలు చేయాలన్నారు. బిందుసేద్యం పరికరాల కోసం డిడిలు చెల్లించిన రైతులకు కంపెనీల ప్రతినిధులు జాప్యం చేయక సకాలంలో పరికరాలు అందించి అమర్చడం పూర్తి చేయాలని సూచించారు. అనంతరం మూడు జిల్లాల పరిధిలో అమలవుతున్న బిందు సేద్యం విస్తీర్ణం, పంటలసాగు, రైతులకు అందిస్తున్న రాయితీల గురించి అడిగి తెలుసుకున్నారు.

5 ఎకరాల లోపు ఉన్న సన్న,చిన్నకారు రైతులకు 90శాతం రాయితీతో రూ 2.18లక్షలకే బిందుసేద్యం పరికరాలు అందించడం జరుగుతుందన్నారు. 5 ఎకరాల పైబడి కలిగిన రైతులకు 70శాతం రాయితీతో రూ 3.46 లక్షల రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే సన్న,చిన్నకారు రైతులకు స్ప్రింక్లర్లపై 55 శాతం, 5 ఎకరాలనుంచి పది ఎకరాలు కలిగిన రైతులకు 45శాతం రాయితీ అందించడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో ఎపిఎంఐపి పిడి మధుసూధన్ రెడ్డి, హార్టికల్చర్ ఎడి కోటేశ్వరరావు, ఎపిఎంఐపి ఎపిడి రమణారెడ్డి, హెచ్ఓ డింపుప్రియశ్రీ, హార్టికల్చర్,ఎపిఎంఐపి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయం ఆవరణలో ఆప్కో స్టాల్‌ను ప్రారంభించిన మంత్రి అమర్నాథ్

**సచివాలయం. జనవరి 12. ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ సచివాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ఆప్కో స్టాల్‌ను రాష్ట్ర పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, వాణిజ్యం, ఐ.టి మరియు చేనేత, జౌళి శాఖల మంత్రి గుడివాడ అమర్నాథ్ గురువారం ప్రారంభించారు. స్టాల్‌లో క్రయాల కోసం ఉంచిన ఉప్పాడ, మంగళగిరి, వెంకటగిరి, ధర్మవరం తదితర ఫ్యాన్సీ చీరలతో పాటు పెడన కలంకారీ, పొందూరు ఖద్దరు వస్త్రాలను మంత్రి సందర్శించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన ఈ స్టాల్‌కు డిజైన్‌ను రూపొందించిన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ ప్రతినిదులను అభినందిస్తూ వారిని దుశ్శాలువాలతో మంత్రి సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాటా్లడుతూ నూతన డిజైన్‌తో కూడిన చేనేత వస్త్రాలను ఆంధ్రప్రదేశ్ సచివాలయం ఉద్యోగులకు అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో సంక్రాతి కానుకగా ఈ స్టాల్‌ను సచివాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దేశ వ్యాప్తంగా నున్న 90 ఆప్కో షోరూంల ద్వారా ఈ ఏడాది రూ.100 కోట్ల మేర వ్యాపారం చేయాలనే లక్ష్యంతో ఆప్కో సంస్థ పనిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. నేతన్న నేస్తం పథకం క్రింద ఇప్పటికే రూ.775 కోట్ల మేర ఆర్థిక సహాయాన్ని చేనేత కార్మికులను అందజేయడం జరిగిందన్నారు.

చేనేత కార్మికులకు పెద్ద ఎత్తున లబ్ది చేకూరాలన్న లక్ష్యంతో జగనన్న ప్రభుత్వం చేనేత కార్మికుల పింఛను అర్హత వయ స్సును 60 నుండి 50 సంవత్సరాలకు తగ్గించడం జరిగిందన్నారు. దీంతో లక్ష మంది చేనేత కార్మికులకు ఫింఛనును జగనన్న ప్రభుత్వం అందజేయడం జరుగుచున్నదన్నారు. ఇందు కోసం ఇప్పటి వరకూ రూ.1150 కోట్లను ఫించను రూపంలో చేనేత కార్మికులకు అందజేయడం జరిగిందన్నారు. విశాఖపట్నంలో జరగబోయే గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్ జి-20 సదస్సులో కూడా ఆప్కో ఉత్పత్తులను ప్రమోట్‌చేసేలా ఒకకార్యచరణ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కె.సునీత, కమీషనర్ ఎం.ఎం.నాయక్, ఆంధ్రప్రదేశ్ సచివాలయం ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి తదితరు పాల్గొన్నారు.



## ఇకనైనా అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయండి

### అచ్చెన్నాయుడు

**మంగళగిరి, జనవరి 12, ప్రభాతవార్త :** జిఒ నెం.1ను తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీర్పునివ్వడం హర్షణీయం. ప్రజల పక్షాన పోరాడుతున్న ప్రతపక్షనేతలపై కక్షసాధింపు కోసం ఇచ్చే ఇటువంటి జీవోలు న్యాయస్థానాల్లో నిలబడవని సైకో సీఎం ఇప్పటికైన గుర్తించి తమ నిర్ణయాన్ని వెనక్కితీసుకోవాలని కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ప్రజాభిష్టానికి వ్యతిరేకంగా పాలన సాగించిన హిట్లర్, ముస్సోలిని నియంతలు కాలగర్భంలో కలసిపోయారన్నారు. అధికారమదంతో మితిమీరి ప్రవర్తిస్తున్న జగన్‌రెడ్డి కూడా చివరికి చరిత్రపుటల్లో మాయనిమచ్చగా మిగిలిపోక తప్పదు. ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్దంగా ఒంటెద్దుపోకడలతో వ్యవహరించి నియంతల ముగింపు ఎంత దారుణంగా ఉంటుందో చరిత్రపుటలను సైకో సిఎం ఒకసారి తిరగేసి చూసుకోవాలి, ఇకనైనా రాజారెడ్డి రాజ్యాంగాన్ని వదిలి అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాష్ట్రంలో అమలు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

## దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉంది

### దేశ సమైక్యతను, సౌభ్రాతృత్వాన్ని కాపాడాలి

### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



స్వామి వివేకానంద విగ్రహానికి నివాళులర్పిస్తున్న వెంకయ్యనాయుడు

**వెంకటాచలం ( నెల్లూరు), జనవరి 12, ప్రభాతవార్త:** దేశం భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని, దేశ సమైక్యత, సౌభ్రాతత్వాన్ని కాపాడడంలో యువత భాగస్వాములు కావాలని భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు విద్యార్థులకు పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద 160వ జయంతి సందర్భంగా శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలంలోని సరస్వతి నగర్ వద్ద ఉన్న అక్షర విద్యాలయంలో వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ దేశభక్తి పారాయణుడు స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని మహనీయులు చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించడం జరిగిందన్నారు. నేటి తరం విద్యార్థులే రేపటి పౌరులని ప్రతి ఒక్కరూ జాగృతమైన లక్షణాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్యం సాధించేవరకు నిరంతరం కృషి చేయాలని వివేకానంద పిలుపు నిచ్చారన్నారు.

ఆయన పిలుపును ప్రతి ఒక్కరు అర్థం చేసుకుని స్వామి వివేకానంద సూక్తులు గుర్తుంచుకుని జీవితంలో ఆచరించాలన్నారు. నేటి యువత పాశ్చాత్య వ్యామోహం, సినిమా, టివి రంగంలో వస్తున్న మార్పుల పట్ల ఆకర్షితులు పెడదోవ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మనమంతా భారతీయులం.. జన్మనిచ్చిన తల్లిని, జన్మభూమిని, మాతృబాషను, మాతృ దేశాన్ని గౌరవించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. చదువు చెప్పిన గురువులను ఎప్పుడూ మరిచిపోరాదని, పెద్దలను సమాజంలో గౌరవించాలని, పశుపక్షాదులు సైతం భక్తితో నమస్కరించుకుని ప్రకృతిని ఆరాధించడం మరచిపోరాదన్నారు. భారతీయ సంస్కృతి, మన దేశ ఆధ్యాత్మిక సంపద గొప్పదనాన్ని, సనాతన ధర్మం గురించి చికాగోలో జరిగిన సర్వమత సమ్మేళనంలో ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయులు స్వామి వివేకానంద అని, వారి జీవితాన్ని పాఠంగా ప్రతి ఒక్కరూ చదువుకోవాలని సూచించారు.

## ధర్మానికి హాని జరిగితే బిజెపి సహించదు

### పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వీర్రాజు హెచ్చరిక



కొంతమూరు గ్రామంలో ద్వంసం చేసిన హిందూ దేవాలయ ప్రాంతాన్ని పరిలీస్తున్న వీర్రాజు

**రాజమహేంద్రవరం,జనవరి 12, ప్రభాతవార్త:** పాలకులు అన్నివర్గాలకు న్యాయం జరిగేలా పాలన సాగించాలని,ఒకవర్గం మెప్పుకోసం ఇతర వర్గాలను ఇబ్బంది పెట్టడం పాలకులకు సరికాదని, ధర్మానికి అన్యాయం జరిగితే భారతీయ జనతాపార్టీ చూస్తూ ఊరుకోదని బిజెపి రాష్ట్ర అద్యక్షుడు సోము వీర్రాజు హెచ్చరించారు. తిరుమల శ్రీ వెంకటేశ్వరుని సన్నిదిలో అతిధిగృహాల అద్దె ధరల భారీ పెంపును నిరసిస్తూ రాజమహేంద్రవరం కలెక్టరేట్ వద్ద బిజెపి గురువారం నిర్వహించిన ధర్నాలో వీర్రాజు పాల్గొన్నారు. అనంతరం రాజమహేంద్రవరం రూరల్‌మండలం కొంతమూరు గ్రామంలో హిందూ దేవాలయాన్ని హిందూ వ్యతిరేకులు ద్వంసం చేయడంతో ఆప్రాంతాన్ని సోము వీర్రాజు సందర్శించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదిహేనేళ్లుగా ఉన్న ఆలయం నిర్మాణంలో ఉండగా ఆరు నెలల క్రితం ఈ భూమిని ప్రైవేటు వ్యక్తులకు ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారని ప్రశ్నించారు. అక్రమ రిజిస్ట్రేషన్లు, రెవెన్యూశాఖ అవకతవకలు వైసీపీ ప్రభుత్వంలో పెరిగిపోయాయన్నారు. ఒక వర్గానికి కొమ్ము కాసే విదంగా వైఎస్సార్సీ ప్రభుత్వం ప్రవర్తిస్తుందని, ఆ ధైర్యంతోనే ఇటువంటి సంఘటనలు నిత్యం జరుగుతున్నాయన్నారు.

## ధర్మాపురం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### టిప్పర్ ఢీకొని ముగ్గురు మృతి

**జమ్మలమడుగు, జనవరి 12, ప్రభాతవార్త:** జమ్మలమడుగు పట్టణం నుంచి ప్రొద్దుటూరు వెళ్లే దారిలో ధర్మాపురం గ్రామం వద్ద గురువారం ఉదయం 11 గంటలకు ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పోలీసుల వివరాల మేరకు ప్రొద్దుటూరు నుంచి జమ్మలమడుగు వైపు వస్తున్న 10 టైర్ల టిప్పర్ వాహనం అతి వేగంగా రోడ్డుపై నిలబడి ఉన్న ముగ్గురిపై దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఇద్దరు శరీర భాగాలుతునాతునకలై అతి దారుణంగా మృతి చెందారు. అనంతరం టిప్పర్ పల్టీలు కొట్టింది. ముగ్గురు ఘటనా స్థలంలోనే మృతి చెందారు. ప్రమాదంలో మరణించిన డ్రైవర్ ఉప్పలపాడు గ్రామానికి చెందిన విజయ్‌కుమార్‌గా తెలిపారు. ఈ ప్రమాదాన్ని చూసి సమీపంలోని గ్రామ ప్రజలు ఉలిక్కిపడ్డారు. విషయం తెలిసిన వెంటనే జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి భూపేష రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నట్లు తెలిపారు.

## పూజల పేరుతో 'ఆన్‌లైన్' మోసం

### శ్రీకాళహస్తిలో వెలుగు చూస్తున్న ఘటనలు



ఆలయ ఛైర్మన్‌కు ఫిర్యాదు చేస్తున్న నిజామాబాద్‌వాసులు

**శ్రీకాళహస్తి,జనవరి 12 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆన్‌లైన్ పూజలు జరిపిస్తామనినమ్మించి భక్తుల నుంచి సొమ్ములు వసూలు చేసుకొని మోసగిస్తున్న ఉదంతాలు వెలుగు చూస్తున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్ కు చెందిన సతీష్‌రెడ్డి భక్తుల శివదీక్షితులు అనే పూజారిగా ప్రకటించుకున్న ఆయన చేతిలో మోసపోయిన సంఘటన గురువారం వెలుగు చూసింది. వారు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సూచనలతో శ్రీకాళహస్తి అర్బన్ ఎస్ఐ తిమ్మయ్యకు ఫిర్యాదు చేసారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఇటీవల కాలంలో శ్రీకాళహస్తీశ్వరాలయంలో 'ఆన్‌లైన్ పూజలు' జరిపిస్తామంటూ కొందరు తమ పేరుతో ఉన్న మెయిల్స్‌ను భక్తులకు అందజేస్తున్నారు. దానిని ఆధారంగాభక్తులు వారు సూచించిన పేరుకు సొమ్ములు ఆన్‌లైన్ ద్వారా పంపుతున్నారు. తీరాఇక్కడకు వస్తే ఈ మేయిల్ బోగస్, వ్యక్తులు మోసం అన్నట్లు మారింది.

**మోసపోయిన నిజామాబాద్ భక్తులు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ, కాలసర్పదోష నివారణ పూజలు జరిపిస్తామని నిజామాబాదుకు చెందిన మన్నూరు సతీష్‌రెడ్డి అనే భక్తుని శ్రీకాళహస్తికి చెందిన శివదీక్షితులు అనే పూజారిగా నెట్‌లో పరిచయం చేసుకున్నారు.

ఇక్కడ పూజలు జరిపించుకొనుటకు అయ్యే ఖర్చు రూ.19వేలు పంపాలని ఆయన పేరుతో కాకుండా మోహన్ అనే పేరుకు ఫోన్‌పే చేయాలని సూచించారు. ఈ మేరకు నవీన్ ఫోన్ పే ద్వారా రూ.19వేలు సొమ్ములు చెల్లించారు. గురువారం ఇక్కడకు నిజామాబాద్ నుంచి పూజలు చేయించుకొనుటకు వచ్చారు. ఇక్కడకు వచ్చి శివదీక్షితులకు ఫోన్ చేస్తే ఆయన తాను ఇక్కడ లేదని మీరు గోపురం వద్ద ఉండండి నా శిష్యుడు వస్తాడంటూ సూచించారు. ఆయన ఇచ్చిన ఫోన్ నెంబర్‌తో ఫోన్ చేస్తే అదిగో ఇదిగో అంటూ చివరకు ఫోన్ స్విచ్ ఆఫ్ చేసారు. తరువాత శివదీక్షితులకు ఫోన్ చేస్తే ఆయన కూడా తాను హెడ్ క్వార్టర్స్‌లో లేదని మరో సారి మీకు పూజలు చేయిస్తామంటూ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసారు.

**ఛైర్మెన్ రంగ ప్రవేశం:**

ఈ వివాదాలు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దృష్టికి వచ్చింది. అయితే గోపురం వద్దకు బాధితులతో పాటు తన మనిషిని పంపి ఎవరు వస్తారో చూడాలని పంపారు. కానీ అక్కడకు రాకపోయే సరికి నిజామాబాద్ వాసుల నుంచి జరిగిన తతంగంను రాతపూర్వంగా తీసుకొని ఫోన్ నెంబర్లను నమోదు చేసుకున్నారు. బాధితులకు శ్రీకాళహస్తీశ్వరాలయం అనేది పెద్ద ఆర్గనైజేషన్ దీనికి ఈ మెయిల్ అధికారికంగా ఉంది. ఇక్కడ ఇఒ ఉంటారు. ఆయన పేరుతో డిడిలు పంపితే ఆన్‌లైన్‌లో కూడా పూజలు జరిపించుకునే అవకాశం ఉంది. కానీ ఎందుకు ఇలా మోసపోతున్నారంటూ వారిని అవుట్ పోస్ట్‌లో ఉన్న ప్రోటోకాల్ పోలీసు నరేష్‌కు అప్పగించారు. ఆయన సమస్యను ఎస్ఐ తిమ్మయ్య వద్దకు పంపారు. బాధితులు జరిగినదంతా తమను మోసం చేసిన ఆయన ఫోన్ నెంబర్లు ఇచ్చారు. ఇలాంటి సంఘటనలు కొల్లలు. ప్రతిరోజూ ఆన్‌లైన్ మోసాలకు సంబంధించిన బాధితులు బయటపడుతూనే ఉన్నారు. కానీ దేవస్థానం మాత్రం తమకు సంబంధం లేదని నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారించటం తప్ప పరిష్కారం కనుగొనటం లేదు.

## జంగారెడ్డిగూడెంలో స్టాంప్ వెండర్స్‌పై దాడులు

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త:** ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంసబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలో స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ వారి స్టాంపులను విక్రయిస్తున్న నలుగురు స్టాంప్ వెండర్లపై గురువారం ఏలూరు విజిలెన్స్ అధికారులు ఆకస్మికంగా దాడి చేశారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ ద్వారా పొందిన డాక్యుమెంట్ స్టాంపులను అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ఆరోపణలపై ఏలూరు విజిలెన్స్ ఎసిపి కరణకుమార్ ఆదేశాల మేరకు ఈదాడులు నిర్వహించామని సిఐ శివరామ కృష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ విలేకర్లకు తెలిపారు. స్టాంపు వెండర్లు ప్రసాద్, బాజీ, తులసి, రాధలపై కేసు నమోదు చేశామని, వారి వద్ద నుంచి విక్రయించకుండా మిగిలిన స్టాంపులను స్వాధీపర్చు కున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మూకు మ్మడి తనిఖీల్లో భాగంగా ఈ దాడులు నిర్వహించి నట్లు సమాచారం. విజిలెన్స్ బృందంలో ఎస్సై నాగ రాజు, ఎఇ శ్రీధర్ పాల్గొన్నారు. విజిలెన్స్ అధికా రులు మాట్లాడుతూ సబ్ రిజిస్ట్రార్ కార్యా లయ పరిధిలో 200 మీటర్లు లోపు దూరంలో స్టాంపులు విక్రయించడం నేరమని, తాము దర్యాప్తు చేసిన అంశాలతో నివేదికను రాష్ట్ర అధికారులకు సమర్పి స్తామని తెలిపారు. సబ్ రిజిస్ట్రార్ జగన్మో హన్‌రావు వద్ద నుంచి వారు స్టేట్‌మెంట్ రికార్డు చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ
ప్రకటన
No.WDCW-SFOBM/1/2022-SA(A3)-PDDWCDAAKP, తేది: 11.01.2023
అనకాపల్లి జిల్లాలో గల (10) ICDS Project గోదాముల నుండి సదరు ప్రాజెక్ట్ పరిధిలో గల అన్ని అంగన్వాడి కేంద్రములకు (1908) సుమారు 43626 మంది 7 నెలల నుండి 3 సం॥ల పిల్లలకు సరఫరా చేసి 2.5 కేజీల బాలామృతం పేకెట్స్ జనవరి 2023 నుండి డిసెంబర్ 2023 వరకు, ప్రతి నెల ఇండెంట్ ప్రకారం రవాణా చేయుటకు గాను టెండర్ కోరబడుచున్నది. ఆసక్తి గల వారు జిల్లా మహిళ మరియు శిశు సంక్షేమం & సాధికారిత అధికారి వారి కార్యాలయం అనకాపల్లి నందు టెండర్ డాక్యుమెంట్ తీసుకొని తేది 12.01.2023 నుండి 23.01.2023 సా.05.00 గం.లోపు సమర్పించగలరు. వివరాలకు 9492987757 లో సంప్రదించగలరు.
సం/- జిల్లా మహిళ మరియు శిశు అభివృద్ధి మరియు సాధికారిత అధికారి, అనకాపల్లి
DIPR.No.7480/CL/Advt/1/1/2022-23, తేది: 12.01.2023

13-1Pg4 :Layout 1 1/13/23 12:22 AM Page 1



వార్త


ప్రపంచంలో ప్రతి మనిషి ఏదో ఒక విధంగా పనికి వస్తాడు. ప్రతి జీవితానికి ఓ అర్థం, పరమార్థం విధిగా ఉంటాయి.

-నథానియల్ హాథోర్న్

# కల్తీని కట్టడి చేస్తేనే ఆరోగ్యభారతం!

జనారోగ్యమే దేశ సౌభాగ్యం. ప్రజలందరిని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు గత ఏడున్నర దశాబ్దాలుగా పాలకులు ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు, పెడుతూనే ఉన్నారు. లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టారు. నిత్యావసర వస్తువులను సరసమైన ధరల్లో అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. కానీ ప్రజల ప్రాణాలతో ఆటలాడుకుంటున్న కల్తీని నిరోధించలేకపోతున్నారు. రోజురోజుకు కల్తీ అదుపులేకుండా పెరిగిపోతున్నది. కల్తీకారణంగా దేశవ్యాప్తంగా కోట్లాదిమంది అనారోగ్యానికి గురై రకరకాల వ్యాధులబారిన పడుతున్నారు. ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రపంచ ఆరోగ్యసంస్థ అంచనాల ప్రకారం కలుషిత ఆహారంతో యేటా నాలుగు లక్షల ఇరవైవేల మంది మరణిస్తున్నారు. ప్రతి పదిమందిలో ఒకరు అనారోగ్యం పాలవుతున్నారని వెల్లడించింది. సురక్షితం కాని ఆహారం వల్ల అనారోగ్యంపాలైనవారు వైద్యఖర్చుల రూపేణా యేటా పదకొండువేలకోట్ల డాలర్లు నష్టపోతున్నారని అంచనా. కల్తీ భారతదేశంలో కూడా అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించేఅంశం. అక్కడా ఇక్కడా అనికాదు. తాగే నీటినుంచి తినేపప్పులో, ఉప్పులో, నూనెల్లో, ఎరువుల్లో, చివరకు ప్రాణాపాయస్థితి నుండి కాపాడే మందుల్లో అదీఇదీ అని లేకుండా మొత్తం కల్తీమయమైపోతున్నది. రానురాను మనిషి మనుగడకే ప్రమాదం వాటిల్లే సూచనలు కన్పిస్తున్నాయి. అన్నింటికంటే మించి చిన్నపిల్లలనుంచి వృద్ధుల వరకు వయసుతో నిమిత్తం లేకుండా తాగే పాలల్లో కల్తీ ప్రమాదకరంగా పరిణమిస్తున్నది. తెలుగురాష్ట్రాల్లో కల్తీ ప్రమాదకరస్థాయిలో విస్తరిస్తున్నట్లు సమాచారం. తాజాగా తెలంగాణాలో భువనగిరి జిల్లాలో పాలల్లో కల్తీ చేస్తున్న ఒక వ్యక్తిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. కల్తీ పాలను తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం అధికారులు బీబీనగర్ మండలం గూడూరు టోల్ ప్లాజా వద్ద హైదరాబాద్, వరంగల్ జాతీయ రహదారిపై వెళ్తున్న పాల వాహనాన్ని తనిఖీ చేశారు. పాలల్లో ప్రమాదకరమైన రసాయనికాలు కలుపుతున్నట్లు తెలుసుకొని అదుపులోకి తీసుకొని విచారించగా కొండమడుగు గ్రామంలోని పాలకేంద్రాల్లో హానికర రసాయనికాలు ఉపయోగిస్తున్నట్లు వెలుగుచూసింది. దీంతో అధికారులు హుటాహుటిన అక్కడికి చేరుకొని పాలసేకరణ చేస్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఆయన గ్రామంలోని పరిసర ప్రాంతాల్లో రైతుల నుంచిపాలను సేకరించి వాటికి రసాయనికాలు కలిపిరోజూ హైదరాబాద్ శివారు ప్రాంతాల్లోని మిఠాయి దుకాణాలకు క్యాన్‌లలో గత ఇరవైఏళ్లుగా సరఫరా చేస్తున్నాడు. అయితే పాలువిరిగిపోకుండా శవాలను భద్రతపరచడానికి ఉపయోగించే ఫార్మల్‌హైడ్ సుక్రోజ్ అమోనియా సల్ఫేడ్ రసాయనాలు కలుపుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఆ రసాయనాలు కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అతనిని పోలీసులకు అప్పగించారు. ఇలా పట్టుబడడం ఇది మొదటిసారి కాదు, చివరిసారి కూడా కాకపోవచ్చు. కల్తీచేసి పట్టుబడి జైలుకు వెళ్లివచ్చినవారు కూడా తిరిగి అదేవ్యాపారంలో కొనసాగుతున్నారు. ప్రజలప్రాణాలతో ఆటలాడుకుంటున్న ఈ కల్తీని నిరోధించడానికి నిర్మాణాత్మక చర్యలుచేపట్టి కల్తీ పునరావృతం కాకుండా చేయలేకపోతున్నారు. ఈ కల్తీ ఎక్కడో మూడోకంటికి తెలియకుండా ప్రజలకు చేరుకుంటున్నదా అంటే అదేమీ లేదు. నగరాల్లో సైతం పెద్దఎత్తున కల్తీ జరుగుతున్నది. ప్రజలు నిలువుదోపిడీకి గురవుతున్నారు. ఆర్థికపరంగా నష్టపోతేపోయారు. ఆరోగ్యాన్ని కోల్పోతున్నారు. కేన్సర్, క్షయ లాంటిరోగాలకు కూడా గురై కోలుకోలేక ఏళ్లతరబడి మంచానికి అంకితమై అసువులు బాస్తున్నారు. నిరుపేదల దగ్గర నుండి కోటీశ్వరుల వరకు వాడే టీ పొడిలో కూడా భారీగానే కల్తీ జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. దేశవ్యాప్తంగా యేటా టీపొడి దాదాపు నలభై కోట్ల కిలోలవరకు వాడుతున్నట్లు అంచనా. తెలుగు రాష్ట్రాల్లో మూడుకోట్లకుపైగా వినియోగిస్తున్నట్లు అధికార వర్గాలను బట్టి తెలుస్తున్నది. జీడిమామిడికాయల పైపొర తోపాటు ఆకులను ఎండబెట్టి పొడిచేసి కలుపుతున్నారు. జీడి మామిడితోటలు విస్తారంగా ఉండే ఉత్తరకోస్తా ప్రాంతంలో ఈ కల్తీ కార్యక్రమం కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. దీనికితోడు ఇష్టానుసారంగా ఇనుపరజన్‌ను కలుపుతున్నారు. ఇందువల్ల తూకం కూడా బాగాపెరిగే అవకాశం ఉంది. ఇక అసోం తదితర ప్రాంతాల నుండి వచ్చే టీపొడిలో క్యాషూ హస్క్‌ను కలుపుతున్నారు. మరి కొన్ని ప్రాంతాల్లో హోటళ్లలో వాడేసిన టీపొడిని సేకరించి అందులో కొత్త పొడిని కలిపి ఇనుపరజను జోడించి అమ్ముకుంటున్నారు. ఈ విషయాలు ఏమీ కొత్తవి కాదు. అప్పుడప్పుడు అధికారులు చేసిన దాడుల్లో బయటపడుతూనే ఉన్నాయి. గిరిజన ప్రాంతాలు, కుగ్రామాల్లో అమ్ముతున్న టీ పొడి గురించి ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. ఇలాంటి టీపొడి వాడితే తొలిదశలో అజీర్ణ సమస్యతో ప్రారంభమై క్రమంగా అల్సర్‌గా మారి తుది దశలో కేన్సర్‌కు దారితీసే ప్రమాదం ఉందని డాక్టర్లే చెబుతున్నారు. అలాగే ప్రజలు నిత్యంవాడే కారం, పసుపు, నూనెల్లో కూడా కల్తీ అదుపు లేకుండాపోతున్నది. కారం పొడిలో రంపపుపొట్టు, కందిపొట్టు కలుపుతున్నారు. ప్రభుత్వ వసతిగృహాలకు సరఫరా చేస్తున్న సరుకులను ఒకసారి తనిఖీచేస్తే అనేక ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వస్తాయి. మందుల్లో కల్తీ అదుపు లేకుండా పోతున్నది. కల్తీని అరికట్టకుండా ప్రజలందరిని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేయాలనే లక్ష్యం ఎన్నటికీ నెరవేరే అవకాశంలేదు. పాలకులు ఈవిషయంలో ఇప్పటికైనా దృష్టిపెట్టి మనిషి మనుగడకే సవాల్‌గా మారుతున్న ఈ కల్తీని అరికట్టాల్సిన అవసరంఉంది. ఈ బాధ్యతను ప్రభుత్వంపైనే వదిలివేయకుండా స్వచ్ఛందసంస్థలు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజలు కలిసికట్టుగా నడుం బిగించాలి.

> రాజు కూడా నాలాంటి మనిషే అనుకుంటాను. పుష్పం వాసన ఇద్దరికీ ఒకే విధంగా ఉంటుంది.



షేక్స్పియర్

> మానవుడు పక్షిలా ఆకాశంలో ఎగరడం, చేపలా నీటిలో ఈదడం నేర్చుకున్నాడు. కానీ మనిషిగా భూమ్మీద బతకడం నేర్చుకోలేదు.



బెట్రాండ్ రస్సెల్

## ప్రజావాక్కు



### ఉక్రోష వీరులతో ఉపద్రవం

కొంతమంది నాయకులు ఉక్రోష వీరులు గెలిస్తే అహంకారం, ఓడిపోతే ఉక్రోషం. ఓడిపోయినప్పుడు తమలోతాము ఉడుక్కుంటే ఎవరికీ నష్టం లేదు. అలాకాకుండా గుండెలు బాదుకుంటూ వీలైనంత నష్టాన్ని అందరికీ కలిగించాలనుకుంటేనే ప్రమాదం. అలాంటి ధోరణిని ఎక్కడున్నా ఛీకొట్టి తప్పుపట్టాల్సిన అవసరం ఉంది. ప్రజాస్వామ్యానికి, ప్రజాభిప్రాయానికి విలువనివ్వని ధోరణి సమాజానికి చేటు. బ్రెజిల్‌లో నిన్నటి దాకా అధ్యక్ష పీఠంపై ఉన్న మితవాది బొల్సనారో అధ్యక్ష ఎన్నికల్లో ఓడిపోయాడు. కొత్త అధ్యక్షుడిగా లులాని ప్రజలు తమ తీర్పుద్వారా పట్టంకట్టారు. ఓటమి రూఢీ అయిన క్షణమే బొల్సనారో ఎన్నికల ప్రక్రియనే తప్పుపట్టాడు. అందరూ కలిసి కుట్ర చేసి తప్పుడు ఫలితాల్ని తెప్పించారంటూ ఆ ఫలితాల్ని ఫేక్‌గా ప్రచారంచేశాడు. తన మద్దతుదారుల్ని రెచ్చగొట్టి తాను అమెరికా యాత్ర చేపట్టాడు. ఆ మహానుభావుడి అనుచరగణం అక్కడి పార్లమెంట్‌ని, సుప్రీంకోర్టుని చుట్టుముట్టి విధ్వంసం సృష్టించింది. అయినా వారినివారించిన పాపానపోలేదు. పెద్దమనిషి ఓడిపోగానే చేసిన నిర్వాకమిది.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### శబ్దకాలుష్యం

శబ్దకాలుష్యం వలనచెవిలోని కర్ణభేరికూడా నిత్యం తట్టుకోలేకపోతుంది. ప్రకటనలు, ప్రసంగాలు, ఊరేగింపులు, ఉత్సవాలు, మైకులు, డీజే శబ్దాల వలన ప్రజల వినికిడి సమస్యలుఎదుర్కొంటున్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, పోటీ పరీక్షల కోసం, వార్షిక పరీక్షల కోసం సిద్ధం అవుతున్నారు. గ్రామాలలో పట్టణాలలో అధికారులు అధిక శబ్దం చేసే వారికి నోటీసులుజారీ చేయాలి. ప్రజలను శబ్దకాలుష్యం నుండి రక్షించాలి. దీనివలన పసిపిల్లల నుండి పండు ముదుసలి వరకు న్యాయం చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### సెల్‌ఫోన్ మోజులో యువత

నేటి యువత సెల్‌ఫోన్ మోజులో ఎక్కువగా పడిపోతున్నారు. ఇంటర్ విద్యను అభ్యసించే వారు తమకు తప్పకుండా సెల్ ఫోన్ కావాలని తల్లిదండ్రులపై భారం పెడుతున్నారు. మధ్య తరగతి కుటుంబాలకు ఇది శక్తికి మించిన భారం అవుతుంది. సెల్‌ఫోన్‌లపై యువత ఎక్కువగా ఆధారపడకూడదు. ఒకవేళ పాఠ్యాంశాలకు సంబంధించిన విషయాలు తెలుసుకోవాలంటే ఒక గంటపాటు కంప్యూటర్ నుంచి తీసుకున్న చాలా బాగుగా ఉంటుంది. సెల్‌ఫోన్‌ను కాలేజీల్లో అనుమతించరాదు.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### గోవధను నిషేధించాలి

తూర్పుగోదావరి జిల్లా గొల్లప్రోలు జాతీయ రహదారి మీదుగా రాష్ట్రంలో ఇతర ప్రాంతాల నుండి నిత్యం ట్రావెలర్స్ టెంపోలో వందలకొద్ది గోవులను అక్రమంగా రవాణా చేస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొంత మంది అక్రమ వ్యాపారస్తులు అన్ని నిబంధనలకు నీళ్లొదిలి ఒడిశా, మధ్యప్రదేశ్‌ల నుండే కాకుండా రాష్ట్రంలో కొత్తవలస, పార్వతీపురం, శ్రీకాకుళం, నర్సీపట్నం, పాడేరు మున్నగు ప్రాంతాల నుండి టెంపో వాహనాలలో వందల సంఖ్యలో గోవులను తాళ్లతో కట్టేసి, చోటులేకపోయినా కుక్కేసి అమానవీయంగా సామర్ల కోట, పిఠాపురం ప్రాంతాలలో ఉన్న పశువుల కబేళాలకు అక్రమంగా తరలిస్తున్నారు. ఇక్కడ పశువులను అతి కిరాతకంగా వధించి మాంసాన్ని ప్యాకింగ్ చేసి తరలిస్తున్నారు. పరమ పవిత్రమైన పుణ్యక్షేత్రాలకు అలవాలమైన పిఠాపురం, సామర్లకోట ప్రాంతాలలో గోవధ జరుగుతుండడం పట్ల స్థానికులకు తీవ్రఆగ్రహంవ్యక్తంచేస్తున్నారు. నిత్యం గోవధ చేస్తూ పశు వ్యర్థాలను రోడ్లపైనే పడేస్తున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రాథమిక తరగతులకు వర్ణమాల

ప్రభుత్వం ప్రాథమిక తరగతులకు తెలుగు పాఠ్యాంశంగా వర్ణమాల గుణింతాలు కనీసం ఐదో తరగతి వరకు ముద్రించాలి. అలాగే తెలుగు హిందీ పాఠ్యాంశంగా ప్రాథమిక పాఠశాలల్లో ఐదో తరగతి దాకా వర్ణమాల గుణింతాలు పాఠ్యాంశంగా పెట్టడంమంచిది. ఎందుకంటే ఒకటి, రెండు తరగతుల్లో విద్యార్థులు పూర్తిగావర్ణమాల గుణింతాలు నేర్చుకున్నా మరిచిపోయే అవకాశంఉంటుంది. కావునప్రభుత్వం ఐదోతరగతిదాకా పాఠ్యాంశంగా తెలుగు హిందీ సబ్జెక్ట్‌లకు వర్ణమాల గుణింతాలు ముద్రించాలి.

-డి.చాంద్‌బాషా, కర్నూలు

### కేంద్ర పథకాలకు గ్రహణం!

రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా సమకూర్చవలసిన నిధులు విడుదల చేయకపోవడంతో పలు కేంద్ర అభివృద్ధి పథకాలు రాష్ట్రంలో అమలు కాని దుస్థితి నెలకొంది. తాజాగా కేంద్రం 70 శాతం నిధులు సమకూర్చే సాగునీటి పథకాలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన 30 శాతం నిధులు ఇవ్వకపోవడంతో కేంద్రం అప్రతిపాదితసాగునీటి ప్రాజెక్టులకు నిధులుఇవ్వడం లేదు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితికి వ్యవసాయ రంగమే కీలకం. అలాంటి కీలక రంగంపై నిధులు వెచ్చించకుండా ఉదాసీనంగా ఉండటం పాలకుల బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతున్నది.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# స్మార్ట్‌ఫోన్లు జన జీవనానికి వరమా! శాపమా?

**సెల్‌ఫోన్ల ద్వారా విస్తరిస్తున్న చెడును కృత్రిమ మేధస్సు ద్వారా కట్టడి చేసే బాధ్యతను త్రికరణశుద్ధిగా ప్రభుత్వాలు నిర్వర్తించాల్సి ఉంది. ఈ క్రమంలో దేశ మొబైల్‌ఫోన్ల ప్రపంచంలోకి 5జి ఐదోతరం అట్ట హాసంగా అడుగిడుతున్న వేళ ఊహాకందని వేగంతో సోషల్ లైఫ్‌లో అది సృష్టించబోయే విధ్వంసంతోపాటు అతిభయంకర మైన రేడియేషన్‌తో వివిధ జీవరాశుల మనుగడయే ప్రశ్నార్థకంగా మారు తుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నవేళ స్మార్ట్‌ఫోన్ల ఆకర్షణతో కొట్టుకుపోతున్న పౌర సవజాన్ని ప్రభుత్వాలెలా కాపాడతాయో కాలమే తేల్చి చెప్పాల్సి ఉంది.**

నీలం సంపత్

అప్పుడెప్పుడో కూడు, గూడు, గుడ్డ మానవ మనుగడకు అత్యవసరాలైన వస్తువులుగా అర్థశాస్త్రవేత్తలిచ్చిన నిర్వచనాన్ని తిరగరాస్తూ సదరు వస్తువులకు స్మార్ట్‌ఫోన్లని జతచేయడమే కాకుండా వాటిని మానవజాతి చరిత్రను మార్చే అల్లావుద్దీన్ అద్భుతదీపంగా అభివర్ణించకతప్పదు. రమారమి 140 కోట్ల ఈ దేశ జనాభాలో మూడు పూటలా కాదు కనీసం రెండు పూటలా కూడా కనీస పోషక విలువలతో కూడిన ఆహారాన్ని పొందలేకపోతున్న వారి శాతం 12.4 శాతం. ఇకపోతే ఈ దేశ ప్రజల్లో 95 శాతంమంది ప్రజలు మొబైల్ ఫోన్లను ఉపయోగిస్తున్నారు. అందులో 75 శాతం మంది స్మార్ట్‌ఫోన్లను వినియోగిస్తుండడం గమనార్హం. కేవలం ఐదు శాతం మంది ప్రజలకు మాత్రమే మొబైల్ ఫోన్లు అందుబాటులోలేవు. అంటే ఆకలి తీర్చుకునే శక్తి లేనివారిలో సైతం 7.4 శాతం మంది మొబైల్ ఫోన్లను ఉపయోగిస్తున్న వైనం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. నిన్నటి తరం పిల్లలు చాక్లెట్ కావాలని మారం చేసేవారు. కానీ ఈ తరం పిల్లలు ట్యాబ్ లేదా మొబైల్ కావాలని డిమాండ్ చేయడాన్నిబట్టి సెల్‌ఫోన్ల వాడకం ఏ స్థాయికి ఎదిగిందో సులభంగానే అర్థంచేసుకోవచ్చు. క్యాష్ లావాదేవీలను క్రమక్రమంగా మరుగునపరుస్తూ మొబైల్ బ్యాంకింగ్‌కు ఊపిరులూదుతూ ఫోన్‌పే, గూగుల్‌పే, పేటియమ్ లాంటి అన్ని ఈ పేమెంట్స్‌కి యూ.పి.ఐ సౌకర్యంతో అనుసంధానకర్తగా మారుతున్న మొబైల్ ఫోన్లు లేని ఆర్థిక వ్యవస్థకు మనుగడే లేదని చెప్పక తప్పదు. ఇన్ఫర్మేషన్ ఎక్స్ఛేంజ్‌లో తనకు తానే సాటిగా ఊహించని వేగంతో, ఎక్యూరసీతో సమాచారాన్ని ఓ ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ఓ వ్యక్తినుంచి మరోవ్యక్తికి చేరవేస్తున్న వైనం నిస్సందేహంగా అభినందనీయమే. మరోవైపు ఉదయం నిద్ర లేపే అలారంతోపాటు బ్రేక్‌ఫాస్ట్‌ని అందించే స్విగ్గీ, జొమాటోలతోపాటు ఇంటిల్లిపాదికి అవసరమైన రేషన్‌ను, సేవలనూ సమకూర్చే అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ మింత్ర, రెడ్‌బస్, ఐ.ఆర్.సి.టి.సి, టిఫోలియో, ఆర్.టి.ఏ.యమ్, వ్యాలెట్ లాంటి అనేక ప్రభుత్వ ప్రైవేట్ యాప్‌ల సేవలు సెల్‌ఫోన్ల ద్వారానే లభ్యమవుతుండడం గమనార్హం. ఇకపోతే స్మార్ట్‌ఫోన్లకు ఆరోప్రాణంగా భావించే ఇంటర్‌నెట్ సదుపాయాన్ని కలిగించడం కోసం దేశవ్యాప్తంగా ఇబ్బడిముబ్బడిగా నిర్మిస్తున్న సెల్‌టవర్లు వెదజల్లుతున్న రేడియేషన్ ఆ పరిసర ప్రాంతాలలో తిరుగాడే మనుషులకే కాదు అన్ని జీవరాశులకు అంచనాలకు మించిన హానిని కలిగిస్తోంది. పది నెలల పిల్లల నుండి పండుముదుసలి వరకు సెల్‌ఫోన్ లేని జీవితం జీవితమే కాదనే విధంగా వ్యవహరించడానికి కారణం కారుచౌకగా ఇంటర్‌నెట్ సుదపాయం లభించడంతోపాటు కలల ప్రపంచంలోకి వారిని తీసుకెళ్లే శక్తిని కలిగి ఉండడమే. అమ్మమ్మలూ, నానమ్మలు చందమామ రావే, జాబిల్లిరావేకి చెల్లుచీటి చెప్పి సెల్‌ఫోన్లలో పాటలు పెట్టి చిన్న పిల్లలకు ఉగ్గూ, పాలు అందిస్తుండడం ఆధునిక నాగరికతలో భాగమైంది. టీనేజ్ పిల్లలూ, యువతా వీడియోగేమ్‌లు, పబ్జీగేమ్‌లూ, ఆన్‌లైన్ రమ్మీలు, ఇతర గేమ్‌లతోపాటు టిక్‌టాక్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్, స్నాప్ షాట్, టెలిగ్రామ్, ట్విట్టర్, మెసెంజర్, క్యాప్ కాట్ వీడియో, ఎడిటర్, బిజినెస్, స్పాటిఫై లాంటి సోషల్ మీడియా నెట్‌వర్క్‌ల్లో మూవీస్, మెసేజ్, మస్తీలూ, ఛాటింగ్‌లతో హ్యాంగ్ ఔట్ మత్తులో అల్లాడుతున్నారు. సీనియర్ సిటిజన్లుగా కుటుంబ సభ్యుల మధ్య ప్రేమానురాగాల హారంలో దారంగా మారాల్సిన పెద్దవాళ్లు సైతం అందరినీ గాలి కొదిలి సెల్‌ఫోన్లకు బానిసలుగా మారుతున్న వైనం దిగ్భ్రాంతిని గొలుపుతోంది. మరోవైపు దేశాధినేత చొరవతో సెల్ఫీవిత్ స్టూడెంట్స్‌తో ప్రారంభమైన సెల్ఫీల కార్యక్రమం పుణ్యమా అని సెల్‌ఫోన్ల వినియోగదారులనేకమంది వెర్రిగా సెల్ఫీలకు ఎగబడి ప్రమాదాలకు



గురై విలువైన ప్రాణాలను కోల్పోతున్నవైనం అత్యంత బాధాకరం. ఇన్‌స్టంట్‌లోన్ యాప్‌లూ సబైర్ నేరగాళ్ల దుశ్చర్యలతో ఫొటోల మార్ఫింగ్‌లూ, ఆన్‌లైన్ దోపిడీలతో మానసిక వేదనకు గురవుతున్న సెల్ వినియోగదారులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ పేపర్, ఈ మార్కెటింగ్, ఈ కామర్స్ లాంటి ఇంటర్నెట్ ఆధారిత మొబైల్ యాప్‌లే నేటి ప్రపంచ గమనాన్ని శాసిస్తున్న వైనం లోక విదితమే. సోషల్ నెట్‌వర్కింగ్‌ల పుణ్యమా అని పట్టుమని పది మంది స్నేహితులను కలిగివుండే అవకాశమే లేని యువత సైతం వివిధ సోషల్ మీడియాల ద్వారా వేలాదిమందితో స్నేహాన్ని కొనసాగిస్తూ తద్వారా తమ వ్యక్తిగత సమాచారాన్ని వారికి చేరవేస్తూ వారిచ్చే లైక్‌ల కోసం, షేర్‌ల కోసం వెంపర్లాడుతూ విలువైన సమయాన్ని వృధాచేసుకోవడమే కాకుండా కొంత మంది మోసగాళ్ల వలలో చిక్కుకుని విలవిల్లాడుతున్నారు. తిండి, నిద్ర, విశ్రాంతులకు దూరమై ఏ పనిపై మనస్సుని లగ్నం చేయలేక తీవ్రమైన మానసిక ఒత్తిళ్లతో జీవనాన్ని కొనసాగిస్తున్నవైనం ఆందోళనకలిగిస్తోంది. ఇక ప్రభుత్వ కార్యాలయాలన్నింటిలోనూ అన్నిస్థాయిల్లో పనిచేస్తున్న ఉద్యోగులు పని వేళల్లో సైతం పనికి పాతరేసి సెల్‌ఫోన్లతో సమయాన్ని వెల్లిబుచ్చుతున్న వైనం బహిరంగ రహస్యమే. వీధుల వెంటా, వాహనాలను నడిపేటప్పుడు, చివరకు బాత్‌రూమ్‌లో సైతం, అప్పుడప్పుడని కాదు ఎల్లవేళలా ఆడా, మగా తేడా లేకుండా మనుషులందరి శరీరంలో భాగంగా మారుతున్న మొబైల్ ఫోన్లు అత్యంత భయంకరమైన బాక్టీరియాను కలిగివుంటూ సృష్టిస్తున్న విధ్వంసం అంతా ఇంతా కాదు. మనుషులను యంత్రాలుగా మారుస్తూ, కుటుంబ సభ్యులు తలా ఒక సెల్‌ఫోన్‌తో ఒకే ఇంట్లో నివసిస్తున్నా వారి మధ్య ఆశించిన ప్రేమానురాగాలు లేకుండా ఎవరి ఫోన్‌తో వారు కాలం గడుపుతున్నారు. ఫలితంగా కుటుంబ కలహాలకు ఊపిరిపోస్తూ, నిద్రలేమితో ఫోన్ ఫోబియా చట్రంలో బిగించి రేడియేషన్‌తో కేన్సర్ లాంటి భయంకరమైన రోగాలతో వినియోగదారుల ఆరోగ్యాన్ని పాడుచేయడంతోపాటు వారి డి.యన్.ఏపై సైతం ప్రభావాన్ని చూపుతున్న వైనం దిగ్భ్రాంతిని గొలుపుతోంది. కరోనా కాలంలో ఫిజికల్ డిస్టెన్స్ మెయింటెన్ చేయడం తప్పనిసరై విద్యాసంస్థలన్నీ మూసివేసిన సందర్భంలో సుదీర్ఘకాలంపాటు విద్యార్థులు తరగతుల్లో విద్యాబోధనకు దూరమైనప్పుడు ఆన్‌లైన్‌ద్వారా విద్యాబోధన కోసం సెల్‌ఫోన్లు లెర్నింగ్ యాప్‌లతో విద్యార్థుల విద్యావసరాలను తీర్చడానికి ఎంతగానో తోడ్పడిన వైనం బహిరంగ రహస్యమే. ఆన్‌లైన్ తరగతులు ప్రత్యక్ష విద్యాబోధనకు సరైన ప్రత్యామ్నాయం కాకపోయినప్పటికీ తప్పని సరి పరిస్థితుల్లోతాత్కాలిక వెసులుబాటు కోసం ఆమార్గమే శరణ్యమైంది. అనుకోని పరిస్థితుల్లో అనివార్యంగా ప్రారంభించిన ఈ చర్య అదనంగా లక్షలూ, కోట్లాది మంది విద్యార్థులకు సెల్‌ఫోన్‌ను పరిచయం చేయడం గమనార్హం. నిజానికి ఓ లక్ష్యంకోసం మొదలైన సెల్‌ఫోన్ల అలవాటు ఈ రోజు వారిని ఆ లక్ష్యానికి దూరం చేసి, అశ్లీల విడియోలు, ఆన్‌లైన్ గేమ్‌ల్లాంటి దురలవాటుకు బానిసలుగా మార్చిందని సగటు తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. లింగ, వయోభేదం లేకుండా ఆధునిక మానవుల జీవనాన్ని అత్యధికంగా ప్రభావితం చేస్తున్న ఈ బహుళ ప్రయోజన దాయకమైన ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్‌కు శాస్త్రసాంకేతిక విజ్ఞానపు ఫలాలను మానవాళికి అందిస్తూ వారికి ఓ అద్భుతమైన జీవితాన్ని కానుకగా ప్రసాదించే శక్తి ఉండడం గమనార్హం. దానితోపాటు మానవీయ విలువలను విధ్వంసం చేస్తూ ఈ సమాజాన్ని అమానవీయంగా మార్చి అర్థాంతరంగానే మానవ జీవితాన్ని అంతం చేసే దుష్టశక్తి కూడా ఉందనే సత్యాన్ని జీర్ణించుకోకతప్పదు. అందుకే సెల్‌ఫోన్ల ద్వారా విస్తరిస్తున్న చెడును కృత్రిమ మేధస్సు ద్వారా కట్టడి చేసే బాధ్యతను త్రికరణశుద్ధిగా ప్రభుత్వాలు నిర్వర్తించాల్సి ఉంది. ఈ క్రమంలో దేశ మొబైల్‌ఫోన్ల ప్రపంచంలోకి 5జి ఐదోతరం అట్టహాసంగా అడుగిడుతున్న వేళ ఊహాకందని వేగంతో సోషల్ లైఫ్‌లో అది సృష్టించబోయే విధ్వంసంతోపాటు అతిభయంకరమైన రేడియేషన్‌తో వివిధ జీవరాశుల మనుగడయే ప్రశ్నార్థకంగా మారు తుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నవేళ స్మార్ట్‌ఫోన్ల ఆకర్షణతో కొట్టుకుపోతున్న పౌర సవజాన్ని ప్రభుత్వాలెలా కాపాడతాయో కాలమే తేల్చి చెప్పాల్సి ఉంది. ●

# అపహాస్యం పాలవుతున్న ప్రజాస్వామ్యం

ఐ.పి.రావు

ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో కొత్త ఒరవడులు, విపరీతమైన ధోరణులు పెచ్చుమీరుతున్నవేళ ప్రజాస్వామ్యవాదులు అంతా ఉలిక్కిపడుతున్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగి, ఫలితాలు అనంతరం కొత్త పార్టీలు అధికారంలోకి వస్తున్న తరుణంలో, అప్పటివరకూ అధికారం చెలాయించిన పార్టీ నాయకులు కార్యకర్తలు విధ్వంసం సృష్టిస్తూ ఆయా దేశాల్లో అరాచకాలకు పునాదులు వేస్తూ, నూతనంగా ఏర్పాటు అయిన ప్రభుత్వాలను అస్థిరత చేయడానికి ప్రయత్నాలు చేయడంపట్ల మిగిలిన ప్రజాస్వామ్యదేశాలు అవాక్కవుతున్నాయి. రెండు సంవత్సరాల క్రితం ప్రజాస్వామ్యదేశంగా పేరుపొందిన అమెరికాలో ట్రంప్ ఓడి, జోబైడెన్ అధికారం చేపట్టే సమయంలో ట్రంప్ మద్దతు దారులు ఎంత అలజడి సృష్టించినారో మనం అందరం ప్రత్యక్షంగా చూశాం. సాక్షాత్తు దేశ అధ్యక్షుడు భవనాన్ని కూడా తమ ఆధీనంలో తీసుకోవడానికి ఎన్నిరకాల దాడులు చేశారో ప్రపంచపౌరులు అందరికి తెలిసిందే. నేటికీ అమెరికాలో పలుప్రాంతాల్లో ఈ అసంతృప్తి జాడలు కనపడుతున్నాయి. దీని వెనుక అప్పటివరకూ అధికారంలో ఉన్నప్రభుత్వాధినేతలు, పార్టీలే అని చెప్పకనే తెలుస్తోంది. ఇక ప్రస్తుతం దక్షిణ అమెరికా ఖండంలోని 'బ్రెజిల్'లో అ పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఇటీవల ఈ దేశంలో జరిగిన ఎన్నికల్లో నియంతగా పాలించిన బొల్సినారోను ప్రజలు తమ ఓటు ద్వారా బుద్ధిచెప్పి, లులాకు విజయం అందించిన విషయం తెలిసిందే. అయితే గతవారంలో అధికారం చేపట్టిన లులా ప్రభుత్వాన్ని అస్థిరపరచడానికి, మొన్నటి వరకూ అధికారం చెలాయించిన బొల్సినారో మద్దతుదారులు అధ్యక్ష భవనం ఇతర ప్రాంతాల్లో హింసా పద్ధతులకు పాటుపడుతూ విధ్వంసం సృష్టిస్తూ, ఆ దేశవ్యాప్తంగా అలజడి సృష్టించడం పట్ల సర్వత్రాఉత్కంఠం నెలకొంది. ఇటువంటి చవకబారు పనులకు ప్రజాస్వామ్యవాదులు అంతా చెక్ పెట్టాలి. ఇటువంటి విధ్వంసాలను, వీటిని వెనుక ఉండి నడిపించే శక్తులను, వ్యక్తులను కఠినంగా శిక్షించాలి. ముఖ్యంగా



ప్రజాస్వామ్యం అంటే ఎన్నికలు, ప్రజలతీర్పు. వీటిని గౌరవించే వారే ప్రజాప్రతినిధులు, నాయకులు. అంతేగానీ ఓడినా గెలిచినా మేమే అధికారంలో ఉండాలనే నాయకులు సాక్షాత్తు నియంతలతో సమానం. ఇటువంటి నైజం కలవారిని శాశ్వతంగా అధికారానికి దూరంగా ఉంచాలి. ప్రజలకు నిస్వార్థంగా, ఉపయోగకరంగా పనిచేసిన ప్రభుత్వాలను, పార్టీలను, నాయకులను ప్రజలు ఎల్లప్పుడూ గెలిపిస్తారు అని చరిత్ర చెబుతోంది. ముఖ్యంగా మనదేశంలో సుమారు 30సంవత్సరాలు పశ్చిమబెంగాల్‌ను పాలించిన సిపియంపార్టీ, జ్యోతిబసును, అలాగే వరుసగా రెండు పర్యాయాలు కేరళలో సిపియం పార్టీవిజయన్ సారథ్యం, ఢిల్లీలో ఆప్ సర్కార్ కేజ్రీవాల్ నేతృత్వం మన చూస్తూనే ఉన్నాం. కావున ప్రజాస్వామ్య వ్యవస్థకు వెన్నెముక ఎన్నికలను, ఫలితాలను నేటికాలంలో అందరూ గౌరవించాలి. ప్రజాతీర్పులకు శిరస్సువంచి ఆమోదించాలి. పరిణితి చెందిన ప్రజాస్వామ్యవాదులుగా పేరుగాంచాలి. వారు అధికారంలో ఉన్న కాలంలో చేసిన పొరపాట్లకు నెమరువేసుకుంటూ, తదుపరి ఎన్నికలలో సరిదిద్దుకునే విధంగా ముందుకు సాగాలి. ప్రజల అభిమానాన్ని చూరగొనాలి. అంతేకానీ ప్రజలు ఇచ్చిన తీర్పును అపహాస్యం చేసేందుకు ప్రయత్నించి, ప్రజలకు మరింత దూరం కాకూడదు. ఇకనైనా ఓటమిని హుందాగా తీసుకుని, చేసిన పొరపాట్లను సరిదిద్దుకుని, ప్రజలకు మరింత మెరుగ్గా సేవలు అందించి భవిష్యత్తులో ప్రజాస్వామ్య పద్ధతిలో గద్దెఎక్కే ప్రయత్నాలు చేయడం శ్రేయస్కారం. లేనియెడల వారి భవిష్యత్తు రాజకీయ జీవితం మరింత దుర్భరం అవుతుంది అని గ్రహించాలి. ప్రజాతీర్పేనాయకులను, పార్టీల భవిష్యత్‌ను నిర్ణయించేది అనిఅందరూ గ్రహించాలి. గౌరవించాలి. ప్రభుత్వ కార్యాలయాలు, సంపద అంటే ఆ దేశాల ప్రజల ఆస్తి అని గ్రహించాలి. అసంతృప్తితో ఆ ఆస్తులను ధ్వంసం చేయడం ఆ దేశాలను అన్ని రకాలుగా, అన్ని రంగాల్లో వెనుకబాటు పట్టించడానికి కారణం అవుతుంది అని గ్రహించాలి. ఇకనైనా గద్దెదిగిన నాయకులు గుణపాఠాలు నేర్చుకుని, ఎన్నికల ఫలితాలను, కొత్త ప్రభుత్వాలను గౌరవించాలి. ప్రభుత్వాలు చేసేతప్పులను ప్రజాస్వామ్య పద్ధతిలోఎండగట్టాలి. అధికార పార్టీనేతలు చేస్తున్న తప్పులను, బలహీనతలను ప్రతిపక్షాలు తమకు బలంగామలుచుకుని, ప్రజామోదం ద్వారా తిరిగి అధికారంలోకి రావడానికి ప్రయత్నాలు చేయడం మంచిది. ●

# జనాభా పెరుగుదల దేశాభివృద్ధికి ఆటంకం!



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

బీహార్ ప్రభుత్వం ఇటీవల కులాల వారీగా జనాభా సేకరణ ద్వారా వారి ఆర్థిక సామాజిక రాజకీయ అభివృద్ధిని లెక్కించడాన్ని ఒక మహత్తర కార్యంగా చేపట్టినారు. ఎందుకంటే స్వాతంత్ర్యం అమృత మహోత్సవాల నాడు దేశంలో ఎవరు ఏ మేరకు స్వదేశీ పాలనలో అభివృద్ధి ఫలాలు అందుకున్నారు? ఎవరు అభివృద్ధిలో సమ్మిళితమైనరో? వృద్ధి ఫలాలు ఎవరు పొందలేకపోయారో ఇలాంటి వాటిని అంచనా వేయడానికి కులాల వారీగా జనాభా సేకరణ దేశంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టితే దేశ ప్రజల ఆర్థిక స్థితిగతులు తెలుసుకునేందుకు వీలవుతుంది. ప్రపంచ దేశాలలో మనం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అంటే సరిపోదు. జనాభారీత్యా కూడా మనం తొందరలో ప్రపంచంలోనే మొదటి స్థానంలోకి వెళ్లిపోతున్నాం. అందుకే మనం జనాభా రీత్యా అందరి ఆర్థిక స్థితిగతులు తెలుసుకోవాలి. గత రెండు సంవత్సరాలుగా భారత ప్రభుత్వం 85 కోట్ల మందికి ఉచితంగా రేషన్ పంపిణీ చేసిందని మరువరాదు. విభజించు పాలించు విధానంతో కులాల మధ్య చిచ్చుపెడుతూ మతాల మధ్య చిచ్చుపెడుతూ పాలన సాగించే విధానానికి స్వస్తిచెప్పి ఏ కులం వారు ఏ మతం వారు వృత్తి ఉద్యోగ ఆదాయాలలో వెనుకబడిపోయారో లేదా ముందంజలో ఉన్నారో అనే దానిని తెలుసుకోవాలంటే కుల జన గణన సేకరణను చేపట్టడం ప్రభుత్వాల తక్షణ కర్తవ్యం. వెనుకబడిన కులాలతోపాటు అగ్రవర్ణాల వారికి కుల కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే అన్ని వర్గాల వారికి అభివృద్ధి అందిరాదనేది తెలుసుకోవాలి. ఇప్పటికీ దేశంలో ఎన్నో సామాజిక వర్గాలకు కనీస సదుపాయాలు అందడం లేదనే వాస్తవాన్ని గ్రహించాలి. ఇది తెలియాలంటే కులాల వారీగా లెక్కలు కావాలి. ముఖ్యంగా జనాభాలో 52 శాతం ఉన్న బిసిలు ఆర్థిక స్థితిగతులు తెలుసుకోవాలి. 2011లో యూపిఏ ప్రభుత్వం కులాల జనాభా లెక్కల సేకరణను ఆక్షేపం లేకుండా సమ్మతించి శాస్త్రీయంగా చేపట్టగా 2016లో గ్రామీణ అభివృద్ధి పార్లమెంటరీ జనాభా లెక్కలు ఎటువంటి తప్పులు లేవని తేల్చింది. అయితే ఎన్డీయే ప్రభుత్వం ఈ జనాభా లెక్కలను బయటపెట్టకపోగా ఆ జనాభా లెక్కలు తప్పుడు తడకలని సుప్రీంకోర్టుకు తెలియచేసింది. కొత్తగా జనాభా లెక్కల సేకరణ చేపట్టను లేదు. బ్రిటిష్ పాలనలో 1931లో జనాభా లెక్కల ప్రకారం 4417 కులాలను గుర్తించి లెక్కించినారు. మన సామాజిక శాస్త్రవేత్తల ప్రకారం 6400



కులాలు, ఆరు మతాలు, 1618 భాషలు దేశంలో ఉన్నాయి. 2011లో సామాజిక ఆర్థిక కులాల లెక్కలలో 46 లక్షల కులాల పేర్లు ఉన్నాయి. ఒక్కో కులానికి ఎన్నో ఉపకులాలు ఉన్నా ఇన్ని కులాలు ఎలా ఏర్పడ్డాయో ఈ కులాల గణన ద్వారా వారి ఆర్థిక స్థితిగతులు లెక్కించకపోతే మన పాలకులు ప్రజలను ఎలా అభివృద్ధిలో మమేకం చేయగలరు? దేశంలో అనేక గణాంకాల వివరణ ప్రకారం కుల సంఘాల ప్రకారం 80 శాతం జనాభా ప్రభుత్వ రాయితీలతో అభివృద్ధిలోకి రావాలని తాపత్రయపడుతున్నారు. దీనికి ప్రధాన కారణం పెరుగుతున్న జాతీయ ఆదాయాలు అందరికీ అందడం లేదు. ప్రభుత్వ ఉద్యోగాలు గణనీయంగా తగ్గిపోయాయి. పేదరికం పెరిగిపోయింది. మానవ అభివృద్ధి రీత్యా అత్యంత అల్పంగా ఉన్న దేశం మనది. స్థూల జాతీయోత్పత్తి రీత్యా ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నప్పటికీ మానవాభివృద్ధి రీత్యా 2021-22లో ఐక్యరాజ్య సమితివారు చేపట్టిన నివేదిక ప్రకారం 191 దేశాలలో మనదేశం ర్యాంకు 132గా ఉన్నదంటే మనదేశ పౌరులు విద్యా, వైద్యం, రీత్యా, ఉపాధి అవకాశాల రీత్యా వారి జీవన ప్రమాణాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఆరోగ్యంగా జీవించడం లేదని తెలుస్తున్నది. హ్యాపీనెస్ ఇండెక్స్‌రీత్యా భారత ప్రజలు 153దేశాలలో 144వ స్థానంలో ఉన్నారు. ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపుగా మనదేశం ఎదుగుతున్నదంటే ఇలా పెరుగుతున్న ఆదాయాలు ఎవరి జేబుల్లోకిపోతున్నాయో పాలకులకు తెలియదా? లోపభూయిష్టమైన ఆర్థిక అభివృద్ధి ఫలితమిది. కావున కులాల జనాభా లెక్కల సేకరణతో వారి ఆర్థిక స్థితిగతులు లెక్కించకపోతే మన పాలకులు ప్రజలను ఎలా అభివృద్ధిలో మమేకం చేయగలరు. 114సార్లు రాజ్యాంగ సభ సభ్యులు కూర్చుని భావి భారత దేశ సమాజం ఎలా ఉండాలి అని చర్చించి అతి పురాతన సంస్కృతి సంప్రదాయాలు కలిగిన మన సమాజం ఆధునిక సమాజంవైపు అడుగులు వేసేందుకు ప్రభుత్వం చేపట్టవలసిన విధానాలను సూచించింది. సామ్యవాద తరహా సమాజాన్ని నిర్మించాలని నిర్ణయించారు. అన్ని కులాల వారు అన్ని మతాలవారు అభివృద్ధి చెందాలని ఆశించారు. కులం అనేది సామాజిక వర్గం అది వెనుకబడినదైతే ఆర్టికల్ 16(4) ప్రకారం ప్రభుత్వం వెనుకబడిన కులంగా ప్రకటించాలి. ఆర్టికల్ 15(4), 15(5), ప్రకారం సామాజికంగా విద్యాపరంగా వెనుకబడిన వారిని షెడ్యూల్ కులాల తెగల కన్నా వేరేగా గుర్తించి వారికి ప్రభుత్వాలు సహాయసహకారాలు అందించి అభివృద్ధిపరచాలి. వెనుకబడిన కులాలను గుర్తించడం లెక్కించడం రాజ్యాంగ పరిధిలోనిదే. అందుకే కులాల సెన్సెస్ లేదా జనాభాలెక్కల ద్వారా వారి విద్యఉద్యోగ ఆదాయ రాజకీయ తదితర అంశాలను పరిశీలన ఎప్పటికప్పుడు చేయాలి. ●

# దేశవ్యాప్తంగా బిఐఎస్ తనిఖీలు

## 25 రిటైల్ స్టోర్ల నుంచి 18,600 బొమ్మలు స్వాధీనం


**న్యూఢిల్లీ, జనవరి 12:** దేశవ్యాప్తంగా నిర్వహించిన సోదాల్లో 25 రిటైల్ స్టోర్లనుంచి సుమారు 18,600 బొమ్మలను స్వాధీనంచేసుకున్నట్లు బిఐఎస్ అధికారులు తెలిపారు. భారతీయ ప్రమాణాల సంస్థ నిర్వహించిన నాణ్యతా తనిఖీల్లో ఇవన్నీ నాసిరకంతో ఉన్నట్లు తేలడంతో వాటిని స్వాధీనంచేసుకున్నట్లు బిఐఎస్ప్రకటించింది. బిఐఎస్ ధృవీకరణలేకుండా వాటిని ఉత్పత్తిచేయడం లేదా అమ్మడం, దిగుమతిచేసుకోవడం, లేదా పంపిణీచేయడం వంటివి చేయకూడదు. కానీ ఇవన్నీ కూడా బిఐఎస్ ముద్రలేకుండానే విక్రయిస్తున్నట్లు



తేలింది. వినియోగరంగ పరిరక్షణ సంస్థ అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, స్నాప్‌డీల్ వంటి ఇతర ఆన్‌లైన్ మార్కెటింగ్ వెబ్‌సైట్లకు కూడానోటీసులు జారీచేసింది. బిఐఎస్ క్వాలిటి ఈమార్కులేకుండా విక్రయించడానికి వీల్లేదని కూడా వాటిని హెచ్చరించింది. ఇందుకు సంబంధించి సిసిపిఎ చీఫ్ నిధి ఖేర్ వివరాలను వెల్లడించారు. గత ఏడాదిజనవరినుంచి బిఐఎస్ ధృవీకరణ తప్పనిసరి అని సంస్థ ప్రకటించింది. ఇందుకు విరుద్ధంగా నాసిరకం, చౌకరకం బొమ్మలను మార్కెట్లలో యధేచ్ఛగా విక్రయిస్తున్నట్లు బిఐఎస్ అధికారులు గుర్తించారు.వీటిలో విద్యుత్, విద్యుత్‌కాని బొమ్మలు కూడా ఉన్నాయి. బొమ్మలున స్లైడ్లు వేటిని విక్రయించినా విధిగా బిఐఎస్ మార్కు ఉండాలని తేల్చారు. వీటికిసంబందించి స్థానిక ఉత్పత్తిదారులనుంచి అనేక ఫిర్యాదులు అందాయని ఇందుకు సంబంధించి 44 ప్రాంతాల్లో దాడులునిర్వహించి 18,6900 బొమ్మలను స్వాధీనంచేసుకున్నట్లు బిఐఎస్ డైరెక్టర్‌జనరల్‌ప్రమోద్‌కుమార్ తివారి వెల్లడించారు. హామ్లేస్, ఆర్చీస్, డబ్ల్యుహెచ్‌స్మిత్; కిడ్స్ జోన్; కోకోకార్ట్ వంటి స్టాల్స్‌లో సోదాలునిర్వహించినట్లు తెలిపారు. ఇవన్నీ కూడా మేజర్ ఎయిర్‌పోర్టులు, భారీ షాపింగ్‌మాల్స్‌ల్లోనే ఉంటున్నట్లు తేలింది. అంతేకాకుండా ఈసంస్థలపై న్యాయపరమైన చర్యలు కూడా తీసుకుంటామని తివారిచెప్పారు. మండేగుణం, పదునుగా ఉన్న బొమ్మలతోపాటు పేలుడు తత్వం కలిగిన బొమ్మలకు విధిగా బిఐఎస్ మారున ఉంటేనే అనుమతిస్తారన్నారు. కొందరు అయితే విదేశీ బొమ్మలను దిగుమతిచేసుకుంటున్నారని ఆయన చెప్పారు. విధిగా విదేశీ సంస్థలు కూడా బిఐఎస్ ముద్రనను పొందాల్సి ఉంటుందని స్పష్టంచేసారు. 2020లో ప్రవేశపెట్టినా చట్టం 2021నుంచి అమలుకువచ్చిందని, ఉత్పత్తిదారులు,ట్రేడర్లకు తగినంత వ్యవధిని కూడా ఇచ్చామని తివారిచెప్పారు. వారి పాతస్టాక్ క్లియర్‌చేసుకునేందుకు ఉత్పత్తిచేసే బొమ్మలకు ఇకపై ఐఎస్ఐ మార్కు విధిగా ఉండాలన్న సర్క్యులర్‌ను కూడాజారీచేసామని, అయినా కూడా నాసిరకం నాణ్యతలేని బొమ్మల విక్రయం జోరుగా సాగుతున్నట్లు బిఐఎస్ డైరెక్టర్‌జనరల్‌చెప్పారు.

# శబరిమల అరవణ ప్రసాదం

## అమ్మకాలు నిలిపివేత





**కోచి, జనవరి 12:** శబరిమల ఆలయంలో పవిత్ర' అరవణ ప్రసాదం' విక్రయాలు నిలిచిపోయాయి. ఈ ప్రసాదం తయారీ, అమ్మకాలను వెంటనే నిలిపివేయాలని కేరళ హైకోర్టు ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డునే ఆదేశించింది. దీనిలో ఉపయోగించే యాలకుల్లో పరిమితికి మించి రసాయనాలు వినియోగించారన్న నివేదిక ఆధారంగా హైకోర్టు ఈ ఉత్తర్వులు జారీచేసింది. వీటిని లేకుండా తయారుచేసిన ప్రసాదం విక్రయించుకోవచ్చని న్యాయస్థానం సూచించింది. అరవణ ప్రసాదంలో వినియోగించే యాలకులను ట్రావెన్‌కోర్ బోర్డు అంతకుముందు అయ్యప్ప స్పైసెస్ అనే కంపెనీ నుంచి కొనుగోలు చేసింది. అయితే 2022-23 సీజన్‌లో ఈ యాలకుల కాంట్రాక్టును కొల్లాంకు చెందిన ఓ స్లయియర్‌కు బోర్డు అక్రమంగా అప్పగించింది అయ్యప్ప స్పైసెస్ కంపెనీ ఆరోపించింది. ఈ క్రమంలోనే యాలకుల నాణ్యతపై ఈ కంపెనీ ఫిర్యాదు చేయడంతో ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అథారిటీ ఆఫన ఇండియా లాబొరేటరీలో పరీక్షించారు. ఈ యాలకులు అసురక్షితమైనవిగా తేలాయి. కొల్లాం కంపెనీ సప్లయ్ చేసిన వాటిల్లో 14 రకాల రసాయనాలు మోతాదుకు మించి ఉన్నాయని ఎఫ్ఎస్ఎస్ఎఐ నివేదిక ఇచ్చింది. అనంతరం ఈ వ్యవహారం హైకోర్టుకు చేరింది. ఈ క్రమంలోనే విచారణ చేపట్టిన ధర్మాసనం, ప్రసాదం విక్రయాలపై మధ్యంతర ఆదేశాలు జారీచేసింది.' అరవణ తయారీలో వినియోగించే యాలకుల మొత్తం చాలా తక్కువే అయినప్పటికీ, నాణ్యత లేని, అసురక్షితమైన పదార్థాలను ఉపయోగించడం సరైంది కాదు. అలాంటి వాటితో తయారైన ప్రసాదాలను బోర్డు విక్రయించకూడదు. ఇలాంటి పరిస్థితుల్లో అరవణ ప్రసాదాన్ని భక్తులకు అమ్మకుండా ట్రావెన్‌కోర్ బోర్డుకు మధ్యంతర ఉత్తర్వులు జారీచేస్తున్నాం. ఎట్టి పరిస్థితుల్లోనూ దీన్ని విక్రయించకుండా ఫుడ్ సేఫ్టీ కమిషనర్ తగిన చర్యలు తీసుకోవాలి అని కోర్టు స్పష్టం చేసింది. దీనిపై తదుపరి విచారణను జనవరి 13వ తేదీకి వాయిదా వేసింది.

# రామసేతుపై ఫిబ్రవరిలోనే విచారణచేస్తాం

## సుప్రీం ధర్మాసనం స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, జనవరి 12:** రామ్‌సేతుపై దాఖలయిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని ఫిబ్రవరిలో విచారణచేస్తామని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. రాజ్యసభ మాజీ సభ్యుడు సుబ్రహ్మణ్యస్వామి రామసేతును జాతీయ చరిత్రాత్మక కట్టడంగా ప్రకటించాలని రామ్‌సేతుకు ఆ హోదా కల్పించాలని డిమాండ్‌చేస్తూ వ్యాజ్యాన్ని దాఖలుచేసారు. స్వామి దాఖలుచేసిన ఈ పిటిషన్ చీఫ్‌ఝస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహాలు ఉన్న బెంచ్‌పైకి వచ్చింది. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఇందుకు సంబంధించి గత ఏడాది డిసెంబరు 12వ తేదీ ప్రభుత్వ వివరణ ఇస్తామని చెప్పారు. అయితే ఇప్పటివరకూ ఎలాంటి అఫిడవిట్ దాఖలుకాలేదని సుప్రీం అభిశంసించింది. ప్రస్తుతం ఈప్రాజెక్టు సమస్య ప్రబుత్వ రిశీలనలో ఉందని, చర్చలుజరుగుతున్నాయన్నారు. ఫిబ్రవరి మొదటి వారంలో విచారించేందుకు కోర్టు అవకాశం కల్పించాలని సొలిసిటర్‌జనరల్ తుషార్ మెహతా



అభ్యర్థించారు. అప్పటికి ప్రభుత్వ స్పందన కూడా దాఖలు చేస్తామని చెప్పారు. దీనితో సంతృప్తి చెందిన సుప్రీంబెంచ్ విచారణను ఫిబ్రవరి మొదటి వారానికి వాయిదావేసింది. అయితే ఈ పిటిషన్‌లో సుబ్రహ్మణ్యస్వామి కేబినెట్ కార్యదర్శి వ్యక్తిగతంగా హాజరయి ప్రభుత్వ జాప్యానికి వివరణ ఇవ్వాలని కోరారు. అయితే చీఫ్‌జస్టిస్ ఈ వాదనను అంగీకరించలేదు. రామసేతు సున్నపురాళ్లు, గులకరాళ్లతో తమిళనాడులోని రామేశ్వరం దీవినుంచి శ్రీలంకలోని మన్నార్ దీవివరకూ నిర్మించినట్లు చరిత్ర చెపుతోంది. 2007కు ముందు సుబ్రహ్మణ్య స్వామి ఈ ప్రాజెక్టును జాతీయ కట్టడంగా పరిగణించాలని ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలుచేసారు. రామ్‌సేతును ప్రాచీన పురాతన కట్టడంగా పేర్కొనాలని ఆదేశించాలని బిజెపినేత కోర్టును ఆశ్రయించారు. ఇందుకు సంబంధించి కేంద్రం పురావస్తుసర్వేశాఖ, భూగర్భసర్వే శాఖలను సమగ్రసర్వేచేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది.



# బిజెపి మాజీ అధికార ప్రతినిధి నూపుర్‌శర్మకు గన్ లైసెన్స్ మంజూరు

**న్యూఢిల్లీ, జనవరి 12:** గతేడాది ఓ టివి చర్చా కార్యక్రమంలో మహమ్మద్ ప్రవక్తపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన బిజెపి మాజీ అధికార ప్రతినిధి నుపూర్‌శర్మకు ఢిల్లీ పోలీసులు గన్ లైసెన్స్ ఇచ్చారు. తన భద్రతకు ముప్పు ఉన్నదని, తన రక్షణ కోసం తాను తుపాకీ వెంట తీసుకువెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని దరఖాస్తు చేసుకోగా.. ఢిల్లీ పోలీస్ విభాగం సానుకూలంగా స్పందించింది. గన్ లైసెన్స్‌ను మంజూరు చేసింది. జ్ఞానవాపి మసీదు విషయంలో గతేడాది నుపూర్‌శర్మ ఓ టివి చర్చలో పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఆమె మహమ్మద్ ప్రవక్తపై చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా దుమారం రేపాయి. దాంతో, ఆమెను బిజెపి నుంచి సస్పెండ్ చేశారు. ఆ తర్వాత ఆమె తన వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నారు. తన వ్యాఖ్యలు మతపరమైన మనోభావాల్ని గాయపరచడం కోసం కాదని, చర్చలో పాల్గొన్న ఓ వ్యక్తి శివలింగాన్ని ఎగతాలి చేస్తూ మాట్లాడినందుకు కౌంటర్ ఇచ్చానని నుపూర్‌శర్మ వివరించారు. అయినప్పటికీ ఆమెను హత్య చేస్తామంటూ మతోన్మాదులు హెచ్చరించారు.

# కర్ణాటకలో బిజెపికి షాకిచ్చిన ఎమ్మెల్సీ విశ్వనాథ్

## త్వరలో కాంగ్రెస్‌లో చేరుతానన్న సీనియర్ నేత

### 2019లో జెడిఎస్.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చడంలో కీలక పాత్ర



**బెంగళూర్, జనవరి 12:** కర్నాటకలో అధికార బిజెపికి ఆ పార్టీ ఎంఎల్‌సి, సీనియర్ నేత హెచ్.విశ్వనాథ్(73) షాకిచ్చారు. త్వరలో బిజెపిని వీడి కాంగ్రెస్‌లో చేరుతానని స్వయంగా ప్రకటించారు. తన రక్తంలోనే కాంగ్రెస్ ఉన్నదని ఆయన స్పష్టం చేశారు. 2019 జులైలో జెడిఎస్, కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వాన్ని కూల్చడంలో విశ్వనాథ్‌ది కీలక పాత్రగా భావిస్తారు. సాహిత్యరంగం నుంచి రాజకీయాల్లోకి ప్రవేశించిన విశ్వనాథ్ పలు రాజకీయ పార్టీలను మారారు. అయితే, సుదీర్ఘకాలంపాటు ఆయనకు కాంగ్రెస్‌తోనే అనుబంధమున్నది. అంతేగాక ఆ పార్టీలో పలు పదవుల్ని కూడా ఆయన అనుభవించారు. 2018 ఎన్నికలకు ముందు అప్పటి సిఎం సిద్ధరామయ్యతో విభేదించి కాంగ్రెస్‌ను వీడి జెడిఎస్‌లో చేరారు. ఆ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా కూడా ఎన్నికయ్యారు. ఆ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఆ తర్వాత సంకీర్ణ ప్రభుత్వంలో అప్పటి సిఎం కుమారస్వామితో విభేదించి జెడిఎస్‌ను వీడారు. ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేసిన విశ్వనాథ్..ఆ తర్వాత బిజెపి తరఫున పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత కళాకారుల కోటాలో ఎమ్మెల్సీ అయ్యారు. మూడేళ్లపాటు ఎమ్మెల్సీగా కొనసాగిన విశ్వనాథ్..బిజెపి అగ్రనేత యడియూరప్పతో విభేదించారు. తాజాగా తన రక్తంలోనే కాంగ్రెస్ ఉన్నదంటూ విశ్వనాథ్ పేర్కొనడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అలాంటి వ్యక్తి జెడిఎస్‌లో రెండేళ్లు, బిజెపిలో మూడేళ్లు ఎందుకు ఉన్నట్లు అని వారు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్‌లో ఉన్నపుడు రెండుసార్లు( 1993 నుంచి 1994 వరకు, 1999 నుంచి 2004 వరకు) ఆ రాష్ట్రమంత్రిగా, 2009 నుంచి 2014 వరకు ఎంపీగా విశ్వనాథ్ పని చేశారు.

# దగ్గు మందు తయారీ కంపెనీ ఉత్పత్తి లైసెన్స్ రద్దు

## నాణ్యతాపరీక్షలకు దగ్గు మందు శాంపిల్స్

**నోయిడా, జనవరి 12:** ఢిల్లీ యుపి సరిహద్దుల్లోని నోయిడా క్లస్టర్‌లో ఉన్న మారియన్ బయోటెక్ ఉత్పత్తి లైసెన్సును కేంద్రం రద్దుచేసింది.సంస్థ ఉత్పత్తిచేసిన దగ్గుముందును తీసుకున్న ఉజ్బెకిస్తాన్ చిన్నారులు చనిపోవడంతో కేంద్రం సీరియస్‌గా పరిగణించి వెంటనేఉత్పత్తి లైసెన్సును రద్దుచేసింది. దగ్గుమందును ప్రయోగశాలల విశ్లేషణకు పంపించామని వివరాలు అందాల్సి ఉందని యుపి అదికారులు తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లోన ఇఔషధ నియంత్రణశాఖ అధికారులు గతనెల 29వ తేదీ మరో ఆరు శాంపిల్స్ సేకరించారు. తనిఖీల్లో కంపెనీ ప్రతినిదులు ఎలాంటి పత్రాలను అందచేయలేదని, డాక్‌వన్ మార్క్స్ దగ్గు మందు ఉత్పత్తికి వినియోగించే ఫార్ములా సంబంధి తపత్రాలను నివేదించలేదని తేలింది. దీనివల్లనే ప్రభుత్వం వెంటనే కంపెనీ ఉత్పత్తిని నిలిపివేయాలని ఆదేశించింది. గౌతమ్‌బుద్ధనగర్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ వైభవ్ బబ్బర్ మాట్లాడుతూ కంపెనీ ఉత్పత్తిలైసెన్సు తదుపరి ఉత్తర్వులు జారీ అయ్యేవరకూ రద్దుచేసామని గత ఏడాది 29వ తేదీనే ఉత్తర్వులు జారీచేసినట్లు తెలిపారు. అలాగేఈ సస్పెన్షన్ ఉత్తర్వులను లిఃతపూర్వకంగా సంస్థకు ఈనెల 10వ తేదీ అందచేసామని, కంపెనీకూడా తమకు అందినట్లు రసీదులు ఇచ్చిందన్నారు. ఉజ్బెకిస్తాన్‌లో ఈసంస్థ దగ్గుముందను సేవించి 18 మంది చిన్నారులు చనిపోయినట్లు తేలింది. దీనితో సిడిఎస్‌సిఒ మారియన్ బయోటెక్ కంపెనీకి సంబంధించి దగ్గుమందును ఎగుమతి చేసినట్లు తేలింది.

మారియన్‌బయోటక్ న్యాయప్రతినిధి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, యుపి ప్రభుత్వంతోపాటు ఉజ్బెకిస్తాన్ స్థాయిలో ఈ కేసుకు సంబంధించి దర్యాప్తుజరుగుతున్నదని తెలిపారు. కంపెనీ ఇప్పటికే ఈ దగ్గుమందు ఉత్పత్తిని నిలిపివేసినట్లు తెలిపారు.

# ప్రపంచ దేశాలను భయపెడుతున్న కరోనా వేరియంట్లు

## 67.01కోట్లకు పెరిగిన కేసులు

## 67.21 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, జనవరి 12:** ప్రపంచదేశాల్లో కొత్తకొత్త వేరియంట్లతో మహమ్మారి కరోనా భయపెడుతోంది. చిన్నదేశాలకు వ్యాక్సిన్ సరఫరాలో అవాంతరాల కారణంగా వైరస్ బారినపడుతున్న రోగులు రోజు రోజుకూ పెరుగుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 67.01 కోట్లమందికికరోనాసోకి వారిలో 67.21 లక్షల మంది చనిపోయారు. మరో 48,429 మందిపరిస్థితి విష మించింది. రికవరీలు 64.12 కోట్లకుపైగా నమోదు కాగా మరో 2.21 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.37 కోట్లమందికి కరోనా సోకి వారిలో 19.91 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 23.86 కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.02 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.23 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.85 లక్షలమందిచనిపోయారు. మరో 10,089 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.69 కోట్లకుపైగా నమోదుకాగా మరో 37.73 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.02 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.19 లక్షల మంది చనిపోయారు. రికవరీలు 19.50 కోట్లకు పైగా నమోదయ్యాయి. మరో 1.36కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. మరో 19,768 మందిపరిస్థితి క్లిష్టంగా ఉంది. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.73 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.44 లక్షల మంది చనిపోయారు. రికవరీలు 6.50 కోట్లకుపైగా నమోదు కాగా మరో 8.84 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. మరో 10,317 మదిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 1.27 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2,58,391 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,47,469 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.19 ద్వీపకల్ప దేశాల పరంగాచూస్తే మొత్తం 1.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23,861 మందిచనిపోయారు. రికవరీలు 1.35 కోట్లకుపైగా నమోదయ్యాయి. వీరుకాకుండామరో 2,62,075 మందిపరిస్థితి మరింతగా విషమించినట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలు పంపించాయి.



# ఆరు యూట్యూబ్ చానళ్లపై కేంద్రం వేటు

**న్యూఢిల్లీ, జనవరి 12:** కేంద్ర ప్రభుత్వ సమాచారప్రసార మంత్రిత్వశాఖ నిర్వహించిన తనిఖీల్లో ఆరు యూట్యూబ్‌ఛానళ్లలో బోగస్ వార్తలుప్రసారం అవుతున్నట్లు గుర్తించి వాటిపై వేటువేసింది. మంత్రిత్వశాఖపరిధిలోని పిఐబి ఫ్యాక్ట్‌చెక్ విబాగం ఈ ఆరుఛానళ్ల విడుదలచేసిన వందకుపైగా విడియోలను పరిశీలించింది. ఇవన్నీ బోగస్ వార్తలని వీటిని సుమారు 50 కోట్లమంది వీక్షించినట్లు గుర్తించింది. ఇలాంటి బోగస్ వార్తలకు కళ్లెంవేసేందుకు మంత్రిత్వశాఖపరిధిలోని పిఐబిలో ఫ్యాక్ట్‌చెక్ విభాగం ఏర్పాటుచేసింది. ఇలాంటి బోగస్ వార్తల పరంగా సుమారు 20 లక్షలవరకూ చెలామణి అవుతోంది.

ప్రధాని, కేంద్ర మంత్రులు, రాష్ట్రపతి, ఎన్నికల కమిషన్‌లకు సంబంధించి ఇలాంటి బోగస్ వార్తలను ఎలాంటి ధృవీకరణలేకుండా ప్రసారంచేస్తున్నట్లు గుర్తించారు. వీటిలో నేషన్‌టివి, సమ్‌వాద్‌టివి, సరోకార్‌భారత్; నేషనల్24, స్వర్ణిమ్‌భారత్, సమ్‌వాద్ సమాచార్‌యూట్యూబ్‌ఛానళ్లపై వేటువేసినట్లు వెల్లడించింది.

# పబ్లిసిటీ ఖర్చు 163.62 కోట్లు చెల్లించాలంటూ ఆప్‌కు నోటీసులు

## పదిరోజుల్లోపు చెల్లించాలని డిఐపిఆర్ హెచ్చరిక

**న్యూఢిల్లీ, జనవరి 12:** ఆమ్ ఆద్మీపార్టీకి కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ 163.62 కోట్లరూపాయలు చెల్లించాలని రికవరీనోటీసులు జారీచేసింది. రాజకీయ ప్రచారప్రకటనలను ప్రచురించిందని, ప్రభుత్వ ప్రకటనల మాటున రాజకీయ ప్రకటనలు కూడా ప్రకటించినట్లు కేంద్రం తన నోటీసులో పొందుపరిచింది. ఆమ్ ఆద్మీపార్టీ ఈ మొత్తాన్ని పదిరోజుల్లోపు చెల్లించాలని లేనిపక్షంలో పార్టీ కార్యాలయానికి సీల్‌వేసి రికవరీ చేస్తామని డిఐపి కార్యాలయంనోటీసులు జారీచేసింది. అంతకుముందే నెలరోజులక్రితం ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికెసక్సేనా ఆమ్ ఆద్మీపార్టీకి నోటీసుజారీచేసి 97 కోట్లు చెల్లించాలని ఆదేశాలు జారీచేసారు. ప్రభుత్వ ప్రకటనల మాటున రాజకీయ ప్రకటనలు ప్రచురించారంటూ ఇందుకుగాను వ్యయంచేసిన మొత్తం రికవరీ చేయాల్సి ఉంటుందని వెంటనే వాటిని చెల్లించాలంటూ గవర్నర్ ఆదేశించారు. ఆప్ కన్వీనర్ అరవింద్‌కేజ్రీవాల్ వెంటనే చెల్లింపులు చేయనిపక్షంలో న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని, పార్టీ ఆస్తులను జప్తుచేస్తామని, సమయానుకూలంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని లెఫ్టినెంట్ గవర్నర్ వెల్లడించారు. మొత్తం 99.31 కోట్లు




ప్రిన్సిపల్ మొత్తమని, 2017 మార్చి 31వ తేదీవరకూ జారీచేసిన రాజకీయ ప్రకటనలకు అయిన ఖర్చు ని మిగిలిన 64.31 కోట్ల రూపాయలు అపరాధవడ్డీగా పరిగణించి వసూలుచేస్తామని డిఐపి వెల్లడించింది. దీనిపై డిప్యూటి సిఎం మనీష్ సిసోడియా మాట్లాడుతూ ఢిల్లీలోని అధికారులు, ప్రభుత్వ కార్యాలయాలను లెఫ్టినెంట్ గవర్నర్; బిజెపి దుర్వినియోగంచేస్తున్నాయని, వారిని ఎలాంటి ప్రజాపనులు చేయవద్దని హెచ్చరికలు చేస్తున్నారని, ఎన్నికైన మంత్రులను భయాలకు గురిచేసేం దుకు ఆప్ ప్రభుత్వాన్ని నిర్వీర్యం చేసేందుకే ఈచర్యలు చేపట్టినట్లు ఆరోపించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లోని అందరు సిఎంలు కూడా ఢిల్లీ పత్రికల్లో భారీ ప్రకటనలు ఇచ్చారని, ప్రభుతన హోర్డింగ్‌లు, వారి ముఖ్యమంత్రు ఫోటోలతో అన్నిచోట్లా ప్రదర్శన ఏర్పాట్లుచేసారని, వాటికి అయిన ఖర్చులను కూడా ఆ బిజెపి ముఖ్యమంత్రులనుంచి రికవరీచేస్తారా అని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగేతర శక్తులపరిధిలో ఢిల్లీ ప్రభుత్వాన్ని నడిపించాలని బిజెపి భావిస్తోందా అని ఆయన ప్రశ్నించారు. బిజెపి ప్రతినిధి షెహజాద్‌పూనావాలా స్పందిస్తూ ఆప్ పార్టీని ఔర్ అడ్వర్టైజ్‌మెంట్ వాలిపార్టీగా ఆయన పేర్కొంటూ ఎద్దేవాచేసారు. వెంటనే సొమ్ము చెల్లించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సూచించారు.



# 5.72%గా రిటైల్ ద్రవ్యోల్బణం

**న్యూఢిల్లీ, జనవరి 12:** దేశంలో రిటైల్‌ద్రవ్యోల్బణం డిసెంబరునెలలో 5.72శాతంగా ఉంది. ఆర్‌బిఐ వేసిన అంచనాలకు అనుగుణంగానే రిటైల్‌ద్రవ్యోల్బణ గణాంకాలున్నట్లు ఆర్థికరంగ నిపుణులుచెపుతున్నారు. నవంబరు నెలలో రిటైల్‌ద్రవ్యోల్బణం 11నెలల గరిష్టానికి అంటే 5.88శాతంగా నిలిచింది. భారతీయ రిజర్వుబ్యాంకు నాలుగుశాతంకు అంచనావేసి రెండునుంచి ఆరుశాతంగా ఉంటుందని ప్రకటించింది. అక్టోబరునెలలో 6.7శాతం, సెప్టెంబరులో 7.14శాతం, 2021డిసెంబరులో రిటైల్‌ద్రవ్యోల్బణం 5.66శాతంగా నిలిచింది. కాగా గత ఏడాది రిటైల్‌ద్రవ్యోల్బణం అంతకుముందు సంవత్సర రిటైల్‌ద్రవ్యోల్బణం కంటే ఎక్కువగానే ఉంది. ఆహార ఉత్పత్తులదరల్లో తగ్గుదల, కూరగాయల ధరలు తగ్గుముఖం వంటివి రిటైల్‌ద్రవ్యోల్బణం తగ్గుదలకు కారణంగా కేంద్ర అర్థగణాంకశాఖ వివరిస్తోంది. ద్రవ్యోల్బణంలో 40శాతంవరకూ ఆహారద్రవ్యోల్బణమే ఉంటుంది. డిసెంబరులో 4.19శాతంగా నమోదయింది. అంతకుముందునెలలో 4.67శాతంనుంచి తగ్గింది. ఏటికేడాదిపెరుగుతూ ఇందన ద్రవ్యోల్బణం ఇంధనం, విద్యుత్‌కేటగిరీల్లో 10.97శాతంగా ఉంది. ఇక దుస్తులు, పాదరక్షల కేటగిరీలో 9.58శాతంగా ఉంది. ఇక ఆహారం శీతల పానీయాల కేటగిరీలో ద్రవ్యోల్బణం 4.58 శాతంగా ఉన్నట్లు తేలింది. గ్రామీణద్రవ్యోల్బణం 6.05శాతంగా ఉంది. అదే పట్టణప్రాంతాల్లో 5.39శాతంగా ఉంది. డిసెంబరునెలలో పట్టణప్రాంతాల్లోకూడా ద్రవ్యోల్బణం గరిష్టంగా ఉంది. మధ్యంతర లక్ష్యం నాలుగు శాతంగా ఉండాలన్నదే ఆర్బీఐ అంచనా. కనీసం మూడేళ్లపాటు కొనసాగించాలని ఆర్‌బిఐ చూస్తోంది. ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంతదాస్ మాట్లాడుతూ ఆర్థికవ్యవస్థ ప్రతికూలంగా ఉన్నప్పటికీ ద్రవ్యోల్బణం కట్టడికి ఆర్‌బిఐ కూడా తనవంతుకృషిచేస్తుందని, సమీపభవిష్యత్తులో ద్రవ్యోల్బణంపై మరింత నిఘా ఉంటుందని వెల్లడించారు.

# హార్యానాలో ఘోరం..సిలిండర్ పేలి ఆరుగురు మృతి

**ఛండీగఢ్, జనవరి 12:** హర్యానాలో ఘోరం జరిగింది. పానిపట్ జిల్లాలో గురువారం ఉదయం సిలిండర్ పేలుడు జరిగింది. ఈ ప్రమాదంలో ఆరుగురు మృతి చెందారు. ఉదయం వంట చేస్తుండగా సిలిండర్ లీక్ అయ్యి పేలినట్లు తెలుస్తోంది. గది తలుపులు తెరుచుకోకపోవడంతో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు సజీవ దహనమయ్యారు. పానిపట్‌లో సిలిండర్ పేలి ఆరుగురు మృతి చెందడం ఈ ప్రాంతంలో కలకలం సృష్టించింది. మృతుడు పానిపట్ తహసీల్ క్యాంపు ప్రాంతంలో అద్దెకు ఉంటున్నట్లు తెలిసింది. మృతులను అబ్దుల్‌కరీమ్(50), అఫ్రోజా(46), ఇష్రత్ ఖటుమ్(17), రేష్మా(16), అబ్దుల్ షకూర్(10), అఫాన్ (7)గా పోలీసులు గుర్తించారు. కాగా వీరంతా బంగాల్‌కు చెందిన ఉత్తర దినాజ్ పుర్ వాసులని పోలీసులు తెలిపారు. అయితే ఉదయం వంట వండుతున్నప్పుడు గ్యాస్ లీకై ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా గుర్తించారు. సిలిండర్‌కు ఎలా మంటలు అంటుకున్నది ఇంకా తెలియరాలేదు.

# ఒక్క రోజులో కరోనా కేసులు 196

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,80,583

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి12:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 196 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,80,583కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,47,551మంది కోలుకోగా 2309మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,723కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,865కి చేరగా,79,88,302 మంది వరకు కోలుకున్నారు.1,48,418మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,040కి చేరింది.అందులో 67,56,119మంది కోలుకున్నారు. 71,568మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,398 చేరింది.అందులో 40,31,896మంది కోలుకున్నారు. 40,308మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,531కి చేరింది.అందులో 35,56,429 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

## శిల్పారామంలో 14 నుంచి సంక్రాంతి సంబరాలు

**పీఎం పాలెం, జనవరి 12 ప్రభాతవార్త**

శిల్పారామం, విశాఖపట్నంనందు సంక్రాంతి సంబరాలలో భాగంగా శనివారం 14న భోగి పండుగ రోజున సాయంత్రం 6గం.కు ఆశ్రిత కూచిపూడి నాట్యనికేతన్ ఆముదాల వలస వారిచే శాస్త్రీయ, జానపద నృత్యప్రదర్శనలు 15న సంక్రాంతి పండుగ సందర్భంగా సాయంత్రం 6గం.కు శ్రీ సిద్ధేంద్ర యోగి నాట్యాలయం, విశాఖపట్నం వారిచే శాస్త్రీయ, జానపద నృత్య ప్రదర్శనలు, 16న కనుమ పండుగ సందర్భంగా సోమవారం సాయంత్రం 6గం.కు జోష్ డాన్స్ అకాడమీ, విశాఖపట్నం వారిచే శాస్త్రీయ, జానపద నృత్య ప్రదర్శనలు జరుగునని శిల్పారామం పరిపాలన అధికారి తెలిపారు.



## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : డీఎస్పీ

**నర్సీపట్నం జనవరి 12 ప్రభాతవార్త**

డీఎస్పీ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా ఎస్పీ గౌతమశాలి ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగను సాంప్రదాయానికి తగ్గట్టు ఆనందంగా సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. కోడిపందాలు, గుండాటలు, పేకాటలు లాంటి సంఘ వ్యతిరేక చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## ఘనంగా వివేకానంద జయంతి



**నర్సీపట్నం జనవరి 12 ప్రభాతవార్త**

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా శ్రీవేమ ఎన్జీవో, దక్ష ఎన్జీవో, నెహ్రూ యువకేంద్ర విశాఖపట్నం ఆధ్వర్యంలో గురువారం నర్సీపట్నం, బలిఘట్టం, వేములపూడి, మాకవరపాలెం మండలాలలో స్వామి వివేకానంద జయంతి నిర్వహించారు. ముందుగా బలిఘట్టం గ్రామంలో ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించి స్థానిక యువతకు వాలీబాల్, నెట్, ఫుట్‌బాల్, క్యారంబోర్డ్ అందజేశారు. నర్సీపట్నం స్థానిక యువతకు స్వామి వివేకానంద జీవిత చరిత్రపై మాట్లాడుతూ ఆయన ఆశయ సాధనానికి కృషి చేస్తామని తెలుపుతూ ఆయన చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పించారు. మాకవరపాలెం దుంగలవానిపాలెం గ్రామ యువతకు క్యారంబోర్డు, వాలీబాల్స్‌ను అందజేశారు. దక్ష ఎన్జీవో సెక్రెటరీ అడిగర్ల సతీష్ మాట్లాడుతూ ప్రస్తుత యువత చెడు మార్గాల్లో తిరుగుతూ చెడు వ్యసనాల బారిన పడుతున్నారని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని స్వామి వివేకానంద జీవిత చరిత్రను ఆయన నడిచిన మార్గాన్ని ఎన్నుకొని దేశ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. శ్రీరామ ఎన్జీవో సెక్రెటరీ బోలెం శివ మాట్లాడుతూ స్వామి వివేకానంద తన జీవితాంతం తన జీవితాన్ని సమయాన్ని దేశ అభివృద్ధికి భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచవ్యాప్తి చేయడానికి తన జీవితాన్ని ధారపోశారని అయన చెప్పిన మాటలు ఆయన ఆచరించిన మార్గాలు యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. దక్ష ఎన్జీవో అధ్యక్షులు వెలగ జగన్నాధ్ మాట్లాడుతూ భారతదేశ గొప్పతనం ప్రపంచ దేశాల కన్నా చాలా గొప్పదని, ఈనాడు ప్రపంచ దేశాలు అనుసరిస్తున్న విధానాలు ఆచార సాంప్రదాయాలు భారతదేశంలో పుట్టినవేనని, ఆనాడే ప్రపంచ దేశాలకు తెలియజేసిన వ్యక్తి స్వామి వివేకానంద అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండు మండలాలకు చెందిన యువత యువకులు పాల్గొన్నారు.



## సచివాలయాన్ని సందర్శించిన ఎంపీపీ

**యలమంచిలి, జనవరి 12 ప్రభాతవార్త**

యలమంచిలి మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో గురువారం ఆకస్మికంగా ఎంపీపీ బోదుపు గోవింద్ సచివాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయంలోని విధులు నిర్వహిస్తున్న సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఏదైనా సమస్యపై సచివాలయానికి వస్తే ప్రజలకు వెంటనే ఆ సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎటువంటి పరిస్థితుల్లో నిర్లక్ష్యం వహించిన సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## 14 నుంచి హాకీ జూనియర్ మెన్ ఛాంపియన్‌షిప్ పోటీలు

**యలమంచిలి, జనవరి 12 ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ హాకీ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా నంద్యాలలో ఈ నెల 14 నుండి 16 వరకు జరుగనున్న 13వ హాకీ అంతర జిల్లాల జూనియర్ మెన్ ఛాంపియన్‌షిప్ 2023 పోటలలో మొట్టమొదటి సారిగా అనకాపల్లి జిల్లా తరుపున పాల్గొనేందుకు గురువారం యలమంచిలి హాకీ జట్టు బయల్దేరి వెళ్లినట్టు జిల్లా హాకీ అసోసియేషన్ కోఆర్డినేటర్, యలమంచిలి హాకీ అసోసియేషన్ సెక్రటరీ కొఠారు నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోటీలలో పాల్గొనబోతున్న క్రీడాకారులకు అనకాపల్లి జిల్లా హాకీ అసోసియేషన్ కన్వీనర్, లెజెండరీ హాకీ క్లబ్ చైర్మన్ ఎ.వీరునాయుడు ఆర్థిక సహాయంతో సమకూర్చిన టీషర్ట్స్, యూనిఫామ్స్‌ని టిడిపి పట్టణ కార్యదర్శి ఆడారి రమణ బాబు చేతుల మీదుగా అందజేశారు. అనకాపల్లి జిల్లా జట్టు జూనియర్ మెన్ కేటగిరీలో మొదటి సారి రాష్ట్ర పోటీలలో పాల్గొననున్న జట్టుకు వైఎస్ ప్రెసిడెంట్ జి.వి.రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ జట్టుకు మేనేజర్‌గా సీనియర్ క్రీడాకారులు రాజా, జట్టుకు కోచ్‌గా సీనియర్ క్రీడాకారులు శెట్టి రమేష్ ఉంటారని తెలిపారు.

## రుక్మిణీపురంలో జగనన్న లేఅవుట్ల పరిశీలన

**యలమంచిలి, జనవరి 12 ప్రభాతవార్త**



యలమంచిలి మండలం రుక్మిణీపురం గ్రామంలో నిర్మిస్తున్న జగనన్న లేఅవుట్ గృహ నిర్మాణ పనులను గురువారం ఎంపీపీ గోవింద్ పరిశీలించారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ త్వరితగతిన గృహ నిర్మాణ పనులను పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కరణం సత్తిబాబు, మర్రి రాజు, స్థానిక నాయకులు, గృహ నిర్మాణదారులు పాల్గొన్నారు.

## ఇంటర్నల్ సీసీ రోడ్డు ప్రారంభించిన సర్పంచ్ దురియా పుష్పలత

**చింతపల్లి జనవరి 12 ప్రభాతవార్త**



ప్రతి గ్రామంలో రోడ్లు బాగుండాలని, వీటిని సరిగ్గా చూసుకునే బాధ్యత ఆ వీధి ప్రజలదేనని సర్పంచ్ పుష్పలత అన్నారు. గురువారం ఆమె మల్లవరం గ్రామంలో ఇంటర్నల్ సిసి రోడ్డు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి వీధి వీధికి త్వరలోనే సిసి రోడ్లు నిర్మిస్తామని ఆమె తెలిపారు. ఇప్పటికే సీసీ రోడ్లు లేని వీధులను గుర్తించామని వాటికి నిధుల కోసం ఎమ్మెల్యేకి చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అనూషాదేవి జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య ఎంపీటీసీ మీనా కుమారి కాంట్రాక్టర్ సెంటరింగ్ రమణ, మల్లవరం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## త్వరలో జిల్లాలో ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్ సిద్ధం

**మాధవధార, జనవరి 12 ప్రభాతవార్త**



జిల్లాలో విశాఖ నగరంలో ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్ ద్వారా డ్రైవింగ్ లైసెన్సుల జారీ మరో రెండు నెలల్లో ప్రారంభం కానుందని దీనికి సంబంధించిన కెమెరాలు, సెన్సార్లు ఇప్పటికే అమర్చడం జరిగిందని ఉన్న రోడ్లకు మరమ్మత్తులు చేసి సెన్సార్లకు అమర్చి మరో రెండు నెల్లలో ప్రారంభించడానికి అధికార్లు ఏర్పాట్లు చేస్తున్నారని డిటిసి రాజారత్నం తెలిపారు.

**ఆర్టీఓ కార్యాలయంలోని రోడ్లకు మరమ్మత్తులు**

జిల్లాలోని ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్ సిద్ధం చేసే పనిలో భాగంగా కార్యాలయంలో రోడ్లన్ని మరమ్మత్తులకి ఏర్పాట్లు చేయడం జరిగిందని దీనికి సంబంధించి రూ.68లక్షల పనులకు ఆగస్టు నెల్లో ప్రతిపాదనలు సిద్ధం చేసి ఆమోదానికి ప్రభుత్వానికి పంపడం జరిగిందని మరో 15 రోజుల్లో ప్రభుత్వం నుంచి ఆమోదం లభించే అవకాశం ఉందని ఆమోదం లభించగానే ఈ రోడ్లకు మరమ్మత్తులు చేయడం జరుగుతుందని ఈ ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్ సిద్ధం చేయడం జరుగుతుందని ఇటీవల వాహనాల రాకపోకల వలన రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని వీటికి మరమ్మత్తులు చేసిన తర్వాత సెన్సార్లను అమర్చడం జరుగుతుందని తెలిపారు.

## సత్య సాయి బాబా భజన మండలి ఆధ్వర్యంలో వృద్ధులకు రగ్గులు

**గొలుగొండ, జనవరి 12 ప్రభాతవార్త**



గొల్కొండ గ్రామంలో బుధవారం సత్య సాయిబాబా భజన మండలి ఆధ్వర్యం లో సుమారు 20 మంది వృద్ధులకు రగ్గులను అందజేశారు. ఈ సందర్భం గా భజన మండల బృంద సభ్యులు మాట్లాడుతూ, భజన మండలి ఆధ్వర్యంలో సమీప గ్రామాల్లో ఉన్న నిర్భాగ్యులకు రగ్గులను అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొంచెం లక్ష్మీనారాయణ సర్పంచ్ కసిపల్లి అప్పారావు భజన మండలి సభ్యులు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## హార్బర్ అండ్ పోర్ట్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం



**మాధవధార, జనవరి 12 ప్రభాతవార్త**

హార్బర్ అండ్ పోర్ట్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియే షన్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన సమా వేశంలో చౌదరి అప్పారావు మాట్లాడుతూ పోర్టు, డిఎల్‌బిలో పని చేయుచున్న క్లాస్1,2,3,4 ఎంప్లాయీస్, పెన్షనర్స్‌కు ఈనెల 1వతేదీ నుంచి 31వ తేదీ మార్చి వరకు డిఏ పెరిగినట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ పెరిగిన డిఎ జనవరి నెల పెన్షనర్లతో అందరికీ చెల్లిస్తారని అన్నారు. పోర్టు గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్‌లో పెన్షనర్ల కు మెరుగైన వైద్య సదుపాయాలు లభించడం లేదని, రిఫరల్ పేషెంట్ల వద్ద అదనంగా కార్పొరేట్ హాస్పిటల్ వారు డబ్బులు వసూలు చేస్తుండడం, చెల్లించని రిఫరల్ పేషెంట్స్ వారి కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురిచేయడంపై పెన్షనర్లు ఆందోళన తెలిపారు. మెరుగైన వైద్య సదు పాయాలు కల్పించాలని కోరుతూ నిరసన ధర్నా చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ నెల 29న ఆదివారం మాధవధారలోని మాధవస్వామి కోవెల వద్ద ఉన్న మామిడితోటలో జనరల్ బాడీ సమావేశం, వన భోజనం జరుగునని తెలిపారు. ఈ సమావేశంలో చైర్మన్ సనపల బంగార్రాజు, జనరల్ సెక్రటరీ పులి శివప్రకాశరావు, అడ్వైజరు అన్నపు నారాయణ రావు, ట్రెజరరు గణేష్, వర్గింగ్ ప్రెసిడెంట్ రెడ్డి ఇతర కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు.

## వైభవంగా నావాణి స్వర్ణోత్సవ సభ

**మాధవధార, జనవరి 12 ప్రభాతవార్త**



ఆచరణాత్మకమైన, దర్శనాత్మకమైన జ్ఞానాన్ని సాధకులకు అందించడానికే మాస్టర్ ఇ.కె 1972వ సంవత్సరంలో నావాణి మాసపత్రికను నెలకొల్పారని జగద్గురు పీఠం సలహా మండలి సభ్యుడు సి.హెచ్.ఎస్.ఎన్.రాజు చెప్పారు. 62వ గురుపూజా ఉత్సవాల వేడుకల్లో భాగంగా గురువారం ఏర్పాటు చేసిన నావాణి దర్శన మాసపత్రిక స్వర్ణోత్సవ సభను జగద్గురుపీఠం సోదరబృందం వైభవంగా నిర్వహించింది. నావాణి పూర్వ సంపాదకుడు పసుమర్తి కృష్ణమోహన్ మాట్లాడుతూ మాస్టర్ ఇ.కె ఈ మాసపత్రిక విషయమై చేసిన కృషిని వివరించారు. పత్రిక నూతన సంపాదకుడు బి.ఆర్.కె.రాజు ప్రసంగంలో నావాణి పత్రికను ప్రణాళికాబద్ధంగా కె.పార్వతికుమార్ నిర్వహించారన్నారు. నావాణి పూర్వ సంపాదకులను ఈ సభలో సన్మానించారు. సభా ప్రారంభంలో జగద్గురుపీఠం డైరెక్టర్ డా.చింతలపాటి సత్యదేవ్ తాను రాసిన శంబళ గీతాన్ని ఆలపించారు.

**సంప్రదాయ క్రతువులు**

ఈ ఉత్సవాలలో పప్పు రవిశంకర్ నారాయణ హెూమాన్ని నిర్వహించారు. ఉపయన సంస్కారాలు సంప్రదాయబద్ధంగా జరిపారు. సంస్థ డైరెక్టర్ బి.ఉషాసుజన్ ఆధ్వర్యంలో ఇవి జరిగాయి. ఎన్.వి.ఎస్.మూర్తి దంపతులు ఈ వటువులను ఆశీర్వదించారు. 51 మంది విదేశీయులు గురుపూజా వేదికపై ప్రార్ధనలో పాల్గొన్నారు. పి.పద్మా రవిశంకర్ నిర్వహించిన సంగీత కచేరీ హృద్యంగా సాగింది. ఈ గురుపూజలలో వి.వి.రామకృష్ణ శాస్త్రి( బెంగులూర్) ఎన్.వి.రమణప్రసాద్ (విజయవాడ), వారణాసి పార్వతి కూడా ప్రసంగించారు.

## నిబంధనలను ఉల్లంఘించిన 16 బస్సులపై కేసులు నమోదు

**రూ.86.30 వేలు వసూలు -ఈనెల 9నుంచి 12 వరకు మొత్తం 87 కేసులు నమోదు -రూ.4.09 లక్షలు వసూలు -అధిక చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు**



**మాధవధార, జనవరి 12 ప్రభాతవార్త**

సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రైవేటు బస్సులపై ప్రత్యేక తనిఖీలు కొనసాగింపుగా గురువారం తనిఖీలు నిర్వహించి వివిధ రకాల నిబంధనలను ఉల్లంఘించిన 16 బస్సులపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఉప రవాణా కమిషనర్ జిసి రాజారత్నం తెలిపారు. ఈనెల 9 నుంచి 12 వరకు నిబంధనలను ఉల్లంఘించిన మొత్తం 87 బస్సుల పై కేసులు నమోదు చేసి 3 బస్సులను సీజ్ చేయడం జరిగిందని ప్రతీ రోజు కూడా ప్రైవేటు బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని దీని కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని అధిక ఛార్జీలు గాని ప్రైవేటు ఆపరేటర్లు వసూలు చేస్తే రవాణా శాఖ కార్యాలయానికి ఫిర్యాదు చేయవలసిందిగా తెలిపారు.

## మండల్ పరిషత్ సమావేశంలో ఏఎల్ పురం ఎంపీటీసీలు రసాభస

**గొలుగొండ, జనవరి 12 ప్రభాతవార్త**



మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎల్ పురం ఎంపిటీసీలు రసాభాసగా మార్చారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించి సర్వసభ్య సమావేశం పూర్తిగా వ్యక్తిగత దూషణలకు వేదికగా మారింది. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఏఎల్ పురంలో తల పెట్టిన సచివాలయ నిర్మాణాలపై ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. ప్రధానంగా మేజర్ పంచాయితీ పారిశుద్ధ్య పనులను చూపుతూ వైసిపి ఎంపిటిసి రుత్తల శివరామకృష్ణ ఫోటోలను సమావేశంలో ప్రదర్శించారు. ఎంపీపీ మణికుమారి ఎంపీడీవో ఎస్ డేవిడ్ రాజులకు చూపుతూ మన వార్డులో ఇటువంటి దుస్థితిని ఎదుర్కోవాల్సి వస్తుందని ఆరోపించారు. అలాగే తాను చేసిన పనులకు బిల్లులు నిలుపుదల చేస్తున్నారని, తోటి ఎంపీటీసీ చేస్తున్న పనులకు తక్షణం బిల్లులు మంజూరు చేస్తున్నారని ఆరోపణ చేశారు. దీనిపై స్పందించిన ఎంపిపి మాట్లాడుతూ సమస్యలపై కూర్చొని చర్చిద్దామని ఇరువురిని వారించారు. అనంతరం వివిధ శాఖల పనితీరుపై సమీక్ష ప్రారంభించి మాట్లాడారు. వేసవికి ముందే తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్టు ఆర్డబ్ల్యూఎస్ అధికారిని సుభాషిణి తెలిపారు. క్రాస్ ప్రోగ్రాం ద్వారా 45 రోజులపాటు అన్ని పంచాయితీల్లో బోర్లు మరమ్మతుకు కార్యచరణ చేస్తున్నామన్నారు. అనంతరం పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి అరుణ కుమారి మాట్లాడుతూ ప్రయారిటీ ప్రకారం భవనాల నిర్మాణం వేగవంతం చేయాలని సర్పంచులు ఎంపిటీసీ లకు చూసిన చేశారు. ధాన్యం కొనుగోలుపై వ్యవసాయ శాఖ అధికారులు అరుణశ్రీ మాట్లాడుతూ జిల్లాలో అధికారి సూచనల మేరకే కొనుగోలు చేశామని అన్నారు. అయితే ఇప్పటికే 310 టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు.

## వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం



**దేవీపట్నం, జనవరి 12 ప్రభాతవార్త**

దేవీపట్నం మండలం వైఎస్ఆర్సిపి యూత్ కన్వీనర్, శరభవరం, దేవారం ఎంపిటీసీ తుర్రం జగదీష్ దొర హాజరై వాలీబాల్ టోర్నమెంట్‌ను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమం అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, దేవీపట్నం మండలం, ఇందుకూరు గ్రామపంచాయితీ అయిన ఇందుకూరు గ్రామంలో ఉన్న ముత్యాలమ్మ గుడి వెనుక ఉన్న వాలీబాల్ గ్రౌండ్‌లో జరిగింది. ఈ సందర్భం గా దేవి పట్నం మండలం వైఎస్ఆర్సిపి యూత్ కన్వీనర్ మరియు శరభవరం, దేవారం ఎంపిటీసీ తుర్రం జగదీష్ దొర మాట్లాడుతూ మొత్తం 22 టీములు డే అండ్ నైట్ మ్యాచ్లో ఈ వాలీబాల్ టోర్న మెంట్లో పాల్గొంటున్నాయన్నారు. ముందుగా వాలీబాల్ ప్లేయర్స్‌తో పరిచయం చేసుకొని ఆల్ ది బెస్ట్ విషెస్ తెలియజేశారు. క్రీడలు ఆడటం వలన మానసిక ఉల్లాసం ఉత్సాహంతో పాటు ఆరోగ్యంగా ఉంటారన్నారు. కావున క్రీడలు ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగం కావాల న్నారు. అలాగే సాపిరెడ్డి సుబ్బయమ్మ, సాపిరెడ్డి అనిల్ కుమార్ వాలీబాల్ టోర్నమెంట్‌కు రిబ్బన్ కట్ చేశారు. సాపిరెడ్డి వెంకటరమణ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వాహకులు సాపిరెడ్డి సుబ్బా యమ్మ, జ్యోతి, రవి, సునంద, సోదే ప్రవీణ్ ఆదిత్య, నాగు, సిహెచ్.విద్యాసాగర్, జి.సునీల్, దూసరి ప్రసాద్, పాండు ఈరేటి బ్రహ్మజీ, వాలీబాల్ ప్లేయర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపి ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవ వేడుకలు

**పద్మనాభం, జనవరి 12, ప్రభాతవార్త**



పద్మనాభం మండలం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం యంపిపి కంటుభోతు రాంబాబు అధ్యక్షతన జాతీయ యువజన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా యంపిపి స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి సుమాంజలి ఘటించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావనను పుణికిపుచ్చుకున్న మహనీయులలో వివేకానంద ఒకరని ఆయన అద్భుత ప్రసంగాలు సమాజంలో ముఖ్యంగా యువతీ యువకులపై ప్రభావం చూపే విధంగా ఉండేవని ఈయన రామకృష్ణ పరమహంస ప్రియశిష్యుడని ఆయన స్ఫూర్తితోనే రామకృష్ణ మిషన్ వ్యవస్థాపన చేసిన ఎంతో మంది దిశా నిర్దేశకులు అయ్యారని ధనం కంటే మంచితనం పవిత్రతే నిజమైనశక్తి అని చాటిచెప్పిన ఆయన జయంతి రోజున ఆ మహనీయుని గుర్తుచేసుకోవడమే కాకుండా ప్రతీ రోజు గుర్తుంచుకోవాలని ప్రతీ ఒక్కరికీ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో పి.రాధ, ఈవోపిఆర్డి ఎం ఉషారాణి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సిహెచ్‌సికి దివీస్ చేయూత

**భీమునిపట్నం, జనవరి 12 ప్రభాతవార్త**



ప్రస్తుత నిధులతో ఆపరేషన్ థియేటర్‌ను, ఎక్స్‌రే యూనిట్‌ను అందుబాటులోకి తెస్తామని, రోగులకు ఇబ్బంది కలుగకుండా అప్రోచ్ రోడ్డు వినియోగంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దివీస్ ప్రతినిధుల తేజ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన మౌళిక వసతులు కల్పించేందుకు దివీస్ లేబొరేటరీస్ కృషి చేస్తుందని సామాజిక బాధ్యత అధికారి ఇవిఎస్ నాగరాజు అన్నారు. చిప్పాడ దివీస్ లేబొరేటరీస్ లిమిటెడ్ వారి ఆర్థిక సహకారంతో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ భీమిలీ పట్టణం నందు సుమారు రూ.10,60,000లతో ఆపరేషన్ థియేటర్, ఎక్స్‌రే యూనిట్ రూమ్‌కు నూతన సొగసులు అద్దేందుకు అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులకు గురువారం మెడికల్ ఆఫీసర్ డా.సిద్ధార్థతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డా.సిద్ధార్థ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఇప్పటికే అనేక వసతులు దివీస్ వారు సమకూర్చరని వివిధ రకాలైన ప్రాజెక్టుల ద్వారా సుమారు రూ.55 వేలతో పనులను నిర్వహించారని తద్వారా ఆసుపత్రి అభివృద్ధికి తమవంతు కృషి చేస్తున్నారని అన్నారు.

## బీపీ కల్లాలలో కేపీఎల్ 3



**ఆనందపురం, జనవరి 12 ప్రభాతవార్త**

ఆనందపురం మండలం బంటుపల్లి గ్రామ పంచాయితీలో ప్రతి సంవత్సరం సంక్రాంతి పండగరోజు ముందుగా క్రికెట్ ప్రీమియర్ లీగ్ను జరిపిస్తూ ఉండడం ఇక్కడ ఆనవా యితీ అని స్థానిక నాయకుల ఆధ్వర్యంలో వారి ప్రోత్సాహంతో అంగరంగ వైభవంగా ఈ క్రికెట్ పోటీలను ఘనంగా నిర్వహిస్తుంటారని అందులో భాగంగా జనవరి 12న ఈ పోటీలను ప్రారం భం చేశారు. వారు మాట్లాడుతూ మానసిక ఉల్లాసానికి శరీర దృఢత్వానికి క్రీడలు ఎంతో ముఖ్య మని తెలిపారు. వైఎస్సార్సీపి రైతు కార్యదర్శి బంటుపల్లి శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్య దర్శి, సచివాలయ సమన్వయకర్త కోన శ్రీనివాసరావు, పారిశ్రామిక వేత్త బంటుపల్లి సాధూరావు, ఆర్గనైజర్స్ దుర్గా నరసింహనాయుడు, రానా, క్రీడాకారులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థలు ఆధ్వర్యంలో స్వామి వివేకనంద జయంతి వేడుకలు

**ఆనందపురం జనవరి 12 ప్రభాతవార్త**



ఆనందపురం మండలంలోని పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఓఎస్జి ఫౌండేషన్ శివ దళాయి, విబీ హ్యుమానిటీ ఫౌండేషన్ వెంకట్, అల్లూరి సీతారామరాజు ఫౌండేషన్ అరవింద్ చక్రి లోకేష్, జై జవాన్ ఫౌండేషన్ రాజశేఖర్ రామ లక్ష్మి ముడసల శ్రీను లోకేష్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద భారతదేశాన్ని జాగృతము చెయ్యడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండులలో యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా, వాదనల ద్వారా పరిచయము చేసిన భారతదేశ ఖ్యాతిని పెంచారన్నారు. గురువు రామకృష్ణ పరమహంస కోరిక మేరకు అమెరికాకు వెళ్ళి అక్కడ హిందూ మత ప్రాశస్త్యం గురించి ఎన్నో ఉపన్యాసాలు చేశాడు. భారతదేశాన్ని ప్రేమించి, భారత దేశం మళ్ళీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకా నంద. అతని వాగ్ధాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మరథం పట్టింది. ఎంతో మంది అతనికి శిష్యులయ్యారు. పాశ్చాత్య దేశాలలోకి అడుగు పెట్టిన మొదటి హిందూ సన్యాసి ఈయ నే. తూర్పు దేశాల తత్త్వమును షికాగోలో జరిగిన ప్రపంచ మత జాతర (పార్లమెంట్ ఆఫ్ వరల్డ్ రెలిజియన్స్)లో 1893లో ప్రవేశపెట్టాడు. అక్కడే షికాగోలోను, అమెరికాలోని ఇతర ప్రాంతాల లోను ప్రజల అభిమానాన్ని చూరగొన్నాడు. తిరిగి భారత దేశం వచ్చి రామకృష్ణ మఠాన్ని స్థాపించి దీని ద్వారా భారత యువతకు దిశా నిర్దేశం చేశాడు. ముప్పై తొమ్మిది ఏళ్ళ వయసులోనే మర ణించాడు. అతను చేసిన సేవలకు గుర్తింపుగా 1984లో భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించింది. అటువంటి మహెూన్నత వ్యక్తి జన్మదినం సంద ర్భంగా ఆయనను స్మరించుకుంటూ ఆనందపురం గ్రామంలో ఉన్నటువంటి ఆయన విగ్రహానికి స్వచ్ఛంద సంస్థలు అయినటువంటి ఓఎస్జి ఫౌండేషన్ శివ దళాయి, విబీ హ్యుమానిటీ ఫౌండేషన్ వెంకట్, అల్లూరి సీతారామరాజు ఫౌండేషన్ అరవింద్ చక్రి లోకేష్, జై జవాన్ ఫౌండేషన్ రాజశేఖర్ రామలక్ష్మి ముడసల శ్రీను లోకేష్ గ్రామస్తులు పాల్గొన్నారు యువతను ఉద్దేశించి ఇటువంటి మహనీయుల జన్మించిన పర్వదినాలను పురస్కరించుకోవడం నేటి యువతకు ఎంతో అవసర మని ఫౌండేషన్ సభ్యులు తెలియజేశారు.

## బాధిత కుటుంబానికి నిత్యావసర వస్తువుల వితరణ



**భీమునిపట్నం, జనవరి 12, ప్రభాతవార్త**

భీమిలి మండలం, టి.నగరపాలెం గ్రామంలో లారీ ప్రమాదం జరిగి కుడికాలు పాదం కోల్పోయిన కుప్ప రమణ కుటుంబానికి జీవీఎంసీ 1వ వార్డ్ టి.డి.పి. అధ్యక్షులు తమ్మిన సూరిబాబు, టీడీపి సీనియర్ నాయకులు కారంపూడి బాలకృష్ణ తమవంతు సహాయంగా నిత్యావసర వస్తువులు, నూతన వస్త్రాలు అందించారు. సూరిబాబు మాట్లాడుతూ రమణ కుటుంబానికి మేము అండగా ఉంటామని, వారికి ఏ అవసరం ఉన్నా ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.డి.పి గ్రామ కమిటి అధ్యక్షులు పొట్నూరు వాసు పాల్గొన్నారు.

## భీమిలిలో ముగ్గుల పోటీ, సామూహిక భోగి

**భీమునిపట్నం, జనవరి 12, ప్రభాతవార్త**

భీమిలి బీచ్ పైలాన్ దగ్గరలో గల లైబ్రరీ వద్ద శుక్రవారం 13న సాయంత్రం మూడు గంటలకు మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించనున్నారు. భీమిలిలోని అన్ని స్వచ్ఛంద సంస్థలు, ధార్మిక సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంతో భీమిలిలోని సంక్రాంతి సంబరాలకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ పోటీలో పాల్గొన్న వారిలో మొదటి ముగ్గురు విజేతలకు బహుమతులతో పాటు, ఇద్దరికి కన్సోలేషన్ బహుమతులు కూడా ఇవ్వనున్నామని నిర్వాహకులు తెలియజేశారు. ఈ ముగ్గుల పోటీలలో పాల్గొన దలచినవారు రిజిస్ట్రేషన్ కొరకై శ్రీదేవి, గౌరి లను సంప్రదించవలసిందిగా కోరారు. అదే విధంగా శనివారం 14న ఉదయం అయిదు గంటలకు అదే ప్రదేశంలో సామూహిక భోగి కార్యక్రమం కూడా జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. భీమిలి పట్టణంలోని అర్చకులను సత్కారం చేయడానికి సంకల్పించామని వారు తెలిపారు. భీమిలి ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## యువతకు ఆదర్శం స్వామి వివేకానంద జీవితం

**జయంతి వేడుకల్లో ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి గౌరవ అధ్యక్షులు గంటా నూకరాజు**

**భీమునిపట్నం, జనవరి 12, ప్రభాతవార్త**



భారతదేశ ఔనత్యాన్ని, సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచ నలు మూలలా వ్యాపింప చేసిన గొప్ప ఆదర్శ మూర్తి స్వామి వివేకానంద అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి గౌరవ అధ్యక్షులు గంటా నూకరాజు అన్నారు. స్వామి వివేకానంద 160వ జయంతిని పురస్కరించుకొని ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి అధ్యక్షులు కాళ్ళ కృష్ణారావు మాస్టర్ అధ్యక్షతన స్థానిక పండిట్ నెహ్రూ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా గంటా నూకరాజు హాజరయ్యారు. రాష్ట్ర భాషా విశారద, ప్రవీణ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులు, ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్తీర్ణులైన విద్యార్థులకు గంటా నూకరాజు చేతులమీదుగా సర్టిఫి కెట్స్ పంపిణీ చేశారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి, మండల కార్యాలయంలో ఉన్న స్వామి నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవితం నేటి యువతరానికి ఎంతో ఆద ర్శమని అన్నారు. అతి చిన్న వయస్సులోనే దేశ ఔనత్యాన్ని ప్రపంచం నలుమూలలా వ్యాపింప చేశారని అన్నారు. చికాగోలో జరిగిన సదస్సులో స్వామి వివేకానంద ప్రసంగం ప్రపంచ దేశాలు అన్నీ భారతదేశం వైపు చూసేలా చేశాయని అన్నారు. బలమే జీవితం - బలహీనతే మరణం, ఓ యువతా మేలుకో నవ భారత నిర్మానానికి పూనుకోవంటి స్లోగన్స్ యువతను ఎంతోగానో ఆకర్షించాయని అన్నారు. స్వామి వివేకానంద జీవితం ఆద్యంతం యువతను ప్రేరేపించింది కాబట్టి ఆ మహానుభావుడు జయంతిని జాతీయ యువ దినోత్సవంగా యావత్ దేశమంతా జరుపుకుంటారని గంటా నూకరాజు అన్నారు. నెహ్రూ స్కూల్ ఉపా ధ్యాయులు పి.శ్రీనివాస్, రాజేష్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు. సాగర్ అసోసియేషన్ ఆఫ్ వాకర్స్ అధ్యక్షులు కోట మల్లికార్జునరావు ఆధ్వర్యంలో సాయి సదన్ వద్ద గల స్వామి వివేకానంద విగ్రహా నికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యదర్శి అవనాపు అప్పలనాయుడు, కోశాధికారి బొండా బాలాజీ, పిఆర్వోలు ఎంపి పార్వతీశం, ఎస్.సూర్యనారాయణ, ఆర్గనైజ్ సెక్రెటరీ పంచదార్ల సింహాద్రి, తిరుమలరెడ్డి, ఉపాధ్యక్షులు కోట పద్మరాణి, ఎస్.ఆదినారాయణ, సభ్యులు పాల్గొన్నారు.






ప్రశాంతి పార్కు మురళీనగర్‌లో గురువారం స్వామి వివేకానంద యువ మండలి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని యలమంచిలి నియోజకవర్గ పరిశీలకులు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం మాట్లాడుతూ ముఖ్యంగా యువతకు ఆదర్శంగా నిలుస్తారని, ఆయన ఆశయాలు యువత తీసుకోవాలని ఈ దేశానికి యువత మంచి మార్గాన్ని ఎంచుకోవాలని, ఆయన ఆశయ సాధన కోసం యువత ముందుకు నడవాలని ఈ దేశ అభివృద్ధిలో భాగం పంచుకోవాలని కోరడం జరిగిందని తెలిపారు. (ప్రభాతవార్త, విశాఖపట్నం)





స్వామి వివేకానంద 160వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో గురువారం జయంతోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో కలిసి ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివేకానంద ఆశయాలు తరతరాలకు ఆచరణీయమని చెప్పారు.
(ప్రభాతవార్త, విశాఖపట్నం)

# ఆకతాయితనం... జైలు పాలు...

## వందే భారత్ రైలు ఘటన నిందితుల అరెస్ట్





విశాఖ క్రైం -ప్రభాతవార్త

వందే భారత్ రైలుపై రాళ్లు విసిరిన నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ట్రయల్ రన్ కోసం చైన్నై నుంచి విశాఖకు వచ్చిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును మర్రిపాలెం యార్డుకు తీసుకెళ్తుండగా కంచరపాలెం వద్ద రాళ్ల దాడి జరిగిన సంఘటన తెలిసిందే. నిందితులను గుర్తించడానికి ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి గాలింపు చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

### ఆకాతాయిగా చేసిన పనే...

విశాఖనగరంలోని మదీనా బాగ్ బ్లాక్-3కు చెందిన కంచరపాలెం పీఎస్‌లో అనుమానిత పీటర్ కలిగిన గోశాల శంకర్, సీర్ల శివ రైల్వే కోర్టుకు హాజరయ్యారు. అనంతరం శంకర్ రైల్వే గేట్ సమీపంలోని అండర్ బ్రిడ్జి వద్దకు చందు, రాజులను పిలిపించాడు. సాయంత్రం 5.30గం.ల సమయంలో ఒక కొత్త రైలు వెళ్తున్నట్లు చూసి మద్యం మత్తులో ఆకతాయిగా వందే భారత్ రైలు పై రాళ్లు రువ్వారు. తర్వాత ఆర్పీఎఫ్ పోలీసులు వారిని వెంబడించడంతో నిందితులు పరుగెడుతూ పారిపోతూ శంకర్ తన చెప్పును వదిలేశాడు. సీసీ కెమేరా పుటేజీని ద్వారా నిందితులను గుర్తించారు. ఆర్‌పీఎఫ్, జిఆర్పీ, సిటి పోలీసుల సంయుక్తంగా బృందాలుగా ఏర్పడి నిందితులను కనిపెట్టి అరెస్ట చేశారు. ఈ ఘటనలో ప్రధాన నిందితుడు గోశాల శంకర్‌తో పాటుగా మదీనాబాగ్‌కు చెందిన జీఆర్పీ పీఎస్‌లో హత్యకేసులో ప్రమేయం కలిగి ఉన్న టేకేటి చందు, గాజువాక, పెదగంట్యాడకు చెందిన పెద్దాడ రాజ్‌కుమార్ (19)లను అరెస్ట్ చేశారు. నగర పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ ఆదేశాలతో వెస్ట్ ఏసిపి అన్నెపు నర్సింహా మూర్తి, కంచరపాలెం సిఐ, టాస్క్‌ఫోర్స్ బృందాలు, ఆర్పీఎఫ్ పోలీసులు త్వరితగతిన ఈ కేసును ఛేదించడంలో భాగమయ్యారు.



# 19 నుంచి విద్యుత్ చార్జీలపై ఎపిఇఆర్సీ ప్రజాభిప్రాయ సేకరణ

## ఎపిఇపిడిసిఎల్ సిఎండి కె.సంతోషరావు



జగదాంబ, జనవరి 12, ప్రభాతవార్త

2023-2024 ఆర్థిక సంవత్సరానికి అమలు చేయనున్న విద్యుత్ చార్జీల (టారిఫ్)పై ప్రజాభిప్రాయ సేకరణ ఈనెల 19 నుంచి ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణమండలి (ఎపిఈఆర్సీ) వారు ప్రజా భిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించనున్నట్టు ఎపిఇపిడ సిఎల్ సిఎండి కె.సంతోషరావు తెలిపారు. ఎపిఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సి.వి.నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగే రపజాభిప్రాయసేకరణ కార్యక్రమంలో సభ్యులు ఠాకూర్‌రాంసింగ్, పి.రాజగోపాల్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు. విద్యుత్ పంపిణీ సంస్థలు ఎపిఈఆర్సీకి సమర్పించిన వార్షిక ఆదాయ అవసర నివేదికలపై ఈనెల 19, 20, 21 తేదీల్లో విశాఖపట్నంలోని ఎపిఇపిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో రోజు ఉదయం 10.30 గంటల నుంచి 1గంట వరకు రెండు గంటల నుంచి సాయంత్రం 4,30 గంటల వరకు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఈఆర్సీ అధికారులతో పాటు ఆంధ్రప్రదేశ్ ఇంధనశాఖ, ఇపిడిసిఎల్, ఎస్పీడిసిఎల్, ఇపిడిసి ఎల్ అధికారులు పాల్గొంటారని తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ప్రజాభిరపాయ సేకరణలో ఎపిఈఆర్సీ ప్రతిరోజు మూడు విద్యుత్ పంపిణీ సంస్థల టారిఫ్ ఫైలింగ్‌కు సంబంధించిన సూచనలు, అభ్యంతరాలు, అభిప్రాయాలను ఇక్కడి నుంచే స్వీరిస్తారన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రజాభిప్రాయాలు చెప్పదలచు కున్నవారు రాష్ట్రవ్యాప్తంగా ఆయా జిల్లాల్లోని సమీప విద్యుత్ ఆపరేషన్ సర్కిల్ కార్యాలయం (ఎస్ఇఆఫీస్) లేదా డివిజన్‌కార్యాలయం (ఇఇ ఆఫీస్) ద్వారా పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతిరోజు ముందుగానే నమోదు చేసుకున్నవారి అభ్యంతరాలు, సలహాలు తెలిపిన తర్వాత, విద్యుత్ నియంత్రణమండలి అనుమతితో నమోదు చేసుకోనివారు కూడా వారి అభిప్రాయాలు తెలియజేయవచ్చున్నారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని ప్రజలు వీక్షించేందుకు వీలుగా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్టు ఇపిడిసిఎల్ సిఎండి కె.సంతోషరావు తెలిపారు.

# ప్రజల ఆమోదం లేకుండా నర్సీపట్నం ఆర్టీసీ లీజు స్థలంలో అంగుళం కూడా నిర్మాణం జరగదు

## మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు

నర్సీపట్నం, జనవరి 12 ప్రభాతవార్త

ప్రజల ఆమోదం లేకుండా నర్సీపట్నం ఆర్టీసీ లీజు స్థలంలో అంగుళం కూడా నిర్మాణం జరగదని మాజీ మంత్రి, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్న పాత్రుడు పేర్కొన్నారు. గురువారం ఆయన విడుదల చేసిన వీడియోలో ఈ విధంగా మాట్లాడారు. ఆనాడు టీడీపీ హయాంలో షాపింగ్ కాంప్లెక్స్ కట్టడానికి చంద్రబాబు సమయంలో నిర్ణయం తీసుకున్నారని, తాము అప్పుడు మంత్రిగా ఉన్నప్పటికీ అక్కడ షాపింగ్ కాంప్లెక్స్ కడితే రద్దీ పెరుగుతుందని ప్రజలు ఇబ్బందులు పడతారని విభేదించి నిలుపుదల చేయించినట్లు తెలిపారు. ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నాలుగు థియేటర్లు, పెట్రోల్ బంక్, దుర్గమ్మ తల్లి ఆలయం, బ్యాంకులు, ప్రైవేటు పాఠశాలలు చాలా ఉన్నాయని దీంతో ఇక్కడ నిత్యం రద్దీ పెరిగిపోయిన అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. మరలా ఇప్పుడు ప్రభుత్వం కొత్తగా ఈ నెల 13న అనకాపల్లిలో సమావేశం పెట్టనున్నారని, ఈ సమావేశంలో నర్సీపట్నం ఆర్టీసీ స్థలం 7550 చదరపు గజాల స్థలం అద్దెకు ఇస్తామని, నెలవారీ 4 లక్షలు అద్దె కట్టాలని, ఎవరికైనా ఆసక్తి ఉంటే టెండర్లు చెప్పడం జరిగిందన్నారు. కనీసం నర్సీపట్నంలోని పెద్దలతో గానీ, అధికారులు, ప్రజా సంఘాల నాయకులు, అన్ని పార్టీల నాయకులతో మాట్లాడి ప్రజాభిప్రాయం తీసుకోకుండా ఈ నిర్ణయం తీసుకోవడం ఎంత వరకు సమంజసమన్నారు. కనీసం పోలీసులు కూడా దీనికి సమ్మతించని పరిస్థితి ఉందన్నారు. ఇక్కడ తరచూ ట్రాఫిక్ పోలీసులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనిపై ఆర్టీసీ అధికారులు పునరాలోచించి నర్సీపట్నం



ఆర్డీవో సమక్షంలో సమావేశం ఏర్పాటు చేసి అన్ని ప్రజాసంఘాలు, నాయకుల అభిప్రాయాలు తీసుకుని నిర్ణయం తీసుకోవాలన్నారు.

# వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను తనిఖీ చేసిన డిఆర్ఎం అనూప్ సత్పతి

(ప్రభాతవార్త, విశాఖపట్నం)

డిఆర్ఎం అనూప్ సత్పతి గురువారం వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను తనిఖీ చేశారు. మేక్ ఇన్ ఇండియా వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను నిర్వహణ కోసం బుధవారం విశాఖపట్నంలోని న్యూ కోచ్ కేర్ సెంటర్లో ఉంచారు. డివిజనల్ రైల్వే మేనేజర్ అనూప్ సత్పతి కోచ్ కేర్ సెంటర్ వద్ద వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను తనిఖీ చేశారు. ఈ సరికొత్త రైలులో అందుబాటులో ఉన్న వివిధ ఆధునిక సౌకర్యాల గురించి కూడా ఆయన అడిగి తెలుసుకున్నారు. రైలులోని సాంకేతిక నిపుణులతో ఆయన సంభాషించారు. అనంతరం దెబ్బతిన్న కిటికీని పరిశీలించి వెంటనే మార్చాలని, సికింద్రాబాద్‌కు పంపేందుకు సిద్ధంగా ఉంచాలని సూచించారు. అవసరమైన నిర్వహణ, మరమ్మత్తులతర్వాత వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రేక్‌ను సికింద్రాబాద్‌కు పంపారు. ఆయన వెంట ఏడీఆర్ఎం (ఆపరేషన్స్) మనోజ్‌కుమార్ సాహూ, సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ సిహెచ్ రఘువీర్, సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజనీర్ ఎస్‌కె పాత్ర, సీనియర్ కోచ్ డిపో ఆఫీసర్ మోనిష్ బ్రహ్మ తదితరులు ఉన్నారు.







# ఇంటి వ్యర్థాలను రోడ్లపై వేయకండి

## భోగి మంటలు తారు రోడ్లపై వేయకండి -నగర పరిశుభ్రతకు సహకరించండి జీవీఎంసీ కమిషనర్ పి.రాజాబాబు

విశాఖపట్నం, జనవరి 12 ప్రభాతవార్త



సంక్రాంతి సందర్భంగా ఇళ్లలో శుభ్రం చేసిన వ్యర్థాలను రోడ్లపై విచ్చల విడిగా వేయరాదని, నగర ప్రజలకు జీవీఎంసీ కమిషనర్ పి.రాజాబాబు గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని తమ ఇండ్లను శుభ్రం చేసిన పాత సా మాగ్రి, వ్యర్థాలను రోడ్లపై వేయకుండా ఇంటికి వచ్చే క్లాప్ వాహనానికి అందించి నగర పరిశుభ్రతకు తోడ్పాటు అం దించాలన్నారు. ఇంటిలో పాడైన తలగడలు, పరుపులు, పాత వస్తువులను క్లాప్ వాహనానికి అందించాలన్నారు. అలాగే భోగీ సందర్భంగా భోగీ మంటలు తారు రోడ్లపై వేయరాదని, తారు కాలిపోయి రోడ్డు గుంటలు పడతాయని, టైర్లు, ప్లాస్టిక్ వస్తువులు భోగీ మంటల్లో వేయరాదని, టైర్లు, ప్లాస్టిక్ వస్తువుల వలన కాలుష్యం పెరిగిపోతుందని, అందుకు సహజ సిద్ధమైన పిడకలు, కర్రలు లాంటివి ఉపయోగించాలని భోగి మంటలు వేసేటప్పుడు పిల్లలు, వృద్ధులు దృష్టిలో ఉంచుకుని వేగంగా మండే పెట్రోల్, డీజిల్ ఉపయోగించకుండా జాగ్రత్తలు పాటించి భోగి మంటలు వేసి వేడుక జరుపుకోవాలని కమిషనర్ ప్రజలకు తెలిపారు.

# శ్రీస్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వాసుపల్లి



జగదాంబ, జనవరి 12, ప్రభాతవార్త

శ్రీస్వామి వివేకానంద సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివేకానంద 160వ జయంతి ఉత్సవాలు, జాతీయ యువజన దినోత్సవాలులో భాగంగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కొంతమంది పాత్రికేయ మిత్రులు సాక్షి రమణ, ఆంధ్రప్రభ అర్జున్, చంద్ర శేఖర్ సంస్థలో ఉచితంగా కంప్యూటర్ విద్య ట్యూషన్ అం దించే వారికి తదితరులకు ఎమ్మెల్యే చేతులమీదుగా సన్మా నించి వివేకాంద చిత్రంతో కూడిన మెమెంటోలు అంద జేశారు. నిరుపేద ప్రజలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా దుప్ప ట్లు పంపిణీ చేశారు. అనంతరం సంస్థ సభ్యులు ఎమ్మెల్యేకు పూలమాల వేసి ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు, ద్రోణంరాజు శ్రీవత్సవ, డాక్టర్ జహీర్ అహ్మద్, ఎస్‌కెఎంఎల్ చైర్‌పర్సన్ కొల్లిసింహాచలం, 30వ వార్డు కార్పొరేటర్ కోడూరు అప్పలరత్నం, సౌత్‌మైనార్టీసెల్ ప్రెసిడెంట్ ముజబ్‌ఖాన్, పెంటపల్లి సత్యనారాయణ, రంగరాజన్,హనుమంతరావు, యుగంధర్,రెడ్డి, బాబ్జి, సంస్థ సభ్యులు, అధిక సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

# ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన భార్య

భీమునిపట్నం, జనవరి 12 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా జీవీఎంసీ పరిధి 2వ వార్డు వలందపేటలో ప్రియుడుతో కలిసి తాళికట్టిన భర్తని హతమార్చిన భార్య. ఆపై తనకేమీ తెలియదు అన్నట్లు భర్త అదృష్టం అయినట్లు భీమిలి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖపట్నం జిల్లా, జీవీఎంసీ పరిధి రెండవ వార్డు వాలందపేటకు చెందిన వంగ జ్యోతి (30) తన భర్త వంగ పైడిరాజు (35) గత నెల 29 నుంచి కనిపించట్లేదని 30వ తేదీని ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసుగా నమోదు చేసిన భీమిలి పోలీసులకు దర్యాప్తులో గురువారం ఆశ్చర్యపోయే నిజాలు బయటపడ్డాయి. బాబు, పాపలతో వలందపేటలో నివాసముంటున్న వంక పైడ్రాజు (35)ను ప్రియుడు శ్రీనివాసరావుతో కలిసి 30వ తేదీ రాత్రి తను తింటున్న అన్నంలో మత్తు మందు కలిపి అతను నిద్రిస్తుండగా అతికిరాతకంగా చంపి శవాన్ని అక్కడ నుంచి తీసుకుని వెళ్లి కాల్చి బూడిదను సముద్రంలో పారవేశానని ఒప్పుకుంది. భీమిలీ పోలీసులు మిస్టరీ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. భీమిలీ పోలీస్ స్టేషన్ దగ్గర మృతుని బంధువులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.







# విద్యావికాస్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు



గాజువాక, జనవరి 12, ప్రభాతవార్త

పాత గాజువాక చైతన్యనగర్‌లో గల విద్యా వికాస్ జూనియర్ కళాశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. భోగి మంటలు, సంక్రాంతి ముగ్గలు, పిండివంటలు, కొత్త బట్లతో సంక్రాంతి వాతావరణాన్ని ముందుగానే తీసుకొచ్చారు. కార్యక్రమంలో కాలేజీ డైరక్టర్ పి.వశిష్ట, ప్రిన్సిపాల్ పి.కిరణ్, గుడివాడ శ్రీనివాసరావు, మహేంద్ర, రమేష్, సతీష్, పద్మావతి, శ్రావణి, శశి, చిత్ర, అధిక సంఖ్యలో విద్యార్దులు తలిదండ్రులు పాల్గొన్నారు.

# అఖిలపక్ష కార్మిక సంఘాల సమావేశం



గాజువాక, జనవరి 12, ప్రభాతవార్త

స్టీల్‌ప్లాంట్ ఎల్ఎంఎంఎం క్యాంటీన్‌లో అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన జరుగు ప్రజాగర్జనకు ఉక్కు కాంట్రాక్టు కార్మికులు తన కుటుంభాలతో పాటు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విశాఖ ఉక్కు ప్రభుత్వరంగంలోనే కొనసాగేలా బిజెపి ప్రభుత్వం ప్రకటన చేసేలా ప్రతీ ఒక్కరు నిర్వాశితుల ప్రచారం కోసం కాలనీలో పాదయాత్రలు, గేట్ ధర్నాలు, డిపార్టుమెంట్ సమావేశంలో పాల్గొని జయప్రదం చేయాలని తీర్మానం చేయడం జరిగింది. కార్యక్రమంలో పిట్టారెడ్డి, జి.శ్రీనివాసరావు, సోంబాబు, నమ్మి రమణ, పి.భాస్కర్‌రావు, జి.సత్యారావు, ధర్మాల కనకరెడ్డి, చట్టి నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు



గాజువాక, జనవరి 12, ప్రభాతవార్త

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఎల్వీ నగర్‌లో మానవతి ట్రస్టు చైర్మన్ దీనంకొండ కృష్ణంరాజు ఆధ్వర్యంలో 70వ వార్డు పరిధిలో ఉన్న పాఠశాల విద్యార్థినీ, విద్యార్దులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. తొలుత వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. అనంతరం విజేతలుగా నిలిచిన విద్యార్దులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో దీనంకొండ పావని, వీఆర్‌కె రాజు, బి.వీరయ్య, కె.నాయుడు, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సుదీర్ఘ సేవలందించిన ఉద్యోగులకు ఘనసత్కారం



గాజువాక, జనవరి 12, ప్రభాతవార్త

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు టి.హర్షవర్దన్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారంలో సుమారు 35సంవత్సరాలు సుదీర్ఘ సేవలు అందించి ఉద్యోగ విరమణ చేసిన తులుగుదేశం పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర పరిశీలకుడు పాండ్రంగి జయరాజ్‌కి అభినందన సభ ఏర్పాటు చేయడమైనది. జయరాజ్ వృత్తి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ కార్మిక రంగంగలో కార్మిక హక్కుల కోసం పోరాటంలో గాని ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వ రంగంలో కొనసాగించాలన్న పోరాటంలో గాని ముందుండేవాడని పార్టీలో వివిద పదవులు నిర్వహిస్తూ కర్మాగారంలో కార్మికుల కోసం కర్మాగారం అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసారని విశాక ఉక్కు కార్మిక నాయకులు మంత్రి రాజశేఖర్, గుర్తింపు యూనియన్ నాయకులు ఆదినారాయణ, వైసీపీ నాయకులు మస్తానప్ప, స్దానిక కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు అన్నారు. కార్యక్రమంలో నీరుకొండ రామచంద్రరావు, మహాలక్ష్మి నాయుడు, దొమ్మేటి అప్పారావు, బంధం అప్పలరాజు, అండిబోయిన గురుమూర్తి, దేవులపల్లి సీతారాం, కర్రి ఈశ్వరరావు, మామిడి నరసింహారావు, నెల్లి శ్రీనివాస్, నక్క లక్ష్మణ్‌రావు, రాము అధిక సంఖ్యలో కార్మికులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 61వ వార్డులో విద్యార్థుల సంక్రాంతి సంబరాలు



గాజువాక, జనవరి 12, ప్రభాతవార్త

జీవీఎంసీ 61వ వార్డు నందు విద్యార్దులు సంక్రాంతి వేడుకలు జీవీఎంసీ ప్రైమరీ విద్యాలయం నందు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్దులు సంక్రాంతి ముగ్గలను వేసి అందరినీ ఆకట్టుకున్నారు. పారిశ్రామిక ప్రాంత వైసీపీ ఇంచార్జి దాడి సత్యనారాయణ(డిపో) ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్దులకు సంక్రాంతి విశిష్టతను వివరించి అనంతరం సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గొన్నారు.

# నారాయణ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు



గాజువాక, జనవరి12, ప్రభాతవార్త.

గాజువాక నారాయణ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు బుధవారం నిర్వహించారు. పిల్లలు హరిదాసు, గోదాదేవి, గంగిరెద్దుల సందడితో వివిద రకాలైన వేషధారణ, సాంస్కృతిక కార్యక్రమాలుతో అత్యంత వైభవంగా వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఏజీఎం జి.రాజ్‌కుమార్, ఆర్.ఐ మాధవి, ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసాదరావు తెలుగు వారు జరుపుకునే పండుగలలో ముఖ్యమైనది సంక్రాంతి అని దాని విశిష్టతను పిల్లలకు వివరించారు. ఇది ముఖ్యంగా రైతులు జరుపుకునే పండుగ అని చెప్పారు. అనంతరం ముగ్గుల పోటీల్లో విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్దులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# లక్ష్మీ లాస్యకు అభినందనలు

గాజువాక, జనవరి 12, ప్రభాతవార్త

గాజువాక ప్రాంతానికి చెందిన మణిపాత్రుని సత్యనారా యణ కుమార్తె లక్ష్మీలాస్య ఇంటర్నేషనల్ కర్ణాటిక్ మ్యుజిష్యన్ డ్యాన్సు అసోసియేషన్ ఆధ్వర్యంలో గత నెలలో జరిగిన పోటీలలో వరల్డ్‌వైడ్ మెడల్, ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా గాజువాక శిష్టకర్ణాల సంఘ ప్రతినిధులు బలివాడ సత్యారావు, బాసంగి తిరుపతిరావు, కరకవలస గౌరీప్రసాద్, నాగమంత్రి వెంకటేశ్వరరావు, లకనాపురం రమణమూర్తి, ముంగండ సుబ్రమణ్యం, ప్రతాపరావు, శ్రీనివాసరావు, సివ్వాం రమేష్, పొట్నూరు ఫణింద్ర, డబ్బీరు హరికుమార్, కె.ప్రసాదు, మంత్రి సత్యారావు, డబ్బీరు శ్రీకాంత్, మహిళ సభ్యులు విజయలక్ష్మీ, జయలక్ష్మీ, విజయ తదితరులు ప్రశంసలు అందజేశారు. ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమం



గాజువాక, జనవరి 12, ప్రభాతవార్త

నగరంలో రోడ్డు ప్రమాదాల నివారణకు విశాఖ సిటీ పోలీసు వినూత్న ప్రయత్నం చేస్తున్నారు. దీనిలో భాగంగా ప్రజలలో రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించుటకు దృశ్య శ్రావణ సాధనాలను ఉపయోగిస్తున్నారు.బుధవారం గాజువాక పోలీస్ స్టేషన్ పరిధి పాత గాజువాక జంక్షన్ పరిసర ప్రాంతంలో గాజువాక ట్రాఫిక్ సీఐ ఆర్ సత్యనారాయణరెడ్డి, ఎస్సై పి.అప్పలనాయుడు ఆధ్వర్యంలో దృశ్య శ్రవణ పరికర అమర్చబడిన సుప్ర వాహనం సహాయంతో ఇది వరకు మన నగరంలో సంభవించిన రోడ్డు ప్రమాదాలకు సంభందిన సీసీ కెమెరాలలో రికార్డు కాబడిన వీడియో క్లిప్స్‌ను ప్రదర్శించి, రోడ్డు ప్రమాదాలలో వాహనదారు చేసే తప్పిదాలు, వాటిన మనం ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవడం వలన అరికట్టగటయో తెలియపరచారు.

# ఆంధ్రప్రదేశ్ శ్రీశయన సంక్షేమ సంఘం క్యాలండర్ ఆవిష్కరణ



గాజువాక, జనవరి 12, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర మూడు జిల్లాల్లో ఉన్నటువంటి శ్రీశయన సంక్షేమ సంఘం సభ్యులు గురువారం పాండురంగపురంలో స్వర్గీయ సర్దార్ గౌతు లచ్చన్న నివాసంలో సమావేశమై 2023 సంవత్సరానికి వార్షిక క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి గౌతు శిరీషా మాట్లాడుతూ శ్రీశయన సంక్షేమానికి ఏ కార్యక్రమంకైనా తను కట్టుబడి ఉంటానని పార్టీలకతీతంగా ఏశ్రీశైలంలోకైనా ఇబ్బంది కలిగితే ఆదుకోవటానికి సిద్దంగా ఉంటానిని తెలిపారు. కార్యక్రమంలో లోడ అప్పారావు, చింతనిప్పుల రాజేంద్ర, పూతి చంద్రభూషణ్‌రావు, బంటుపల్లి రాజశేఖర్, హరిప్రసాద్, కోల శ్రీరాములు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఎంవీఆర్ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

## ముఖ్యఅతిథిగా క్రైం సీఐ సూర్యనారాయణ



గాజువాక, జనవరి 12, ప్రభాతవార్త

గాజువాక ఎంవీఆర్ డిగ్రీ కళాశాలలో బుధవారం సం క్రాంతి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సౌత్ సబ్ డివిజన్ క్రైం సీఐ పి.సూర్య నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థు లుకు సంక్రాంతి పండుగ విశిష్టతను తెలిపారు. అనంతరం క్రైంకు సంభందించిన విషయాల గురించి అవగాహన కల్పించారు. ర్యాగింగ్‌కు పాల్పడితే ఊపేక్షించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో గాజువాక క్రైం ఎస్సై మహేశ్వరరావు, స్టీల్‌ప్లాంట్ క్రైం ఎస్సై శ్రీనివాసరావు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు టివిఎస్ వాహనాల అందజేత



పరవాడ, జనవరి 12, ప్రభాతవార్త

సహజవనరుల సంరక్షణతోనే మానవ జీవనం సంపదత్వం అవుతుందని రీ సస్టైయినబిలిటి లిమిటెడ్ గ్లోబల్ సీహెచ్ఆర్ఓ డాక్టర్ సుజీవ్ నాయర్ అన్నారు. గురువారం కొండకర్ల ఆవను రాంకీ ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి సందర్శించిన రీ సస్టైయినబిలిటి లిమిటెడ్ గ్లోబల్ సీహెచ్ఆర్ఓ డాక్టర్ సుజీవ్ నాయర్ కొండకర్ల ఆవలో చేపలు పట్టి జీవనం సాగిస్తున్న మత్స్యకారులకు చేపలు అమ్మడానికి టివియస్ మోపెడ్‌లు అందించారు. రిసస్టైయినబులిటి కంపెనీ కార్పొరేట్ సామాజిక భాద్యత క్రింద 15 వాహనాలు మత్స్యకారులకు అందించామని తెలిపారు. తమ కంపెనీ సహకారంతో రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆవలో వదిలిన చేప పిల్లలు బాగా ఎదుగుతున్నాయని, తద్వారా ఈ సీజన్లో వంద టన్నుల మత్స్య సంపద దక్కె అవకాసం ఉందని అన్నారు. తాము అందజేసిన వాహణాలు ద్వారా ఇక్కడి చేపలును దూర ప్రాంతాలకు తీసుకువెళ్లి అమ్మకాలు సాగించవచ్చని అన్నారు. రాంకీ ఫౌండేషన్ అద్యక్షులు ఎం రామిరెడ్డి మాట్లాడుతూ చేపలతో పచ్చళ్లు పెట్టడం వంటి శిక్షణా కార్యక్రమాల ద్వారా మహిళలకు కూడా ఉపాధి పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయకృష్ణ, సర్పంచ్‌లు నూకరాజు,కె శివ,మత్స్యశాఖ సొసైటి అద్యక్షులు రమణ, సిబ్ల్యుఎంపీ హెడ్ రవికుమార్,ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీకాంత్,మహేంద్ర,శ్రీ నాథ్,తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాల్లో అసాంఘిక కార్యక్రమాలు వద్దు

## సిఐ ఈశ్వరరావు

పరవాడ, జనవరి 12, ప్రభాతవార్త

సంక్రాంతి సంబరాల్లో భాగంగా గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలు నిర్వాహణ వద్దు అని సిఐ ఈశ్వరరావు అన్నారు. గురువారం పోలీస్ స్టేషన్ నుండి సంక్రాంతి సంభరాలను దృష్టిలో పెట్టుకుని ఒక ప్రకట విడుదల చేసారు. పండల సందర్భంగా కోడి పందాలు, గుళ్ల ఆటలు,పేకాట వంటి జూదాల నిర్వాహణకు అనుమతులు లేవని నగదుతో కూడిన ఎటువంటి ఆటలు కూడా ఆడరాదని అన్నారు. గ్రామాల్లో రికార్డింగ్ డ్యాన్సులు, అసాంఘిక కార్యక్రమాలకు పోలీసుల నుండి ఎటువంటి అనుమతులు ఇవ్వరని అన్నారు. గ్రామాల్లో కాని పరవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో కాని కోడిపందాలు, జూదాలు వంటివి ఎక్కడ జరిగిన వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరుతున్నామని అన్నారు. తన సెల్ నెంబర్ 9440796038కు ఫోన్ చేసి చెప్పాలని కోరుతున్నానని అన్నారు. ప్రశాంత వాతావరణంలో పండగలు జరుకుందామని అందరికి పిలుపు నిస్తున్నామని అన్నారు.

# స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకుని భారీ ర్యాలీ



నక్కపల్లి, జనవరి 12 ప్రభాతవార్త

నక్కపల్లి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల డిఎల్‌పురంలో రవీంద్రనాద్ టాగూర్ ఇంగ్లీషు క్లబ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి జాతీయయువజన దినోత్సవం జనవరి 12 పురస్కరించుకునిపాఠశాల హెచ్ఎం వేమగిరి నూకరాజు అధ్యక్షతన భారీర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవీంద్రనాద్ ఠాగూర్ ఇంగ్లీషుక్లబ్ వ్యవస్థాపకులు యేడిద వెంకట రమణ, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ ప్రసాద్‌శ్రీనుగ్రామంలో విద్యావేత్తలు ఇందుకూరి అవతారంరాజు, సుబ్బారావు, ఉపాధ్యాయులు సురేష్,వెంకటేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, పాఠశాల విద్యార్దులు పాఠశాల పిడికిరణ్ కుమార్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం హెచ్ఎం వేమగిరినూకరాజు వివేకానందుని జీవితం గురించి వివరించారు. రవీంద్రనాద్ ఠాగూర్ ఇంగ్లీషుక్లబ్ వ్యవస్థాపకులు యేడిద వెంకటరమణ వివేకానందునిభోదనలు వివరించారు. ఆయన మార్గంలో నడుస్తూ అందరూ సమైక్యంగా ఉండాలని కోరారు.ర్యాలీలో విద్యార్దులు అందరిచేత వివేకానందుడు ఆచరణీయం అని తెలిపిన అ ంశాలపై విద్యార్దులచేప్రతిజ్ఞచేయించారు. రవీంద్ర నాద్‌ఠాగూర్ ఇంగ్లీషు క్లబ్ తరుపున వివేకానందుడు జీవితప్రస్థానంపైవ్యాసరచన వకృత్వపోటీలు నిర్వ హించి విజేతలకు వెంకటరమణ మాష్టారు తనసొంతఖర్చుతో బహుమతులు ప్రధానం చేసారు. ఇటు వంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్దులలో సమైఖ్యత సుహృద్భావం కలుగుతాయని యు వతరం వివేకానందుడు మార్గంలో ఆయన భోదనలద్వారా ప్రభావితం అవుతారని ఇటువంటి చక్కటి కార్యక్రమాలు రూపొందించిన ఆంగ్లఉపాధ్యాయులపైవెంకటరమణను పలువురు వక్తలు ప్రశంసించారు.

# మాకు పాస్‌లు ఇవ్వడంలేదు

## పవన్‌కు సమస్యలు తెలియజేస్తాం-శివదత్ దృష్టికి విద్యార్థుల సమస్యలు



నక్కపల్లి, జనవరి 12 ప్రభాతవార్త

జనవరి 12వతేదీ శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో జరగనున్న యువశక్తి సమావేశానికి వెళుతున్న జనసేనరాష్ట్రకార్యదర్శి బోడపాటి శివదత్ బస్‌లలో యువశక్తి కరపత్రాలను ప్రయాణికులకుఅంద చేసారు. అలాగే బస్‌లో విద్యార్దులకు కరపత్రాలు అందచేయడంతో మాకు పాస్‌లుఇవ్వడం లేదని ఈవిషయంపై జనసేన రాష్ట్రఅధ్యక్షులు పవన్‌కళ్యాణ్ దృష్టికిసమస్య తెలియచేస్థామనిని విద్యార్దులు శివదత్‌కు చెప్పారు. సమస్యల పరిష్కారంపట్ల విద్యార్దులలో ఉన్న చొరవకు శివదత్ వారిని అభినందించారు.

# రాజాధిరాజ వాహనంపై రాజసొత్తముడు



నక్కపల్లి, జనవరి 12 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం ఉపమాకక్షేత్రంలో ధనుర్మాసం అధ్యయన ఉత్సవాలలో భాగంగా గురువారంరాజాధి రాజవాహనంపై వెంకన్న తిరువీదిసేవ ఘనంగా జరిగింది. అ ంతకు ముందు పుష్పతోటలో నీరాట్టోత్సవాలలో భాగంగా గోదాదేవి అమ్మవారికి పూజలు నిర్వహించారు. తదుపరి ఉభయదేవేరుల తోకూడిన స్వామి వారు రాజాధిరాజవాహనంపై చిన్న పల్ల కీపై గోదాదేవి అమ్మవారు ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. తిరుప్పావైలోని కరవైగత్ పిన్ శెన్టుకరుం శేరున్డున్ధ్నోభీమ్ 28వ పాశురవిన్నపం చేసారు. భక్తులకు తీర్ధప్రసాదాలు పంపిణీచేసారు. రాపుత్తు అధ్యయన ఉత్సవాలలో భాగంగా 11వ రోజు గురువారం సాయంత్రం ఆలయంలో నిత్య కార్యక్రమాలు పూర్తిచేసిన తరువాత నమ్మాళ్వార్‌లనుభగవత్ రామానుజవారిని పల్లకీలో అధిష్టింపచేసి శ్రీవైష్ణవస్వాముల పల్లకీ వాహనముమోయుచుండగా ఆలయంలోగల అష్టదిక్పాలకులకు వద్ద ఇరామానుశ నూతన్ధాది సేవాకాలములతో నీరాజన మంత్రపుష్పములు సమర్పిస్తూ ధ్వజస్థంభం వద్ద అధ్యాపకస్వామికి ఆలయమర్యాదపూర్తిచేసిన తర్వాత అళ్వారులను ఆలయంలోనికి తీసుకువెళ్ళి నిత్య నాలాయిర సేవాకాలం నిర్వహించారు.అనంతరం విశేష ప్రసాదనివేదనలు తీర్ధగోష్టి భక్తులు అందరికీ ప్రసాదయోగము జరిగింది.దీనితో పదిరోజులపాటు స్వామివారి ఆలయంలో జరిగిన రాపత్తు అధ్యయ నోత్సవాలు ముగిసాయని ప్రధానఅర్చకులు గొట్టుముక్కలవరప్రసాదాచార్యులు చెప్పారు. ఈకార్య క్రమంలో అర్చకులు సంకర ్పల్లి కృష్ణమాచార్యులు, పీసపాటిశేషాచార్యులు, భాగవతం గోపాలా చార్యులు,నల్లాన్‌చక్రవర్తుల శ్రీనివాసాచార్యులు, నండూరి రాజగోపాలాచార్యులు, ఆలయసిబ్బందిశ్రీహరి, సేవకులు పాల్గొన్నారు.

# అనిత ఆధ్వర్యంలో గొర్ల జన్మదిన వేడుకలు



పాయకరావుపేట, జనవరి 12 ప్రభాతవార్త

టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆధ్వర్యంలో పేట మండలం నామవరం టిడిపి గ్రామశాఖ అధ్యక్షులు గొర్ల లక్ష్మీనారాయణ తన జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. గురువారం పాయకరావుపేట వీరసమరసింహారెడ్డి చిత్రం ప్రదర్శించబడుతున్న చిత్రమందిర్ ధియేటర్ ఆవరణలో గొర్లతన జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. గొర్లకు పూలమాలలు మెడలో వేసి శాలువాతో గొర్లకు శుభాకాంక్షలు తెలిపారు. టిడిపిపట్టణపార్టీఅధ్యక్షుడు పెదిరెడ్డిశ్రీను, లెక్కలగోవిందు, సూరాసుబ్రమ్హణ్యం, గుల్లానాగరాజు, బోడపాటిశ్రీను, మలిపెద్దివెంకటరమణ తదితరులు గొర్లకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# స్థావరాల్లో విశ్రాంతి తీసుకుంటున్న పందులు

## వీటిపై దృష్టిపెట్టి పందులు శాశ్వతంగా లేకుండా చేయాలంటున్న ప్రజలు







పాయకరావుపేట, జనవరి 12 ప్రభాతవార్త

పాయకరావుపేట పట్టణ శ్రీలక్ష్మీ ధియేటర్ వెనుక శ్మశానవాటిక సమీపంలో పందుల పెంపక జరుగుతుంది. పందులకోసం వ్యాపారులు ప్రత్యేక కుటీరాలు ఏర్పాటుచేశారు. ఈ కుటీరాలోపందులు విశ్రాంతి తీసుకుంటాయి. కుటీరాల పక్కనే పందుల పెంపకదారులు ఇళ్లకట్టుకునివశిస్తున్నారు. ఈ పందుల స్థావరాలు కూడా అనేకమంది నివశించే నివాసస్థలాలకదగ్గర్లో ఉండటంతో ఆయాప్రాంతాల్లో నివశించేవాళ్ళు ప్రతిక్షణం పందుల వాసనతో ఇబ్బంపడుతున్నారు. పందుల వ్యాపారులు తమ వ్యాపారలాభాలు మాత్రమే చూసుకుంటున్నారు తప్పప్రజల ఆరోగ్యం గురించి ఏమాత్రం పట్టించుకోవడంలేదు. అధికారులు ఈ పందుల స్థావరాలపై దృష్టిపెడితే పందులన్నీ ఒకేసారి పట్టుకుని ఊరునుండి తరిమేయవచ్చు. పందులపెంపకందార్లుఊరుమీద మేతకోసం పందులను వదిలెయ్యడం వాటివల్ల ప్రజలకు అనారోగ్యంతో పాటుగాయాలతో ప్రాణాలు సైతం పోగొట్టుకుంటున్నారు. అప్పుడప్పుడు వీదిలోనికి వచ్చే పందులమీదతూతూ మంత్రంగా నామమాత్రపు దాడులు జరిపే అధికారులు ఒక్కసారిగా ఈ పందులు అన్నింటినీగుంపులుగా పట్టుకోవాలంటే పందుల స్థావరాలపై కన్నేయ్యాలని అంటున్నారు. పందులన్నీ ఏ సమయానికివచ్చి ఈ స్థావరంలో విశ్రాంతి తీసుకుంటున్నాయన్న విషయాన్ని గుర్తిస్తే ఒకేదెబ్బకు పందులన్నింటినీఊరుమీద నుండి తరిమేసే అవకాశం ఉంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారుపందుల పెంపకందారులకు ఊరికి దూరంగా పందులను పెంచుకోమని అధికారులు పలుసార్లువార్నింగ్ ఇచ్చినా వారి మాటలు లెక్కచేయకుండా డైరెక్టుగా పాయకరావుపేట పట్టణంలోనేపందుల పెంపకం చేస్తున్నారు. మరోసారి అధికారులు వార్నింగ్ ఇచ్చి ఆవార్నింగ్‌ను సైతంపందులపెంపకదారులు లెక్కచేయకపోతే అధికారులు ప్రజల ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యాపందుల స్థావరాల వద్దకు ఒకపధకం ప్రకారం వెళ్ళి పందులతో సహాకూకటి వేళ్ళతోపీకెయ్యవచ్చు. అధికారులు ఈ దిశగా అడుగులు వేయాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# మత్స్యకారులను విద్యావంతులుగా తీర్చిదిద్దాలి

## నేఫ్‌స్టేట్ యూత్ ఎడ్యుకేషన్ ఇన్‌చార్జిగా నియమితులైన పిరమాళ్ళ రామకృష్ణకు విజ్ఞప్తి



పాయకరావుపేట రూరల్, జనవరి 12 ప్రభాతవార్త

మత్సకారుల కుటుంబాలలో నిరక్ష్యరాస్యులతో ఉన్న పిల్లలను అక్షరాస్యులుగా తీర్చిదిద్ది వారినివిద్యావంతులుగా అభ్యున్నతి సాధించేవిధంగా అలాగే పెంపొందించేవిధంగానేఫ్‌స్టేట్ యూత్ఎడ్యుకేషన్ ఇన్‌చార్జిగా నియమితులైన పిరమాళ్ళ రామకృష్ణ కృషిచేయాలంటూఏపిస్టేట్ ప్రెసిడెంట్ మోసా అప్పలరాజు కోరారు. గురువారం పాయకరావుపేట ద్వారకాహోటల్‌ఆవరణలో ఈ సంధర్భంగా జరిగిన కార్యక్రమంలో మోసా మాట్లాడారు. సంఘంలో పార్టీలకుఅతీతంగా అంతా కలసికట్టుగా పనిచేస్తామన్నారు. మొట్టమొదటిసారిగా మనదేశంలో ఎస్టీనినాదాన్ని తీసుకువచ్చిన సంఘం ఒక్క జాతీయ మత్స్యకారసంఘంగా చెప్పారు. ఇదేసంఘంలోఅంచెలంచెలుగా ఉన్నతపదవులు అలరించి నేడు ఏపిస్టేట్ ప్రెసిడెంట్ స్థాయికిఎదగడం జరిగిందన్నారు. జిల్లాఅధ్యక్షుడు కొవిరివెంకటేష్ మాట్లాడుతూ మత్స్యకారులనువిద్యావంతులుగా తీర్చిదిద్దడం వల్ల వారిలో సమస్యల పరిష్కారం పట్ల అవగాహనఉంటుందని అన్నారు. నేఫ్‌స్టేట్ యూత్ఎడ్యుకేషన్ ఇన్‌చార్జి రామకృష్ణ మాట్లాడుతూ తనకు ఇచ్చినభాద్యతలను తప్పకుండా నెరవేర్చుకుంటానన్నారు. మత్సకారుల్లో చాలామంది విద్యపరంగా వెనుకబడిఉన్నారని వారందరినీ విద్యావంతులుగా చేసేందుకు శాయశక్తులా పనిచేస్థామన్నారు. తనతండ్రి చంద్రరావు ఎన్నో సంఘసేవా కార్యక్రమాలు చేసేవారని దీన్ని గుర్తించిన కుమారపురం గ్రామప్రజలు తనతల్లిని సర్పంచ్‌గా గెలిపించడం జరిగిందన్నారు. నేఫ్‌పేట నియోజకవర్గఇంచార్జి పిక్కికోదండరావు మాట్లాడుతూ విద్యపరంగా వెనకబడిఉన్న వీరిలో అక్షరాస్యత పెంపొందించేవిధంగా కృషిచేయాలని పిరమాళ్ళరామకృష్ణకు విజ్ఞప్తి చేసారు. నూతనంగా నియమితులైన పిరమాళ్ళ రామకృష్ణకు పూలమాలలు మెడలో వేసి శాలువాలతోసత్కరించారు. కార్యక్రమంలో బాలకృష్ణారెడ్డి, చిరంజీవిరెడ్డి, ఆనందరెడ్డి పాల్గొన్నారు.

# సినిమా రంగంలో బాలకృష్ణ రియల్ హీరో

## టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత



పాయకరావుపేట, జనవరి 12 ప్రభాతవార్త

సినీనటుడు బాలక్రిష్ణ సినీరంగంతో పాటుగా నిజజీవితంలోకూడా ఆయన రియల్‌హీరోనేఅని టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడిఅనిత కొనియడారు. వీరసమరసింహారెడ్డి సినియా రిలీజ్ సంధర్భంగా నందమూరిఫ్యాన్సు గౌరవఅధ్యక్షులు చింతకాయల రాంబాబుఆధ్వర్యంలో స్థానిక చిత్రమందిర్ ధియేటర్ ఆవరణలో గురువారం వంగలపూడి అనిత బాలకృష్ణపోటోతో ఉన్న కేక్‌కట్‌చేశారు. ఈ సంధర్భంగా అనిత మాట్లాడుతూ ఒక పక్కసినిమాలలో నటిస్తూ మరోప్రక్క సేవాకార్యక్రమాలు చేస్తూ రాజకీయాల్లో కూడా ఒక ఎమ్మెల్యేగా తనదైన శైలిలో ప్రజాసేవ చేస్తున్న మహోన్నత వ్యక్తి బాలకృష్ణ అన్నారు.తండ్రి ఎన్టీఆర్ వారసత్వంతో ఇటు సినీరంగంలోనూ అటు రాజకీయరంగంలోనూ తండ్రినిమించిన తనయునిగా పేరుతెచ్చుకున్నట్లు చెప్పారు. మాస్‌మీరోలకే మాస్ హీరో బాలకృషఅన్నారు. బాలకృష్ణ నటించిన వీరసమరసింహారెడ్డి చిత్రాన్ని ధియేటర్‌లోనికి వెళ్ళి అనిత వీక్షించారుకార్యక్రమంలో నందమూరి ఫ్యాన్సుగౌరవఅధ్యక్షుడు చింతకాయల రాంబాబు, గదుల అచ్చిబాబునూకరాజు, టిడిపి పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డిశ్రీను, కొప్పిశెట్టివెంకటేష్, జానకిశ్రీను, శ్రీపాండురంగదేవస్థానం మాజీచైర్మన్ యాళ్ళవరహాలబాబు, లెక్కలగోవిందు, సూరాసుబ్రహ్మణ్యం, బొందు కాశీవిశ్వనాధంజూరెడ్డిప్రసాద్, రమాకుమారి, గుల్లానాగరాజు, మలిపెద్దివెంకటరమణ, వేములపూడి అప్పారావు, బోడపాటి శ్రీను, గొర్లలక్ష్మీనారాయణ, కట్టాశ్రీను, పల్లాశ్రీను పాల్గొన్నారు.

# 29న పాడేరు శ్రీమోదకొండమ్మ అమ్మవారి తీర్ధమహోత్సవం వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిర్ణయం

## తీర్ధమహోత్సవాలకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలి

## పాడేరు ఎమ్మెల్యే, ఆలయకమిటీ చైర్‌పర్సన్ కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



పాడేరు,జనవరి12,ప్రభాతవార్త:

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్య ప్రజలిలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి తీర్ధ మహోత్సవాలు ఈనెల 29వ తేదీన ఘనంగా నిర్వహించనున్నామని పాడేరు ఎమ్మెల్యే,ఆలయ కమిటీ చైర్‌పర్సన్ కొట్టగుల్లి భాగ్యలక్ష్మి వెల్లడించారు.గురువారం పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు అధ్యక్షతన గ్రామ పెద్దలతో,వర్తకులతో,ఆలయ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశంనిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రతీ ఏడాది సంక్రాంతి పండుగ నెలలో శ్రీ మోదకొండమ్మ అమ్మవారి తీర్ధమహోత్సవాలను తరతరాలుగా తీర్ధమహోత్సవాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తూఉందన్నారు.అమ్మవారి తీర్ధమహోత్సవాలు ఈ నెల 29వ తేదీన ఘనంగా అమ్మవారి ఆశిస్సులతో అన్ని వర్గాల సహకారంతో నిర్వహించేందుకు ఆలయకమిటీ నిర్ణయించినట్టు భాగ్యలక్ష్మి పేర్కొన్నారు.తీర్ధమహోత్సవాలను అంగరంగ వైభవంగా జరుపుకోవడానికి అందరూ సహకరించాలని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి కోరారు.ఈ సందర్భంగా తీర్ధమహోత్సవం నాడు అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని అలాగే ఆరోజు సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహం పల్లకీలో ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నామని ఆమె తెలిపారు.అలాగే తీర్ధం రోజు ఆలయం వద్ద సాంస్కృతిక కార్యక్రమాలునిర్వహించనున్నామని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు,పాడేరు ఉప సర్పంచ్ బూరెడ్డి నాగేశ్వరరావు,గిడ్డి వరలక్ష్మి,కొట్టగుల్లి రామారావు,డి. బాబూరావు,ఉప్పల వెంకటరత్నం,లకే నానిపాత్రుడు, వి.రాజ బాబు, పూసర్లగోపి, మాడగడ ధర్మారావు,గబ్బాడ సింహాచలం, రామోజి,సాధనాల ఈశ్వర మ్మ, పద్మావతి,సోమరాజు,సిద్దినాతి కొండలరావు ,ముకుందరావు, బోసునాయుడు,కొట్టగుల్లి మోహనరావు,కొట్టగుల్లి రామకృష్ణ,బెహరా శేఖర్, దాసరి నాగు,సిహెచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## 43వ వార్డులో సంక్రాంతి సంబరాలు



జగదాంబ, జనవరి 12, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 43వ వార్డు 80 ఫీట్‌రోడ్డులో సంక్రాంతి సంబరాలల్లో భాగంగా 43వ వార్డు కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు జరిగాయి. ఈ సంక్రాంతి సంబరాలకు ముఖ్యఅతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త, రాష్ట్ర నెడ్‌క్యాప్‌చైర్మన్ కె.కె.రాజు పాల్గొని ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మీసాల అప్పారావు, సత్యనారాయణ, జర్రిపూడి, తిరుపతిరావు, వెంకట్, మాదస్త గోపి, పల్లి శ్రీధర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## బిసి హక్కుల సాధనే ఆలిండియా బిసి ప్రజా వెల్ఫేర్ అసోసియేషన్ లక్ష్యం

### అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు గూడూరి వెంకటేశ్వరరావు



జగదాంబ, జనవరి 12, ప్రభాతవార్త

దేశంలో బిసి కులాల పరిస్థితి సామాజిక, ఆర్థిక, రాజకీయంగా ఇంకా అస్తవ్యస్తంగానే ఉందని నేటికి లక్షలది బిసి కులాల అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నాయని ఆలిండియా బిసి ప్రజా వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు గూడూరి వెంకటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం డాబాగార్డెన్స్ విజెఎఫ్‌ప్రెస్‌క్లబ్‌లో అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఎన్నిక జరిగింది. ఈ కమిటీలో జాతీయ ఉపాధ్యక్షుడిగా, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పెబ్బిలి రవికుమార్‌కు నియామకపత్రం అందజేశారు. అసోసియేషన్ మీడియా సెల్ రాష్ట్ర అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్టు ఎమ్మెస్సార్ ప్రసాద్‌ను నియమించారు. ఈ సందర్భంగా గూడూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బిసి హక్కుల సాధనే లక్ష్యంగా తాము ముందుకు సాగుతున్నామన్నారు. పెబ్బిలి రవికుమార్ మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా బిసిలందరిని ఏకతాటిపై తీసుకువచ్చి హక్కుల సాధనకు తనవంతు కృషిచేస్తానన్నారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో కమిటీలు నియమించి సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె.రాజారావు, రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ నాగేశ్వరరావు, జోన్ ప్రెసిడెంట్ అప్పలరాజు, చిత్రాడ అప్పారావు, ఊర్వశి మహాలక్ష్మి, విజయనగరం అధ్యక్షులు ఎ.శంకర్రావు, శ్రీకాకుళం అధ్యక్షులు ఈశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆరిలోవ సీఐగా బాధ్యతలు చేపట్టిన సోమశేఖర్



ఆరిలోవ, జనవరి 12, ప్రభాతవార్త

ఆరిలోవ నూతన సీఐగా సోమశేఖర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. రెండున్నర సంవత్సరాలుగా ఆరిలోవలో సీఐగా పని చేసిన ఇమ్మాన్యుయేల్‌రాజు సిటీ విఆర్‌గా బదిలీ అయ్యారు. నగర పోలీసు కమిషనర్ సి.హెచ్ శ్రీకాంత్ జారీ చేసిన ఉత్తర్వులు ప్రకారం గురువారం ఎమ్మార్ పేట లా అండ్ ఆర్డర్ సీఐగా విధులు నిర్వహిస్తున్న సోమశేఖర్ ఆరిలోవ సీఐగా బాధ్యతలు చేపట్టారు.

## ఘనంగా శ్రీస్వామి వివేకానంద జయంతి వేడుకలు

జగదాంబ, జనవరి 12, ప్రభాతవార్త

శ్రీస్వామి వివేకానంద జయంతి వేడుకలను బిఆర్టీకాలనీలో ఆంధ్రప్రదేశ్ ఫార్మసిస్టుల సమైక్య జిల్లాఅధ్యక్షులుశ్రీరత్నాల గిరిజాప్రకాశరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో బిజెపినాయకులు కొండబాబుమాసా మాజీఎంపిటిసి ఎల్లపువెంకటరావు, పలువరు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారుఈ కార్యక్రమంలో కొండబాబు మాస్టారు మాట్లాడుతూ స్వామి వివేకానంద యొక్క గొప్పతనాన్ని వివరించారు. ఈ సందర్భంగా యువతే రేపటి ప్రపంచానికి మార్గదర్శకమనిపలువురు వక్తలుపేర్కొన్నారు.

## శ్రీస్వామి వివేకానంద నేటి యువతకు స్ఫూర్తి ప్రదాత



జగదాంబ, జనవరి 12, ప్రభాతవార్త

శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ప్రాంగణంలో భారత్ వికాస్‌పరిషత్ విశాఖపట్నం శాఖ ఆధ్వ్యంలో వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బివిపి జాతీయస్థాయి ప్రతినిధి రమేష్‌చంద్‌జైన్ హాజరై స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తు నేటియువతకు స్ఫూర్తి ప్రదాతగా స్వామి వివేకానంద నిలిచారన్నారు. యుక్తవయసులో ఉన్నప్పుడే అమెరికావంటి దేశంలో భారతదేశ సంస్కృతిని చాటిచెప్పిన ఘనతస్వామి వివేకానందకే దక్కుతుందన్నారు. ముఖ్యంగా నేటియువత స్వామి వివేకానంద అందించిన సూక్తులు మననం చేసుకుంటూ సన్మార్గంలో పయనిస్తు ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన బివిపి ప్రాంతీయ స్థాయి ప్రతినిధి ఎం.వి.వి.సత్యనారాయణస్వామి వివేకానంద నిర్వహించిన ఆధ్యాత్మిక సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారత్ వికాస్‌పరిషత్ విశాఖపట్నం శాఖ అద్యక్షులు పంపాన వెంకటేవ్వరరావు, కోశాధికారి జివిఎస్.వి.మాణిక్యాలరావు, బి.వి.పి రాష్టట సంస్కార ప్రముఖ్ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ సిహెచ్.వి.సత్యనారాయణ, శేఖరమంత్రి ప్రభాకర్, వివేకానంద స్వచ్ఛంద సంస్థ అద్యక్షులు సూరాడ అప్పారావు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## సుమోటో కేసులు స్వీకరణతోనే బాలలకు సత్వర న్యాయం


### ఎస్సీపిసిఆర్ సభ్యునితో రాష్ట్రహైకోర్టు న్యాయమూర్తి డి.వి.రమణ



జగదాంబ, జనవరి 12, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌రా ష్ట్రంలో బాలల హక్కులు, పరిరక్షణ వారి సంక్షేమంతో పాటు దురదృష్టకర సంఘటనలు, పరిణామాలు చోటుచేసుకున్నట్టు ప్రసార సాధనాల్లో వచ్చే వార్తలను, అందిన ఫిర్యాదులు నూరు శాతం వాస్తవ ఆధారాలున్నట్టు భావిస్తే వాటిని అధికశాతం సుమోటోలుగా స్వీకరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రహైకోర్టు న్యాయమూర్తి దుప్పల వెంకటరమణ అన్నారు. గురువారం విశాఖ నగర పర్యలనలో భాగంగా సర్క్యూట్‌హౌస్‌లో ఉన్న ఆయనతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రబాలల హక్కు పరిరక్షణకోసం కమిషన్ సభ్యులు గొందు సీతారామ్ భేటీ అయ్యారు. ఈ భేటీలో బాలల హక్కుల కమిషన్‌లో ఇంత వరకు ఎన్ని కేసులు సుమోటోగా స్వీకరించారు. వీటిలో భాగంగా జిల్లాల్లోను, రాష్ట్రంలో ఆయా శాఖల నుండి అందుతున్న సంపూర్ణ, అసంపూర్ణ చర్యలు పైనా, మరిన్ని సంబంఇత అంశాలపైనా చర్చించారు.అనంతరం న్యాయమూర్తి వెంకటరమణ మాట్లాడుతూ లోక్‌సభ, రాజ్యసభల ఆమోదంతో ఏర్పడ్డ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చట్టబద్ధంగా ఎంతో శక్తివంతమైదని అన్నారు. దీన్నిదృష్టిలో ఉంచుకుని, పోలసీ అంశాలపైనా, రాష్ట్రంలో బాలల సమస్యలు త్వరతితగినస్వీకరించి ఆదేశాలు, సూచనలు, సలహాలు రూపంలో వాటిని ఆయా సంబంధిత శాఖలకు చేయవేయాలని అన్నారు. బాలలకు పూర్తిన్యాయం జరిగేలా బాధ్యతగా చర్యలు చేపడితే పిల్లల్లో, వారి తల్లిదండ్రుల మోముల్లో చిరునవ్వులు చూడవచ్చని అన్నారు. రాష్ట్రబాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొందు సీతారాం మాట్లాడుతూ న్యాయమూర్తి సూచించిన ప్రతీ అంశాన్ని కమిషన్ చైర్‌నర్సన్ దృష్టికీ తీసుకెళ్ళి అమలుపరిచే విధంగా కృషిచేస్తానన్నారు. ఈ భేటీలో బాలల సంఘం నాయకులు బొడ్డేపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జస్టిస్ మాటూరి ఇందిరా ప్రియదర్శినిని కలిసిన బైపా అరుణ్‌కుమార్



జగదాంబ, జనవరి 12, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జస్టిస్ మాటూరి ఇందిరాప్రియదర్శిని కలిసిన రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు, సీనియర్ న్యాయవాది బైపా అరుణ్‌కుమార్ బృందం గురువారం విశాఖ విచ్చేసిన ఆమెను స్థానిక సర్క్యూట్ హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. జస్టిస్ మాటూరి ఇందిరా ప్రియదర్శినిని కలిసిన వారిలో న్యాయవాదులు వాగుపల్లి చిన్నారావు, గుడిపల్లి సుబ్బారావు, పి.కృష్ణారావు, చింతపల్లి రాంబాబు, కె.నవీన్, సంపత్ తదితర న్యాయవాదులు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## లుపిన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ



జగదాంబ, జనవరి 12, ప్రభాతవార్త

గురువారం జివిఎంసి 85వ వార్డులో ఫార్మా పునరావాసకాలనీలో లుపిన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లుపిన్ ఫౌండేషన్ స్థానిక శిక్షణా కేంద్రంలో మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ హాజరై మాట్లాడుతూ లుపిన్ ఫౌండేషన్ మహజలలు స్వయం ఉపాధికోసం చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు.మహిళల స్వయం ఉపాధికోసం ఇది ఒక మంచి సదవకాశం అని అన్నారు. శిక్షణపొందిన మహిళలకు సద్వినియోగం చేసుకుని తమ కాళ్ళపైన నిలబడి ఆర్థికంగా మంచి స్థాయిలో ఉండాలని కోరుకుంటున్నాన్నారు. అంతేకాకుండా లుపిన్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు అనగా ఆరోగ్యం, చదువు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమి ఆరోగ్యకేంద్రం అభివృద్ధి, మహిళా సాధికారత, జీవనోపాధి శిక్షణా కార్యక్రమాలు తదితరసేవలను మెచ్చుకోదగ్గవని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఇల్లపు వరలక్ష్మి కార్పొరేటర్ 85వ వార్డు, ఇల్లపు వరప్రసాద్ వైఎస్సార్‌సిపి నాయకులు, లుపిన్ లిమిటెడ్ ఎన్.శ్రీనివాసరావు (డిప్యూటీ జనరల్ మేనేజర్,హెచ్‌ఆర్) డి.వెంకటనారాయణ సిఎస్‌ఆర్ మేనేజర్, టీచర్ అరుణ కుమారి, శిక్షణ పొందిన మహిళలు పాల్గొన్నారు.

## సమీక్షా సమావేశం నిర్వహించిన కెకె రాజు



జగదాంబ, జనవరి 12, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిధిలో గల కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులతో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు, అభివృద్ధి పనులు గురించి వార్డు సచివాలయం కన్వీనర్, గృహ సారధులు నియామకం గురించి చర్చించారు. సేవాదృక్పదం కల్గిన వారు, అంకిత భావంతో ప్రజలకోసం పనిచేసే వారిని నియమించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూర్తి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు కంపాహనుక్, అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్ బర్కత్‌ఆలీ కార్పొరేటర్ కె.అనిల్‌కుమార్‌రాజు, సాడి పద్మారెడ్డి, ఆళ్ళ లీలావతి, ఇ.ఉషశ్రీ, కె.కామేశ్వరి, వి.ప్రసాద్, కెవిఎన్ శశికళ, వార్డు అధ్యక్షులు పైడి రమణ, నీలిరవి, కె.పి.రత్నాకర్, మాజీ కార్పొరేటర్లు బాక్సర్‌రాజు, బులుసు జగదీశ్, కె.వెంగళరావు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు జాతి ఐక్యం కావాలి

### - తెలుగుసేన ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10న బస్సుయాత్ర
### - 10 రాష్ట్రాల్లో కొనసాగనున్న భారీ సభలు, రోడ్‌షోలు
### - అలరించిన స్కూల్ ఆఫ్ థియేటర్స్ చిన్నారుల నృత్యాలు



జగదాంబ, జనవరి 12, ప్రభాతవార్త

కులాల ఔన్నత్యం పెరుగుతున్న తరుణంలో 675 కులాలుగా ఉండి భౌగోళికంగా విడిపోయిన తెలుగుజాతిని ఐక్యం చేసేందుకు సాంస్కృతిక తెలుగు సేన ముందుకు రావడం జరిగిందని విప్లవకవి, గాయకుడు ప్రజా యుద్ధనౌక గద్దర్ అన్నారు. తెలుగుసేన పేరుతో తెలుగు సాంస్కృతిక సైన్యంగా ఈ కార్యక్రమం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. తెలుగుసేన ఆధ్వర్యంలో వైజాగ్ జర్నలిస్టు ఫోరంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుసేన అధ్యక్షుడు సత్యారెడ్డి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10వ తేదీన హైదరాబాద్‌లో బస్సుయాత్ర ప్రారంభించనున్నట్టు వెల్లడించారు. దేశంలో పది రాష్ట్రాలలో భారీ బహిరంగ సభలు, బస్సు యాత్రలు, రోడ్‌షోలు కొనసాగుతాయన్నారు. అలాగే రెండు తెలుగు రాష్ట్రాల్లో కూడా అన్ని ప్రాంతాల్లో సాగుతుందనా న్నరు. ప్రస్తుతం కులాలవారీగా విడిపోతున్న తరుణంలో తెలుగువారు ఎక్కడ ఉన్నా ఒక జాతిగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. శబ్దాన్ని అక్షరంగా మలుస్తూ ఉత్పత్తి, జ్ఞాన పదం, అభ్యుదయ పదంగా అక్షరాన్ని విప్లవ పదంగా మార్చగల అక్షరశిల్పి జర్నలిస్టులని కొనియాడారు. నేడు సమాజంలో 675 కులాలుగా విడిపోయిన తెలుగువారిని ఐక్యం చేయడమే తమ లక్ష్యం అన్నారు. కాస్ట్ ఐడెంటిటీ ఎదుర్కోవడానికి తెలుగుజాతి ఐడెంటిటీ తీసుకువద్దామని కోరారు. స్మార్ట్ ఫోన్ గ్లోబలైజేషన్‌తో ప్రపంచమంతా అజ్ఞాతంలోకి వెళ్ళిపోయిందని అన్నారు. అనంతరం అమ్మ నీకువందనం, ఓ తెలుగు తల్లి నీకు వందనం అంటూ... గద్దర్ తన గళాన్న వినిపించారు. గౌరవ అతిథిగా హాజరైన సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న తెలుగుజాతీని ఒక తాటిపైకి తీసుకురావడం కోసం తెలుగుసేన అధ్యక్షుడు స్యారెడ్డి ఆధ్వర్యంలో మంచి సంకల్పంతో నిర్వహిస్తున్న కార్యక్రమానికి గద్దర్ ముందుండి నడిపించడం అభినందనీయమన్నారు. తెలుగువారి గొప్పతనాన్ని విశిష్టతను, అందరికీ తెలియచేయాలన్న లక్ష్యంతో నిర్వహిస్తున్న అ కీర్యక్రమం విజయవంతం కావాలన్నారు. తెలుగు రాష్ట్రాల్లో గద్దర్ ప్రాధాన్యత అందరికి తెలిసిన విషయమేనన్నారు. ఆయన పాట రూపంలో అనేక సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళడం, ఆయన గళం అనేక సమస్యలకు పరిష్కారమార్గాన్ని చూపిందన్నారు. ఇటువంటి కార్యక్రమం విశాఖలో ప్రకటించడం సంతోషదాయకమన్నారు. తెలుగువారు ఎక్కడ ఉన్నా సుఖసంతోషాలతో ఉండాలని సంక్రాంతి పండుగ ముందు ఇటువంటి మంచి కార్యక్రమం వివరాలు తెలియచేయడం శుభసూచకమన్నారు. దేశభక్త కార్యక్రమంలో భాగంగా చివరగా విశాఖ వచ్చినప్పుడు సాదర స్వాగతం పలకుతామని శ్రీనుబాబు తెలిపారు. కార్యక్రమ నిర్వాహకుడు తెలుగు సేన జాతీయ అధ్యక్షుడు పి.సత్యారెడ్డి మాట్లాడుతూ ప్రజా యుద్ధనౌక గద్దర్ ముఖ్యఅతిధిగా ఫిబ్రవరి 10 హైదరాబాద్‌లో భారీఎత్తున ప్రారంభించడం జరుగుతుందన్నారు. స్కూల్‌ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ కొరియోగ్రాఫర్ నాగరాజు పట్నాయక్ ఆధ్వర్యంలో చిన్నారులు ఆర్‌హెచ్ టీనా, పూజిత చందన, నిత్యసంతోషిని వైష్ణవి చేసిన జానపద, తెలుగు నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా పాడన తెలుగుపాటకు చేసిన నృత్యంపట్ల గద్దర్ చిన్నారులను ప్రశంసించారు. ఈ సమావేశంలో విజెఎఫ్ ఉపాధ్యక్షుడు, స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ కొరియోగ్రాఫర్ ఆర్.నాగరాజుపట్నాయక్ మెడిటేషన్‌టీం ఎన్.రమేష్‌కుమార్, జి.వరప్రసాద్, ఎయు స్టూడెంట్ యూనియన్ ప్రతినిధులు బి.అశోక్‌కుమార్, ఎస్.పి.ఆర్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా లెర్నింగ్ ట్రీ

జగదాంబ, జనవరి 12, ప్రభాతవార్త

రోటరీక్లబ్ డిస్ట్రిక్ట్ ఈవెంట్ రోటరీ యూత్ లీడర్‌షిప్ అవార్డ్స్ (రైలా), విశాఖవ్యాలీ స్కూల్‌లో ఆర్‌సి వైజాగ్‌డైమండ్స్, ఆర్సీ విశాఖ పెరల్ సిటీ, ఆర్‌సి వాల్తేర్ సంయుక్తంగా లెర్నింగ్ ట్రీని విజయ వంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉషారెడ్డి, నందినిసేన్ గుప్తా నిర్వహించారు. 7 నుంచి 10వ తరగతి వరకు 120 మంది విద్యార్థులు 2 రోజులు రైలా ఈవెంట్‌లో చేరారు. అక్కడ వారికి కంబాలకొండ పర్యటన, క్యాంప్‌ఫైర్, ఎనర్జిటిక్ టాలెంట్‌నైట్‌తో పాటుఇంటరాక్టివ్ సెషన్‌లు, ఫిజికల్ యాక్టివిటీస్‌తో వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఫ్లాస్మాబ్ అలాగే లైవ్ కౌంటర్ల నుంచి చాలా రుచికరమైన, ఆహారాన్ని ఆస్వాదించింది. ప్రతి బిడ్డ పండుగ నుంచి కొన్ని గొప్ప జ్ఞాపకాలను ఇంటికి తీసుకువెళ్ళారు. అక్కడ వారు కొత్త స్నేహితులను సంపాదించారు, తమను తాము పరిచయం చేసుకున్నారు. నేను నేర్చుకున్నాను, నాగురించి మరింత మెరుగైన సంస్కరణను రూపొందించడంపై దృష్టి సిరాస్తానని ఈవెంట్ తర్వాత 7వ తరగతి విద్యార్థిని వైష్ణవి అన్నారు రోటరీక్లబ్ బైజాగ్ డైమండ్స్ ప్రెసిడెంట్ రాంబాబు పాల్గొనేవారికి, ముఖ్యంగా తమ పిల్లలను రెండు రోజుల పాటు శిబిరంలో ఉంచడానికి అనుమతించినవారి తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. రైలా చైర్ రోటేరియన్ నందినిసేన్‌గుప్తా అందించిన సపోర్ట్ టీమ్‌వర్క్ కారణంగానే ఈ భారీ విజయం సాధించిందని ఆయన అన్నారు.

## కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపులో ప్రాధాన్యతనిస్తాం

### మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ



జగదాంబ, జనవరి 12, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ కార్యకర్తల శ్రేణుల కష్టసుఖాలు తెలుసుకునేందుకుప గ్రామాల్లో వార్డుల్లో కాఫీ విత్‌క్యాడర్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని మాజీశాసనసభ్యులు నియోజకవర్గ ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. గ్రామాల్లో వైకాపా చేసిన అవినీతిపై పార్టీ శ్రేణులందరూ సమిష్టిగా పోరాడుదాం అన్నారు. ఈ రోజు అనకాపల్లి బండలం, రొంగలివానిపాలెం గ్రామ పార్టీనాయకులు రొంగలి సూరిబాబు, పల్లెల నాగేశ్వరరావు, ఎంఎస్ఎన్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో స్వామి వివేకానంద 160వ జయంతి వేడుకలు



జగదాంబ, జనవరి 12, ప్రభాతవార్త

శ్రీస్వామి వివేకానంద 160వ జయంతిని పురస్కరించుకుని శ్రీప్రకాష్ విద్యానికేతన్ సీతమ్మధారలో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీపుప్ప హనుమంతరావు రిటైర్డ్‌హైస్కూలు హెడ్‌మాస్టార్, రాజ్యలక్ష్మి, ఫౌండేషన్ 1996 అవార్డుగ్రహీత, శ్రీపప్పు సూర్యనారా యణ రావు ప్రిన్సిపాల్‌సాఫ్ట్‌వేర్ ఆర్కిటెక్ట్,సెల్యూలర్ ఆర్‌ఎఫ్ కమ్యూనికేషన్ డిపిసెట్స్, యుఎస్ఎ ముఖ్యఅతిదులుగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. యువజన దినోత్సవం సందర్భంగా 1000కుపైగా విద్యార్థులు స్వామి వివేకానందుని వేషధారణలో అందరిని అలరించారు. శ్రీపప్పుహనుమంతురావు మాట్లాడుతూ వివేకానందుని జీవితంలో జరిగిన కొన్ని సంఘటనలను వివరించారు. నరేంద్రేని తెలివితేటలు, చురుకుతనము, అతని నవ్వుముఖం అతడినినాయకుడిగానిలబెట్టాయని వివరించారు.శ్రీపప్పు సూర్యనారాయణరావు మాట్లాడుతూ వెన్ యు ఫెయిల్‌టు ప్రిపేర్, ప్రిపేర్ టు ఫెయిల్ అండ్ ఎని దింగ్ వర్త్ డూయింగ్ ఈజ్‌వర్త్ డూయింగ్ వెల్ విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలిగి, వివేకానందునిలా ఆలోచించాలన్నారు. విద్యార్థులు సాటిన్‌క్లాత్‌తో తయారు చేసిన వివేకానందునిచిత్రపటాన్ని ముఖ్య అతిధులచే ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నశ్రీప్రకాష్ విద్యానికేతన్‌డైరెక్టర్‌శ్రీచిట్టూరి వాసూప్రకాష్ మాట్లాడుతూవిద్యార్థులకు యువజనదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా గ్రీవెన్స్ నిర్వహించిన కెకె రాజు



జగదాంబ, జనవరి 12, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించేదిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమ్వయకర్త రాష్ట్ర నెడ్‌క్యాప్ చైర్మన్ కెకె రాజు గురువారం గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నుంచి పలువురు కార్యాలయానికి విచ్చేసి తమ మస్యలను కెకె రాజుకు స్వయంగా విన్నవించారు. వారి నుంచి సంబంధిత వినతిపత్రాలు, దరఖాస్తులు తీసుకుని అదికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిష్కరించారు. మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్‌చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వివేకానంద 121 జయంతి వేడుకలు



అనకాపల్లి, జనవరి 12, ప్రభాతవార్త

స్వామి వివేకానంద 121వ జయంతిని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీపార్లమెంట్‌కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఉదయం గొల్లవీది ,వివేకానంద విగ్రహానికి తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బుద్ద నాగజగదీశ్వరరావు పూలమాలవేసి నివాలులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివివేకానంద రామకృష్ణపరమహంస శిష్యుడుయోగ తత్వశాస్త్రతంలో సమాజంపై అత్యంత ప్రభావం కల్గించిన ఒక ప్రఖ్యాత ఆధ్యాత్మిక నాయకులు స్వామి వివేకానంద, భారతదేవం పుణ్యభూమి సంపద మనభారతజాతికి ఎపుడు ఆదర్శాలు కాలేదని భారతీయుడు ఎవరైనా సరే జాతిమత తారతమ్యాలులేకుండా అందరూ నాసహోదరులుగా భావించాలన్నారుఈ కార్యక్రమంలో కోట్నీ రాంబాబు, మారిశెట్టి శంకర్రావు, బొడ్డేడ మురళీ, కాంగ్రేడుల సత్యనారాయణ,పోలిమేర ఆనంద్, భరణికాన శ్రీనివాసరావు, విల్లూరి రమణబాబు,బుద్ద భువనేశ్వరరావు, విల్లూరి సత్తిబాబు, దీసు అప్పలచారి, దుర్గునాయుడు, తుమ్మల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



పాడేరు,జనవరి 12,ప్రభాతవార్త

పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయ కమిటి ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సరం వార్షికోత్సవ-2023 క్యాలెండర్‌ను ఆలయ కమిటీ చైర్‌పర్సన్,పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అవిష్కరిం చారు. గురువారం పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు అధ్యక్షతన జరిగిన క్యాలెండర్ అవిష్కరణ జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే,ఆలయ కమిటీ చైర్‌పర్సన్ కొట్టగుల్లి భాగ్యలక్ష్మి క్యాలెండర్‌ను అవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు,పాడేరు ఉప సర్పంచ్ బూరెడ్డి నాగేశ్వరరావు,గిడ్డి వరలక్ష్మి,కొట్టగుల్లి రామారావు,డి.బాబూరావు,ఉప్పల వెంకటరత్నం,లకే నానిపాత్రుడు,వి.రాజబాబు,పూసర్లగోపి,మాడగడ ధర్మారావు,గబ్బాడ సింహాచలం, రామోజి,సాధనాల ఈశ్వరమ్మ,పద్మావతి,సోమరాజు,సిద్దినాతి కొండలరావు, ముకుందరావు, బోసునాయుడు, కొట్టగుల్లి మోహనరావు,కొట్టగుల్లి రామకృష్ణ,బెహరా శేఖర్,దాసరి నాగు,సిహెచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## సంక్రాంతి సంబరాలు ప్రారంభం

ఆరిలోవ, జనవరి 12, ప్రభాతవార్త

పండుగ సమయాల్లో ప్రత్యేక కార్యక్రమాలతో ఆకట్టుకునేందుకు సంక్రాంతికి పండుగకు వినోదాన్ని అందించే భాగంగా 14వ తేదీ ఉదయం 9 గంటలకు జీ తెలుగులో సంక్రాంతి సంబరాలు మొదటి భాగం ప్రసారం కానున్నట్టు మీడియా విభాగం తెలిపింది. ప్రత్యేక అతిధిగా మృణాల్ ఠాకూర్ హాజరై అందరి హృదయాలను గెలుచుకున్నారన్నారు. ఆమె సంక్రాతి సంబరాలు 15వ తేదీన ప్రసారమయ్యే రెండోవ భాగంలో ఉంటామన్నారన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
జెవెన్‌పిసి పరవాడ బ్రాంచ్, (బ్రాంచ్ కోడ్:21123), ఫార్మాసిటీ, లంకెలపాలెం, విశాఖపట్నం-531019

అధీకృత అధికారి వివరములు : పేరు : జామి హరిశ్చంద్రుడు (చీఫ్ మేనేజర్)
మొబైల్ నెం.9490160052, ఆస్తి తనిఖీ కొరకు : 9394123457

**ఇ-వేలం అమ్మకం ప్రకటన**

(సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకం దారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

**ఋణగ్రహీతలు/ హామీదారులు :** 1) శ్రీమతి వాసుపల్లి కమల, భర్త: శ్రీ బోనెల అవినాష్, డి.నెం.20-99-18, జబ్బరితోట, ఎవిఎన్ కాలేజ్ దగ్గర, విశాఖపట్నం-530001. వేరొక చిరునామా: శ్రీమతి వాసుపల్లి కమల, భర్త: శ్రీ బోనెల అవినాష్, ఫ్లాట్ నెం.115, "వైభవ గ్రాండ్", లంకెలపాలెం, విశాఖపట్నం-531019. 2) శ్రీ అవినాష్ బోనెల, తండ్రి: బి.శ్రీనివాసరావు, డి.నెం.20-99-18, జబ్బరితోట, ఎవిఎన్ కాలేజ్ దగ్గర, విశాఖపట్నం-530001. వేరొక చిరునామా: శ్రీ అవినాష్ బోనెల, తండ్రి: బి.శ్రీనివాసరావు, ఫ్లాట్ నెం.115, "వైభవ గ్రాండ్", లంకెలపాలెం, విశాఖపట్నం-531019. డిమాండ్ నోటీసు తేది: 29-08-2022
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.29-08-2022 నాటికి రూ.30,09,163/- + తదుపరి వడ్డీ మరియు వ్యయాలు, ఇతర ఖర్చులు మొదలగునవి.

**స్థిరాస్తి వివరములు :**
అనకాపల్లి రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, లంకెలపాలెం సబ్ డిస్ట్రిక్ట్, పరవాడ మండలం, గ్రేటర్ విశాఖ పరిధి, లంకెలపాలెం గ్రామం, సర్వే నెం.116 భాగంలోని మొత్తం ఎ.0.98 సెంట్లు లేదా 4743.2 చ॥మీ॥లలో 40 చ॥గ॥లు లేదా 33.44 చ॥మీ॥ల అవిభాజ్య మరియు అనిర్దేశపు వాటాతో గల స్థలం అందు "వైభవ గ్రాండ్" నందు మొదటి అంతస్తులోని 915 చ॥అ॥ల (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలు మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్‌పార్కింగ్) పరిధిలో గల ఫ్లాట్ నెం.115. హద్దులు: తూర్పు: ఆర్.కె.మరియు రౌతు సన్యాసిరావు వార్లకు చెందిన భూమి, పడమర : ఆర్.కె.గారికి చెందిన భూమి, దక్షిణం: రోడ్డు, ఉత్తరం: సర్వసిద్ధి రత్నజోగారావుగారికి చెందిన భూమి. మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.115కు హద్దులు: తూర్పు: సెట్ బ్యాక్ ఓపెన్ స్పేస్, పడమర : సెట్ బ్యాక్ ఓపెన్ స్పేస్, దక్షిణం: కారిడార్, ఉత్తరం: సెట్ బ్యాక్ ఓపెన్ స్పేస్.

రిజర్వు ధర : రూ.23,14,000/- ధరావత్తు : రూ.2,31,400/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 16-02-2023 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:13-01-2023 నుండి 15-02-2023 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

**ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు**
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ మెస్సర్స్ ఎమ్ఎస్‌టిసి లిమిటెడ్ యొక్క వెబ్‌పోర్టల్ : https://www.mstcecommerce.com/auctionhome/ibapi, టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 033-22901004 ను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు MSTC నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం MSTC బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.

తేది: 12-01-2023 ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



## ఘనంగా వివేకానంద జయంతి

**అరకులోయ, జనవరి 12 ప్రభాతవార్త**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అరకువేలి జాతీయ సేవా పథకం యూనిట్ 1,2 ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.భరత్ కుమార్ నాయక్ ఆదేశాల మేరకు వివేకానంద జయంతి సందర్భంగా యువజన దినోత్సవాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ యువత దేశ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలన్నారు. ఎన్ఎస్ఎస్ పీఓలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి మాట్లాడు తూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు జాతీయ సేవా పథకం ద్వారా 12 నుంచి 16 జనవరి వరకు కర్ణాటక రాష్ట్రంలో ధార్వాడ్లో జరుగుతున్న 26వ జాతీయ యువజన ఉత్సవాలకు హాజరయ్యారన్నారు. కళాశాలలో వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి సత్క రించారు. ఎస్.వెంకటరమణ, పి.పెంటన్న, ఎస్.లోకేష్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి

**పీఎం పాలెం, జనవరి 12 ప్రభాతవార్త**



వివేకనంద కాలనీలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా పౌర సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగోతి సూరి ప్రకాష్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి జగన్మోహన్‌రావు, మోహన్ రావు పూలమాల వేసి నివాళులర్పించారు. స్వామి వివేకానంద గురించి పౌర సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగోతి సూర్యప్రకాష్ మాట్లాడుతూ పౌర సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి తాతపూడి ప్రదీప్ కుమార్ జన్మదిన సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహం వద్ద తాతపూడి ప్రదీప్ కుమార్ కేక్ కట్ చేసిన అనంతరం వికలాంగులకు వయోవృద్ధులకు చీరలు పళ్ళు పంపిణీ చేశారు. జగన్మోహన్ రెడ్డి, మోహన్‌రావు, బెల్లపు పాపారావు, పోలిశెట్టి నాగేశ్వరావు, బాబ్జి, వరలక్ష్మి, కాకి నాగేశ్వరరావు, ఆశాజ్యోతి, తోట ఆషాస్వరూప్, బైపల్లి సతీష్, వై.శంకర్‌రావు డా.బి.ఎన్ రావు ఉమామహేశ్వరరావు కావ్య రెడ్డి ప్రసాద్ నూకరాజు షరీఫ్ పాల్గొన్నారు.

## యువశక్తి కార్యక్రమానికి రణస్థలం తరలిన జనసైనికులు



**నర్సీపట్నం జనవరి 12 ప్రభాతవార్త**

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అధ్యక్షతన శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో గురువారం జరిగే యువశక్తి కార్యక్రమానికి నర్సీపట్నం నియోజకవర్గం నుండి జనసైనికులు భారీ ఎత్తున తరలివెళ్లారు. జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర నేతృత్వంలో సుమారు 1000 మంది జనసైనికులు బయలుదేరి వెళ్లారు. ఈ మేరకు నర్సీపట్నం మున్సిపాలిటీ జనసేన కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన నర్సీపట్నంలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిరంజీవి శ్రీను, నమ్మి రమణ రాజు, కృష్ణ, పరవాడ లోవరాజు, లంక సత్యనారాయణ, సాలాదుల ప్రసాద్, కర్రి సురేష్, శేషు, రాజుపేట లోవ, గండం దొరబాబు, బైన మురళి, అప్పారావు జనసైనికులు తరలివెళ్లారు.

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిని కలిసిన ఐటీడీఏ పీవోగోపాలకృష్ణ

**పాడేరు జనవరి 12,ప్రభాతవార్త**



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొరను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ గురువారం విజయవాడలోని ఉప ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గిరిజన సమస్యలపై చర్చించారు. గిరిజన అభివృద్ధికి ఐటీడీఏ ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులను పిఓ మంత్రికి వివరించారు. ఐటిడిఏ పరిధిలో మిషన్ కనెక్ట్ పాడేరులో నిర్మిస్తున్న రహదారులు వంతెనలు, నాడు-నేడు పనులు పురోగతిపై మంత్రికి వివరించారు. మరిన్ని నిధులు మంజూరు చేసి గిరిజన ప్రాంత అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.

## అధికారులతో ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులతో చర్చలు

### 25వ రోజు రిలే నిరాహార దీక్షలు



**పాడేరు,జనవరి12,ప్రభాతవార్త**

గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఐ.కొండలరావు, సూపరింటెండెంట్ శ్రీనివాసరెడ్డి, కూడ వెంకటరమణ, ముగ్గురు అధికారులతో రెండోవ రోజు ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు చర్చలు నిర్వహించారు. 13 డిమాండ్ల మీద సుదీర్ఘంగా ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులతో చర్చలు నిర్వహించడం జరిగిందని 25 రోజులుగా దీక్షలు చేస్తున్నా ఒక కొలిక్కి రాకపోవడం, ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులతో చర్చించిన అంశాలపై పూర్తిస్థాయిలో హామీ ఇవ్వకపోవడంతో, ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ కూడ రాధాకృష్ణ కో కన్వీనర్ ప్రభుదాసు మాట్లాడుతూ మేం ప్రతిపాదించిన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమం ఉద్రిక్తం చేస్తామని తెలిపారు. గిరిజన విద్యార్థుల వరస మరణాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, విద్యార్థుల మరణాలు అరికట్టేందుకు తక్షణమే హెల్త్ అసిస్టెంట్ ఆశ్రమంలో నియమించాలని, గిరిజన ఆశ్రమ విద్యార్థులు మరణాలు అరికట్టేందుకు శాశ్వత పరిష్కార మార్గం చూపాలని, ప్రజా సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలని పెదబయలు తహశీల్దార్ ఆత్మహత్యకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణకు ఆదేశించాలని, బాధ్యులు ఎంతటి వారైనా కఠినంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి, సంఘాలు ప్రజా సంఘాల మీడియా ప్రతినిధులను గిరిజన విద్యాసంస్థల్లో ప్రవేశాన్ని నిరాకరిస్తూ గిరిజన సంక్షేమ ముఖ్య కార్యదర్శి జారీ చేసిన సర్క్యులర్ తక్షణమే రద్దు చేయాలని, ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, పాడేరు ఐటిడిఏ పిఓ రోణంకి గోపాలకృష్ణను సరెండర్ చేసేంతవరకు ఉద్యమం ఆపేది లేదని, ప్రభుత్వం స్పందించకపోతే, ఉద్యమం తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ప్రజా సంఘాల వేదిక నాయకులు చిన్నరావు, బత్తిరి నరేష్, కంబిడి లతకుమారి పాల్గొన్నారు.

## హెల్త్ వర్కర్లను ఆశా వర్కర్లుగా మార్చాలి : సిఐటియు

**పాడేరు, జనవరి12,ప్రభాతవార్త**



కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశా వర్కర్లుగా మార్చి రూ.10,000 వేతనం చెల్లించాలని లేనిపక్షం లో ఐటిడిఏ ముందు సామూహిక నిరాహార దీక్షలు చేస్తామని సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ హెచ్చరించారు. గురువారం ఐటిడిఏ ఎదురుగా అల్లూరు జిల్లా పాడేరు ఏజెన్సీ 11 మండలాల నుంచి వచ్చిన కమ్యూనిటీ హెల్త్ వర్కర్ల ధర్నా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ పని సమానంగా చేస్తున్నప్పుడు సిహెచ్ డబ్ల్యులను తక్కువగా జీతం ఇచ్చి చూడడం సరికాదని ఆశ వర్కర్లుతో సమానంగా జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పనిచేసిన కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు, జీకే వీధి మండలం ఆర్‌వి నగర్, ముంచంగిపుట్టు మండలం లుబ్బూరు, చింతపల్లి మండలం తాజంగి, డుంబురిగూడ మండలం కిల్లగూడ పీహెచ్‌లలో జీతాలు బకాయి ఉన్నాయని తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. మూడు సంవత్సరాల నుంచి పని చేసిన ఆశ కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు పల్స్ పోలియో డబ్బులు జిల్లాలో మూడు పీహెచ్‌లలో ఇవ్వలేదని మండిపడ్డారు. అనంతరం డిఎంహెచ్ఓ జమిల్ భాషకు హెడిషనల్ డిఎంహెచ్ఓ లీల ప్రసాద్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి ప్రయత్నం చేస్తామని అన్నారని తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు, బొండా సన్నిబాబు, ఆశ వర్కర్ల సంఘం జిల్లా కార్యదర్శి, వై.మంగమ్మ, టి.ఈశ్వరమ్మ, కె చిన్నితల్లి ఎన్ పద్మ పి వరలక్ష్మి సిహెచ్ యావతి పి దాసమ్మ అల్లూరి జిల్లా 11 మండలాల నుంచి కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు హాజరయ్యారు.

## మాడుగుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిఎంహెచ్ఓ



**జి.మాడుగుల, జనవరి 12 ప్రభాతవార్త**

మాడుగుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎంహెచ్ఓ శాఖ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ప్రసవ గదులు పరిశీలించి ఆసుపత్రిలోని వసతులు గూర్చి తెలుసుకున్నారు. అనంతరం మందులిచ్చు గదిని పరిశీలించారు. కొత్తూరు అంగన్‌వాడీ సెంటర్‌ని సందర్శించి 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల రక్తహీనత పరీక్షించి విషయం తెలుసుకున్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జమాల్ బాషా, డా.సిఆర్. శశికాంత్ డి.రవి చంద్రశేఖర్ ఆరోగ్యవిస్తరణ అధికారి ఎన్.ప్రకాష్ -ఎఎన్ఎం డబ్ల్యు నాగేశ్వరావు పాల్గొన్నారు.

## ప్రజలందరూ సంతోషంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలి

### సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి గుడివాడ అమర్నాథ్ సతీమణి

**చింతపల్లి జనవరి 12 ప్రభాతవార్త**



ప్రజలందరూ సంతోషంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలని పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి కోరారు. గురువారం చింతపల్లి మండలంలోని తాజంగి జలాశయం వద్ద సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. ప్రతీ ఒక్కరికి ఆమె సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఆమెతో పాటు అల్లూరు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గుడివాడ అమర్నాథ్ సతీమణి కుటుంబ సభ్యులు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. ఈ సంబరాల్లో ఎంపిపి అనుషాదేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షురాలు దురియా పుష్పలత, తాజంగి సర్పంచ్ మహేశ్వరి, ఎంపీటీసీ మీనా, స్వచ్ఛంద కార్పొరేషన్ డైరెక్టర్ మీరా తదితరులు పాల్గొన్నారు.

## నిరక్షరాస్యత గల ఆశ కార్యకర్తలకు విద్యనభ్యసించే అవకాశం



**పాడేరు, జనవరి12,ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, రంపచోడవరం, చింతూరు డివిజన్ల పరిధి 64 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న 1620 మంది నిరక్షరాస్యత గల ఆశ కార్యకర్తలకు దూర విద్యా విధానం ద్వారా 3వ తరగతి, 5వ తరగతి, 8వ తరగతి చదువుకునే అవకాశం ప్రభుత్వం కల్పించడం జరిగిందని అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జమాల్ భాషా తెలిపారు. గురువారం పాడేరులో జరిగిన ఆశ నోడల్ అధికారుల మీటింగ్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి డా.రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లా పరిధి పి.హెచ్.సిలలో విధులు నిర్వహిస్తున్న నిరక్షరాస్యత గల ఆశా కార్యకర్తలకు ఈ నెల 22న పరీక్ష వ్రాసేందుకు అవకాశం కల్పించి అర్హులకు హాల్ టికెట్లు, పుస్తకాలు ఆశా నోడల్ అధికారుల ద్వార పి.హెచ్.సిలలో ఉంచడం జరిగిందని అన్నారు. పాడేరు అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, సికిల్ సెల్ ఎనీమియా ప్రోగ్రామ్, జిల్లా కో ఆర్డినేటర్ డా.కె.లీలా ప్రసాద్, పాడేరు ఎపిడమిక్ సెల్ ఆరోగ్య విస్తరణ అధికారి గుల్లేలి సింహాద్రి, జిల్లా టి.బి పర్యవేక్ష కులు వి.కిరణ్, ఆశ డి.సి.ఏం మనోజ్, పి.హెచ్.సిల ఆశనోడల్ అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దు : ఎస్సై

**హుకుంపేట, జనవరి 12 ప్రభాతవార్త**



సంక్రాంతి పండుగలకు గ్రామాలకు చేరుకునే వారు మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దని హుకుంపేట ఎస్సై బీ.సతీష్ కోరారు. గురువారం మండల కేంద్రంలో గల రాళ్ల గడ్డ జంక్షన్ వద్ద ప్రత్యేక వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించకుండా వాహనాలు నడిపి తమ గ్రామాలకు సురక్షితంగా చేరుకుని పండుగ జరుపుకోవాలన్నారు. ద్విచక్ర వాహనాలపై ముగ్గురు వెళ్లడం గాని హెల్మెట్ లేకుండా వెళ్లడం గాని చేయరాదని అలాగే వాహనాలకు సక్రమంగా కాగితాలు ఉండేటట్టు చూసుకోవాలని ఆయన తెలిపారు. వాహనాల యజమానులు 25 సంవత్సరాల లోపు పిల్లలకు వాహనాలు ఇచ్చి తప్పులు చేయవద్దని అలాగే సుదూర ప్రాంతాల నుంచి వచ్చే వారు ఎడమ పక్క మార్జిన్ తప్పకుండా పాటించాలని ఆయన సూచించారు. రికార్డులు సక్రమంగా లేని వారిపై, లైసెన్స్ లేని వారిపై జరిమాన విధించి మొదటి తప్పుగా హెచ్చరించడం జరిగిందని అదే కాక సంక్రాంతి సందర్భంగా గ్రామాలలో ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇళ్లను గురించి తమ ప్రక్కన ఉన్న వారికి తప్పక సమాచారాన్ని ఇచ్చి వెళ్ళవలెనని ఆయన కోరారు. గ్రామాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఎటువంటి జూదాలు కోడిపందాలు, పేకాటలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఎఎస్సై లక్ష్మణ్ ముండ్రు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొకరాపల్లిలో ఘనంగా వివేకానంద జయంతి



**యలమంచిలి, జనవరి 12 ప్రభాతవార్త**

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో కొకరాపల్లి గ్రామంలో స్వామి వివేకానంద జయంతి ఘనంగా నిర్వహించారు. భారతీయులందరూ జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్నందున గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు యువతి యువకులు, సరస్వతి విద్యానికేతన్ స్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ పార్లమెంటు సభ్యులు తప్పని చలపతి రావు పాల్గొన్నారు. వివేకానంద చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి చలపతిరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకుని మానవ ధర్మాన్ని పాటిస్తూ చైతన్యవంతులుగా వివిధ రంగాల్లో ఉన్నతమైన బాధ్యతలను స్వీకరించి సమాజానికి మేలు చేసే విధంగా నడుచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మజ్జి రాంబాబు టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు శివన్నారాయణ కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, పోల రౌతు రాము గొర్లె బాబురావు కోటి బాబు, శ్రీనివాసరావు, కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపతపాలశాఖ నూతన కార్యాలయ భవనం ప్రారంభం

**చింతపల్లి జనవరి 12 ప్రభాతవార్త**



చింతపల్లి కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఉపతపాలశాఖ నూతన కార్యాలయ భవనాన్ని అనకాపల్లి పోస్టల్ సూపరింటెండెంట్ ప్రసాద్ బాబు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా పరిధిలో 549 బ్రాంచ్ తపాలా కార్యా లయాలు 45 ఉపతపాలా కార్యాలయాలు ఉండగా అనకాపల్లి నర్సీపట్నంలో రెండు ప్రధాన తపాలశాఖ కార్యాలయాలు ఉన్నాయన్నారు. వీటిలో యలమంచిలి, నర్సీపట్నం, పాడేరు, అరకు, చింతపల్లికి మాత్రమే సొంత భవనాలు ఉన్నా యన్నారు. చోడవరం మరికొన్ని చోట్ల భవనాలను నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామన్నారు. చింతపల్లిలో రూ.32లు వెచ్చించి సొంత భవనాన్ని నిర్మించినట్లు ఆయన తెలిపారు. టాటా, బజాజ్ వంటి కంపెనీలతో కలిసి బీమా సదుపాయాన్ని తపాలా శాఖ వినియోగదారులకు అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. దీన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం సౌత్ డివిజనల్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు పోస్టుల అసిస్టెంట్ అజిత్బబట్టాచార్య చింతపల్లి పోస్ట్ మాస్టర్ రమణారావు బిపిఎంలు పైలా శ్రీనివాసరావు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## సత్యా కళాశాలలో వివేకానంద జయంతి

**మాధవధార, జనవరి 12 ప్రభాతవార్త**





స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన ఉత్సవం జరిపారు. ఈ కార్యక్రమానికి వన్‌టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి.వెంకట్రావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో మొట్టమొదటిగా వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కళాశాల సంచాలకులు డా.ఎం.శశిభూషణరావు స్వామి వివేకానంద ఎంతో స్ఫూర్తి ప్రదాత అని ముఖ్యంగా యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆయన బాటలో నడవాలని అతని ఆలోచనలు చాలా ఉన్నతంగా ఉంటాయని చాలా చిన్న వయసులోనే ప్రపంచం మొత్తాన్ని ప్రభావితం చేశారని పేర్కొన్నారు. తదనంతరం సీఐ వెంకటరావు మాట్లాడుతూ యువత వివేకానంద జన్మదిన సందర్భంగా ఆయన స్ఫూర్తిని యువత పొంది మంచి మార్గంలో నడవాలని, నేటి ప్రపంచంలో యువతను పెడమార్గం పెట్టించే అనేక అంశాలు ఉన్నాయని, ఆ వైపుగా యువత వెళ్లకుండా తమ యొక్క అభివృద్ధికి అవసరమయ్యే విషయాలపై శ్రద్ధ పెట్టి తమ యొక్క కెరియర్ను అభివృద్ధి చేసుకోవాలని కోరారు. ప్రతి రోజూ ఏదో ఒక కేసుల్లో చిక్కుకొని ఎంతోమంది యువత ఉన్నారని, అలా కాకుండా బాధ్యతతో ప్రవర్తించాలని, నిజమైన హీరోలు అంటే వివేకానంద వంటి వారని, అటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని యువత తమ జీవితాలను తీర్చిదిద్దుకొని అటు కుటుంబానికి ఇటు దేశానికి మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ తరం విద్యార్థులు మాదక ద్రవ్యాలకు బానిస అయిపోవటం, జూదం, మద్యం అలవాట్లు వంటి చెడు వ్యసనాలకు చాలా మంది బలి అయిపోతున్న నేపథ్యంలో విద్యార్థులు బాధ్యతాయుతంగా ఉండాలని మంచి స్నేహం చెయ్యాలని, చెడు స్నేహాల వలన కూడా పాడయి పోతున్నారని అన్నారు. తల్లిదండ్రులను, పెద్దలను, గురువులను గౌరవించాలని, వారు చెప్పిన మాట విని ఉన్నతంగా ఎదగాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి సాయి దేవమణి, కళాశాల ఎన్‌సీసీ ఆఫీసర్ కెప్టెన్ ఎం.సత్యవేణి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ బి.సూరపునాయుడు, అధ్యాపక అధ్యపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## యజ్ఞార్థ జీవనమే ప్రాక్పశ్చిమ సమ్మేళనం



**మాధవధార, జనవరి 12 ప్రభాతవార్త**

సనాతన ధర్మం, పరమగురువుల బోధనల ఆధారంగా యజ్ఞార్థంగా జీవించడమే ప్రాక్పశ్చిమ ఆధ్యాత్మిక సమన్వయమని జగద్గురు పీఠం భౌగోళిక అధ్యక్షుడు కె.గురుప్రసాద్ పేర్కొన్నారు. గురుపూజా ఉత్సవ కార్యక్రమాలలో భాగంగా అంకోశా ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో జగద్గురుపీఠం నిర్వహించిన ప్రాక్పశ్చిమ సభలో ఆయన ప్రసంగిస్తూ మాస్టర్ ఇ.కె.మాస్టర్ పార్వతీకుమార్ బోధనలకు 26 దేశాలలో 65 బృందాలు ప్రభావితులై యోగ జీవనాన్ని గడుపుతున్నారన్నారు. సంస్థ భౌగోళిక కో-ఆర్డినేటర్ స్విడ్జర్లాండ్ దేశీయుడు లుడ్జర్ మాట్లాడుతూ విదేశభాషలోనికి పరమగురువుల జ్ఞానాన్ని పంచిపెట్టి, తద్వారా ఆధ్యాత్మిక సోదరత్వాన్ని పెంపొందింప జేయడానికి కృషి చేస్తున్నామన్నారు. గ్రీస్ దేశీయుడు హెన్రీ మాట్లాడుతూ తన 19 ఏటనుండి దైవభక్తి ఉండేదని, కానీ మాస్టర్ ఇ.కె, మాస్టర్ కె.పి.కెతో పరిచయ మేర్పడిన కారణంగా తనకు యోగపరమైన జీవన విధానం లభించిందన్నారు. స్విడ్జర్లాండ్ వనిత డాక్టర్ సెబీనా ప్రసంగిస్తూ తాను వివిధ వైద్య విధానాలను అభ్యసించానని, తద్వారా సేవల నందిస్తున్నానని, మాస్టర్ ఇ.కె రచనల ప్రభావం పాశ్చాత్యులపై ఉందన్నారు. స్పెయిన్ దేశీయుడు మైగేల్ మాట్లాడుతూ తాను 4 పర్యాయాలు మౌంట్ కైలాస్ యాత్రలు, అలాగే ఛార్‌ధామ యాత్ర, జ్యోతిర్లింగ యాత్రలు చేశానని, భారతదేశం పుణ్యభూమి అని ప్రస్తుతించారు. విదేశాలలో పార్వతీకుమార్ చేసిన కృషిని సంస్థ కార్యదర్శి బి.ఆర్.కె.రాజు వివరించారు. ఈ ఉత్సవ సభలో సంస్థ అధ్యక్షులు డా.కె.ఎస్. శాస్త్రి, ఉపాధ్యక్షులు ఎన్.వి.ఎస్.మూర్తి, సంస్థ డైరెక్టర్ చింతలపాటి సత్యదేవ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి ఓటు నమోదు తప్పనిసరి

### బిఎల్ఓల సమావేశంలో ఎమ్మార్వో రాజ్ కుమార్ సూచన

**గూడెంకొత్తవీధి జనవరి 12 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండలంలో 56 పోలింగ్ బూత్‌ల పరిధిలో జనవరి 1 నాటికి 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు నమోదు చేయాలని ఎమ్మార్వో రాజ్‌కుమార్ బిఎల్ఓలకు సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన బిఎల్ఓ సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 1 నాటికి 18 సం.లు నిండిన ప్రతి ఒక్క పౌరుడుకు ఓటు నమోదు చేయాలన్నారు. మండలంలో ఎలోక్టరల్ పాపులేషన్ (ఇపి) నిష్పత్తి పెంచేందుకు పోలింగ్ స్టేషన్ల వారిగా సమీక్షించాలన్నారు. ఓటు నమోదు అలాగే మరణించిన వారు ఉంటే వారి ఓటు తొలగింపు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలింగ్ స్టేషన్ల పరిధిలో (పీవీటిజి) జనాభాను గుర్తించి 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు నమోదు వేగవంతం చేయాలని బిఎల్ఓలకు సూచించారు. మండలంలో ట్రాన్స్ జెండర్ ఎవరైనా ఉంటే వారిని ఎన్‌రోల్ చేయాలన్నారు. పోలింగ్ స్టేషన్ల సూపర్వైజర్లు మహదేవ్, కామేశ్వరరావు, చిన్నారావు, బిఎల్ఓలు పాల్గొన్నారు.

## రేవు పోలవరంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

### ఏ వైద్య సేవలు పొందిన 200 మంది రోగులు -ఏ ముప్పై మందికి ఆపరేషన్ అవసరమని గుర్తించిన వైద్యులు -ఏఈసిజి, క్యాన్సర్ స్కినింగ్ టెస్ట్‌లు నిర్వాహణ



**ఎస్ రాయవరం, జనవరి 12 ప్రభాతవార్త**

రేవుపోలవరంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిధిగా హాజరైన సిఐ నారాయణరావు వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి, యువత వివేకానంద ఆశయాలకు అనుగుణంగా ముందుకు వెళ్ళాలని పిలుపునిచ్చారు. విశాఖపట్నం మెడికవర్ హాస్పటల్ బృందం బి.పి, షుగర్, ఈసిజి, క్యాన్సర్ స్కినింగ్ టెస్ట్‌లు నిర్వహించారు. రోగులకు ఉచితంగా మందులు పంపిణి చేశారు. ప్రభుత్వ నేత్ర వైద్య అధికారి మజ్జి గణపతిరావు సుమారు వంద మంది రోగులకు నేత్ర పరీక్షలు చేసి, పదిహేను మందికి కంటి ఆపరేషన్ అవసరమని గుర్తించారు. మెడికల్ క్యాంప్‌లో గైనకాలజిస్ట్ డా.బొత్స లక్ష్మి కొండమ్మ, కల్పనా, చిన్ని కృష్ణ, అనిల్, గణపతిరావు, యువత, గ్రామస్తులు పాల్గొన్నారు. రేవుపోలవరం యువతను సిఐ నారాయణరావు, వైద్యులు అభినందించారు.

## ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో ముందే సంక్రాంతి





**ఎస్.రాయవరం, జనవరి 12 ప్రభాతవార్త**



రాష్ట్రప్రభుత్వం ప్రజలకు నేరుగా అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాల ఫలితంగా గ్రామాలలో ముందే సంక్రాంతి శోభ వెల్లివిరిసిందని ఎమ్మెల్యే గొల్లబాబూరావు అన్నారు. గురువారం ఉదయం కొరుప్రోలు గ్రామంలో గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలోని దళిత కాలనీ మెట్టమీద తదితర ప్రాంతాలలో ఆయన పర్యటించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అనే అంశాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అర్హులై వుండి సంక్షేమపథకాలు అందని వారు వెంటనే సచివారలయంలో ధరఖాస్తు చేయాలని సూచించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలంతా ఆనందోత్సాహాల మధ్య సంక్రాంతి పండుగను జరుపుకుంటున్నారన్నారు. ఈయన వెంట గ్రామ వైకాపా నాయకుడు చేకూరి శ్రీరామ చంద్రరాజు, పోలిశెట్టి పెదఈశ్వరరావు, నూకునాయుడు అల్లాడ నాగరాజు, కొర్ని రాజారమేష్, మామిడి చంటి, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివేకానందుడి జీవితం యువతకు ఆదర్శం



**ఎస్.రాయవరం, జనవరి 12, ప్రభాతవార్త**

యువత ఉజ్వల భవిష్యత్తుకు వివేకానందుడి జీవితం ఆదర్శంగా నిలుస్తుందని రామకృష్ణ సేవా సమితి ఆర్గనైజర్ కొరుప్రోలు రమణ అన్నారు. గురువారం ఉదయం ధర్మవరం గ్రామంలో వివేకానంద స్వామి 161 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి, భజనలు చేసి జయంతి కార్యక్రమం జరుపుకున్నారు. ఆయన మాట్లాడుతూ దేశానికి వివేకానందుడు సేవలు శ్లాఘనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం రామకృష్ణ సేవా సమితి ఆర్గనైజర్ కొరుప్రోలు రమణతో పాటు వైస్ ప్రెసిడెంట్ కలిగట్ల మాణిక్యం, మాజీ వైస్ ప్రెసిడెంట్ సియ్యాదుల అచ్యుత్ కుమార్(నాని), పడాల మణికంఠ, బత్తిన అప్పారావు, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## చినదొడ్డిగల్లు గ్రంథాలయంలో స్వామి వివేకానంద జయంతి

**నక్కపల్లి, జనవరి 12 ప్రభాతవార్త**



విద్య పట్ల వివేకానందుని అభిప్రాయాలు అత్యున్నతమైనవి విద్యా వ్యవస్థను ఆయన భావాలకు అనుగుణంగా రూపొందించ గలిగితే కాబోయే భారత విద్యార్థులు జాతిరత్నాలు గానే బాసిస్తారని ఉపాధ్యాయుడు సి.హెచ్. సతీష్ అన్నారు. నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లుశాఖ గ్రంథాలయంలో గురువారం గ్రంథాలయాధికారి కె.జనార్ధన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి ఉపాధ్యాడు సతీష్ పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన గావించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ 1897లో స్వామి వివేకానంద రామకృష్ణ మిషన్‌ను స్థాపించారు. స్వామి వివేకానంద దృష్టిలో మానవ సేవకు అంకితం కావడం భగవంతుని సేవతో సమానమని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఏ.అప్పలరాజు, సిబ్బంది వి.రమణమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎనిమిదేళ్ల పాపకు ఇన్‌ఫెక్షన్

### మెరుగైన చికిత్స అందించమన్న ఎమ్మెల్యే గొల్లబాబూరావు



**నక్కపల్లి, జనవరి 12 ప్రభాతవార్త**

చిన్నగుమ్ములూరు గ్రామానికి చెందిన మైలారు సూరిబాబు తమ ఎనిమిదేళ్ల పాపకు ఇన్‌ఫెక్షన్ కారణంగా విశాఖపట్నం కెజిహెచ్‌లో చేరడం జరిగింది. పాయకరావుపేట శాసన సభ్యులు గొల్ల బాబురావు ఆ కుటుంబాన్ని పరామర్శించి కేజీహెచ్ సూపరింటెండెంట్‌తో మాట్లాడి మెరుగైన చికిత్స అందించమని అక్కడ ఉన్న డాక్టర్స్‌ని ఎమ్మెల్యే గొల్ల బాబురావు కోరడం జరిగిందని తెలిపారు.

## యువశక్తి సభకు తరలివెళ్లిన జనసైనికులు

**నక్కపల్లి, జనవరి 12 ప్రభాతవార్త**

శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో జరిగిన యువశక్తి సభకు పాయకరావుపేట నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున యువకులు, జనసైనికులు తరలివెళ్లారు. పార్టీ అనకాపల్లి జిల్లా నాయకులు గెడ్డంబుజ్జి, రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్తు, న్యాయంపూడి ఎంపీటీసీ, సీనియర్ నాయకులు ఆకేటి గోవిందరావుల ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాల్లో బయలుదేరి వెళ్లారు. ప్రధానంగా నక్కపల్లి నుంచి అల్లాడరమణి బాబు, పిక్కిస్వామి, అప్పలరాజు, గరగా సూరిబాబులతో పాటు నక్కపల్లి మండలం నుంచి తరలివెళ్లారు. ఎస్.రాయవరం మండలంలోని రేవుపోలవరం, బంగారమ్మపాలెం, అడ్డురోడ్డు తిమ్మాపురంతోపాటు అన్ని ప్రాంతాల నుంచి ఆ పార్టీ నాయకులు, జనసైనికులు ఆధ్వర్యంలో తరలివెళ్లారు.



## పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి హుండీ లెక్కింపు



పాడేరు, జనవరి 12, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత, మన్య ప్రజలిల వేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు అమ్మవారి హుండీలో వేసిన కానుకల హుండీలను పాడేరు ఎమ్మెల్యే,ఆలయకమిటీ చైర్‌పర్సన్ కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఆలయకమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు పర్యవేక్షణలో హుండీలు లెక్కింపు కార్యాక్రమం గురువారం నిర్వహించారు.ముందుగా ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి,ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు హుండీలో భక్తులు వేసినకానుకలను లెక్కించారు. సెప్టెంబర్,అక్టోబర్,నవంబర్, డిసెంబర్ నెలల్లో దర్శించుకున్న భక్తులు వేసినకానుకలను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సమక్షంలో లెక్కించినట్టు ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఉప సర్పంచ్ బూరెడ్డి నాగేశ్వరరావు,గిడ్డి వరలక్ష్మి,కొట్టగుల్లి రామారావు, డి.బాబూరావు,ఉప్పల వెంకటరత్నం,లకే నానిపాత్రుడు, వి.రాజబాబు,పూసర్లగోపి,మాడగడ ధర్మారావు,గబ్బాడ సింహాచలం,రామోజి,సాధనాల ఈశ్వరమ్మ, పద్మావతి, సోమరాజు,సిద్దినాతి కొండలరావు, ముకుందరావు, బోసునాయుడు,కొట్టగుల్లి మోహనరావు,కొట్టగుల్లి రామకృష్ణ, బెహరా శేఖర్,దాసరి నాగు,సిహెచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వారపు సంతల్లో తినుబండాలతో గిరిజనుల ఆరోగ్యానికి భద్రత కరువు

### కనీస జాగ్రత్తలు పాటించని వ్యాపారులు



పాడేరు, జనవరి 12,ప్రభాతవార్త

ఏజెన్సీలో జరగుతున్న వారపు సంతల్లో వ్యాపారులు విక్రయిస్తున్న తిను బండారాలపై శుభ్రంగా ఉంచకుండా కనీసం వాటిపై కవర్లు కూడా కప్పకుండా విక్రయిస్తూ గిరిజనులను అనారోగ్య పాలు చేసే విధంగా వ్యవహరిస్తున్నారని మానవ హక్కులు, నేరనిరోధిక సంఘం ఏజెన్సీ రాష్ట్ర అధ్యక్షురాలు కె.కృష్ణకుమారి అన్నారు. పాడేరు మండలం గుత్తులపుట్టు వారపు సంతను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా కృష్ణ కుమారి మాట్లాడుతూ వారపు సంతల్లో తినుబండారులు విక్రయించే వాప్యారులు కనీస జాగ్రత్తలు పాటించాలని లేదంటే ఉన్నతధికారులకు ఫిర్యాదు చేస్తామని కృష్ణకుమారి హెచ్చరించారు. గిరిజనుల ఆరోగ్యాన్ని నష్టంకలిగించేలా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునేది లేదని వా ్యపారులు పద్దతులు మార్చుకోవాలని కృష్ణకుమారి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా అధ్యక్షులు పి.ధర్మా,జిల్లా కో ఆర్డినేటర్ డి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు క్యాలండర్ల ఆవిష్కరణ



కొయ్యూరు, జనవరి 12, ప్రభాతవార్త

పిఆర్‌టియు క్యాలండర్లను గురువారం ఎంఇఒ జి.బోడంనాయుడు చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఇఒ బోడంనాయుడు, ఉపాధ్యాయ సంఘనేతలు మాట్లాడుతూ ఈ క్యాలండర్లు ప్రత్యేకంగా ఉపాధ్యాయ పనిదినాలు, శెలవులు విధులు ప్రత్యేకంగా తెలుసుకునే అవకాశముం దన్నారు. పిఆర్‌టియు ద్వారా ప్రత్యేకంగా క్యాలండర్లు తయారుచేయబడటం, వాటిని తాను ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందని ఎంఇఒ బోడంనాయుడు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో పిఆర్‌టియు ప్రెసిడెంట్ ఎస్.వెంకటరమణ, జనరల్‌సెక్రటరీ లకెసురేష్, అసోసియేట్ ప్రెసిడెంట్ వి.తలుపులు, కార్యదర్శులు జి.పంతులు, కె.సతీష్, ఇ.సతీష్ పాల్గొన్నారు.

## సంక్రాంతి 'టి10 సిరీస్' పేరిట శింగవరంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



కొయ్యూరు, జనవరి 12, ప్రభాతవార్త

మండలంలోని చీడిపాలెం పంచాయితీ శింగవరంలో గురువారం స్థానికయూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి టి10సిరీస్ పేరిట క్రికెట్‌టోర్నమెంటు ప్రారంభమైంది. కొయ్యూరు ఎస్ఐ రాజారావు చేతులమీదుగా ప్రారంభమైన ఈ టోర్నమెంటులో రూ.2ఎంట్రీ ఫీజుతో 12టీంలు పాల్గొం టున్నాయి. ఈ సంధర్భంగా ఎస్ఐ రాజారావు మాట్లాడుతూ యువత క్రీడలపట్ల ఆసక్తి కలిగిఉండటం శుభపరిణామన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకయూత్ సభ్యులు నాగు,నాగేష్,లవకుశలు, దుర్గా,మహేష్, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## ఇఓబి సేవలు అమోఘం : ఉషాదేవి

### లక్ష్యాలకు చేరువలో నక్కపల్లి ఇఓబి



నక్కపల్లి, జనవరి 12 ప్రభాతవార్త

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు సేవలు అమోఘమని, నక్కపల్లి ఇకేపీ ఈ ఏడాది అనుకున్న లక్ష్యాలకు సహకారం అందించారని నక్కప్లి ఇకెపి ఎపిఎం ఉషాదేవి అన్నారు. నక్కపల్లి ఇకెపి ఆధ్వర్యంలో ఇఓబి నక్కపల్లి బ్రాంచ్ మేనేజర్ బి.ఎం.రవీంద్ర సహకారంతో సకాలంలో బ్యాంకు లింకేజీ రుణాలు 212 సంఘాలకు 32 కోట్ల బ్యాంకింగ్ చేసినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.



ప్రధానంగా 212 సంఘాలకు సంబంధించి పూర్తి స్థాయి వివరాలు పూర్తి చేసి బ్యాంక్ లింకేజ్ రుణాలకు అంగీకారం తెలిపారన్నారు. ఈ సందర్భంగా సంఘాల బాధ్యులతో గురువారం ఇకెపి కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి తీసుకున్న రుణాలు సంఘాలు సకాలంలో ఏవిధంగా చెల్లించాలో సూచించారు. ఈ 32 కోట్లతో సంఘాలు వివిధ రూపాల్లో వ్యాపారాలు చేసిఆర్థికంగా ప్రతీ సంఘం బలోపేతం కావాలన్నారు. ఈ సందర్భంగా ఉషాదేవి ఆధ్వర్యంలో 212 సంఘాల బాధ్యులు ఇఓబి బ్రాంచ్ మేనేజర్ బిఎం రవీంద్ర, ఎస్ఎన్ మేనేజర్ కరుణానిధులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిసి రాజు, ప్రకాష్, అప్పారావు, వివోలు పాల్గొన్నారు.



మండల కేంద్రమైన కేజీబీవి పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ప్రిన్సిపాల్ త్రివేణి ఆధ్వర్యంలో బాలికలు పాఠశాలల్లో సందడి చేసి పెద్ద ఎత్తున ఆటపాటలతో గడిపారు. (నక్కపల్లి - ప్రభాతవార్త)

## పల్లెల్లోని ఐక్యత ఆనందాన్నిస్తుంది : శీరం

### అట్టహాసంగా క్రికెట్ పోటీలు ప్రారంభం



నక్కపల్లి, జనవరి 12 ప్రభాతవార్త

పచ్చదనానికి పల్లెలు పట్టుకొమ్మలు అటువంటి పల్లెల్లో ప్రతీ ఒక్కరూ ఆనందంగా సంతోషంగా ఉంటే ఆ పల్లె ఎప్పుడూ అభివృద్ధి జరుగుతుందని వైకాపా సీనియర్ నాయకులు శీరం నర్సింహామూర్తి అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పల్లెల్లో సంబరాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. సర్పంచ్ గొర్ల విజయలక్ష్మి, భర్త గొర్ల నాగ అప్పలరాజుల ఆధ్వర్యంలో గురువారం పెదదొడ్డిగల్లు శివారు సీతంపాలెం గ్రామంలో క్రికెట్ టోర్నమెంటు నిర్వహించారు.



ఈ టోర్నమెంటును సీనియర్ వైకాపా నాయకులు శీరం నర్సింహ మూర్తి ప్రారంభించి కొంత సమయం క్రీడాకారులతో ఆడారు. ఈ సందర్భంగా నాగ అప్పలరాజు మాట్లాడుతూ ప్రతీ రోజు మేన్ ఆఫ్ ద మ్యాచ్‌ను ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ నెల 17న గ్రామ దేవత పండుగ రోజున విజేతలకు బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గొనగాల బాబ్జీ మామిడి తారక్, ఈగల సోముల నాయుడు, గొర్ల శ్రీనుబాబు, గొర్ల శ్రీనివాసరావు, బొట్టా కాసులు తదితరులు పాల్గొన్నారు.

## యల్లా ప్రగడకు గీతం ఘన నివాళి



విశాఖపట్నం, జనవరి 12 ప్రభాతవార్త

ఔషధ రంగంలో భారతదేశం గర్వించదగ్గ పరిశోధనలు చేసి ప్రజల జీవితాలలో కాపాడే మందులను కనుగొన్న డాక్టర్ యల్లా ప్రగడ సుబ్బారావు చిరస్మరణీయుడని గీతం విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధపట్టం పేర్కొన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీ ఆధ్వర్యంలో గురువారం జరిగిన డాక్టర్ యల్లా ప్రగడ సుబ్బారావు 128వ జయంతి సభలో వైస్ ఛాన్స్‌లర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఇనిస్టిట్యూట్ ఆవరణలోని డాక్టర్ సుబ్బారావు విగ్రహానికి పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించిన అనంతరం ఆయన విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. భారతదేశ ఔషధరంగం నుంచి ప్రాణాంతక వ్యాధులకు మందులను కనుగొనాల్సిన అవసరం ఉందని దీనికి విశ్వవిద్యాలయాలకు పరిశ్రమలకు మధ్య సంబంధాలు దోహదపడతాయని ఆయన తెలిపారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మశీ రానున్న రోజుల్లో దేశం గర్వించదగ్గ పరిశోధనలను అందించాలని సూచించారు. ఈ సందర్భంగా గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, ఫార్మశీ డీన్ ప్రొఫెసర్ పి.రామారావు పాల్గొని స్వర్గీయ యల్లా ప్రగడ సుబ్బారావు విగ్రహం వద్ద నివాళులర్పించారు. ఫార్మాస్యూటికల్ రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులను విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానందకు గీతం విద్యార్థుల ఘన నివాళి



ప్రభాతవార్త, విశాఖపట్నం

స్వామి వివేకానంద 160వ జయంతి సందర్భంగా గీతం విశ్వవిద్యాలయంలో జాతీయ యువజన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయ ఆవరణలోని సదర్శసదన్‌లో గల వివేకానందుని విగ్రహం వద్ద రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణ శేఖరన్, స్టూడెంట్ లైఫ్ సహాయ డైరెక్టర్ డాక్టర్ సూరి బాబునాయక్ తదితరులు విద్యార్థులతో కలిసి పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ మాట్లాడుతూ ప్రపంచ దేశాల అన్నింటిలో కన్న భారతదేశంలో యువత పెద్ద సంఖ్యలో ఉన్నారని, భవిష్య భారతదేశానికి యువత శక్తి, యుక్తులు ఉపకరించాలని పిలుపునిచ్చారు. దేశం కోసం చేపట్టే ఏ చిన్న పనిలోనైనా ఆత్మ సంతృప్తి, విజయం లభిస్తాయన్నది వివేకానందుని సందేశమని పేర్కొన్నారు.

## ప్రకృతి అందాలకు సిరి..... విశాఖ కైలాసగిరి

విశాఖపట్నం, ప్రభాతవార్త

మీరు ప్రకృతి ప్రేమికులైతే కైలాసగిరి మీకు మరచిపోలేని అనుభవాలను పంచుతుంది. విశాఖపట్టణానికి పర్యాటక మణిహారంగా భాసిల్లుతున్న కైలాస గిరికి మరో పేరుకూడా ఉంది. ఇది చాలా మందికి తెలియని ఓ నిజం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే ప్రధాన పర్యాటక ఆకర్షణ కలిగిన నగరంగా విశాఖపట్నంకు ప్రత్యేక గుర్తింపు ఉంది.దీనికి కారణం ఇక్కడ ఉరే పర్యాటక ప్రదేశాలే అని చెప్పడంలో ఎంత మాత్రం సందేహం లేదు. నగరంలో అడుగు పెట్టింది మొదలు తిరుగు ప్రయాణం అయ్యే వంకూ ఇక్కడ సందర్శించే అనేక ప్రదేశాలు టూరిస్టులకు ఎన్నో మరపురాని జ్ఞాపకాలను అందిస్తాయి. వీటిలో ప్రముఖంగా చెప్పుకోదగ్గ ప్రదేశాల్లో కైలాసగిరి ఒకటే. పేరుకు తగినట్టే భువిపై ఉన్న కైలాసంలా ఈ ప్రాంతం అనిపిస్తుంది. విశాఖ నగరానికి ప్రధాన ఆకర్షణగా, ఏ మూల నుంచి చూసినా కనిపించే విధంగా ఈ పర్వత ప్రాంతం ఉంటుంది.

### కైలాస గిరికి మరో పేరు ఉందని తెలుసా?

విశాఖ కైలాసరికి దేశ, విదేశీ పర్యాటకుల తాకిడి ఎప్పుడూ అధికంగా ఉంటుంది. అంతగా దేశ వ్యాప్తంగా ఈ ప్రాంతం పేరుగాంచింది. అయితే కైలాసగిరికి మరో పేరుకూడా ఉంది. అదే థామస్ ఫోల్లీ. ఇది చాలా మందికి తెలియని విషయం. విశాఖపట ్నం జిల్లాలో స్కాటిష్ జడ్జి అయిన జాన్ రెయిడ్ థామస్ పేరు మీద ఈ ప్రాంతానికి ఆ పేరు మీద ఈ ప్రాంతానికి ఆ పేరు వచ్చింది. 1830 కాలంలో ఆయన ఇక్కడ బంగ్లాను నిర్మించి నివాసం ఏర్పరుచుకున్నట్లు విశాఖపట్నం జిల్లా గెజిటీర్ ద్వారా తెలుస్తుంది. ఆయన తరువాత అనేక మంది బ్రిటిష్ అధికారులు ఈ ఆశ్రయాన్ని వినియోగించుకున్నారు. దీంతో ఈ ప్రాంతం థామస్ ఫోల్లీగా అప్పట్లో ప్రసిద్ధి చెందింది. కైలాసగిరి ప్రకృతి అందాలు ఎంతటి ఎరినైనా ముగ్ధులను చేస్తాయనడానికి ఇది ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

### కోర్కెలు తీర్చే కైలాస నాధుడు

కైలాస నాధుడి ఆలయం వలన ఈ ప్రాంతానికి కైలాసగిరిగా పేరు వచ్చిందని చెబుతారు. ఓంకార స్వామీజీ అనే వ్యక్తి తన తపో శక్తిని ధారపోసి 1951 జనవరి 21న కైలాస నాధుని శివలింగాన్ని ప్రతిష్ట చేశారు. అప్పటి నుంచి ఈ ప్రాంతం దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధి చెందుతూ వస్తుంది. ఇక్కడ పరమశివుణ్ణి మనసారా ఏదైనా కోరుకుంటే అది ఖచ్చితంగా నెరవేరుతుందనే నమ్మకం ఉంది. ఈ ఆలయం చుట్టూ 11 ప్రదక్షిణలు చేసి కోరిక కోరుకోవాలి. ఆ కోరిక నెరవేరిన తరువాత మళ్లీ 108 ప్రదక్షిణలు చేయాలని ఆలయం వద్ద భక్తులకు సూచిస్తారు.

### తెలుగు చరిత్ర తెలిపే తెలుగు మ్యూజియం

కైలాస గిరిపై పర్యాటకును ఆకర్షించే ప్రదేశాల్లో తెలుగు మ్యూజియం ఒకటి. తెలుగు జాతి చరిత్ర. సంస్కృతి సాంప్రదాయాల గురించి ఇక్కడ ప్రదర్శిస్తారు. కొండపై 6 ఎకరాల స్థలంలో ప్రపంచ తెలుగు సూఖ్య వారు విశాఖ నగర అభివృద్ధి సంస్థ సహకారంతో 2016 నవంబర్ 19న తెలుగు సాంస్కృతిక నికేతనం (తెలుగు మ్యూజియం)ను ఏర్పాటు చేశారు. భావి తరాలకు తెలుగు భాష, సంస్కృతిని పదిల పరిచే వేదికగా దీనిని చెబుతారు. ఈ సౌండ్ మరియు లైట్ మ్యూజియంలో సినీ నటుడు సాయి కుమార్ గొంతుతో కూడిన తెలుగు చరిత్ర ఆడియోను, చరిత్రలోని వివిధ ఘట్టాలను ప్రదర్శిస్తారు. తెలుగు, ఆంగ్ల భాషల్లోనూ ఈ ప్రదర్శన ఉంటుంది. మ్యూజియంలోకి ప్రవేశించిన వెంటనే దివంగత మాజీ ముఖ్యమంత్రి, సినీ నటుడు ఎన్టీఆర్ విగ్రహం కనిపిస్తుంది. అక్కడి గోడలపై తెలుగు జాతి ఔన్నత్యాన్ని ఇనుమడింప జేసిన ప్రముఖుల జనన, మరణ తేదీలతోకూడిన చిత్రాలనుకూడా ఏర్పాటు చేశారు. తెలుగు వైభవాన్ని కళ్లకు కట్టే ఓ అద్భుత ప్రదేశంగా తెలుగు మ్యూజియం పర్యాటకులను ఆకట్టుకుంది.

### వినోదానికి కేరాఫ్

విశాఖ కైలాసరిని వినోదానికి కేరాఫ్‌గా చెబుతారు. సముద్ర మట్టానికి 360 అడుగుల ఎత్తులో 380 ఎకరాల విస్తీర్ణంలో విసరించి ఉన్న ఈ ప్రదేశంలో పర్యాటకులు ఎంతో అమూల్యమైన సమయాన్ని గడుపుతారు. ఎత్తైన తెల్లని శివపార్వతుల విగ్రహ రూపాలు టరిస్టులను విపరీతంగా ఆకట్టుకుంటాయి. ఇక్కడ ఫోటోలు దిగేందుకు సందర్శకులు ఆసక్తి చూపిస్తారు. 2014లో వచ్చిన హుద్ హుద్ తూఫాన్‌లో కైలాసరిలో అనేక ప్రదేశాలు దెబ్బతిన్నా ఈ శివ పార్వతుల విగ్రహాలు మాత్రం చెక్కు చెదరకపోవడం విశేషం. కైలాసరిలో వివిధ పర్యాటక ఆకర్షణలను వీక్షించేందుకు టాయ్ ట్రైన్ అందుబాటులో ఉంటుంది. ఇందులో ఏసీ, నాన్ ఏసీ అనే రెండు విభాగాలు ఉంటాయి. ఏసీ బోగీల్లో పెద్లకు రూ.110, పిల్లలకు (4 నుంచి 8 సంవత్సరాల లోపు) రూ.80, నాన్ ఏసీ బోగీల్లో పెద్దలకు రూ.80, పిల్లలకు రూ.50లు, రుసుము వసూలు చేస్తారు. కుటుంబ సభ్యులు, పిల్లలు, స్నేహితులతో కలిసి ఇందులో సరదాగా షికారు చేయడం ఎంతో బాగుంటుంది.

కైలాస గిరిలో పిల్లలకోసం ప్రత్యేక పార్కులు, ఆట ఎరికరాలు అందుబాటులో ఉంటాయి. గుర్రపు స్వారీను కూడా ఇక్కడ ఎంజాయ్ చేయవచ్చు. పిల్లల నుంచి పెద్దల వరకూ అందరినీ ఆకర్షించే ఆమ్యూజ్‌మెంట్ పార్క్ మరో అదనపు ఆకర్షణ. ఇందులో పెద్దలకురూ.40, పిల్లలకు రూ. 20 (3 ఏళ్ల లోపు) ప్రవేశ రుసుము వసూలు చేస్తారు. వాతావరణ విషయాలను తెలుసుకునే డాప్లర్ వెదర్ రాడార్ స్టేషన్‌నుకూడా కైలాసరిలో పర్యాటకులు వీక్షించవచ్చు. పార్క్ ముందు భాగంలో ఉండే టైటానిక్ వ్యూ పాయింట్ నుంచి సాగర తీర అందాలను చూడడం ఎంతో ప్రత్యేకంగా ఉంటుంది. వేసవి కాలం, శీతాకాలం సమయాల్లో కైలాసగిరికి టూరిస్టుల తాకిడి అధికంగా ఉంటుంది. కైలాస గిరి మెట్ల మార్గం, రోడ్డు మార్గం, రోప్ వే మార్గం ద్వారా పర్యాటకులు చేరుకోవచ్చు. వీటిలో రోప్ వే ప్రయాణం టరిస్టులకు మరపురాని విధంగా ఉంటుంది. నగర అందాలను వీక్షిస్తూ సాగే ఈ ప్రయాణాన్ని పర్యాటకులు తప్పక ఆస్వాదించి తీరాలి.

## దేశంలో మానసిక కౌన్సిలింగ్ సెంటర్లు ఏర్పాటుకు చర్యలు చేపడితే ఆత్మహత్యలు నివారించవచ్చు



గూడెంకొత్తవీధి జనవరి 12 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి భారతదేశంలో మానసిక కౌన్సిలింగ్ సెంటర్లు ఏర్పాటు చేయడం ద్వారా ఆత్మహత్యలు నివారించవచ్చునని అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ సైకియాట్రీ (వర్జీనియా టెక్ కారిలాన్ స్కూల్ ఆఫ్ మెడిసిన్, రోనోకే, వర్జీనియా) (యూ ఎస్ ఏ) కావూరి బుష్ అన్నారు. గురువారం సీలేరు వచ్చిన ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ భారతదేశంలొ మానసిక వైద్యనిపుణులు తక్కువగా ఉన్నారని ఆయన అన్నారు. అమెరికాలో ప్రతీ వెయ్యిమందికి ఒక కౌన్సిలర్, పది వేలమందికి ఒక మానసిక వైద్యుడు ఉన్నారని, అదే భారత దేశంలో ప్రతీ లక్షమందికి ఒక మానసిక వైద్యుడు ఉన్నారని ఆయన అన్నారు. అయితే ఉత్తర భారతదేశంలో పరిస్థితి దారుణంగా ఉందని, దక్షణ భారతదేశంలో పరిస్థతి మెరుగ్గా ఉందని ఆయన అన్నారు. ఆత్మహత్యలు చేసుకునే వారు తమ బాధను ఎవ్వరికి చెప్పుకోలేక దిగమింగు కోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, అదేవిధంగా తాగుడు, మత్తు పదార్ధాలకు అలవాటు పడిన వారు ఎక్కుగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారని బుష్ అన్నారు. సీలేరు జడ్పీ పాఠశాల అభివృద్ధికి కృషి అమెరికాలో తాను ప్రముఖ మానసిక వైద్యనిపుణుడుగా పేరుగాంచడానికి సీలేరులో విద్యార్థి దశలో పడిన బీజమే కారణమని సీలేరు జడ్పీ పాఠశాల పూర్వ విద్యార్థి, అమెరికా మానసిక వైద్యనిపుణుడు కావూరి బుష్ అన్నారు. సీలేరులో ఒకటి నుంచి పదో తరగతి వరకూ సీలేరుజడ్పీ పాఠశాలలో చదువుకున్నానని, ఇక్కడ నుంచి పై చదువులు నిమిత్తం విశాఖ వెళ్లానని ఆయన అన్నారు. తాను చదవిన పాఠశాలను తమ పిల్లలకు చూపించడానిక తీసుకు వచ్చానని, సీలేరు జడ్పీ పాఠశాల అభివృద్ధికి తాను సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నానని, దీనిపై ప్రధానోపాధ్యాయుడుతో మాట్లాడానని ఆయన అన్నారు. ఆయన సూచనలు మేరకు స్థానికులు సూచనలు మేరకు అభివృద్ధికి చర్యలు తీసుకుంటానని బుష్ అన్నారు.

## వారపు సంతలలో కాఫీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

### గాలికొండ ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు



గూడెంకొత్తవీధి జనవరి 12 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలంలో వారపు సంతలలో కాఫీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చెయ్యాలని గాలికొండ ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు డిమాండ్ చేశారు. గిరిజన సహకార సంస్థ ప్రారంభంలోనే కాఫీ పంటకు గిట్టుబాటు ధరతో కొనుగోలు చేస్తామని ముందుకు రావడం చాలా సంతోషకరమైన అవసరమని అన్నారు. మంచి ధరతో పాటు ప్రతి వారపు సంతలో గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే రైతులకు మరింత వెసులుబాటు ఉంటుందని పేర్కొన్నారు. సంబంధిత గిరిజన సహకార సంస్థ అధికారులు స్పందించి తక్షణమే వారపు సంతలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయుటకు చర్యలు చేపట్టాలని కోరారు.

## విశ్రాంత ఉపాధ్యాయుల అసోసియేట్ అధ్యక్షునిగా రామకొండలరావు



మాడుగుల జనవరి 12 ప్రభాతవార్త

మాడుగుల మండలం కేజేపురం గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు ఆర్.రామ కొండలరావు రాష్ట్ర విశ్రాంత ఉపాధ్యాయులు సంక్షేమ సంఘ అసోసియేట్ అధ్యక్షుడిగా అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ మేరకు గురువారం సాయంత్రం అయన ఈ విషయాన్ని విలేకరులకు తెలిపారు. ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న కాలంలో ఆయన యుటిఎఫ్ మాడుగుల మండల అధ్యక్షులుగా, జిల్లా గౌరవ అధ్యక్షునిగా, రాష్ట్ర కౌన్సిలర్‌గా పనిచేసి 34 సంవత్సరాలు పాటు ఇటు ఉపాధ్యాయ వృత్తికి, ఉపాధ్యాయ సంక్షేమానికి కృషి చేశారు. ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి విశ్రాంత ఉపాధ్యాయ సంఘానికి అసోసియేట్ అధ్యక్ష పదవి అప్పగించారు. ఉద్యోగ విరమణ అనంతరం రామ కొండలరావు ప్రస్తుతం కేజే పురం శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షునిగా వ్యవహరిస్తూ స్వామివారి ఆలయ అభివృద్ధికి ప్రజలలో భక్తి భావాలు పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు. ఆయన మాట్లాడుతూ విశాంత ఉపాధ్యాయుల సంక్షేమా నికి చిత్తశుద్ధితో పని చేస్తానని చెప్పారు. ఈయన ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మాడుగులలో వివేకానంద జయంతి ఉత్సవాలు



మాడుగుల జనవరి 12 ప్రభాతవార్త

స్వామి వివేకానంద జయంతోత్సవాలు గురువారం సాయంత్రం మాడుగులలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద యూత్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పురవీధుల్లో స్వామి వివేకానంద చిత్రపటంతో ఊరేగింపు నిర్వహించి స్వామి ఆశయాలు ఆచరణీయమని తరతరాలకు ఆదర్శనీయమని అంటూ జేజేలు పలికారు అనంతరం మాడుగుల బస్టాండ్ ఆవరణలో మానవహారం ఏర్పాటు చేసి వివేకానంద భరతమాత, హిందూ మతం గురించి నినాదాలు చేశారు. ఉపాధ్యాయురాలు జ్యోతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రతినిధులు సాధన శ్రీనివాస్, ఈ బల రాం, టి సన్యాసి శెట్టి, కే మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## చోడవరంలో గ్రామీణ వైద్యుల అవగాహన సదస్సు



చోడవరం జనవరి 12 ప్రభాతవార్త

చోడవరం పట్టణంలో స్థానిక కె.వి.ఆర్ ఫంక్షన్ హాల్‌లో గురువారం గ్రామీణ వైద్యుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆద్య డెంటల్ కేర్ దంత వైద్యులు కేఎస్ఎన్ రెడ్డి, స్త్రీల దంత వైద్యులు కే.దీపికా రెడ్డి మాట్లాడుతూ మనిషి ఆరోగ్యం మనం తీసుకున్న ఆహారాన్ని బట్టి ఆధారపడి ఉంటుందని ముఖ్యంగా నోటితో తీసుకున్న ఆహారం వల్ల వ్యాధులు సోకకుండా ఉండాలంటే ఎప్పటికప్పుడు దంతాలు శుభ్రపరచుకొంటూ తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో చోడవరం నియోజకవర్గం చెందిన గ్రామీణ వైద్యులందరూ హాజరయ్యారు. గ్రామీణ వైద్యుల కార్యవర్గ సభ్యులు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జోషి ఎం.తిరుపతిరావు, డివిజన్ ప్రెసిడెంట్ ఎం.రాజు, జిల్లా అధ్యక్షులు ఆడారి రమణ, జిల్లా కార్యదర్శి ఈశ్వరరావు, చోడవరం డివిజన్ ప్రెసిడెంట్ అమిత్ కుమార్ ప్రచార కార్యదర్శి శ్రీనివాసరావు, సెక్రెటరీ ఆదినారాయణ, వైస్ ప్రెసిడెంట్ కోశాధికారి ఐకె రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు తమ సమస్యలపై చర్చించారు.

## పేకాటరాయుళ్లు అరెస్ట్

చోడవరం జనవరి 12 ప్రభాతవార్త

చోడవరం మండలం లక్ష్మీపురం గ్రామ శివారు చెరువు గట్టు వద్ద బుధవారం డబ్బులు పణంగా పెట్టి పేకాట ఆడుతున్న నలుగురిని చోడవరం పోలీసులు పట్టుకున్నారు. అందిన సమాచారం మేరకు ఎస్సై అప్పలనాయుడు తన సిబ్బందితో వారిని పట్టుకుని అరెస్టు చేసి వారి నుంచి రూ. 3800ను స్వాధీనం చేసుకుని కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కందిపూడి గడపలో ధర్మశ్రీ



చోడవరం, జనవరి12 ప్రభాతవార్త

ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం బుచ్చయ్యపేట మండలం కందిపూడి గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు ధర్మశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ గడిచిన మూడేళ్ల కాలంలో ప్రభుత్వపరంగా ప్రతి కుటుంబానికి చేకూరిన లబ్దిని వివరిస్తూ రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు పొందాలంటే భవిష్యత్తులో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. అలాగే గ్రామాల్లో మౌళిక సదుపాయాలు కల్పనకు నిధులు మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. బుచ్చయ్యపేట ఎంపీపీ దాకవరపు నాగేశ్వర దేవి నాగరాజు, మండల పార్టీ అధ్యక్షులు కొలిమల్ల అచ్చం నాయుడు, ఎంపీడీవో, తహశీల్దార్, ఇతర ఉన్నతాధికారులు మండలంలో ఉన్న సర్పంచులు ఎంపీటీసీలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



మాడుగుల జనవరి 12 ప్రభాతవార్త

తెలుగునాట సంస్కృతి, సాంప్రదాయ వైభవాలను చాటడంలో సంక్రాంతి పండుగకు విశిష్టత వున్నదని మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు అన్నారు. మండల కేంద్రం మాడుగులలో శ్రీ విజ్ఞాన్ పాఠశాలలో గురువారం సాయంత్రం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, వివేకానంద విద్యా సంస్థల చైర్మెన్ పైలా ప్రసాదరావు అతిధిగా పాల్గొన్నారు. సంక్రాంతి వేడుకలను ప్రతిబింబించే లా విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన కళాకృతులు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పైలా కొండలరావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వ్యాధులపై అవగాహన కల్పించాలి



పార్వతీపురం, జనవరి 12 ప్రభాతవార్త : ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో రక్త పోటు, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధుల నియంత్రణ లక్ష్యంగా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్.జవహర్ రెడ్డి అన్నారు. అందులో భాగంగా అత్యవసర కేసులను ఆసుపత్రిలో చికిత్స, మెరుగైన వైద్యంకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. హైరిస్క్ గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వ ఆసుపత్రికి శత శాతం తరలించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పాఠశాలల్లో నాడు-నేడు పనుల తనిఖీలో భాగంగా జగనన్న గోరుముద్ద పథకం నాణ్యతతో పాటు విద్యుత్, మరుగుదొడ్ల సౌకర్యం, విద్యా బోధన, పరిశీలించాలన్నారు. సంవత్సరం లోపు వయస్సు గల శిశువుల నమోదును స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో టీనేజ్ గర్భిణీలు, రక్త హీనత లోపం ఉన్నవారిని, వారం రోజుల ముందు ప్రసవ సమయం ఉన్న వారిని ఏఎన్ఎమ్, గ్రామ సచివాలయ మహిళా పోలీసుల ద్వారా గుర్తించే కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. రక్తహీనత ఉన్న మహిళలకు అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్ఠికాహారం అందించి హిమోగ్లోబిన్ శాతం పెంపొందించేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, ఐటిడిఎ పిఒ విష్ణు చరణ్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా.బి.జగన్నాథం పాల్గొన్నారు.

# పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



సాలూరు, జనవరి 12 ప్రభాతవార్త : పట్టణ కోటవీధిలో ఉన్న వెంకట విద్యాగిరి పాఠశాలలో స్పాండెంట్ కోడూరు సాయి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముందుగా విద్యార్థులతో సంక్రాతి సంబరాలు నిర్వ హించారు. పాఠశాల ఆవరణలో భోగిమంటలు వేసి సంక్రాంతి రంగుల హరివిల్లు ముగ్గులతో అలంకరించి సంప్రదాయ దుస్తులతో చిన్నారులంతా అలరించారు. అంతేకాకుండా అందరూ సంక్రాంతి శుభాకాంక్షలు తెలి యజేసుకుంటూ సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆటపాటలతో చిన్నారులంతా సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంతరం సాయి మాస్టారు మాట్లాడుతూ మన సంస్కృతి, సాంప్రదాయాలు పిల్లలంతా తెలుసుకోవాలనే ఉద్దేశంతోనే ప్రతి సంవత్సరం సంక్రాంతి సంబరాలు విద్యార్థిని విద్యార్థుల మధ్య జరుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పిట్టా రామకృష్ణ, గులిపల్లి మల్లేష్, దేవి, స్వాతి, లోకేశ్వరి, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద ఎందరికో స్ఫూర్తి ప్రదాత



గంట్యాడ, జనవరి 12 ప్రభాతవార్త : వివేకానంద ఎందరికో స్ఫూర్తి ప్రదాత అని సామాజికవేత్త కరక వెంకట్రావు అన్నారు. మండలంలోని మురుపాక గ్రామంలో యూత్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివాకానంద ఆశయ సాధనకు ప్రతి ఒక్క యువకుడు పాటుపడాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు తదితరులు పాల్గొన్నారు.

# యువశక్తి కార్యక్రమానికి భారీగా తరలివెళ్ళిన జనసైనికులు



శృంగవరపుకోట, జనవరి 12 ప్రభాతవార్త : శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో గురువారం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో నిర్వహించిన "యువశక్తి" కార్యక్రమానికి ఎస్ కోట నియోజకవర్గం నుంచి బారీ ఎత్తున జనసైనికులు తరలివెళ్లారు. నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు,పబ్లిసిటీ కమిటీ జాయింట్ కన్వీనర్ వబ్బిన సత్యనారాయణ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో నున్న అయిదు మండలాలు నుంచి బస్సులు, కార్లు, మోటారుసైకిళ్ళతో సుమారు వెయ్యి మంది జనసైనికులు తరలి వెళ్లారు. ముఖ్యంగా యువత యువశక్తి కార్యక్రమానికి బారీ ఎత్తున తరలివెళ్ళడం విశేషం. ఈ సందర్భంగా కార్యక్రమానికి తరలివెలుతున్న జనసైనికుల వాహనాలకు ఎస్.కోట మండల జనసేన పార్టీ అధ్యక్షుడు లోకాబి రామకోటి జెండాఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంధవరపు సతీష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రంధాలయంలో ఘనంగా జాతీయ యువజన దినోత్సవం



బాడంగి, జనవరి 12 ప్రభాతవార్త : బాడంగి గ్రంధాలయంలో స్వామి వివేకానంద 160వ జయంతి వేడుకలు స్థానిక శాఖా గ్రంధాలయంలో గ్రంధాలయాధికారి దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూల మాలలు వేసి అయన జాతికి చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా గ్రంధాలయాధికారి దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ ఆయన బాటలో నడవాలని గ్రంధాలయ పాఠకులను కోరారు. ఈ కార్యక్రమంలో పింద్రంగివలస పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి బాబు, గ్రంధాలయ పాఠకులు పాల్గొన్నారు.

# ఎన్సిసి విద్యార్థినిలకు సర్టిఫికేట్లు అందజేత



కొత్తవలస, జనవరి 12 ప్రభాతవార్త : వాగ్దేవి డిగ్రీ కాలేజీలో ఎన్సిసిలో 'బి' సర్టిఫికేట్ సాధించిన విద్యార్థినిలకు సర్టిఫికెట్ అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలేజ్ కరెస్పాండంట్ కోటినా మహేశ్వరరావు, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ ఎస్ఇ కుమార్ బాబు, 2ఎ గర్ల్స్ బెటాలియన్ నుంచి పిఎల్ స్టాఫ్, ఎన్సిసి, ఎఎన్ఒ జి.శ్రావణి, కాలేజీ అధ్యాపక బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ కరెస్పాండంట్ కోటినా మహేశ్వరరావు మాట్లాడుతూ ఎన్సిసి వలన ఉపయోగాలు తెలియచేసారు. బి సర్టిఫికెట్ సాధించిన స్టూడెంట్స్ సి సర్టిఫికెట్ సాధించాలని కోరారు.

# పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ



రామభద్రపురం, జనవరి 12 ప్రభాతవార్త : మండల పరిధిలో గల ఇట్లా మామిడిపల్లి గ్రామంలో గురువారం టిడిపి మండల అధ్యక్షుడ కరణం విజయభాస్కరరావు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం 250 మందికి చీరలు దుప్పట్లు పంపణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకు వస్త్రాలు ఇవ్వడం ఎంతో మంచి పని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# పారిశుధ్య పనులను పరిశీలించిన ఎంపీడీవో



మక్కువ, జనవరి 13 ప్రభాతవార్త: శంబర జాతర సందర్భంగా గ్రామంలో పలు పారిశుధ్య కార్యక్రమాలను ఎంపీడీవో దేవకుమార్ పరిశీలించారు. కాలువలకు పూడికలు తీయించి ఎటువంటి మురుగు నీరు నిలబడకుండా కాలువలను శుభ్రం చేయించారు. అనంతరం దోమలు ప్రబలకుండా మందులను కాలువలపై స్ప్రేయింగ్ చేశారు. ఎంపీడీవో దేవకుమార్ పారిశుధ్య కార్మికులతో మాట్లాడుతూ పారిశుధ్యంలో ఎటువంటి నిర్లక్ష్యం వద్దని సూచించారు.

# ఆకట్టుకున్న రంగవల్లుల పోటీ

## - నేడు శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు



విజయనగరం (ప్రభాత వార్త) : సంక్రాంతి సంబరాల్లో భాగంగా స్థానిక శిల్పారామంలో జిల్లా యంత్రాంగం గురువారం ఏర్పాటు చేసిన రంగవల్లుల పోటీలు ఆకట్టుకున్నాయి. పెద్ద సంఖ్యలో మహిళలు, బాలికలు హాజరై పోటీలో పాల్గొని, పోటాపోటీగా రంగవల్లులను తీర్చిదిద్దారు. ఉత్తమ రంగవల్లులను ఎంపిక చేసి, శుక్రవారం జరిగే సంక్రాంతి సంబరాల్లో బహుమతులు అందజేయనున్నారు. జిల్లా స్త్రీ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలను ఆర్డిఓ ఎంవి సూర్యకళ, డిఆర్డిఏ పిడి ఎ.కల్యాణ చక్రవర్తి, ఎపిడి సావిత్రి, మెప్మా పిడి సుధాకరరావు, జిల్లా పర్యాటకాధికారి పిఎన్వి లక్ష్మీనారాయణ, ఐఅండ్పిఆర్ ఎడి డి.రమేష్, ఇతర అధికారులు పర్యవేక్షించారు.

**నేడు శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు :**

సంక్రాంతి సంబరాలను శుక్రవారం శిల్పారామంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉదయం 10 గంటలకు హరిదాసు కీర్తనలతో సంక్రాంతి సంబరాలు ప్రారంభమవుతాయి. దీనిలో భాగంగా సంప్రదాయ పిండివంటల ప్రదర్శన, గంగిరెద్దులు, గాలిపటాల ప్రదర్శన, కోలాటం, చెక్క భజన తదితర సాంస్కృతిక కార్యక్రామలు జరుగుతాయి. సాయంత్రం 4 గంటల నుంచి సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన, సంప్రదాయ వస్త్రధారణ పోటీలు ఉంటాయి. ఈ కార్యక్రమాల్లో జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులతో పాటు, వివిధ సాంస్కృతిక సంస్థలు పాల్గొంటాయి. ఈ కార్యక్రమాల్లో ప్రజలంతా పెద్ద ఎత్తున పాల్గొని, విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఒక ప్రకటనలో కోరారు.

## బిఆర్ డిఎ ఆధ్వర్యంలో

# బోగి పిడకలు..సున్ని పిండి విక్రయాలు



విజయనగరం రూరల్, జనవరి 12 ప్రభాతవార్త : సంక్రాంతి పండగ సంప్రదాయాలు కొనసాగేలా కలెక్టర్ సూర్యకుమారి ఆదేశాలతో డిఆర్ డిఎ ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు అయ్యాయి. బోగి మంటలు అందులో పిడకలు వేయడం పూర్వీకుల నుంచి వస్తున్న సంప్రదాయం.అయితే ఈ సంప్రదాయం కనుమరుగవుతున్న నేపథ్యంలో కలెక్టర్ సూర్యకుమారి డిఆర్ డిఎ ఆధ్వర్యంలో బోగి పిడకలు తయారు చేసి ప్రత్యేక స్టాల్స్ ద్వారా విక్రయిస్తున్నారు. పేడతో తయారయ్యే పిడకలల్లో కర్పూరం, వేప ఆకులు కలిపి సువాసన వచ్చేలా చేశారు. ఈ పిడకలను దండలు కట్టి ఒక్కొక్క దండం రూ.25 చొప్పున విక్రయిస్తున్నారు. పిడకలతో పాటు సున్నిపిండి, పళ్ల తోముకుంటే వేప పుల్లలు, శ్రేష్టమైన నువ్వుల నూనె, బెల్లం, తదితర పూజా సామాగ్రి ఆయా స్టాల్స్లో అమ్ముతున్నారు. బిఆర్ డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పర్యవేక్షణలో విజయనగరం పట్టణంలో ఆరు స్టాల్స్ ఏర్పాటు చేశారు.

## మూతపడుతున్న మాన్సాస్ విద్యా సంస్థలను

# ప్రభుత్వమే ఆదుకొని, నడిపించాలి

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గదుల వెంకట్రావు డిమాండ్



విజయనగరం కలెక్టరేట్, జనవరి 12 ప్రభాతవార్త : మూతపడుతున్న మాన్సాస్ విద్యా సంస్థలను ప్రభుత్వమే ఆదుకొని నడిపించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గదుల వెంకటరావు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం జిల్లా కలెక్టర్ ఆఫీస్లో డిఆర్ఓ గణపతి రావును కలసి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గదుల వెంకట్రావు మాట్లాడుతూ విజయనగర్ జిల్లా చారిత్రిక నేపథ్యం కలిగిన రాజులు ఏలబడిలో ఉన్న జిల్లా. స్వతంత్రం రాక పూర్వం నుంచి విజయనగర సామ్రాజ్యాన్ని పూసపాటి రాజవంశీయులు పరిపాలిస్తున్న తరుణం నుంచి నాగరికతను పెంపొందించడానికి, కళలు, పాఠశాలలు, కళాశాలలు, ఏర్పాటు చేసి నడుపుతున్న పరిస్థితుల్లో విద్య కోసం ఎన్నో పాఠశాలలను కళాశాలలను నెలకొల్పి రాజావారి ఆధ్వర్యంలో నడపడం జరిగేది అని అన్నారు. కాలక్రమేనా స్వతంత్రం వచ్చిన తర్వాత ప్రజా ప్రభుత్వాలు ఏర్పడిన తర్వాత కేంద్ర ప్రభుత్వం 1979 సంవత్సరంలో భూసంస్కరణ చట్టం తెచ్చి భూములను, సంస్థానాలను రాజుల ఆస్థానాల దగ్గర ఉన్న ఆస్తులను ప్రజల పరం చేయమని చట్టం చేయడం జరిగింది అన్నారు. అందులో భాగంగానే రాజుల ఆస్థానంలో ఉన్నటువంటి భూములు భవనాలు విద్యాసంస్థలకు దేవాలయాలకు కేటాయించి నడుపుతున్నారన్నారు. ప్రస్తుత మాన్సస్ సంస్థానంలో నడుపుతున్న స్కూల్లో కాలేజీలు నష్టాల పేరుతో మూసివేయడం జరుగుతుందని ఆవేదన వెలబుచ్చారు. ఈ స్కూల్లో కాలేజీల్లో చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని చెప్పారు. అటువంటి నేపథ్యం కలిగిన విద్యాసంస్థలను మూసివేయడం జిల్లా ప్రజలకు తీవ్రమైన నష్టం జరుగుతుందని చెప్పారు. ఈ మధ్యకాలంలో మహిళా కాలేజీలు ఐటిఐ సంస్థను మూసివేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఏకైక లా కాలేజీలు ఆన్లైన్ అడ్మిషన్లు జరగకుండా ఆపివేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా మాన్సస్ పరిధిలో నడపబడుతున్న విద్యాసంస్థలను తెరిపించి నడిపే బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చోడి ఆదినారాయణ, ఉపాధ్యక్షులు రామేశ్వరం రామారావు, కార్యదర్శి ఎస్ ఎస్ రెడ్డి పందిరి లక్ష్మారెడ్డి జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# సాంకేతిక సామర్థ్యంలో సెంచూరియన్ దిట్ట!



విజయనగరం (ప్రభాత వార్త) : సాంకేతిక సామర్థ్యంలో సెంచూరియన్ విశ్వవిద్యాలయం మంచి పేరు, ప్రఖ్యాతులు సాధించిందని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు కొనియాడారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు ఆహ్వానం మేరకు ఆయన గురువారం విశ్వవిద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1990 దశకంలో ఇంజనీరింగ్ విద్య అభ్యసించాలంటే ఇతర రాష్ట్రాలకు పరుగులు తీయాల్సి వచ్చేదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచనలతో నాడునేడు కింద విద్యా రంగాన్ని అభివృద్ధి చేయడం, మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టారన్నారు. సెంచూరియన్ యాజమాన్యం లాభాపేక్ష లేకుండా మారుమూల ప్రాంతంలో విశ్వవిద్యాలయం నెలకోల్పడం ద్వారా ఈ ప్రాంత విద్యార్థుల అవసరాలు తీరుతున్నాయన్నారు. తక్కువ ఖర్చుతో ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం దక్కిందన్నారు. కాగా, మరింత ఎక్కువ మందికి ఉద్యోగ, ఉపాధి కల్పన కోర్సులు అందించాలని కోరారు. ప్రభుత్వపరంగా తన వంతు సహకారాన్ని అందిస్తామన్నారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు విశ్వవిద్యాలయంలో అమలు చేస్తోన్న కోర్సులు, సాంకేతిక శిక్షణ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా వివరించారు. ఎనిమిది రంగాలలో పేటెంట్లు కలిగి ఉండడం, విద్యార్థుల సాంకేతిక ఆవిష్కరణలు, నైపుణ్య శిక్షణ, స్టార్టప్స్ వంటి అంశాలు గురించి ఆయనకు వైస్ ఛాన్సెలర్ జిఎస్ఎన్ రాజు వివరించారు. దీనిపై స్పందిస్తూ విశ్వవిద్యాలయ సామర్థ్యాన్ని ఇవి బలపరుస్తున్నాయన్నారు. ఇదిలా ఉండగా ఈ తరం వారికి, సమాజానికి ప్రొఫెసర్ శాంతమ్మ సేవలు స్ఫూర్తిగా నిలుస్తాన్నాయన్నారు. అనంతరం స్కిల్ డెవలప్మెంట్ విభాగంలో ఇఆటో, మెకానికల్, టైలరింగ్ యూనిట్లను సందర్శించారు. కెజిబివి విద్యార్థులకు యూనిఫారాలు సరఫరా చేసేందుకు విశ్వవిద్యాలయంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకునేందుకు ప్రాజెక్టు రిపోర్టును ఇవ్వాలని సర్వశిక్ష అభియాన్ ఎపిసి స్వామినాయుడును ఆదేశించారు. విశ్వవిద్యాలయంలో తయారు చేస్తొన్న ఇఆటోలను ప్రారంభించారు. ఆ తరువాత సెంచూరియన్ విద్యార్థులు రైతుల కోసం రూపొందించిన డ్రోన్లను తిలకించారు. రైతులకు ఉపయోగపడే త్రీడీ సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు తయారు చేసిన బిఎస్4 అశోక్ లేలాండ్ మోడల్ ఇంజన్ పనితీరును పరిశీలించి వాహనాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎస్వీ రమణారావు, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ఎస్.వర్మ, డీన్ సన్నీ డియోల్, డీన్ ప్రొఫెసర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, డాక్టర్ పల్లవి, చీపురుపల్లి మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు వల్లిరెడ్డి శ్రీనివాసరావు, రవీంద్ర, డివిఎస్ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years
శుక్రవారం, 13 జనవరి 2023

# గౌరవం తగ్గకుండా పొత్తు కుదిరితే వెళ్తాం..

## లేదంటే ఒంటరిగానే పోటీ చేస్తాం : జనసేనాని పవన్ కళ్యాణ్



విజయనగరం (రణస్థలం) (ప్రభాత వార్త) : పొత్తులపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ క్లారిటీ ఇచ్చారు. తెదేపాతో జనసేన పొత్తు పెట్టుకుంటుందని గత కొంతకాలంగా ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఆయన స్పందించారు. ఇటీవల తెదేపా అధినేత చంద్రబాబుతో సమావేశమైనప్పుడు పొత్తులు, సీట్ల సర్దుబాటు గురించి చర్చించలేదని స్పష్టం చేశారు. శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో జనసేన ఆధ్వర్యంలో నిర్వహించిన 'యువశక్తి' సభలో పవన్ మాట్లాడుతూ.. జనసేన వ్యూహంపై పార్టీ శ్రేణులకు స్పష్టత ఇచ్చారు. 'ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వనని ఎందుకు అన్నానంటే... 53 నియోజకవర్గాల్లో వైకాపా సాంకేతికంగానే గెలిచింది. ఇటీవల చంద్రబాబుతో సమావేశమైతే కొందరు పిచ్చికూతలు కూస్తున్నారు. బేరాలు కుదిరాయని పిచ్చి వాగుడు వాగుతున్నారు. నేను అలాంటిని వ్యక్తిని కాదు. రూ.25 కోట్లు ట్యాక్స్ కట్టే వ్యక్తిఅని, చంద్రబాబు, పవన్ రెండున్నర గంటలు ఏం మాట్లాడారని గొంతు చించుకుంటున్నారన్నారు. సంబరాల రాంబాబు గురించి 22 నిమిషాలు, పనికిమాలిన ఐటీ మంత్రి రాష్ట్రాన్ని 15వ స్థానంలోకి నెట్టేశాడేంటని 18 నిమిషాలు. లా అండ్ ఆర్డర్ ఎందుకు చితికిపోయిందని, ఏం చేయాలని 38 నిమిషాలు మాట్లాడుకున్నాం, మాట్లాడే కొద్దీ కేసులు వస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు ఎలా ఉండాలని గంటన్నర సేపు మాట్లాడుకున్నామని తెలిపారు. వైకాపా వ్యతిరేక ఓటు చీలనివ్వనని చెప్పా కానీ, దాని వెనుక నేను కోరుకుంటున్నది స్టెబిలిటీ ఆఫ్ స్టేట్ అని, వైకాపా అద్భుతమైన పాలన అందించి ఉంటే నేను గొంతెత్తే వాడిని కాదన్నారు. కానీ బాధిస్తా ఉంటే ఎదురు తిరుగుతామని స్పష్టం చేశారు. గతంలో తెదేపాను తిట్టానంటున్నారు.. కానీ, కొన్ని సార్లు సర్దుకు పోవాలి తప్పదన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటు చీలకూడదని, సీట్ల గురించి చంద్రబాబుతో నేను మాట్లాడలేదన్నారు. రాజకీయాల్లో వ్యూహం ఉండాలన్నారు. ఒంటరిగా వెళ్లి వీర మరణం పొందడం అవసరం లేదన్నారు. ఒంటరిగా ఉండి గెలిచే పరిస్థితి ఉంటే ఎవరితోనూ పొత్తు పెట్టుకోమని స్పష్టం చేశారు. ఆ భరోసా జన సైనికులు ఇస్తారా? నియంతను కలిసి కట్టుగా ఎదుర్కోవాలని, గౌరవం తగ్గకుండా పొత్తు కుదిరితే వెళ్తామని, లేదంటే ఒంటరిగానే పోటీ చేస్తామన్నారు. రాజకీయాల్లో దశాబ్దం పాటు ఒంటరిగానే పోరాడామని, వస్తే జనసేన ప్రభుత్వం.. లేదంటే మిశ్రమ ప్రభుత్వం అని తెలిపారు. రాజకీయం అంతా 3 కులాల చుట్టే ఎందుకు తిరుగుతోందని, రాష్ట్రంలో ఇంకా అనేక కులాలు ఉన్నాయన్నారు. అందరూ సమానమేనని వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికలు చాలా కీలకమైనవని, మీకోసం రోడ్ల మీదకు వస్తానని తెలిపారు. ఏడాదికి రూ.250 కోట్లు సంపాదించగలను, నా రోజు సంపాదన కోటి రూపాయలు.. కోటి మంది ప్రజలకోసం కోట్లు వదులుకోవడానికి సిద్ధమని పవన్ వివరించారు.

## రంగులు, పేర్లు మార్చుకోవడం తప్ప


# వైసీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదు

## మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్ఛార్జి కొండపల్లి అప్పలనాయుడు




గజపతినగరం, జనవరి 12 ప్రభాతవార్త : గజపతినగరం మండలం వేమలి గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్ఛార్జి డా.కొండపల్లి అప్పలనాయుడుకి ప్రజలు తమ సమస్యలను చెప్పుకున్నారు. ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగం పెరిగిందని, పిల్లల భవిష్యత్తు ఏమిటో అర్థం కావడంలేదన్నారు. నిత్యావసరాలతో పాటు కరెంట్ ఛార్జీలు దారుణంగా పెంచారని, అయినా విద్యుత్ సక్రమంగా ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్ఆర్సీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ప్రజలంతా ఇబ్బందులు పడుతున్నారని, తెలుగుదేశం పార్టీ మరలా అధికారంలోకి వస్తేనే ప్రజల కష్టాలు తీరుతాయన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో గ్రామానికి తారు రోడ్డు వేయడంతో పాటు గ్రామాభివృద్ధికి కృషి చేశానని, మరోసారి ఆశీర్వదించాలని కోరారు. గ్రామంలో తిరుగుతున్నప్పుడు 2016-17 ఎన్టీర్ గృహ నిర్మాణ పథకం పేరుతో మంజూరు చేసి కట్టుకున్న ఇళ్లకు వైఎస్ఆర్ గృహ నిర్మాణం పేరుతో బోర్డులు ఉండడం చూసారు. ఈ ప్రభుత్వంలో పేర్లు, రంగులు మార్చడం తప్ప చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అట్టాడ లక్ష్మునాయుడు, క్లస్టర్ ఇన్ఛార్జి గుంట్రోతు గోవింద, దాకి నారాయనప్పుడు, గ్రామ పార్టీ నాయకులు జానకి రావు, సూరిబాబు, మండలంలోని వివిధ గ్రామాల నుండి నాయకులు పాల్గొన్నారు.

# అల్ట్రా పల్లెవెలుగు బస్సులు ప్రారంభం



విజయనగరం కార్పొరేషన్, జనవరి 12 ప్రభాతవార్త : విజయనగరం డిపోలో రెండు అల్ట్రా పల్లెవెలుగు బస్సులను ఆర్టీసీ జోనల్ చైర్మన్ గదల బంగారమ్మ గురువారం జెండా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రయాణీకుల సౌకర్యార్థం ఈ బస్సులను విజయనగరం నుంచి పార్వతీపురం వెళ్ళే రూట్లలో నడుపుతామన్నారు. ప్రయాణీకులకు మరింత మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజారవాణాధికారి కె.శ్రీనివాసరావు, విజయ నగరం జోనల్ చీఫ్ మెకానిక్ ఇంజనీరు అప్పలనారాయణ, విజయనగరం డిపో మేనేజర జె.శ్రీనివాసరావు, అసిస్టెంట్ మేనేజర్ బి.ఆది నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములుకు నివాళులర్పించిన టీడీపీ నేతలు



కురుపాం, జనవరి 12 ప్రభాతవార్త : కురుపాం నియోజవర్గ కేంద్రంలో టిడిపి పార్టీ కార్యాలయం నందు కురుపాం టిడిపి మండల కన్వీనర్ కలిశెట్టి కొండయ్య ఆధ్వర్యంలో తెలుగువారికి ప్రత్యేకమైన గుర్తింపు కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు నుండి ప్రత్యేకమైన గుర్తింపు కోసం ప్రాణ త్యాగం చేసిన కీర్తి శేషులు పొట్ట శ్రీరాములు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ బీసీ సెల్ అధికార ప్రతినిధి కిమిడి రామరాజు, టిడిపి సీనియర్ నాయకులు కొత్తకోట విశ్వనాథ్, సింహాచలం, రాజేష్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం, రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు ఆదేశానుసారం. స్వామి వివేకానంద జయంతి , యువజన దినోత్సవం సందర్భంగా కురుపాం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ గారు.మరియు కురుపాం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు వావిల పల్లి దివాకర్, కురుపాం యువత బెలగపు అజిత్, రాజేష్, దాసరి వెంకటేష్, సుధీర్, తులసితో కలిసి నివాళులు అర్పించారు.

## సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలు రంగోలీ పోటీలు



**విజయనగరం (ప్రభాత వార్త) :**
ఇలపై రంగుల హరివిల్లులు, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలు రంగోలీ పోటీలు. వాజీ ఛానల్ నిర్వహించిన రంగోలి పోటీలు మంత్రముగ్ధులను చేశాయి. రమణుల మునివేలి కొసలు తగిలిన ముగ్గు పొడులు మట్టిపై పడి మనోహర చిత్రాలుగా రూపుదిద్దుకున్నాయి. సృజనాత్మకతకు అద్దం పట్టాయి. సంక్రాంతి సొగసులు ప్రస్ఫుటమయ్యాయి. గురువారం ఆనంద గజపతి ఆడిటోరియంలో వాజీ ఛానల్ నిర్వహించిన రంగోలి పోటీలకు అతిథిగా విచ్చేసిన ప్రముఖ టీవీ, సినీ నటి జ్యోతిరాయ్ (గుప్పెడంత మనసు ఫేమ్ జగతి) సందడి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇక్కడ వాతావరణం చూస్తే సంక్రాంతి పండుగ ముందే వచ్చేసిందని పేర్కొన్నారు. ఒక్కో ముగ్గు ముగ్ధమనోహరంగా రూపుదిద్దుకుందని, రంగురంగులను రంగరించుకుని సరికొత్త కళను ఆవిష్కరించాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. వాజీ చానల్ మేనేజింగ్ డైరక్టర్ గణపతినీడి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 27 ఏళ్లుగా భారతీయ సనాతన సాంప్రదాయాలు, సంస్కృతి పరిరక్షణలో భాగంగా మహిళలను ప్రోత్సహించేందుకు రంగోలీ పోటీలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

## వీరసింహారెడ్డి సినిమా సంబరాలు

**పార్వతీపురం రూరల్, జనవరి 12 ప్రభాతవార్త :**
నందమూరి నటసింహం బాలయ్య బాబు నటించిన వీర సింహారెడ్డి తెలుగు చలనచిత్రం పార్వతీపురంలో పద్మశ్రీ పిక్చర్ ప్యాలెస్, సౌందర్య దియేటర్, నర్సిపురం టిబిఆర్ థియేటర్ల వద్ద విడుదల సందర్భంగా పట్టణ నందమూరి అభిమాన సేవా సంఘం అభిమానులు థియేటర్లవద్ద పండగ సంబరాలు ముందుగా జరుపుకున్నారు. థియేటర్లకు అలంకరణ చేసి స్వీట్స్ పంపిణీ చేసు కుంటూ నృత్యాలు చేస్తూ వేడుకలు జరుపుకున్నారు. సినిమా సూపర్ డూపర్ హిట్ అయినందున వారి ఆనందం ఆకాశాన్ని తాకింది. అభిమాన సంఘ అధ్యక్షులు యడ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ! సినిమా హిట్ సందర్భంగా సినిమా థియేటర్ యాజమాన్యం, డిస్టబ్యూటర్స్ ప్రొడ్యూసర్లు సినిమా రంగంలో పనిచేస్తున్న కార్మికులు అందరూ కూడా ఆర్థికంగా అభివృద్ధి చెంది పండగ వాతావరణం పంచుకుంటారని అన్నారు. మిగతా సినిమాలు అన్ని కూడా హిట్ కావాలని తద్వారా ఇండస్ట్రీ ఆర్థిక అభివృద్ధి చెందాలని అన్నారు. సినిమా ఇంత హిట్ చేసిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు అభిమానులకు ప్రేక్షకులకు థియేటర్ యాజమాన్యానికి సిబ్బందికి డిస్టబ్యూటర్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.



## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**బాడంగి, జనవరి 12 ప్రభాతవార్త :**
బాడంగి మండలంలో లక్ష్మీపురం గురువారం ఏరుకులపాకలు గ్రామంలో పాలవలస గౌరు, ఎంపీటీసీ పాలవలస పార్వతి సర్పంచ్ (లక్ష్మీపురం)వారి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పోలీసులకు ఘన సన్మానం

**బొబ్బిలి, జనవరి 12 ప్రభాతవార్త :**
బొబ్బిలి రోటరీక్లబ్ కారుణ్యపౌండేషన్ ఆధ్వర్యంలో బొబ్బిలి పోలీసులకు ఘనంగా సన్మానం చేసారు. గురువారం స్థానిక రోటరీ క్లబ్ కారుణ్య పౌండేషన్ ఆధ్వ ర్యంలో బొబ్బిలి పోలీస్టేషన్ డిఎస్పీ మోహనరావు, సిఐ నాగేశ్వరరావు, సత్య నారాయణ, జ్ఞాన ప్రసాదు, దాలినాయుడులకు శాలువతో సత్కరించారు. మొత్తం పోలీసులకు ఘనంగా సత్కారం చేసి అనంతరం వారు మాట్లాడుతూ పోలీసులు సేవలు అమోఘంగా గుర్తించి ఇలా సన్మానం చేయడంపై డిఎస్పీ మెహనరావు మాట్లాడుతూ రోటరీ, కారుణ్య పౌండేషన్ అన్ని రంగాలను తనదైన శైలిలో ప్రోత్సహించడాన్ని కొనియాడారు. అనేక సేవా కార్యక్రమంలో చేస్తూ ఉత్తమ సంఘంగా గుర్తింపుబడడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ నాగేశ్వర రరావు, కారుణ్యచీఫ్ ఆర్గనైజర్ డేవిడ్ జె.విక్టర్ ప్రతినిధులు తూముల కార్తీక్ చంద్ర కిశోర్ . గెంబలి శ్రీనివాసరావు, ప్రవీణ్ ఎస్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## మెతుకు పోరులో ఆ వృద్ధుడు ఆదర్శం




**గరివిడి, జనవరి 12 ప్రభాతవార్త :**
ఆకలి ఎంతటి పనైనా చేయిస్తుంది. వృద్ధాప్యంలో ఆకలి పెనవేసుకున్న బతుకుని సాగించే క్రమంలో కాళసర్పమే తన పొట్టకూటికి ఆయుధంగా చేసుకున్నాడు. ఆ వృద్ధుడు పట్టెడు మెతుకులు కోసం పాముని భుజాన వేసుకుని ఊరు వాడా తిరుగుతూ జనం వేసే చిల్లర నాణేలతో కడుపు నింపుకుంటున్నాడు సూరయ్య అనే వృద్ధుడు. ఉన్న ఊరికి, కన్నవారికి దూరంగా ఊరూర తిరుగుతూ తన బూరతో స్వరాలు సమకూర్చుతూ పాముని ఆడిస్తూ తన కడుపు నింపుకుంటున్న సూరయ్య జీవనం ఎంతైనా బాధాకరం. వృద్ధాప్యం లోనైనా మెతుకుపోరులో విష సర్పాన్ని నమ్ముకుని బతుకుతున్న ఆ అభాగ్యుడు నేటి తరంకి ఆదర్శం. స్ఫూర్తిదాయకమే.

## రైస్ మిల్లు వద్ద రైతులు నిరసన

**గరుగుబిల్లి, జనవరి 12 ప్రభాతవార్త :**
గత రెండు రోజులుగా గరుగుబిల్లి మండలం ఖడ్గవలస సమీపంలోని రైస్ మిల్లుకు చేర్చిన ధాన్యాన్ని రైస్‌మిల్లు యాజమాన్యం దించకపోడంతో ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం, సిపిఎం ఆధ్వ ర్యంలో గురువారం సాయంత్రం వెంకట లక్ష్మి మెడ్రన్ రైస్‌మిల్లు మెయిన్‌గేట్ ముందు ధాన్యాన్ని రైతులు స్వయంగా దించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సంఘటనకు సంబంధించి స్థానిక రెవెన్యూ అధికారులు సివిల్ సప్లయి అధికారులకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, సిపిఎం ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడంతో అధికారులు హుటాహుటీన ఆందోళన వద్దకు చేరుకుని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.రవీంద్ర, బి.వి.రమణ, మరడాన సింహాచలంనాయుడు, తదితర నాయకులతో చర్చలు జరిపి ఇప్పటికే గత రెండు రోజులుగా ఉన్న వాహనాలను అన్‌లోడింగ్ చేయించడంతో రైతులు ఆందోళన విరమించారు.



## వంట చేద్దాం.. కందిపప్పు ఉడికిందో లేదో చూద్దాం



**శృంగవరపుకోట, జనవరి 12 ప్రభాతవార్త :**
ఎవరైనా ఇంట్లో వంట చేసుకుని అన్నం, కూర ఉడికిందో లేదో చూస్తాం.కానీ ఎకంగా తహశీల్దార్ కార్యాలయంలో కంది పప్పు ఉడికిందో లేదోనని నేరుగా తహశీల్దార్ సమక్షంలోనే సిబ్బంది వంట చేయడం విశేషం. ఈ సంఘటన ఎస్.కోట తహశీల్దార్ కార్యాలయంలో గురువారం చోటు చేసుకుంది. ఇటీవల పౌరసరఫలాల శాఖ ఆధ్వర్యంలో రేషన్ వినియోగదారులకు పంపిణీ చేసిన కందిపప్పు నాణ్యత ఎలా ఉందోనని తహశీల్దార్ కార్యాలయంలో ట్రైల్ రన్ వేశారు. ఈమేరకు కందిపప్పు సూపర్‌గా ఉడికిందని తహశీల్దార్ శ్రీనువాసరా కితాబు ఇచ్చారు. ఇక నెల నెల తహశీల్దార్ కార్యాలయంలో కందిపప్పు ఉడికించిన తరువాత మనం ఇంట్లో వంట చేద్దాం. రేషన్ వినియోగదారులు ఇది విశేషమే కదా.

## మండల స్థాయి క్విజ్ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు

**సంతకవిటి, జనవరి 12 ప్రభాతవార్త :**
బొద్దురు మేము సైతం యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన మండల స్థాయి క్విజ్ పోటిలో మందరాడ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదమ స్థానం పొందారు. నిర్వహుకులు వీరికి ఐదు వేల రూపాయిల పారితోషకం, మెడల్స్, మెమోంట్‌ను అందజేశారు. వీరిని ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు, గైడ్ టీచర్ దామోదర రావు, ఉపాధ్యాయులు అభినందించారు.



## వివేకానందుని జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి



**విజయనగరం (ప్రభాత వార్త) :**
స్వామి వివేకానంద జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ ఎ.సూర్య కుమారి అన్నారు. గురువారం యువజన సర్వీసుల శాఖ, సెట్విజ్ ఆధ్వర్యాన ఎంఆర్ కళాశాల మైదానంలో వివేకానందుని జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎ.సూర్యకుమారి ముందుగా వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. యువత దేశానికి ఆదర్శమని, యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా మంచి అలవాట్లుతో జీవితములో ఉన్నత స్థాయిలో స్థిర పడాలని కోరారు. ఆపదలో ఉన్న వారికి సహాయపడాలని కోరారు. కార్యక్రమంలో సెట్విజ్ సిఇఒ ఎన్వికె దుర్గా ప్రసాద్, నెహ్రు యువ కేంద్రం యువజనాధికారి విక్రమాదిత్య, 13(ఎ) బెటాలియన్ కల్నల్ ఎం.కె.ఆంటోని, ఎంఆర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.సాంబశివరావు, సెట్విజ్ మేనేజర్ కె.వి.ఎస్.ఎన్.మూర్తి, ఎన్ఎస్ఎస్ అధికారులు పాల్గొన్నారు.

## తిరుమలని వ్యాపారకేంద్రంగా మార్చేసిన రాష్ట్ర ప్రభుత్వం

### - లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి

**విజయనగరం (ప్రభాత వార్త) :**
పవిత్ర పుణ్య క్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానాన్ని రాష్ట్ర ప్రభుత్వం వ్యాపార కేంద్రంగా మార్చేసిందని ఇది వెంకన్న భక్తులకు జరుగుతున్న అన్యాయమని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు. గురువారం విశాఖ పట్నం శ్రీనగర్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అనుమతితో దేవస్థానం పాలక మండలి తమకు నచ్చినట్టు అత్యంత దారుణమైన స్థాయిలో అతిథి గృహాల్లో భారీగా అద్దెలు పెంచిందని మండిపడ్డారు. ఒక రోజు ఒక గదికి 150 ఉన్న అద్దె ఇప్పుడు 1700 వందలు చేసి, 200 ఉన్న పెద్ద గది అద్దె ఇప్పుడు 2,200 చెయ్యడమేమిటని, శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని కనులారా దర్శించుకోవాలని ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి తిరుమలకు వచ్చే భక్తులకు ప్రభుత్వం ఇచ్చే బహుమతి ఇదేనా అని ప్రశ్నించారు. ఇప్పటికే లడ్డు సహా అనేక సేవల ధరలు పెంచారని, ఆర్జిత సేవల ధరలు పెరిగినా పర్లేదనుకొనే వారి స్తోమత, పలుకుబడి బట్టి వారి దర్శనాలు చేసుకొంటున్నారని, సామాన్యులు, మధ్యతరగతి కుటుంబాలకు ఇబ్బందులు పెట్టడం సరికాదని భీశెట్టి ఆవేదన వ్యక్తం చేశారు. 2022, 23 సంవత్సరానికి తితిదే బడ్జెట్ 3,096.40 కోట్ల ఉందని, పాలకులు తలచుకుంటే సామాన్యులకు భారం పడకుండా చూడవచ్చని, పేదవాడికి వినోదం అందించడానికి సినిమా టిక్కెట్లు ధరలు తగ్గించామని పదే పదే చెప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తితిదే పెంచిన ధరల కోసం ఏమి చెపుతారన్నారు. పెంచిన ధరలు వెంటనే తగ్గించాలని భీశెట్టి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ మహిళా సత్తా రాష్ట్ర నేత ఇనగంటి అనంత లక్ష్మీ, వేణిశ్రీ, రూప, సిటీ మహిళా సత్తా ప్రతినిధి రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.




## ప్రతీ ఒక్కరూ సేవాదృక్పథం అలవర్చుకోవాలి



**విజయనగరం కార్పొరేషన్, జనవరి 12 ప్రభాతవార్త :**
సమాజంలో ప్రతీ ఒక్కరూ సమాజంలో సాటి వ్యక్తికి సహాయపడే గుణాన్ని అలవరుచుకోవాలని స్వామి వివేకానంద ఆదర్శ నిర్మాణ్ సంస్థ చైర్మన్ డాక్టర్ అక్కెన శ్రీరామ్మూర్తి కోరారు. మాతృ భూమి సేవా సంస్థ అధ్యక్షుడు ఐ.గోపాలరావు స్వామివివేకానంద ఆదర్శ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 161 జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ ప్రతీ సామాజిక స్పృహను అలవరుచుకోవాలన్నారు. ముఖ్యంగా రక్తదానం పట్ల అపోహలు విడనాడి, రక్తదానంపై యువతలో చైతన్యం తీసుకురావాలన్నారు. మాతృభూమి సేవా సంస్థ అధ్యక్షుడు గోపాలరావు మాట్లాడుతూ సమాజంలో ఎన్నో కార్యక్రమాలను చేస్తున్న స్వచ్ఛంద సంస్థలను అభినందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పలువురు రక్తదాతలను సేవాసంస్థల నిర్వాహకులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాయి ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మి పాల్గొన్నారు.


## రాష్ట్రంలో వైసీపీది అరాచక పాలన

### - మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్

**వంగర, జనవరి 12 ప్రభాతవార్త :**
రాష్ట్రంలో అరాచక నియంతపాలన కనసాగుతుందని మాజీ మంత్రి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి కొండ్రు మురళీమోహన్ రావు ధ్వజమెత్తారు. గురువారం ఆయన వంగర మండలం అరసాడ గ్రామంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆనంతరం విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ అరాచక, నియంత,దుర్మార్గపు పాలన చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల ఊబిలో కూరుకు పోయిందని ఆయన ప్రభుత్వ పనితీరుపై ధ్వజమెత్తారు. అప్పులతో రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారని, అలాగని రాష్ట్రాభివృద్ధి జరగలేదని, రోడ్లు పూర్తిగా గోతులతో దర్శనమిస్తున్నాయని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో గ్రామాభివృద్ధికి కేంద్రం ప్రభుత్వం కేటాయించిన నిధులను దారి మళ్లించడంతో గ్రామాలు అభివృద్ధికి నోచుకోక, కుంటుపడ్డాయన్నారు. తన అనాలోచిత నిర్ణయాలతో సీఎం జగన్మోహన్‌రెడ్డి నియంత పాలనను కొనసాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం పాలనలో రాష్ట్రంలో ఏ ఒక్క రంగం అభివృద్ధి చెందలేదని, మౌలిక సదుపాయాలు లేని రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ ను తయారు చేసిన ముఖ్యమంత్రని ఇలాంటి సి ఎంతో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అని కోండ్రు వ్యాఖ్యానించారు.రాష్ట్రంలో 1.5 కోట్ల మంది ఉద్యోగాలు లేకపోవటం వల్ల నిరుద్యోగ సమస్య పెరిగిందన్నారు. గతమూడున్నరేళ్లగా వైసీపీ ప్రభుత్వం అన్నిరంగాల్లో వైఫల్యం చెందిందని ఆయన విమర్శలు గుప్పించారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి తమ అనాలోచిత నిర్ణయాలతో ఆంధ్రప్రదేశ్‌ను సంక్షోభ పరిస్థితిలోకి నెట్టి పదిలక్షల కోట్లకు పైగా అప్పుల ఊబిలోకి నెట్టరన్నారు. ఏపి కి 30 వేలకు పైగా భారీ పరిశ్రమలు అనిచెప్పి ఉన్నపరిశ్రమలను నిలబెట్టుకోలేక పోతున్నారని రాష్ట్రానికి వచ్చేపెట్టుబడులు మొత్తం పక్క రాష్ట్రానికి వచ్చేపెట్టుబడులు మొత్తం పక్క రాష్ట్రాలకు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అడ్డగోలుగా నిత్యవసర ధరలు పెరిగి సామాన్యులకు అందుబాటులో లేకుండా చేశారని ఆయన మండిపడ్డారు. ఇసుకమాఫియా,రాష్ట్రంలో తీవ్రమైన తాగునీటి సమస్య, అడ్డగోలుగా కరెంట్ కోతలు,రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టపోతున్నారని ఆయన మండిపడ్డారు.రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను ఏమార్చి నిలకడ లేని పాలనను చేస్తున్నారని కోండ్రు మురళీమోహన్ ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో ముందుగా ఆయన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి పోస్టర్‌లను ఆవిష్కరించారు. అనంతరం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి పోస్టర్లతో ఆయన ఇంటింటికి వెళ్లిప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బొత్స వాసుదేవరావు నాయుడు, పార్టీ అధ్యక్షుడు మోహన్ రావు, అరసాడు గ్రామ సర్పంచ్ ప్రతినిధి పెట్రోల్ బంక్ ఓనర్ లచ్చుభుక్త కృష్ణమూర్తి, నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు



**వంగర, జనవరి 12 ప్రభాతవార్త :**
వంగర మండలం అరసాడ, కొండవలస సెంటర్‌లో జరిగిన ప్రమాదంలో పెదకోడిశ గ్రామానికి చెందిన పెదగాడి. హరిబాబుకి తీవ్ర గాయాలు అయ్యాయి. వివరాల్లోకి వెళితే.. హరిబాబు తన కార్పెంటరు వృత్తి నిమిత్తం అరసాడ గ్రామానికి చెందిన కార్పెంటర్ దగ్గర పని ముగించుకొని బైక్‌పై చెక్కలు పట్టుకొని కోడిశ గ్రామానికి తిరుగుముఖం పట్టే సమయంలో వెనుక నుండి గుర్తు తెలియని బైక్ ఢీ కొట్టింది. ఈ ఘటనలో హరిబాబుకి తలపై తీవ్రమైన గాయాలు కావటంతో సంఘటన స్థలంలో తీవ్ర రక్త స్రావం జరిగింది. ఇది గమనించిన స్థానికులు వెంటనే 108 కి కాల్ చేసి సమాచారం ఇవ్వటం తో వంగర 108 సిబ్బంది జగదీష్ , సంతోష్ లు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని భాదితునకు సపర్యలు చేసి మార్గ మధ్యలో ట్రీట్మెంట్ చేసుకొని రాజాం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్థానికులు ఆక్సిడెంట్ కి కారణమైన బండిని పట్టుకుందామని వెంబడించినప్పటికి ఫలితం లేకపోయింది అని స్థానికులు తెలిపారు.

## జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు ఘన స్వాగతం




**భోగాపురం (ప్రభాత వార్త) :**
మండలంలోని అమటాం రావివలస పంచాయతీలోని ప్రైవేట్ రిసార్ట్స్ వద్ద పవన్‌కు జనసేన నాయకులు గురువారం ఘన స్వాగతం పలికారు. ఈ రిసార్ట్స్ నుంచి పవన్ కళ్యాణ్ శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలంలో జరిగిన యువశక్తి సభకు 2.30 నిమిషాలకు బయలుదేరి వెళ్లారు. దీనికి ముందుగా యువత పెద్ద ఎత్తున రిసార్ట్స్ వద్దకు చేరుకున్నారు. వారికి అభివాదం చేస్తూ పవన్ ముందుకు సాగారు. కొంతమంది యువకులు పవన్ కళ్యాణ్‌కు ప్రత్యేక చిత్రపటాలతో పాటు పుస్తకాలు అందజేశారు.

## వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతిపాలు

**బాడంగి (ప్రభాత వార్త) :**
వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బేబినాయన అన్నారు. ప్రజా వ్యతిరేకత పాలన సాగిస్తున్న వైసిపి ప్రభుత్వానికి చరమ గీతం పాడాలని కోరారు. మండలంలోని వాడాడ పంచాయతీలో గురువారం నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బేబినాయన మాట్లాడుతూ గతంలో ఏ ముఖ్యమంత్రి చేయనన్ని అప్పులు ప్రస్తుతం సీఎం జగన్ చేశారన్నారు. కేంద్రానికి కొమ్ముకాస్తూ అప్పులు తెచ్చేందుకు ఢిల్లీకి తిరగడానికి ఓ మంత్రిని ఏర్పాటు చేసుకున్నారని విమర్శించారు. నిబంధనల నెపంతో పింఛన్లు, రేషన్‌కార్డులు తొలగిస్తున్నారే తప్ప కొత్తగా ఇవ్వడం లేదన్నారు. ఎర్రవంకపల్లి పంచాయతీలో తాగునీటి బోర్లు, ట్యాంకులు, సిసి రోడ్లు టిడిపి పాలనలో ఏర్పాటు చేసినవేనన్నారు. ఏ గ్రామానికెళ్లినా ప్రభుత్వంపై వ్యతిరేకత వినిపిస్తోందని, ప్రజలు ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తెంటు రవిబాబు, పాలవలస గౌరు, అచ్యుతరావు, త్రినాథ్ పాల్గొన్నారు.



## స్వామి వివేకానంద ఆశయాలను సాధిద్దాం



**గరుగుబిల్లి, జనవరి 12 ప్రభాతవార్త :**
తోటపల్లి గ్రామంలోని గురువారం జట్టు వ్యవస్థాపకులు డాక్టర్ డి.పారి నాయుడు సమక్షంలో వివేకానంద జయంది సందర్భంగా విగ్రహానికి జి.జి.ఎస్.ఆంధ్ర, బెలంగోవా రాష్ట్రాలకు చెందిన కోఆర్డినేటర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన సంప్రదాయాలను ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన వ్యక్తి స్వామి వివేకానందేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి.ప్రహరాజ్, సింహాచలంనాయుడు, కోడైరెక్టర్ సూర్యంనాయుడు, జట్టు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సొంత గూటికి జమ్ము ఆదినారాయణ

**గరివిడి, జనవరి 11 ప్రభాతవార్త :**
2019 అసెంబ్లీ ఎన్నికల్లో చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన జమ్ము ఆదినారాయణ పిసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు సమక్షంలో తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పిసీసీ ప్రదాన కార్యదర్శిగా వ్యవహరించిన జమ్ము ఇటీవల జనసేన పార్టీలో చేరిన కొద్ది నెలల్లోనే సొంత గూటికి వెళ్ళారు. జమ్ము ఆదినారాయణకు జనసేనలో ఆశించిన గుర్తింపు ఇవ్వకపోవడం, నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాధ్యతలు ఇతర పార్టీ పదవులు సైతం కల్పించకపోవడంతో సొంత పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అమరావతి లో జరిగిన ఈ కార్యక్రమంలో పిపిసి అధ్యక్షులు సమక్షంలో సొంతగూటికి చేరినట్లు ఆదినారాయణ స్థానిక విలేకర్లకు తెలిపారు.




### శ్రీమన్నార్ రాజగోపాలస్వామి ఆలయంలో

## వైభవంగా ఆరాధనోత్సవం



**విజయనగరం (ప్రభాత వార్త) :**
పట్టణంలోని శ్రీమన్నార్ రాజగోపాల స్వామి ఆలయంలో గురువారం సంగీత త్రిమూర్తులలో ఒకరైన సద్గురు శ్రీత్యాగ రాజస్వామివారి ఆరాధనోత్సవం వైభవంగా జరిగింది. ఫ్రెండ్స్ ఫైనార్ట్స్ అసోసియేషన్, రోటరి డిఎన్‌ఆర్ స్కూల్ ఆఫ్ ఆర్ట్స్, రోటరి దశిగిపేర్రాజు మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీపైడితల్లి అమ్మవారి ఆలయం నుండి శ్రీత్యాగ రాజస్వామి చిత్రపటనికి ఆలయ అర్చకులు హారతులు ఇచ్చిన తర్వాత మంగళవాద్యాలతో వేదిక వరకు తిరువీధోత్సవం జరిగింది. వేదిక వద్ద శ్రీస్వామివారికి పూజలు నిర్వహించారు. అనంతరం మ్యూజిక్ అకాడమీతో పాటు పట్టణంలోని పలు సంగీత కళాశాలలు, పాఠశాలకు చెందిన కళాకారులు, విద్యార్థులు త్యాగరాజ పంచరత్న కుర్తనలు జగదానందకారక, కనకనరుచిరా, సాధించెనే, ఎందరోమహానుభావులు గానం చేసారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎఫ్ఏ ప్రతినిధులు, మ్యూజిక్ అకాడమీ అధ్యక్ష, కార్యదర్శులు డా.మండపాక రవి, ఉసికల చంద్రశేఖర్, డాక్టర్ డి.వి.శ్రీకాంత్, డాక్టర్ అయగారి రాఘవరావు, జి.వీరభద్రరావు, త్యాగయ కీర్తనలు, శాస్త్రీయ సంగీతం గురించి వివరించారు. కళాకారులు కామేశ్వరరావు, రామ్ చరణ్, హారికశివరాం, కె.పద్మప్రియ స్థానిక కళాకారులు వాద్య విశేషాలతో సభ అలరించారు.

## స్వామి వివేకానంద గొప్ప మానవతావాది : ఆమ్ ఆద్మీ

**విజయనగరం (ప్రభాత వార్త) :**
మానవత్వాన్ని మించిన మతం లేదని చాటి చెప్పిన గొప్ప మానవతావాది స్వామి వివేకానంద అని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ కె.దయానంద్ అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గురువారం ఆ పార్టీ కార్యాలయంలో వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానంద జీవితం, ఆయన రచనలు, సందేశాలు యువత అవగాహన కల్గించుకొని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ప్రపంచంలో అత్యధిక శాతం యువత వున్న దేశం మనదని, అటువంటి యువత తలచుకుంటే దేశం ప్రగతి బాట పడుతుందన్నారు. భారత నవ నిర్మాణం కోసం ఆమ్ ఆద్మీ పార్టీ చేస్తున్న కృషిలో యువత భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి బూరాడ శ్రీనివాస్, ట్రెజరర్ పి.సురేష్, నియోజకవర్గం కన్వీనర్ తిప్పాన కోటేశ్వరరావు, కిలాని శ్రీను, సరోజినీ తదితరులు పాల్గొన్నారు.




## రీసర్వేకు సహకరించాలి : జెసి మయూర్ అశోక్



**కొత్తవలస (ప్రభాత వార్త) :**
గ్రామాల్లో చేపడుతున్న రీసర్వేకు రైతులు సహకరించాలని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ కోరారు. మండలంలోని ఉత్తరాపల్లి, దత్తి గ్రామాల్లో చేపడుతున్న రీసర్వేను గురువారం జెసి పరిశీలించారు. అక్కడకు విచ్చేసిన రైతులతో మాట్లాడారు. రైతులు రీసర్వేకు సహరించినప్పుడే వేగంగా సర్వే ప్రక్రియ పూర్తవుతుందన్నారు. రైతులు హాజరై సరిహద్దులను, కొలతలను సరిచూసుకోవాలని కోరారు. సర్వే కచ్చితంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ఓటర్ల జాబితాకు ఆధార్ అనుసంధానం వేగంగా చేయాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం సచివాలయ సిబ్బందితో పలు పథకాల అమలు, హౌసింగ్, పారిశుధ్య కార్యక్రమాలు తదితర అంశాలపై సమీక్షించారు. కార్యక్రమంలో తహశీల్దార్ ప్రసాదరావు పాల్గొన్నారు.


న్యూ ఫొటోలుక్: జాన్వీ కపూర్

# తెలుగులో కూడ బ్లాక్‌బస్టర్ అవుతుంది

## -మీడియా సమావేశంలో 'వారసుడు' టీం

దళపతి విజయ్, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ వంశీపైడిపల్లిల ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ వారసుడు..విజయ్ సరసన రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, పివిపి సినిమా పతాకాలపై ప్రముఖ నిర్మాతలు దిల్ రాజు, శిరీష్, పరమ్‌వి.పొట్లూరి, పెరల్ వి. పొట్లూరి ప్రతిష్టాత్మకంగా నిర్మించారు.. జనవరి 11నతమిళంలో విడుదలైన వారిసు అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించింది. జనవరి14న తెలుగులో వారసుడుగా విడుదల కానుంది.. ఈ నేపథ్యంలో యూనిట్ మీడియాతో మాట్లాడింది.. దర్శకుడు వంశీపైడిపల్లి మాట్లాడుతూ, నా జీవితంలో కుటుంబానికి చాలా ప్రాధాన ఉంటుందని, ఎన్ని కష్టాల్లో కూడ మనతో తోడుగా ఉండేది మనకుటుంబమే అన్నారు.. ప్రతి కుటుంబాల్లో లోపాలు ఉంటాయని, కానీ ఉన్నది ఒకటే కుటుంబం అన్నారు. ఈ ఆలోచనతోనే కథపై వర్క్‌చేశామన్నారు. విజయ్ గారి కథ చెబితే ఒకే ఒక సిట్టింగ్‌లో ఓకే అయిపోయిన కథ ఇది అన్నారు. అయితే విజయ్‌గారితో ఈసినిమా చేస్తున్నామన్న తర్వాత టెన్షన్ మొదలైందన్నారు.. ఆయన ఇండియాలోనే బిగ్గెస్ట్ స్టార్ అన్నారు.. ఆయనకు సరిపడే విధంగా ఈ సినమాచేయటం కోసం మంచి టీం వర్క్‌చేశామన్నారు. వారిసు సినిమాకు వస్తున్న స్పందన చూస్తుంటే చాలా ఆనందంగా ఉందన్నారు.. సినిమా చూసి అందరూ క్లాప్స్ కొడుతున్నారన్నారు. ఒక మంచి కథనిచెబితే ప్రేక్షకులు ఎంత గొప్పగా ఆదరిస్తారో వారసుడు మురోసారి నిరూపించిందన్నారు.. ఈ సంక్రాంతికి వారసుడు సంక్రాంతి సెలబ్రేట్ అవుతుందని నమ్మకం ఉందన్నారు. దిల్ రాజు మాట్లాడుతూ, ఈసినిమాపై మాకు నమ్మకం ఉందనానరు. సినిమా బావుందనే నమ్మకం ఉన్నపుడు భయపడాల్సిన అవసరం లేదన్నారు.



క్లైమాక్స్ పూర్తవ్వగానే వంశీని హగ్ చేసుకున్నా అన్నారు. కష్టాలు మర్చిపోయాం అన్నారు. ఈసినిమా కోసం అందరం కష్టపడ్డామన్నారు.. వంశీ ప్రతిసినిమాను కొత్తగా చెప్పాలనే తపన ఉన్న దర్శకుడు అన్నారు.. ఈసినిమా కోసం దాదాపు ఏడున్నరేళ్ల ప్రయాణించా అన్నారు. తమన్‌మాట్లాడుతూ, చాలా బిగ్ కాన్వాస్‌లో చేసిన సినిమా అన్నారు. జయసుధగారిలో మా అమ్మను చూశానని అన్నారు. అందుకే అమ్మ పాట అంత ఈజీగా రావటం జరిగిందన్నారు.. జయసుధగారికి థాంక్స్ అన్నారు. కార్యక్రమంలో శరత్‌కుమార్, జయసుధ, శ్రీకాంత్, శ్యామ్, హరి, డైలాగ్ రైటర్ శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు.

# ఈ విషయంలో చాలా గర్వంగా ఉంది

**మెగాస్టార్ చిరంజీవి, మాస్ మహారాజా రవితేజ, దర్శకుడు బాబీ కొల్లి మూవీ వాల్తేరు వీరయ్య.. అభిమానులకు, ప్రేక్షకులకు థియేటర్లలోపూనకాలు తెప్పించటానికి సిద్ధంగా ఉంది.. చిరంజీవి సరసనశృతిహాసన్‌హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్‌యెర్నేని, వై.రవిశంకర్ భారీస్థాయిలోనిర్మిస్తున్నారు. రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.. ఇప్పటికే వాల్తేరు వీరయ్య ఆల్బమ్ చార్ట్‌బస్టర్‌గా నిలిచింది.. ఈచిత్రం ఈనెల 13న విడుదల కానుంది.. ఈ నేపథ్యంలో సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్‌తో ఇంటర్వ్యూ విశేషాలు.**

**ఒకవైపు జై చిరంజీవి, మరోవైపు జైబాలయ్య అంటున్నారు? ఏమైనా ఒత్తిడి ఉందా?**

ఎలాంటి ఒత్తిడి లేదండి.. కథ ప్రకారమే మ్యూజిక్ చేస్తాం.. పైగా వాల్తేరు వీరయ్య , వీరసింహారెడ్డి చిత్రాలను నిర్మించి మా నిర్మాతలే.. రెండు సినిమాలు మావే.. ఈ విషయంలో చాలా గర్వంగాఉంది.. రెండు సినిమాలు అద్భుతంగా ఆడాలి

**వాల్తేరు వీరయ్యలోమ్యూజిక్ పరంగా కొత్తగాచేసే అవకాశం దొరికిందా?**

పూనకాలు లోడింగ్ పాట చూసే ఉంటారు.. బూరలాంటి వాయిద్యంతోఆ ట్యూన్‌ను కంపోజ్ చేయటం జరిగింది.. చిరంజీవిగారికి చాలా నచ్చింది. అదంగొట్టావ్ అబ్బాయ్ .. అన్నారు. నేను కంపోజ్ చేసిన ట్యూన్ ఒక ఎత్తు అయితే మెగాస్టార్ గారు ఆయన డ్యాన్సులతో పాటను మరోస్థాయికి తీసుకెళ్లారు.. బాస్ పార్టీ యూత్‌కు కనెక్ట్ అయ్యేలా చేశాం.. బాస్‌ని చాలా రోజుల తర్వాత పక్కా మాస్ ఎంటర్‌టైనర్‌లో చూస్తున్నాం.. ఎక్కడా తగ్గకూడదని ప్రతి పాట విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నాం..

**వాల్తేరు వీరయ్యలోఎలాంటి ఎలిమెట్స్ ఇవ్వబోతున్నారు?**

ఈచిత్రం గురించి చెప్పాలంటే ముందు దర్శకుడు బాబీ గురించి చెప్పాలి.. బాబీతో నాకు చాలా అనుబంధం ఉంది. వాల్తేరు వీరయ్యలో అని న్న పాటలు హిట్ కావటానికి కారణం బాబీగారు చెప్పిన సబ్జెక్టు.. నాపై పెట్టుకున్న నమ్మకం. అన్నిటికిమించి బాస్ మా ఇద్దరిపై పెట్టుకున్న నమ్మకం.. ఈసినిమాతో మెగాస్టార్‌తో సినిమా చేయాలనే బాబీ డ్రీమ్ నెరవేరటం చాలా ఆనందంగా ఉంది.. ఇందులో మాస మహారాజా రవితేజ గారిని తీసుకురావటం బాబీ వల్లే సాధ్యమైది.. ఇందులో రవితేజగారిది కీలకపాత్ర.. సినిమా చూసి చిరంజీవిగారితో ఒకే ఒకమాట చెపాప.. నవ్విస్తూ ఏడిపించారు.. ఏడిపిస్తూ నవి ్వంచారు.. అనిచెప్పా.. ఆయన కాసేపు మౌనంగా ఉండి ఎంత బాగా చెప్పావ్ మై బాయ్ అన్నారు. ఇందులో కంటతడితో నవ్వుతూ క్లాప్స్ కొట్టే సీన్స్ చాలా ఉంటాయి.. బాబీ చాలా అద్భుతంగాతీర్చిదిద్దారు.. రవితేజ, చిరంజీవి గారి సీన్స్‌కు క్లాప్స్ మామూలుగా ఉండవు... మాస్ యుఫోరియా మామూలుగాఉండదు.. బాస్‌ని మంనెలా అయితే చూస్తే పెరిగామో, ఆ ఎలిమెంట్స్ అనీన ఉంటూ వాటితోపాటు కొన్నికొత్త ఎలిమెంట్స్ కూడ ఉన్నాయి.. కామెడీ, డ్యాన్స్, ఫైట్స్, అన్నీ కుమ్మేశారు.

**ఈ సినిమాలో మీకు సవాల్‌గా అన్పించిన పాట?**

ప్రతి సినిమా సవాల్‌గానే ఉంటుంది. నేను పెద్ద ఒత్తిడిపెట్టను.. చాలా సరదాగా చేసాతను.. నేను బాస్‌ని చూస్తూపెరిగాను.. ఆయన్నిచూడగానే ఒక ఎనర్జీ వస్తుంది.. ఇందులో నువ్వు శ్రీదేవి పాట ఆయన స్క్రీన్‌పై ఎలా చేస్తారో ముందే ఊహించేసి కంపోజ్ చేసి బాబీకిచూపించా... అలాగే పూనకాలు పాట కూడ అంతే ..రవితేజగారు చిరంజీవిగారు కన్పిస్తే ఎంత సందడిగా ఉంటుందో ఆ ఎనర్జీ పాటలో ఇచ్చేశాం.. శేఖర్ మాస్టర్ గారికి కూడ థాంక్స్ చెప్పాలి.. నేను, బాబీ,శేఖర్ ఎలాంటి ఈగోలు లేకుండా పనిచేస్తాం... ఈ మధ్య కాలంలో శేఖర్ కంపోజ్ చేసిన సిగ్నేచర్ స్టెప్స్ ఎక్కువగా హిట్స్ కావటం చాలా ఆనందంగా ఉంది.



# ఏటీఎం ..క్రెడిట్ అంతా దర్శకుడికే దక్కాలి: హరీశ్ శంకర్

టాలీవుడ్‌లో స్టార్ ఫిల్మ్ డైరెక్టర్ హరీశ్‌శంకర్‌కు సెపరేట్ గుర్తింపుఉంది.. సినిమాలను డైరెక్టు చేయటంతోపాటు ఆయన తన రూట్‌నుమార్చారు.. కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటానికి సిద్ధమయ్యారు.అందులో భాగంగా ప్రముఖ ఓటిటి సంస్థ జీ5తో కలిశారు. శంకర్ ఆయనకు సపోర్ట్‌గా టాలీవుడ్ స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు కూడ జాయిన్ అయా ్యరు. వీరిద్దరూ కలిసి ఏటీఎం అనేవెబ్‌సిరీస్‌ను రూపొందించారు.. బిగ్ బాస విన్నర్ వీజే సన్నీ, కృష్ణ,రవిరాజ్ , రాయల్‌శ్రీ, దివి తదితరులు కీలకపాత్రల్లో నటించారు.. ఈచిత్రానికి సి.చంద్రమోహన్ దర్శకత్వం



వహించారు.. జనవరి 20న రాబోతున్న ఈ ఏటిఎం ట్రైలర్‌ను బుధవారం విడుదల చేశారు. ఈ ట్రైలర్ రిలీజ్ కార్యక్రమంలో దర్శకుడు చంద్రమోహన్ మాట్లాడారు.. ఈ కథను నాకు ఇచ్చి చేయని చెప్పిన హరీష్‌శంకర్‌గారికి థాంక్స్ అన్నారు. దిల్‌రాజుగారి ప్రొడక్షన్‌లో సినిమా చేయాలని ఎంతో మది కలలు కంటారని, నాకు ఈ ప్రాజెక్టుతోఅవకాశం దొరికిందన్నారు. నా టీం ఎంతో సహకరించిందన్నారు. మాస్ వైబ్ అనేది మ్యూజిక్ ఆర్‌ఆర్‌తో అర్ధమవుతుందనానరు.. సుబ్బరాజుగారి పాత్ర , షఫీగారి పాత్ర చాలా బాగుంటుందన్నారు. జీ5 టీంకు థాంక్స్ అన్నారు. అంతా కలిసి కష్టపడినందుకే ఈ ప్రాజెక్టు ఇంత బాగా వచ్చిందన్నారు. హరీశ్ శంకర్‌గారు మా వెనకాల ఉన్నారనే ధైర్యంతోనే ముందుకు వెళ్లామని అన్నారు.. నిర్మాతహన్షిత మాట్లాడూత, హరీష్ శంకర్‌గారు మా ఫ్యామిలీ మెంబర్‌లాంటి వారన్నారు. ఆయన ఆలోచనల్లోంచే ఈ ఏటీఎం కథ పుట్టిందన్నారు.. దర్శకుడుచాలా బాగా తెరకెక్కించారన్నారు. నటీనటులంతా కూడ చక్కగా నటించారన్నారు. నిర్మాత హర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ, ఏటీఎం ప్రాజెక్టు హరీష్ శంకర్ అన్న వల్లే మొదలైందన్నారు. దర్శకుడు హరీశ్ శంకర్ మాట్లాడుతూ, కరోనాకంటే ముందు ఈ కథను రాసుకున్నట్టు తెలిపారు. కరోనాలో ఇంకా డెవలప్ చేశామన్నారు.. ఓటిటిలకు రాస్తే క్రియేటివ్ లిబర్టీ ఉంటుందని , మంచి కంటెంట్‌ను జనాలముందుకు తీసుకురావటానికి ఫైనాన్షియల్ గురించి ఆలోచించాల్సిన అవసరం లేదని, తర్వాత నాకు అన్పించిందన్నారు. ఏటిఎంసినిమాకు ప్రశంసలు వస్తే అవన్నీ దర్శకుడు చంద్రమోహన్‌కు మాత్రమే దక్కాలన్నారు.. సినిమాను అద్భుతంగా తీశారన్నారు.. బడ్జెట్ విషయంలోసహకరించిన జీ5టీంకు థాంక్స్ అన్నారు.. కార్యక్రమంలో జీ5 కంటెంట్ వైస్ ప్రెసిడెంట్ దేశ సాయితేజ్, హీరో సన్నీ, ప్రశాంత్ ఆర్ విహారి, దివి, షఫీ ,సుబ్బరాజు తదితరులు మాట్లాడారు.




# రామ్‌చరణ్‌చే 'అహింస' ట్రైలర్

యూత్‌ఫుల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌లను రూపొందంచటంలో స్పెషలిస్టు అయిన దర్శకుడు తేజ,,. అభిరామ్, తొలిచిత్రంగా తెరకెక్కుతున్న అహింస చిత్రంతో అలరించేందుకు సిద్ధంగా ఉన్నారు. అనంది ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై పి.కిరణ్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. మేకర్స్ ముందుగా విడుదల చేసిన ఈసినిమా టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. తాజాగా అహింస ట్రైలర్‌ను మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ లాంచ్ చేసి టీంకు ఆల్‌ది బెస్ట్ విషెస్ తెలిపారు. ట్రైలర్ సూచించి నట్టుగా అహింస టిపికల్ యూత్‌ఫుల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌కాదు. ఈచిత్రంలో ఆహ్లాదకరమైన



ప్రేమకథ ఉన్నప్పటికీ అనిన వర్గాల ప్రేక్షకులను కట్టిపడేసేలా అన్ని ఎలిమెంట్స్ ఉన్నాయన్నారు. ట్రైలర్ సినిమాలోని విభిన్నకోణాలను ప్రజెంట్ చేసింది... అభిరామ్‌ను క్రిమినల్ కేసులో అరెస్టు చేయటం, హీరోను కొందరు క్రిమినల్స్ వెంబడించటంతో క్రైమ్ థ్రిల్లర్ మొదలవుతుంది.. ఒక ప్రముఖ క్రిమినల్ లాయర్ అభిరామ్ కేసును టేకప్ చేయటానికి నిరాకరించటంతో అభిరామ్‌ను కాపాడటానికి యంగ్ లాయర్‌సదా వస్తుంది. ట్రైలర్ విలేజ్‌లో అభిరామ్, మరదలు గీతికల అందమైన ప్రేమకథను కూడచూపిస్తుంది.. తన కష్టాలు నుంచి బయటపడటానికి శ్రీకృష్ణుని మార్గాన్ని అవలంభిస్తాడు అభిరామ్..ట్రైలర్‌ను పరిశీలిస్తే దర్శకుడు తేజ విభిన్నమైనకథాంశంతో ముందుకు వచ్చాడని స్పష్టంగా తెలుస్తోంది.. ఈచిత్రం క్రైమ్ అంశాలతో కూడిన యాక్షన్ థ్రిల్లర్‌గా ఉటుందని తెలుస్తోంది. అభిరామ్ చాలా షేడ్స్‌తో కూడిన ఇంటెన్స్ క్యారెక్టర్‌లోఅద్భుతంగా కని ్పంచాడు.. ఇందులో గీతిక అతని ప్రేయసిగా ఆకట్టుకుంది.. సదా లాయర్‌గా కీలకపాత్రలో కన్పించింది.. ఆర్పీపట్నాయక్ అద్భుతమైన సంగీతం అందించారు.. త్వరలోనే ఈచిత్రాన్ని థియేటర్లలో విడుదల చేసేందుకు నిర్మాతలు ప్లాన్‌చేస్తున్నారు.

# సెన్సార్ పూర్తిచేసుకున్న 'దేశం కోసం భగత్‌సింగ్'



తెలుగు సినీ చరిత్రలోఎవరూ ఇంతవరకు చేయనటువంటి దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన సమరయోధుల చరిత్రను ఆధారంగా తీసుకుని అద్భుతంగా తెర కెక్కించిన చిత్రం దేశం కోసం భగత్ సింగ్.. గతంలో అన్నలరాజ్యం, నాగమ నాయుడు, రాఘవేం ద్ర మహాత్మ్యం వంటిచిత్రాలను నిర్మించిన నాగలక్ష్మి ప్రొడక్షన్స్ అధినేత రవీంద్ర గోపాల దేశం కోసం భగత్‌సింగ్ చిత్రాన్ని నిర్మించారు.. రవీంద్ర.జి. ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తూ ఈచిత్రాన్ని నిర్మించారు.. దేశభక్తి నేపథ్యంలో నిర్మించిన ఈచిత్రంలో రవీంద్ర గోపాల, రాఘవ, మనోహర్ ప్రధానపాత్రలో నటించారు.. సూర్య, జీవా, ప్రసాద్‌బాబు, అశోక్‌కుమార్, సుధ నటించారు.. మిగిలిన తారాగణం పాతకొత్త నటీనటుల కలయికలతో నిర్మించారు..

# కుటుంబ కథాచిత్రంగా.. 'కళ్యాణం కమనీయం'

యువహీరో సంతోష్ శోభన్, కోలీవుడ్ తార ప్రియ భవానీ శంకర్ నటిస్తున్న కొత్త సినిమా కళ్యాణం కమనీయం... ఈచిత్రాన్నియూవీ కాన్సెప్ట్స్ సంస్థ నిర్మిస్తోంది.. పెళ్లి నేపథ్యంలో సాగే ఆహ్లాదకరమైన కథనాలతో నూతన దర్శకుడు అనిల్‌కుమార్ ఆళ్ల దర్శకత్వం వహించారు. జనవరి 14న ఈచిత్రం సంక్రాంతి కానుకగా విడుదల కానుంది... కంటెంట్ ఉనన మూవీ. సకుటుంబంగా థియేటర్‌కు వెళ్లి ఎంజాయ్ చేసే మూవీగాటాక్ రావటంతో పాటు విడుదలైన పాటలు, ట్రైలర్ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించాయి..ఈసందర్భగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు . హీరో సంతోష్ శోభన్ మాట్లాడుతూ, దర్శకుడికి, హీరోయిన్ ప్రియకి తెలుగులో ఇదే మొదటి సినిమా అన్నారు. ఎలాంటి కోవిడ్ నియమాలు లేని సంక్రాంతికి ఈసినిమా రావటం చాలా సంతోషంగా ఉందన్నారు . పెద్దస్టార్లసినిమాలతో కూడ సంక్రాంతికి



మళ్లీ ఒక కళ వచ్చిందన్నారు. వారి సినిమాలతో పాటు మా సినిమాకు కూడ ఈ అవకాశం రావటం చాలా అదృ ష్టంగా భావిస్తున్నానని అన్నారు. యూవీ క్రియేషన్స్ అనే ది నా ఫ్యామిలీ అన్నారు. వాళ్లెపుడూ నాకు వెన్నుదన్నుగా ఉంటారన్నారు.. వంశీ, విక్కీ, అజయ్ అన్న థాంక్స్ అన్నారు. నాకు దర్శకుడు అంటే దేవుడితో సమానం అన్నారు. ఇప్పటి వరకు చేసిన సినిమాలు కంటే ఇది చాలా కొత్తగా ఉంటుందన్నారు. ఈసినిమాకు ఎంత క్రెడిట్ వచ్చినా అది మొత్తం అనిల్‌కే దక్కాలి అన్నారు.. ప్రియా చాలాబాగా చేసిందన్నారు.. తను చేసిన పాత్ర అంత ఈజీ కాదని అన్నారు. కానీ అద్భుతంగా చేసిందన్నారు.. ప్రతి పాట కథను ముందకు తీసుకెళ్లేదిగా ఉంటుందన్నారు. హీరోయిన్ ప్రియ భవానీ శంకర్ మాట్లాడుతూ, ఇది తెలుగులోనా మొదటి సినిమా అన్నారు. చాలా ఎక్సయింటింగ్‌గా ఉందని అన్నారు. అలాగే భయంగానూ ఉందన్నారు. ఈసారి తెలుగులో మాట్లాడటానికి ట్రై చేస్తానని అన్నారు.. నటుడు దేవి ప్రసాద్ మాట్లాడుతూ, ఈసినిమాలో నాకు మంచి పాత్ర ఇచ్చినందుకు అనిల్‌కు, మేకర్స్‌కు చాలా థాంక్స్ అన్నారు.

# ఉత్తరాంధ్ర పోరాటాల గడ్డ

**- యువశక్తి భారీ సభలో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్**






రణస్థలం జనవరి 12ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పోరాట గడ్డ...ఇది కళి ంగ ఆంధ్ర కాదు .... కలియబడే ఆంధ్ర ... తిరగబడే ఆంధ్ర గిడుగు రామ్మూర్మి వంటి మహానుబావులనే ఆదర్శంగా తీసుకొని రాజకీయాల్లోకి వచ్చానని జనసేన పార్టీ అధినేత కె పవన్‌కళ్యాణ్ అన్నారు. శ్రీకాకుళం జిల్లా లావేరు మండలంలోని తాళ్లవలస వద్ద గురువారం వివేకానంద జయంతి సందర్భంగా జనసేన ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన యువశక్తి భారీ సభలో ఆయన మాట్లాడారు. ఉత్తరాంద్ర పోరాట గడ్డ...ఇది కళి ంగ ఆంధ్ర కాదు .... కలియబడే ఆంధ్ర ... తిరగబడే ఆంధ్ర గిడుగు రామ్మూర్మి వంటి మహానుబావులనే ఆదర్శంగా తీసుకొని రాజకీయాల్లోకివచ్చానని ఆయన అన్నారు. తాను ఒకే కులానికి చెందిన నాయకుడను కాను. తాను ఆంధ్ర, తెలంగాణ తెలుగు ప్రజలు బాగుండాలనేకోరుకున్న వ్యక్తినన్నారు. నవరత్నాలు అని చెప్పే మూడు ముక్కల ముఖ్యమంత్రి పథకంతో డబ్బును అందించి మద్యంతో అదే డబ్బునులాగేసుకుంటున్న ఈ ప్రభుత్వం అవసరమాంటూ ఎద్దేవ చేశారు. శ్రీకాకుళం జిల్లా ఇంకెన్నాళ్లు వెనుకబడిన ప్రాంతంగా ఉండాలని పాలకలకు నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రాంతంలో ఉపాధి కరువై వలసలు పోతున్నారని విమర్శించారు. తాను ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్సార్‌ను ఎదురొక్కన్న వాడినని, వీళ్లకు ఎలా భయపడతానని ఆయన ప్రశ్నించారు. నాకు సాటి మనిషి కోసం బతకడమే ఇష్టం. ప్రజా పోరాటంలో తానెవరికీ బయపడబోనని అవసరమైతే ప్రజల కోసం తన ప్రాణాలు కూడా ఆర్పిస్తానన్నారు. తాను చివరి శ్వాస వరకు రాజకీయాలను వదలనన్నారు. ప్రస్తుతం రాష్ట్రాన్ని మూడు ముక్కల ముఖ్యమంత్రి పాలిస్తున్నారని జైలుకు వెళ్లొచ్చిన వ్యక్తి తన గురించి మాట్లాడటం ఏంటని ఆయద్వజమెత్తారు. రాజు సరిగా లేకపోతే రాజ్యం నాశనమౌందని మనం మేల్కోకపోతే మన హక్కులను పరిరక్షించుకోకపోతే, జనసేన పార్టీకి మీరు అండగా నిలబడకపోతే మీ జీవితాలు మారవన్నారు. జనసేన పార్టీ అధికారంలోకి వస్తే ఉత్తరాంధ్రను అభివృద్ది చేస్తానన్నారు. ఉత్తరాం ధ్రలో ఉపాధి లేకయువత గంజాయి సాగులో నలిగిపోతుందని విమర్శించారు. నాకు అధికారం కన్నా మీ జీవితాలు బాగుండాలనే కోరుకుంటున్నానన్నారు.ప్రజాస్వామ్య దేశంలో అందరూ సమానమేనని తప్పు చేసిన వాళ్లు నాయకులైనా సరే నిలదీయాల్సిందేనని పవన్ అన్నారు. ఇసారైనరాష్ట్ర ప్రజలు వైఎస్సార్‌సిపి బుద్ది చెప్పాలన్నారు. జనసేన పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారుతాను చంద్రాబాబుతో మాట్లాడితే బేరాలు కుదిరిపోయాయని వైసిపీ మంత్రులు చులకన రాజకీయాలు చేస్తున్నారని ఇటువంటి చిల్లంవైసీపి పార్టీని రాష్ట్ర ప్రజలు తరిమికొట్టాలన్నారు. పంచాయతీల్లో నిధులను వైసిపీ ప్రభుత్వం దారిమళ్లించడంతో అభివృద్ది కుంటిపడిందని సర్పంచ్, ఎంపిటీసీలు వాపోతున్నారని, జనసేన పార్టీ అధికారంలోకి వస్తే పంచాయతీల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులను ఇస్తామన్నారుతాను దశాబ్ద కాలం పాటు ఒంటరిగా పోరాడాను. ఈసారి కూడా జనసేన పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రజలు అండగా నిలవాలనిఆయన కోరారు. యువశక్తి సభలో ఈ సభలో పార్టీ పిఏసి సభ్యులు కె నాగబాబు, పార్టీ నేత నాదేండ్ల మనోహార్, హైపర్ ఆది తదితరలు పాల్గొన్నారుయువశక్తి సభలో లాఠీచార్జిజనసేన అధినేత పవన్‌కళ్యాణ్ వేధిక పైకి వచ్చిన సమయంలో తోపులాట జరిగింది. పార్టీ కార్యకర్తలు, అభిమానులు బారికేడ్లను తోసుకువచ్చేందుకు ప్రయత్నించగా పోలీసులు లాఠీచార్జి చేశారు. కార్యకర్తలకు పలుమార్లు పోలీసులు చెప్పినప్పటికీ వినకపోగా తిగిరి కార్యకర్తలుపోలీసులపై తిరగబడటంతో లాఠీచార్జి చేయాల్సి వచ్చింది.



గుండేపోటుపవన్‌కళ్యాణ్ యువశక్తి సభకు విశాఖపట్నం నుంచి వచ్చిన రంగారావు ఆకస్మికంగా గుండే పోటుకు గురయ్యారు. ఈయనకు కొంతమంది

# పోటీ తత్వంతో ముందుకు సాగాలి

కవిటి,జనవరి12ప్రభాతవార్త:



పోటీ తత్వంతో ముందుకు సాగాలంటూ గ్రీన్ అండ్ భ్యూటీషియన్ చైర్మన్ నర్తు రామారావు అన్నారు.ఈమేరకు గురువారంనాడు మండలం బొరివంక గ్రామములో ఉద్దానం యూత్‌క్లబ్ అద్వర్యంలో నిర్వహించిన ఉత్తరాంధ్ర కబాడీ పోటీ విజేతలకు బహుమతులు అందించే కార్యక్రమములో ముఖ్య అతిధిగా పాల్గొని బహుమతులు అందించారు.ఈ సందర్భముగా నర్తు రామారావు మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం,అలానే వివిద ప్రాంతాల మధ్య ఐక్యత సాథ్యపడుతుందని అన్నారు.అలానే పోటీల్లో గెలుపు ఓటములు సహజమని,గ్రామీణా ప్రాంతాల్లో ఎందరో ఆణిముత్యాలాంటి క్రీడాకారుల ఉన్నారని వారిని మనమంతా చేదోడువాడుగా ఉంటే వారి భవిష్యత్తు ఉత్తమ పలితాలు సాదించగలరని ఆయన అన్నారు.ఈ సందర్భముగా ప్రధమ,ద్వితీయ,తృతీయ బహుమతులు గెలుపొందిన కెఆర్ స్టేడియం జట్టు శ్రీకాకుళం,ఉద్దానం జట్టు అలానే,శ్రీకుమార్ హరిపురం జట్టు,జిల్లాండా జట్టు బహుమతులును కైవసం చేసుకున్నారు.ఈ కార్యక్రమములో ఎంపిపి కడియాల పద్మ్రప్రకాష్,స్వచ్చభారత్ డైరెక్టరు క్రిష్ణరౌళో,సర్పంచ్ బెందాళం శ్రీరాంప్రసాద్,ఎంపిటిసి దుద్ది సతీష్,ఉద్దానం యూత్‌క్లబ్ గౌరవ అధ్యక్షులు దుద్ది విజయ్‌కుమార్,డాక్టర్లు వై రామక్రిష్ణ,డాక్టరు శివాజీలతోపాటు పలువురు ఉద్దానం యూత్‌క్లబ్ ప్రతినిధులు,గ్రామపెద్ధలు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రోడ్లు

కవిటి,జనవరి12ప్రభాతవార్త :



గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రోడ్లు సౌకర్యం కల్పించాలన్నది ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆశయమని అందులో బాగంగానే నేడు బెజుజపుట్టుగ పంచాయితీ పిరియావీధిలో 5లక్షల రూపాయిల జిజిఎంపి నిధులతో రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేయడం జరిగిందని అన్నారు.గురువారంనాడు కవిటిమండలం బెజ్జిపుట్టుగ గ్రామములోగల పిరియా వీధిలో 5లక్షల రూపాయిల జిజిఎంపి నిధులతో నిర్మిస్తున్న రోడ్డు పనులకు సర్పంచ్ ఎస్‌పి నారాయణస్వామి శంఖుస్థాపన చేసారు.ఈ సంద్భముగా ఆయన మాట్లాడుతూ పంచాయితీలో అన్ని గ్రామాలకు మెరుగైన మౌళికసౌకర్యాలు కల్పిస్తున్నామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమములో మండలపరిషత్ ఉపాధ్యక్షులు క ర్రి గోపయ్య,డి మోహనావు,పొందల రాంబాబు,చక్రధర యువజనసరఘం అధ్యక్షులు పొందల మురళి,బొడ్డ మోహనరావు,వైసిఇప నేత ఎస్‌పి ప్రవీణ్,కర్రి దీనబందుతోపాటు పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నాం

# యువతకు స్పూర్తి ప్రధాత వివేకానంద


కవిటి,జనవరి12ప్రభాతవార్త:



యువతకు స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకానందుడు అంటూ ఉషోదయ గౌరవ అధ్యక్షులు బెందాళం చిట్టిబాబుతోపాటు డాక్టర్లు క్రిష్ణమూర్తి,శివాజీలు అన్నారు.ఈమేరకు గురువారంనాడు కవిటిమండలం వివేకానంద జయంతి ఉత్సవాలను కవిటి ఉషోదయ యువజనసంఘం అలానే బొరివంకలో ఉద్దానం యూత్‌క్లబ్,బెజ్జిపుట్టుగ సర్పంచ్ ఎస్‌పి నారాయణస్వామి అద్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భముగా పలువుఉ వక్తలు మాట్లాడుతూ భారతేదేశ ఖ్యాతిని దశదిశలా వ్యాపింప జేసిన మహోన్నత వ్యక్తి వివేకానందుడని ఆయన అన్నారు.దేశ భవిష్యత్తు యువకుల చేతిలో ఉందని ఆయన ఘంటాపధంగా చెప్పారు.ఈ కార్యక్రమములో మాజీ సర్పంచ్ పాండవ చంద్రశేఖర్,ఉషోదయ మాజీ అధ్యక్షులు పొల్లాయి లక్ష్మణమూర్తి,ఆరంగి త్రివిత్రమ రావు,బొరివంక సర ్పంచ్ బెందాళం శ్రీరాంప్రసాద్,బెజ్జిపుట్టుగ సర్పంచ్ ఎస్‌పి నారాయణస్వామి,బావన రవి,జన్ని లోకనాధం,మెర్రి గోపి,పందిరి ధశరధరామమూర్తి,మెర్రి ఆదినారాయణ,రామశెట్టి క్రిష్ణలతోపాటు పలువురు గ్రామపెద్దలు యువజనసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పని చేసేవారికే పార్టీ తప్పక గుర్తింపు

పాతపట్నం, జనవరి 12 ప్రభాతవార్త



నిస్వార్ధంగా పార్టీకి, ప్రజలకు సేవ చేసిన నాయకులకు గుర్తింపు లభిస్తుందని టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లా టీడీపీ సీనియర్ నేత, ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు హైదరాబాద్‌లోని చంద్రబాబునాయుడు స్వగృహం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల కందుకూరులో మృతి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబ సభ్యులకు 50వేల రూపాయలు చొప్పున 8 కుటుంబాలకు 4లక్షల రూపాయలు ఆర్థికసహాయం చంద్రబాబునాయుడుకు గోవిందరావు అందజేశారు. అలాగే పాతపట్నం నియోజకవర్గం సమస్యలు భవిష్యత్ కార్యాచరణ గోవిందరావు వివరించారు. అలాగే ఐదు మండలాల్లో నిరంతరంగా ఇంటింటికీ టీడీపీ, గడచిన 13 సంవత్సరాలుగా పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటూ ఎన్నికలతో సంబంధం లేకుండా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల చంద్రబాబు అభినందించారు. సిన్సియర్ నాయకుల వల్లే పార్టీకి, కార్యకర్తలకు న్యాయం జరిగి నియోజకవర్గంలో, రాష్ట్రంలో ప్రజానీకానికి మంచి జరుగుతుందని చంద్రబాబునాయుడు ఈ సందర్భంగా పేర్కొన్నారు. పాతపట్నం నియోజకవర్గంలో ప్రతీ ఇంటికి టీడీపీ ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి, గడపకు టీడీపీని విస్తృతం చేసినట్లు తెలిపారు. ఎంజీఆర్ కార్యక్రమం దిగ్విజయం అవ్వడం పట్ల చంద్రబాబునాయుడు అభినందించారు. ప్రజల మదిలో సుస్థిర స్థానం, అవినీతి రహిత వ్యక్తిత్వం, సామాజికవేత్తగా గుర్తింపు ఉంటే ప్రజల్లో అభిమానం పెరుగుతుందని అన్నారు. పార్టీకి చిత్తశుద్ధితో సేవ చేస్తూ వెన్నంటి ఉండే నాయకులకు టీడీపీ సముచిత స్థానం కల్పిస్తుందని, దీనికై నియోజకవర్గంలో పనిచేస్తూ ముందుకెళ్లాలని చంద్రబాబునాయుడు గోవిందరావుకి సూచించారు. చంద్రబాబునాయుడు ప్రోత్సహానికి ఎంజీఆర్ ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని గోవిందరావు స్పష్టం చేశారు.

# చిరువ్యాపారులకు అండగా జగనన్న తోడు

పాతపట్నం, జనవరి 12 ప్రభాతవార్త



నడ్డి విరిచే వడ్డీలకు చెల్లుచీటి చెబుతూ చిరు వ్యాపారులకు అండగా జగనన్న తోడు ఎంతగానో ఉపయోగపడుతుందని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. పాతపట్నం గ్రామపంచాయతీ ఆవరణలో బుధవారం సాయంత్రం చిరు వ్యాపారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యాపారులు వడ్డీ భారాన్ని ప్రభుత్వం భరిస్తూ ఒక్కొక్కరికి 10వేలు చొప్పున 3.95 లక్షల మంది చిరువ్యాపారులు, చేత్తివృత్తి వారికి 395 కోట్లు వడ్డీ రుణాలు జగన్మోహన్‌రెడ్డి అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ కొండల అర్జునరావు, వాణిజ్య విభాగ డైరెక్టర్ ఎరుకోల వెంకటరమణ, ఎంపిపి ప్రతినిధి దొర పార్వతీశం, సర్పంచ్‌లు, ఏనుగుతల సూర్యం, సవిరిగాన శ్రీనివాసరావు, ఎంపీడీఓ జయంతి ప్రసాద్, ఈఓఆర్‌డి నరసింహ ప్రసాద్ పండాతో పాటు వైసిపి కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



# చురుగ్గా రోడ్డు పనులు

గార, జనవరి 12 ప్రభాతవార్తకళింగపట్నం నుంచి బందరువానిపేట వరకు ఆర్‌అండ్‌బి రహదారి అధ్వాన్నంగాఉందని మంత్రి ధర్మాన ప్రసాదరావు దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే మంత్రి స్పందించి రోడ్డు పనులకు నిధులు మంజూరు చేసినట్లు కె.మత్స్యలేశం సర్పంచ్ బి.లలితా ఎర్రన్న తెలిపారు. ధర్మాన కృషితో రోడ్డు బాగు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రోడ్డు పనులను సర్పంచ్ పరిశీలించారు. జెఇ హరనాధ్ పనులను వేగంగా పూర్తి చేయిస్తామని తెలిపారు.

# పతిభ పరీక్షల విజేతలు

మందస, జనవరి 12 ప్రభాతవార్త



మండలంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా బాలిగాం గ్రామంలో వివేక్ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో 23వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రతిభా పరీక్షలలో మొదటి స్థానం కృష్ణ కోచింగ్ సెంటర్ బారువ, ద్వితీయస్థానం గీతం హైస్కూల్ హరిపురం, తృతీయస్థానం బోరివంక హైస్కూల్ సంపాదించారు. ఈ కార్యక్రమంలో సుమారు 69 టీంలు, 280 మంది పిల్లలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాలిగాం గ్రామపెద్దలతో పాటు వివేక్ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. మొదటి బహుమతిని దాసరి ఈశ్వరరావు, ద్వితీయ బహుమతిని మైస్ కోచింగ్ సెంటర్ వారు, తృతీయ బహుమతిని చమళ్ల జోగారావు అందజేశారు.



# కాంగ్రెస్ బలోపేతానికి కృషి

ఆమదాలవలస, జనవరి 12 ప్రభాతవార్త

నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేసి కా ంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని నిర్ణయించారు. పార్టీ ఆమదాలవలస నియోజకవర్గ సమీక్ష సమావేశం గురువారం పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్ రాకేష్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. చేయి చేయి కలుపుదాం.. కాంగ్రెస్‌ను బలోపేతం చేద్దాం అనే కార్యక్రమం గురించి చర్చ ించారు.దీని కోసం ఒక కోర్ కమిటీని నియమించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు బొడ్డేపల్లి సత్యవతి, బొడ్డేపల్లి గోవిందగోపాల్, సనపల అన్నాజీరావు, బొడ్డేపల్లి కోదండరావు, పప్పల వెంకటరమణ, పైడి రమణారావులను సభ్యులు నియమించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు బొడ్డేపల్లి సత్యవతి, సనపల అన్నాజీరావు, బొడ్డేపల్లి గోవిందగోపాల్, లఖినేని నారాయణరావు, బస్వా షన్ముఖరావు, లఖినేని సాయిరాం, ఏడి నాగభూషణ్, పప్పల రమణ, బొత్స రమణ, కూన సుందరరావు, పూస రమణ, వాసు, అంబటి కృష్ణ, రెళ్ల సురేష్‌లు పాల్గొన్నారు.

# పండగ పూట ఉడకని పప్పులు... తీయదనం లేని సంక్రాంతి

సంతబొమ్మాళి, జనవరి 12 ప్రభాతవార్త



ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ద్వారా రాయితీపై అందించే రేషన్ సరుకులు ఈ ఏడాది పండగకి అందని పరిస్థితి నెలకొంది. గతంలో పండగకి లబ్ధిదారులకు పండగ కానుకగా కిట్లు అందించేవారు. ఇప్పుడు అది లేదు సరికదా కనీసం పంచదార, కందిపప్పు అందించలేని దుస్థితి నెలకొంది. పండగ ముందు కార్డుదారులకు పంచదార అరకేజి, కందిపప్పు కిలో అందించాల్సి ఉన్నప్పటికీ 12వ తేదీ వరకు లబ్ధిదారుల దరి చేరలేదు.కోటబొమ్మాళి ఎంఎల్ఎస్ కేంద్రంగా సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాలోని రేషన్ డిపోలకు సరుకులు అందిస్తున్నారు. సంతబొమ్మాళి మండలంలో 46, కోటబొమ్మాళిలో 50 డిపోలు రేషన్ సరుకులు అందిస్తున్నారు. ఇంత వరకు పంచదార, కందిపప్పు అరకొర అందిస్తున్న అధికారులు పండగకైనా పంచదార, పప్పు అందించాలని డీలర్‌పై ఒత్తిడి తెచ్చి మరీ డీడీలు కట్టించారు. అంతవరకు బాగానే ఉన్నా సరుకులు సరఫరాలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. దీనితో డీలర్ల పరిస్థితి ఆడకత్తెరలో పోక చెక్క చందంగా మారింది. ఇటు అప్పు చేసి డీడీలు కట్టిన డీలర్లు ఏరెండు సరుకులు రాక లబ్ధిదారులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాలలో 96 రేషన్ డిపోలు ఉండగా అధికారులు కవలం 20 డిపోలకు సరుకులు పంపిణీ చేశామని గొడౌన్‌కి సరుకులు వస్తే మిగతా డిపోలకు పంపిణీ చేస్తామని సిఎస్ డిటీ రాము అంటున్నారు. ఏది ఏమైనా ఈ ఏడాది సంక్రాంతికి తీయదనం లేదు సరి కదా, కందిపప్పు ఉడికే పరిస్థితి కనబడటం లేదు.

# ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాల సంఖ్య పెంచండి




సంతబొమ్మాళి, జనవరి 12 ప్రభాతవార్త

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని డిఎం అండ్‌హెచ్‌ఓ బొడ్డేపల్లిమీనాక్షి అన్నారు. గురువారం దండుగోపాలపురం పిహెచ్‌సిలో ఆమె ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ముందుగా రికార్డులు పరిశీలించి ప్రతినెల ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయి అని అడిగి తెలుసుకున్నారు. ఇది చాలదు ఇంకా పెంచాలని సిబ్బందికి సూచించారు. గర్భిణీలు ప్రైవేటు వైద్యశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే సాధారణ ప్రసవాలు అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. గర్భిణీలకు ఎఎన్‌సి నమోదు సందర్భంలో సాధారణ ప్రసవం అయ్యేలా మోటివేషన్ చేయాలని యోగా ఫిజియోథెరీపై అవగాహన కల్పించాలన్నారు. ఆసుపత్రిలో ప్రసవాలు జరగడం వల్ల మాతా, శిశు మరణాలు నివారించవచ్చని అన్నారు. సిబ్బంది విధిగా ఎఫ్‌ఆర్‌ఎస్ బయోమెట్రిక్ రోజుకు మూడుసార్లు సక్రమంగా వేయాలని, సమయపాలన పాటించాలన్నారు. రికార్డులు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తపరిచారు. ఓపీ సేవలపై ఆరా తీశారు. ఓపి గది, రక్తపరీక్షలు, స్టోర్‌రూం, ఆసుపత్రి నిర్వహణ తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. గర్భిణీలకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఆసుపత్రిలో 24 గంటలు వైద్యసేవలు అందించాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వెల్‌నెస్ కేంద్రాల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం వరకు పని చేయాలని సూచించారు. సిడి, నాన్ సిడి సర్వేపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. దండుగోపాలపురం పిహెచ్‌సి పరిధిలో గల అంగన్వాడీ కేంద్రాలకు వెళ్లి పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో పెండింగ్‌లో ఉన్న ఐఎఫ్‌ఎ టాబ్లెట్‌లపై వాచ్‌వి, పిహెచ్‌ఎన్ ద్వారా ఆరా తీశారు. పెండింగ్‌లో ఉన్న ఐఎఫ్‌ఎ టాబ్లెట్లను పంపిణీ చేసి క్లియర్ చేయాలని పిహెచ్‌ఎన్, హెచ్‌విలకు ఆమె ఆదేశించారు. అంతకు ముందు సంతబొమ్మాళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డిఎంహెచ్‌ఓ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ అజయ్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ సుధీర్, మూర్తి ఎంపిహెచ్‌ఈఓ ప్రసాదరావు, ఫార్మాసిస్ట్ రేజేటి సుబ్రహ్మణ్యం, హెచ్‌వి కామేశ్వరి, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సెలవులు సద్వినియోగం చేసుకోండి


మందస, జనవరి 12 ప్రభాతవార్త



మందస మండల విద్యాశాఖ అధికారి మర్రిపాటి లక్ష్మణరావు జనవరి 11 నుంచి 18వ తేదీ వరకు ప్రభుత్వం సెలవులు ప్రకటించిందని, విద్యార్థులందరూ కూడా ఈ సెలవులను క్రీడలు, వినోదంతో పాటు విద్యాపరంగా కూడా వినియోగించుకోవాలని తెలిపారు. మండలంలో అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులకు ఇచ్చినటువంటి అసైన్‌మెంట్లు పూర్తి చేయాలని లక్ష్మణరావు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు మరియు విద్యార్థుల తల్లిదండ్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆర్థిక టిబి అక్షరాస్యత అవగాహన

ఆమదాలవలస, జనవరి 12 ప్రభాతవార్త



సరుబుజ్జిలి మండలం సుభద్రపురం గ్రామంలో ఆర్‌బిఐ ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో ఎస్ఎస్‌టి వారి ఆధ్వర్యంలో ఆర్థిక టిబి అక్షరాస్యత అవగాహన కార్యక్రమం జరిగింది. సైబర్ మోసాలు కొరకు టోల్‌ఫ్రీ 1930, రిజర్వ్ బ్యాంక్ - ఇంటి గ్రేటెడ్ అంబడ్స్‌మన్ టోల్‌ఫ్రీ 14448 ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎస్.తిరుపతిరావు, వార్డు వాలంటీర్ పావని, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆమదాలవలస సిఎఫ్‌ఎల్ సిబ్బందిసిహెచ్.వెంకటేష్ (చిన్నా), రామారావు నిర వ్వహించారు.

# ప్రకృతి వ్యవసాయం ఆరోగ్యానికి మంచిది

కంచిలి, జనవరి 12 ప్రభాతవార్త

ప్రకృతి వ్యవసాయం మనిషికి ఆరోగ్యం లభిస్తుందని వ్యవసాయాధికారి బి.ధనుంజయ ఎర్కొన్నారు. గురువారం కంచిలి మండలం గోకర్ణపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయంలో భాగంగా గుళిరాగి (చోడి) నారుమడి తయారు చేయడం జరిగింది. గుళిరాగి అంటే గుంతలు తీసి 15 నుంచి 18 రోజుల లేత నారుని అడుగు పొడవు, అడుగు వెడల్పు దూరంలో నారు నాటే విధానాన్ని గుళి రాగి అంటారు. ఈ విధంగా నాటడం వలన ఎక్కువ పిలకలు మొలిచి ఎక్కువ ఎన్నులు వచ్చి రైతు దిగుబడి శాతం ఎరుగుతుందని, ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులు పండించడం ద్వారా భూమికి ఆరోగ్యం లభించడమే కాకుండా మనుషులకు కూడా ఆరోగ్యం కలుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఏసిఆర్ టి.కామరాజు, చిట్టిబాబు, యశోద పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# సీవీడ్ కల్చర్ పైలెట్ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం చేసిన ఎంపీపీ

సోంపేట, జనవరి 12 ప్రభాతవార్త



సోంపేట మండలం బారువ మేజర్ పంచాయతీ కొత్తూరు గ్రామంలో ప్రధానమంత్రిమత్స్య సంపద యోజన పథకం అమలులో భాగంగా సముద్ర కలుపు మొక్కలపెంపకం (సీవీడ్ కల్చర్) పైలెట్ ప్రాజెక్ట్‌గా రాష్ట్రంలోనే ప్రథమంగా ఎంపీపీ డాక్టర్‌నిమ్మన దాసు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకం ద్వారా మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అలానే ఈకలుపు మొక్కలు వలన మత్స్య సంపదకు ఆహారంగా ఉపయోగపడి ఉత్పత్తి ఎరుగుతుందని అలాగే వీటి యొక్క ఔషద గుణాలు వలన ఫార్మా కంపెనీలు కొనుగోలు చేసి రకరకాల ఔషధాలు తయారీ కోసం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీతో పాటు జెడ్పీటిసి తడక యశోద జోగారావు, మత్స్యశాఅసిస్టెంట్ డైరెక్టర్ సంతోష్‌కుమార్, మత్స్యకార కార్పోరేషన్ డైరెక్టర్ మద్దురాజారావు, బారువ సర్పంచ్ యర్ర రజిని తారకేశ్వరరావు, ఉపసర్పంచ్ పి.రాజారావు, వైస్ ఎంపిపి గుర్రాల శ్రీనివాసరావు, ఎంపిటిసి బుజ్జి, చిన్న, ఇఓపిఆర్‌డి టి.వాసు, మత్స్యశాఖ అధికారులు డిపిఎం షన్ముఖరావు, ఎఫ్‌డిఓలు రవికుమార్, ధర్మరాజు పాత్రో విఎఫ్ఎ చంద్రశేఖర్, కుమారస్వామి, సాగర మిత్రులు ఆషా, జ్యోతి, మత్స్యకారులు, వార్డు మెంబర్లు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆగర్భ శ్రీమంతుడు జగన్మోహన్‌రెడ్డి





జలుమూరు, జనవరి 12 ప్రభాతవార్త

మండలంలోని చల్లవానిపేటలో గడపగడపకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమంను మాజీ డిప్యూటీ సిఎం, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ఆగర్భ శ్రీమంతుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమం చల్లవానిపేట పిఎసిఎస్ అధ్యక్షులు పాగోటి రాజప్పలనాయుడు ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఎమ్మెల్యే కృష్ణదాసు మాట్లాడుతూ గడపగడపకు ప్రభుత్వ కార్యక్రమం 100 రోజులు పూర్తయి ప్రజలు సమస్యలను తెలుసుకున్నామని అన్నారు. గడచిన మూడున్నరేళ్లుగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ముందుగా పిఎసిఎస్ అధ్యక్షులు రాజప్పలనాయుడు మాట్లాడుతూ ఇంటింటికి కొళాయిలు, స్మశాన వాటికను, చెరువు సంవత్సరం లోపు ఈ మూడు గ్రామ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే ముందు ఉంచారు. అదేవిధంగా సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, మాజీ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ డోల జగన్, పోలాకి జెడ్పీటిసి ధర్మాన కృష్ణచైతన్య, పద్మప్రియ మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేయడంతో అదనంగా పలు పథకాలను అమలు చేస్తున్న సిఎం జగన్‌ను ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వాన గోపి, ఆరంగి మురళీ, పిఎసిఎస్ అధ్యక్షులు ముసలినాయుడు, మండల వైసిపి అధ్యక్షులు కనుసు సీతారాం, సర్పంచ్ సంఘం అధ్యక్షులు దామ మన్మధరావు, వైసిపి నాయకులు, నాలుగు మండలాలకు చెందిన సీనియర్ నాయకులు, పోలాకి నర్సింహమూర్తి, చింతు రామారావు, తులసీదాసు, మొజ్జాడ శ్యామలరావు, ఎంపిటిసి విజయభారతి, భాస్కరరావు, దుంగ ప్రసాదరావు, చక్రధరరావు, మొయ్య లక్షున్నాయుడు, చైర్మన్లు, డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.

# మాస్టర్ కార్డ్, లీఫ్, బేసిక్స్ సహకారంతో రైతులు సాధికారత

సరుబుజ్జిలి, జనవరి 12 ప్రభాతవార

మాస్టర్‌కార్డ్ దాని ఫార్మపాస్, ఏదైతే స్కేలబుల్ గ్రామీణ వ్యవసాయ డిజిటైజేషన్‌పరిష్కారమో దాని నుంచి ఒక మిలియన్‌కి పైగా సన్నకారు రైతులకు భారతదేశంలోపయోజనాన్ని అందించే మైలురాయిని చేరిందని నేడు ప్రకటించింది. ఫార్మ పాస్‌నిలెవేరేజె చేస్తూ 2022లో దగ్గరదగ్గరగా రూ.180 కోట్లు విలువైన వ్యవసాయ ఉత్పత్తిని అమ్మకానికి మాస్టర్ కార్డ్ ప్రక్రియ చేసింది. లారెన్స్ సెడేల్ ఆగ్రో ప్రాసెసింగ్ ఇండియబేసిక్స్ సామాజిక ఎంటర్‌ప్రైజెస్ గ్రూప్‌తో పని చేస్తూ 2025 కల్లా 10 మిలియన్ల ఠైతులను కవర్ చేసే లక్ష్యాన్ని ఇప్పుడు ఈ చెల్లింపుల సాంకేతిక సంస్థ సెట్ చేసుకుంది. 2020 నుంచి మాస్టర్ కార్డ్, లీఫ్ బేసిక్స్ నాలుగు భారతీయ రాష్ట్రాలలో ఠైతులకు ఫైనాన్షియల్ ఆన్‌క్లూషన్ మరియు డిజిటల్ ప్రాప్యత మెరుగుపరిచే భాగస్వామ్యంలో ఉన్నాయి.

# పనిదినాల లక్ష్యం పూర్తి చేయాలి

కోటబొమ్మాళి, జనవరి 12 ప్రభాతవార్త



రానున్న మార్చినెలనాటికి 8లక్షల 85వేల పని దినాలుపూర్తి చేయాలని ఎంజిఎన్‌ఆర్‌జిఎస్ ఎపిఓ అరుణ్‌కుమార్ కోరారు. గురువారం స్థానిక కార్యాలయం సమావేశ మందిరంలో క్షేత్రసహాయకులు, సాంకేతిక సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేతనదారులకు దినసరి వేతనం257 రూపాయలు వచ్చే విధంగా పనులు నిర్వహించాలని అలాగే పని వేళలు తప్పక పాటించాలని కనీసం రోజుకు ఆరు గంటలు పని చేస్తే కనీస వేతనం పొందవచ్చునని ఆయన అన్నారు. ఇచ్చిన కొలతల ప్రకారం పనులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. రికార్డుల నిర్వహణ, జాబ్‌కార్డు, నవీకరణ తప్పనిసరిగా నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జెఇ జి.హరిప్రసాద్ తదితరులుఉన్నారు.

# రోడ్డు నియమాలు పాటించాలి

శ్రీకాకుళం, జనవరి 12 ప్రభాతవార్త




ప్రయాణీకులకు సురక్షిత ప్రయాణం అందించే క్రమంలో ఆర్టీసీ బస్సు డ్రైవర్లు గానీ, ఇతర వాహనాల డ్రైవర్లు గాని మారిన రోడ్డు భద్రత చట్టాల్ని అవగాహన చేసుకనియమాలు పాటించాలని టెక్కలి సీనియర్ సివిల్ జడ్జి టి.హరిత కోరారు. స్థానికఆర్టీసీ గ్యారేజ్ ఆవరణలో గురువారం రోడ్డు భద్రతా అవగాహన సదస్సులో భాగంగా నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆవెమాట్లాడుతూ ఇటీవల కాలంలో చాలా మంది డ్రైవర్లు బస్సు నడుపుతున సమయంలోఆకస్మికంగా అనారోగ్యానికి గురైచనిపోయే పరిస్థితుల్లో ప్రయాణీకులను కాపాడి తాను బలి అవ్వడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ప్రస్తుతం చట్టాల్లో అనేకమార్పులు జరిగాయని వాటిని అవగాహన చేసుకోవాలని కోరారు. మోటార్ వెహికలఇన్‌స్పెక్టర్ సంజీవరావు మాట్లాడుతూ రోడ్డు నియమాలు పాటించడంలో నేటయువకులకు ఇంకా అవగాహన లేదన్నారు. అయితే నియమాలు పాటించిన వారి వలన పమాదాల సంఖ్య తగ్గిందఅన్నారు. సిఐ చంద్రమౌళి మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావం అవసరమని అన్నారు. ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్టీసీలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పనితీరు వలన డిపో మెరుగులో ఉందన్నారు. సిబ్బంది కృషి ప్రశంసనీయమని అన్నారు. ఈకార్యక్రమంలో ఆర్టీసీ డిటిసిసి హెచ్.శ్రీదేవి, ఎస్సై రామకృష్ణ, డిపో సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

# యువసూర్య ఆధ్వర్యంలో పేదలకు వితరణ

ఇచ్ఛాపురం, జనవరి 12 ప్రభాతవార్త



మండలం ఎం.తోటూరులో యువసూర్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 50 మందిరుపేద కుటుంబాలకు, వృద్ధులకు పది కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంపిణీ చేశారు. సత్యసాయి మోడల్ స్కూల్ ఆవరణలో ట్రస్టు చైర్మన్ ఎం.రాంబాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి పిట్టమామయ్య, స్కూల్ డైరెక్టర్ భానుతేజ, ఎంపిటిసి కాళ్ల గోపి, కె.రామారావు, చిన్ని, బైరాగి, రాజేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణభారతిలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

ఇచ్ఛాపురం, జనవరి 12 ప్రభాతవార్త



స్థానిక స్వర్ణభారతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు. యువజన దినోత్సవం సందర్భంగా వివేకానంద చిత్రపటం వద్ద జ్యోతి వెలిగించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార ్యక్రమంలో స్కూల్ చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి, కోఆర్డినేటర్ చాట్ల నీలిమరెడ్డి, లావణ్య, భవ్య, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ధర్మపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వాచ్‌ఎం ఎస్.విశ్వనాథం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

13-1Pg10:Layout 1 1/13/23 12:28 AM Page 1



# శ్రీలంకతో వన్డేసిరీస్ భారత్ కైవసం

## నాలుగు వికెట్ల తేడాతో శ్రీలంక ఓటమి



**కోల్‌కత్తా:** నగరంలోని ఈడెన్‌గార్డెన్స్‌లో జరిగిన రెండో వన్డేలో భారత్ శ్రీలంకజట్టుపై నాలుగు వికెట్ల తేడాతో 40 బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించింది. శ్రీలంక నిర్దేశించిన 216 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు గట్టిపట్టుదలతో ఆడింది. తొలివన్డేలో రెచ్చిపోయిన భారత బ్యాటర్లు రెండో వన్డేలోమాత్రం కాస్త నెమ్మదించారు. పిచ్‌కూడా స్లోగా ఉండటంతో ఎలంక బౌలర్లుక్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ భారత్‌పై ఒత్తిడినిపెంచారు. అయినాకూడా 43.2 ఓవర్లలో ఆరువికెట్లునష్టపోయి 219 పరుగులుచేసి భారత్‌నెగ్గింది. దీనితో సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సొంతంచేసుకుంది. కెఎల్‌రాహుల్ 103 బంతుల్లో 64 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. హార్దిక్ పాండ్యా 53 బంతుల్లో 36 పరుగులుచేసాడు. నాలుగుఫోర్లు ఆయన ఖాతాలో వేసుకున్నాడు. చివరిలో అక్షర్‌పటేల్ 21 బంతుల్లో 21 పరుగులుచేసి ఒకఫోరు, ఒకసిక్స్ సాధించి వేగంచూపించాడు. స్వల్పలక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు తొలి వన్డేలో తరహాలో ఈసారి బోణి లేదు. రెండుఫోర్లు, ఒకసిక్స్‌తో 17 పరుగులుచేసిన రోహిత్‌శర్మ ఐదుఫోర్లతో 12 బంతుల్లోనే 21 పరుగులుచేసినశుభ్‌మన్‌గిల్‌తమకు లభించిన ఆరంభాలను భారీ స్కోర్లుగా చేయలేకపనోయారు. తొలివన్డేసెంచరీ హీరో విరాట్‌కోహ్లీ 4 పరుగులకే విఫలం అయ్యాడు. శ్రేయస్ అయ్యర్ 28 పరుగులతో పర్వాలేదనిపించాడు. అయితేభారత్ ఒకదశలో 86 పరుగులకే నాలుగు వికెట్లునష్టపోయి కష్టాల్లోపడింది. ఈదశలో కెఎల్‌రాహుల్, హార్దిక్‌పాండ్యాలు జట్టును ఆదుకున్నారు. తక్కువ లక్ష్యమే కావడంతో నెమ్మదిగా బ్యాటింగ్‌చేస్తూ స్కోరును రాబట్టారు. ఐదో వికెట్‌కు 75 పరుగులు జోడించారు. హార్దిక్ పెవిలియన్‌కు చేరాడు. అనంతరం వచ్చిన అక్షర్‌పటేల్ వేగంగాపరుగులుచేసాడు. చివరిలో కుల్దీప్‌యాదవ్ పది పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. రాహుల్ మ్యాచ్‌ను విక్టరీతో ముగించాడు. తొలుత బ్యాటింగ్‌చేసిన శ్రీలంక 39.4 ఓవర్లలోనే 215 పరుగులకు ఆలౌట్ అయింది. అరంగేట్రంచేసిన శ్రీలంక ఓపెనర్ నువనిందు ఫెర్నాడో 63 బంతుల్లో 50 చేసి అర్ధసెంచరీచేసాడు. చివరిలోదునిత్ వెల్లలాగే 32 పరుగులతో ఆకట్టుకున్నాడు. గత మ్యాచ్‌లోసెంచరీ హీరో దసున్‌శనక రెండుపరుగులకే కుల్దీప్ బౌలింగ్‌లో కీన్‌బౌల్డ్ అయ్యాడు. ఉమ్రాన్ మాలిక్ రెండు వికెట్లుతీసాడు. అక్షర్‌పటేల్ ఒక వికెట్‌తీసాడు. యుజువేంద్ర చాహల్‌స్థానంలో జట్టులోకి వచ్చిన కుల్దీప్‌యాదవ్ మెరు



పులు మెరిపించాడు. ప్రమాదకరంగా మారిన కుశాల్ మెండిస్, నువనిందుఫెర్నాండో జోడీని విడగొట్టాడు. కుల్దీప్ బంతిని అర్థంచేసుకోలేక పోయిన కుశాల్‌మెండిస్ ఎల్బీగా వెనుదిరిగాడు. తర్వాత చరిత్ అసలంక 15, దసున్‌శనక రెండుపరుగులకే కుల్దీప్ పెవిలియన్‌కు పంపించ్చాడు. అర్ధసెంచరీచేసిన నువనిందు ఫెర్నాండోసమన్వయలోపంతో రనౌట్ అయ్యాడు. ధనంజయ డిసిల్వా అక్షర్‌పటేల్‌బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. లోయర్ ఆర్డర్‌ను ఉమ్రాన్‌మాలిక్,సిరాజ్‌లు ఔట్‌చేసారు. దీనితో శ్రీలంక 215 పరుగులకే ఆలౌట్ అయింది.



## అఫ్ఘాన్‌తో వన్డేసిరీస్ రద్దుచేసుకున్న ఆసీస్!

**సిడ్నీ:** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వేదికగా ఆఫ్ఘనిస్థాన్‌తో జరగాలిసన వన్డేసిరీస్‌ను ఆస్ట్రేలియా రద్దుచేసుకుంది. మార్చిలో భారత్‌పర్యటన అనంతరం ఆసీస్‌నేరుగాయుఎఇ వెళ్లి ఆఫ్ఘన్‌తో మూడు వన్డేల సిరీస్‌ను ఆడాల్సి ఉంది. అయితే ఆఫ్ఘన్ తాలిబన్‌ప్రభుత్వం అక్కడి మహిళలపై కఠిన ఆంక్షలు విధించడంపై నిరసన తెలియజేసేందుకు క్రికెట్ ఆస్ట్రేలియా ఈ నిర్ణయం తీసుకుంది. ఈమేరకు ఆస్ట్రేలియా ప్రభుత్వం అనుమతితోనే సిఎ ఇలాంటిప్రకటనచేసింది. ఇటీవల తాలిబన్లు ఆఫ్ఘన్‌లోని మహిళలు, ఆడపిల్లలపట్ల విధించిన కఠిన ఆంక్షలుకు విరుద్ధంగా క్రికెట్ ఆస్ట్రేలియా ఈనిర్ణయం తీసుకుంది. విద్య ఉద్యోగాల్లో మహిళల సామర్థ్యానికి తగినట్లు అవకాశాలు కల్పించడంలో తాలిబన్లు విఫలం అయ్యారని, ఆఫ్ఘన్‌సహా ప్రపంచవ్యాప్తంగా పురుషులతోసమానంగా మహిళలు క్రీడల్లో ఎదిగేందుకు మద్దతుగా నిలవాలని సిఎ నిర్ణయంచింది. ఈక్రమంలో ఆఫ్ఘన్‌క్రికెట్‌బోర్డుతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూనే ఉంటాని, ఆదేశంలో మహిళలు, చిన్నారుల పరిస్థితులు మెరుగయ్యేందుకు అండగా నిలుస్తాం అని క్రికెట్ ఆస్ట్రేలియా వెల్లడించింది.

## తొలిరౌండ్‌లోనే ఓటమి!



**న్యూఢిల్లీ:** మలేసియా ఓపెన్‌లో భారత్ ఫాన్స్‌కు షాక్ తగిలింది. భారత స్టార్ షట్లర్ పివిసింధు తొలిరౌండ్‌లోనేఓటమి పాలయింది. ఈ ఓటమితో ఆమె తొలిరౌండ్‌లోనే ఇంటిదారిపట్టింది. ఎన్నో అంచనాలతో బరిలో దిగిన సింధు ఇలా ఓడిపోవడాన్ని అభిమానులు జీర్ణించుకోలేక పోతున్నారు. అయితే ఇదే టోర్నీలో భారత క్రీడాకారులు హెచ్‌ఎస్ ప్రణయ్ సాత్విక్‌జోడీ ప్రీక్వార్టర్స్‌లో అడుగుపెట్టారు. మహిళల సింగిల్స్ విభాగంలో సింధుపోటీపడింది. ఆరోసీడ్ అయిన సింధుస్పెయిన్‌కు చెందిన కరోలినా మారిన్‌తో తలపడింది. ఈ మ్యాచ్‌లో 12:21, 21:10, 15:21తో ఓడిన సింధు ఇంటిదారిపట్టింది. ఇంతకుముందు కామన్వెల్త్‌క్రీడల సమయంలో సింధు గాయపడిన సంగతి తెలిసిందే. ఈ గాయం కారణంగా కొన్నినెలలపాటు విశ్రాంతితీసుకున్న ఆమె మలేసియా ఓపెన్‌లో తొలిసారి బరిలో దిగింది. ఈ టోర్నీలో తను ఆడిన తొలిమ్యాచ్‌లోనే ఓటమి పాలవడం గమనార్హం. తొలి మ్యాచ్ ఓటమి అయినా రెండోగేమ్‌లో అద్భుతంగా ఆడిప్రత్యర్థికి ధీటుగా బదులిచ్చింది. కానీ నిర్ణయాత్మక మూడోగేమ్‌లో మారిన్‌జోరుపెంచడంతో సింధు వెనకడుగు వేయాల్సివచ్చింది. సింధుతోపాటు మరో భారత క్రీడాకారిణి మాళవిక భన్సోడ్‌కూడా ఓటమి చవిచూసింది. కొరియాకు చెందిన అన్‌సియంగ్‌చేతిలో 9:21, 13:21తో వరుసగేమ్స్ కోల్పోయి ఓడిపోయింది.పురుషుల సింగిల్స్‌లో ఇద్దరుభారత ఆటగాళ్లమధ్య జరిగిన మ్యాచ్‌లో 22:24, 21:12, 21:18 తేడాతో ఏడోసీడ్ లక్ష్యసేన్‌నుప్రణయ్ ఓడించాడు. డబుల్స్‌లో సాత్విక్‌సాయిరాజ్ చిరాగ్‌శెట్టి జోడీ కొరియాకు చెందిన చోయ్‌సోల్‌గ్యూకిమ్‌వోన్‌హోప్పై 21:16, 21:13తో ఘనవిజయం సాధించింది.

## రెండోవన్డేలో చెలరేగిన సిరాజ్

**కోల్‌కత్తా:** ఈడెన్‌గార్డెన్స్‌లో జరిగిన శ్రీలంకతో జరిగిన వన్డేలో టీమిండియా పేసర్ మహ్మద్‌సిరాజ్ అదరగొట్టాడు. మ్యాచ్‌లో 5.4 ఓవర్లు బౌలింగ్‌చేసిన సిరాజ్ 30 పరుగులిచ్చి మూడు వికెట్లుతీసాడు. ఈ మ్యాచ్‌లో లంక ఓపెనర్ అవిష్క ఫెర్నాండోను సిరాజ్ ఒక సంచలన బంతితో పెవిలియన్‌కు పంపించాడు. ఫెర్నాండోను సిరాజ్ అద్భుతమైన ఇన్‌స్వింగర్‌తో క్లీన్‌బౌల్డ్‌చేసాడు. ఎలంక ఇన్నింగ్స్ ఆరో ఓవర్‌లో సిరాజ్‌వేసిన చివరి బంతిని ఫెర్నాండో కవర్‌డ్రైవ్‌షాట్ ఆడే ప్రయత్నంచేయగా బంతి స్వింగ్ అయి మిడిల్‌స్టంప్‌ను గిరాటేసింది. దీనితో అవిష్కఫెర్నాండో ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాడు. ఇందుకు సంబంధించిన విడియోప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్ అయింది. ఇక టాస్‌గెలిచి తొలుత బ్యాటింగ్‌చేసిన శ్రీలంక భారత బౌలర్లు చెలరేగిపోవడంతో 215 పరుగులకే ఆలౌట్ అయింది. భారత్ బౌలర్లలో కుల్దీప్ యాదవ్, సిరాజ్ చెరోమూడు వికెట్లతో లంక పతనాన్ని శాసించగా ఉమ్రాన్‌మాలిక్ రెండు అక్షర్ ఒక వికెట్‌సాధించారు.

## ఆపోస్టులు ఎవ్వరినీ కించపరచేందుకు కాదు!

### ఇన్‌స్టా స్టోరీపై పృథ్వీషా క్లారిటీ



**న్యూఢిల్లీ:** సోషల్‌మీడియా వేదికగా తానుచేసేపోస్టులు ఎవరినీ ఉద్దేశించి చేసినవికాదని, అవిపూర్తిగా తన వ్యక్తిగతమని టీమిండియా యువోపెనర్ పృథ్వీషా అన్నాడు. రంజీట్రోఫీలో అస్సాంపై ట్రిపుల్ సెంచరీబాది అందరిదృష్టిని ఆకర్షించిన పృథ్వీషా భారత సెలక్టర్లకు తన ఆటతో స్ట్రాంగ్ సందేశం ఇచ్చాడు. రంజీ క్రికెట్ చరిత్రలోనే రెండో అత్యధిక వ్యక్తిగత స్కోరు నమోదుచేసినప్లేయర్‌గా నిలిచిన పృథ్వీషా ఆస్ట్రేలియాతోజరిగే టెస్ట్ సిరీస్‌కు ఎంపికయ్యే అవకాశాలున్నాయి. 2021 జులైలో టీమిండియా తరపున చివరిసారి ఆడిన పృథ్వీషా రీఎంట్రీకోసం తీవ్రంగాప్రయత్నిస్తున్నాడు. దేశవాళీ, ఐపిఎల్‌లో సత్తాచాటినా సెలక్టర్లు ఆతడిని పట్టించుకోలేదు. ద్వితీయ శ్రేణి జట్టుకు కూడా ఆతడిని ఎంపికచేయలేదు. తీవ్ర ఆగ్రహంతో పృథ్వీషా ట్విట్టర్‌వేదికగా తన అసంతృప్తి వెళ్లగక్కాడు. ఇన్‌స్టాస్టోరీలో సాయిబాబా అంటూ చేసిన పోస్ట్ తీవ్ర చర్చనీయాంశం అయింది. న్యూజిలాండ్ సిరీస్‌కు ఎంపికచేయకపోవడంపై సాయిబాబా అంతా నువ్వుచూస్తూనే ఉంటావని ఆశిస్తున్నా అని పృథ్వీషా షేర్‌చేసాడు. సెలక్టర్లనుద్దేశించే ఈపోస్ట్‌చేసాడని అప్పట్లో ప్రచారంజరిగింది. ఆపోస్ట్ ఎవరినీ ఉద్దేశించి చేసింది కాదని తాజాగా షా స్పష్టంచేసాడు. అది నాపర్సనల్ అని ఆయన పేర్కొన్నాడు. తనపై జరిగిన ట్రోలింగ్‌ను పట్టించుకోనన్నాడు. డబ్బు, పేరుప్రఖ్యాతులవల్ల నాకు తలపొగరు వచ్చిందని విమర్శించేవాళ్లుఉన్నారని, కొంతమంది తమకు ఏదితోస్తే అదే సోషల్‌మీడియాలో రాస్తారని, నిజానికి అలాంటివాళ్లు నేరుగా నన్నుకలిసి మాట్లాడేదేమీ ఉండదని కానీ పిచ్చిరాతలు రాస్తారని వాటిని పట్టించుకోనన్నాడు. మంచి ప్రదర్శన చూపించినా సెలక్టర్లుపట్టించుకోకపోతే తీవ్రంగా బాధపడతానని పృథ్వీషా వెల్లడించాడు. ఇపుడు నాదృష్టిమాత్రం రంజీమీదే ఉందని, ముంబైని విజేతగా నిలపడంల నావంతుకృషిచేయాలని పృథ్వీషా చెప్పాడు.

## పెళ్లిలేకుండానే నవోమికి ప్రెగ్నెన్సీ!




**సిడ్నీ:** జపాన్ టెన్నిస్‌స్టార్ నవోమి ఒసాకా తొలిగ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆస్ట్రేలియా ఓపెన్‌కు దూరం అయింది. కెరీర్‌లో నాలుగుగ్రాండ్‌స్లామ్ టైటిళ్లు గెలుచుకున్న ఈజపాన్‌స్టార్ ఈ ఏడాదిమొత్తం ఆటకు దూరంగా ఉంటానని చెప్పింది. తానుప్రస్తుతం గర్భవతినని తెలిపిన ఒసాకా త్వరలోనే తల్లిని కాబోతున్నట్లు ట్వీట్‌చేసింది. మళ్లీ టెన్నిస్‌కోర్టులోకి రావాలనిచూస్తున్నా. కానీ నాజీవితానికి సంబంధించి చిన్న అప్‌డేట్‌మీతో పంచుకుంటున్నా.

నేనుభవిష్యత్తులో ఆడాల్సిన ఆట చాలా మిగిలే ఉంది. నాకు పుట్టబోయే బిడ్డ నామ్యాచ్‌లుచూడాలి. చూసి తన స్నేహితులతో ఆమెనాతల్లి అని చెప్పుకోవాలని పేర్కొంది. ప్రెగ్నెన్సీకి సంబంధించిన స్కాన్ రిపోర్టులుకూడా షేర్‌చేసింది. అయితే ఒసాకాకు ఇంకా పెళ్లికాలేదు. ఆమెప్రముఖ అమెరికన్ ర్యాపర్ సింగర్ అయిన కోరేడ్‌తోసహజీవనంచేస్తోంది. 2019నుంచి ఇద్దరూ రిలేషన్‌లో ఉన్నారు. ఒసాకాకంటే కోరేడ్ ఓ ఏడాదిచిన్నోడు. ఇద్దరూ ఏడాదిపాటు సీక్రెట్‌గా సహజీవనంచేసారు. 2020లో వీరి రిలేషన్‌షిప్ బయటపడింది. అప్పటినుంచి ఇద్దరూ బహిరంగంగానే చెట్టపట్టాలేసుకుని తిరుగుతున్నారు. తమ పెళ్లిగురించి ప్రకటించకపోయినా ఒసాకా మాత్రం తాజాగా తన ప్రెగ్నెన్సీ గురించి ప్రకటించింది.

## ప్రవాసులకూ యుపిఐ సేవలు

**ముంబై, జనవరి 12:** విదేశాల్లో ఉండే భారతీయులు, భారత సంతతి వ్యక్తులు కూడా యుపిఐ సేవలను ఉపయోగించుకునే అవకాశాన్ని కల్పించనున్నట్లు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) ప్రకటించింది. యుపిఐని అభివృద్ధి చేయడమే కాకుండా, దీని అమలు బాధ్యతలను చూస్తోంది ఈ సంస్థ. భారతీయ బ్యాంకుల్లో ఎన్‌ఆర్‌ఇ, ఎన్‌ఆర్‌ఒ ఖాతాలున్న వారు యుపిఐ ద్వారా చెల్లింపులు, నగదు సేవలను వినియోగించుకోవచ్చు. విదేశాల్లో ఉండే వారికి అక్కడి ఫోన్ నంబర్లు ఉంటాయి. ఆఫోన్ నంబర్లకు అనుసంధానమైన ఎన్‌ఆర్‌ఇ, ఎన్‌ఆర్‌ఒ ఖాతాలకు లింక్‌చేసి, యుపిఐ సేవలను పొందొచ్చు. అంటే యుపిఐ సేవల కోసం భారతీయ సిమ్ కార్డు అవసరం లేదు. ముందుగా సింగపూర్, అమెరికా, కెనడా, యుకే, ఆస్ట్రేలియా, ఒమన్, ఖతార్, యుఎఇ, సౌదీ అరేబియా, హాంగ్‌కాంగ్ దేశాల్లో ఉండే వారికి



ఈ అవకాశం అందుబాటులోకి వస్తుంది. ఈ దేశాల్లో ఉండే వారికి అక్కడి ఫోన్ నంబర్లు ఉంటాయి. ఆ ఫోన్ నంబర్లకు అనుసంధానమైన ఎన్‌ఆర్‌ఇ, ఎన్‌ఆర్‌ఒ ఖాతాలకు లింక్ చేసి, యుపిఐ సేవలను పొందవచ్చు. అంటే యుపిఐ సేవల కోసం భారతీయ సిమ్ కార్డు అవసరం లేదు. ముందుగా సింగపూర్, అమెరికా, కెనడా, యుకే, ఆస్ట్రేలియా, ఒమన్, ఖతార్, యుఎఇ, సౌదీఅరేబియా, హాంగ్‌కాంగ్ దేశాల్లో ఉండే వారికి ఈ అవకాశం అందుబాటులోకి వస్తుంది. ఈ దేశాల్లోని భారత సంతతి వారు ఎన్‌ఆర్‌ఇ ఖాతాను, ఈ దేశాల్లో నివసిస్తున్న భారతీయులు ఎన్‌ఆర్‌ఒ ఖాతాను తెరిచి, వాటితో యుపిఐ సేవలు పొందవచ్చు. మరో యుపిఐ యూజర్‌కు నగదు బదలీ, చెల్లింపుల సేవలను చేసుకోవచ్చు. విదేశీ మారకం నిర్వహణ చట్టం, ఆర్‌బిఐ నిబంధనలు వీరికి వర్తిస్తాయి.

## రియల్ ఎస్టేట్‌లో నంబర్ త్రీ హైదరాబాద్

**హైదరాబాద్, జనవరి 12:** దేశంలో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటోంది. ఇందులో భాగంగా హైదరాబాద్ నగరంలో కూడా రియల్ ఎస్టేట్ జోరందుకుంది. గత యేడాది హైదరాబాద్ స్థిరాస్తి విభాగంలోవాణిజ్య స్థలం వినియోగం 12శాతం పెరిగిందని నైట్ ఫ్రాంక్ ఇండియా తన తాజా నివేదికలో వెల్లడించింది. మొత్తం 67 లక్షల చదరపు అడుగుల నిర్మాణ స్థలాన్ని కంపెనీలు అద్దెకు తీసుకున్నట్లు పేర్కొంది. దీనిద్వారా దేశవ్యాప్తంగా 8 ప్రధాననగరాల్లో హైదరాబాద్ మూడో స్థానంలో నిలిచింది. ఇక్కడ కమర్షియల్ స్థలానికి



ఐటికంపెనీల నుంచి ఎక్కువ గిరాకీ లభిస్తున్నా, ఇటీవల కాలంలో ఇతర రంగాల కంపెనీలు అద్దెకు తీసుకోవడం చాలా పెరిగింది. కో వర్కింగ్, బిఎఫ్ఎస్ఐ విభాగాల కంపెనీలు ఇందులో ముందున్నాయని తెలిపింది. హైదరాబాద్‌లో చదరపు అడుగుల నిర్మాణ స్థలానికి సగటు అద్దె రూ.65గా ఉందని, 2021సంవత్సరంతో పోలిస్తే 6శాతం అధికమని తెలిపింది. ఇక నివాసగృహాల విషయానికివస్తే 2021లో హైదరాబాద్‌లో 43,847 కొత్త ఇళ్ల నిర్మాణం ప్రారంభం కాగా, 31,046 కొత్త ఇళ్ల అమ్మకాలు నమోదు అయ్యాయని నైట్ ఫ్రాంక్ ఇండియా తెలిపింది. ఇక 2021తో పోలిస్తే కొత్త ఇళ్ల నిర్మాణంలో 22.7శాతం ఇళ్ల అమ్మకాలలో 27.7శాతం వృద్ధి నమోదైంది. నివాస గృహాల చదరపు అడుగుల సగటు ధర 2021తో పోలిస్తే 5.6 శాతం అధికమై రూ.4,984కు చేరింది. నగరంలోని హైటెక్ సిటీ, కొండాపూర్, కూకట్ పల్లి, రాయదుర్గం, మణికొండ తదితర ప్రాంతాల్లో కార్యాలయాల గిరాకీ కూడా బాగానే ఉంది. ఇక నివాసాల విషయానికి వస్తే, గండిపేట, తెల్లాపూర్, కొల్లూరు, నార్సింగ్‌లలో ఆదరణ ఎక్కువగా ఉంది. ఇక్కడ కొత్త ప్రాజెక్టులు ఎక్కువగా వస్తున్నట్లు తెలిపింది. ఇప్పటికే హైరదాబాద్ స్థిరాస్తి విభాగంలో ఐటి రంగమే ఒక ఇంధనంగా ఉందని నైట్ ఫ్రాంక్ ఇండియా హైదరాబాద్ బ్రాంచ్ సీనియర్ డైరెక్టర్ శామ్సన్ ఆర్థర్ తెలిపారు.

## వాణిజ్యం

## ఆమ్రపాలి గ్రూప్ ఎండీపై హత్య కేసు

**న్యూఢిల్లీ, జనవరి 12:** ఎనిమిదేళ్ల క్రితం నాటి ఓ హత్య కేసులో ఆమ్రపాలి గ్రూప్ ఎండీ అనిల్ శర్మపై తాజాగా సిబిఐ కేసు నమోదు చేసింది. ఆయనతో సహా మొత్తం ఆరుగురిపై అభియోగాలు మోపింది. బీహార్‌లోని లఖిసరాయ్‌లో ఉన్న బాలికా విద్యాపీఠ్ సెక్రటరీ డాక్టర్ శరత్ చంద్ర 2014 ఆగస్టులో హత్యకు గురయ్యారు. పాట్నా హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసును సిబిఐ దర్యాప్తు చేస్తోంది. విద్యాపీఠ్‌కు చెందిన భూముల్ని, ఇతర ఆస్తుల్ని కాజేయాలన్న ఉద్దేశంతోనే శరత్ చంద్రను హత్యచేశారని సిబిఐ ఆరోపించింది. శరత్ చంద్ర భార్య ఫిర్యాదు మేరకు ఈ కేసులో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. మరికొంత మందితో కలిసి అనిల్ శర్మ విద్యాపీఠ్ ట్రస్ట్‌ను దోచుకున్నారని ఆమె దానిలో ఆరోపించారు. 2009లో భూముల్ని, ఇతర ఆస్తుల్ని హస్తగతం చేసుకొని శరత్ చంద్రను పదవి నుంచి తొలగించారని పేర్కొన్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య వివాదం ఏర్పడిందని తెలిపారు. హత్య జరగడానికి ముందు కూడా శరత్ చంద్రపై పలుసార్లు దాడులు జరిగాయని తాజాగా సిబిఐ పేర్కొంది. విద్యాపీఠ్‌ను నిర్వహిస్తున్న తీరుపై ఆయన పలుసార్లు ప్రశ్నించడం వల్లే అలా జరిగినట్లు తమ ప్రాథమిక విచారణలో తెలిసినట్లు తెలిపింది. విద్యాపీఠ్ ఆదాయాన్ని చట్టవిరుద్ధంగా వ్యక్తిగత ఖాతాల్లోకి బదిలీ చేసుకోవడంపై శరత్ చంద్ర అభ్యంతరం వ్యక్తం చేశారని పేర్కొంది. దీంతో ఆయన, ఆయన ఇంటిపై పలుసార్లు దాడి చేసినట్లు వెల్లడించింది. మరోవైపు ఆమ్రపాలి గ్రూప్ నిధుల అవకతవకల నేపథ్యంలో అనిల్ శర్మపై ఇప్పటికే పలు కేసులు నమోదైన విషయం తెలిసిందే.

## సాహ్ పాలిమర్స్ లిస్టింగ్ భేష్

**ముంబై, జనవరి 12:** స్టాక్ మార్కెట్లో గురువారం సాహ్ పాలిమర్స్ సూపర్ ఎంట్రీ ఇచ్చింది. ఒక్కో షేర్ ధర రూ.100 కంటే తక్కువ ధర కలిగి ఉన్న ఐపిఓ నమ్మక ఇన్వెస్టర్లకు మాత్రం బలమైన రాబడులను అందించింది. తొలిరోజే మార్కెట్ అరంగేట్రంలో దాదాపుగా 30 శాతానికిపైగా ప్రీమియం రేటుకు జాబితా చేయబడింది. బిఎస్ఇ సూచిలో 30.77శాతం ప్రీమియంతో రూ.85 వద్ద లిస్టయ్యాయి. ఐపిఒలో స్టాక్స్ ఎలాట్ అయిన ఇన్వెస్టర్ల పంట పడిందనే చెప్పుకోవాలి. అలా షేర్లు కేటాయించబడిన వారికి ఒక్కో షేరుపై రూ.20 లాభాన్ని ఆర్జించాయి. లిస్టింగ్ అయిన కొద్దిసేపటికే కంపెనీ షేర్లు అప్పర్ సర్క్యూట్‌ను తాకింది. ఇది ఇన్వెస్టర్లు ఊహించిన దాని కంటే అత్యధిక పనితీరు. లిస్టింగ్ తర్వాత బిఎస్ఇలో కంపెనీ షేర్లు 5శాతం వరకు పెరిగాయి. ఆ తర్వాత షా పాలిమర్స్ షేరు ధర రూ.89.25కి చేరుకుంది. కంపెనీ ఐపిఒ సమయంలో కంపెనీ షేర్లకు రూ.61-65ను ప్రైస్ బ్యాండ్‌గా నిర్ణయించింది. అయితే లిస్టింగ్ సమయానికి షా పాలిమర్స్ షేరు ధర ఇష్యూ ధర కంటే దాదాపుగా 37 శాతం వరకు పెరిగి ఇన్వెస్టర్లను ధనవంతులుగా మార్చాయి. ఎన్ఎస్ఇలో అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఐపిఒ 56,10,000 షేర్లకు వ్యతిరేకంగా 9,79,44,810 షేర్లకు బిడ్లను అందుకుంది. రిటైల్ ఇండివిజువల్ ఇన్వెస్టర్స్ కేటగిరీ 39.78 రెట్లు సబ్‌స్క్రైబ్ కాగా, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ సెగ్మెంట్ 32.69 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. అయితే క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్ షేర్ 2.40 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది.

## ఉద్యోగులకు టిసిఎస్ వేరియబుల్ పే

**ముంబై, జనవరి12:** ఐటి కంపెనీల్లో ఉద్యోగులకు వేరియబుల్ పే విధానాన్ని అమలు చేస్తారని మనందరికీ తెలిసిందే. అయితే కంపెనీ పనితీరును బట్టివాటి చెల్లింపులు ఆధారపడి ఉంటాయి. ఈ సమయంలో ఐటి దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ తన ఉద్యోగులకు గుడ్‌న్యూస్ వెల్లడించింది. తాను 100 శాతం వేరియబుల్ పే చెల్లించడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటన చేసింది. టిసిఎస్ ఇటీవల విడుదల చేసిన మూడో త్రైమాసిక ఫలితాలు ఇన్వెస్టర్లను నిరాశపరిచాయి. దీంతో కంపెనీ షేర్లు కూడా స్టాక్ మార్కెట్లో నష్టాలను చవిచూశాయి. కానీ కంపెనీ తనఉద్యోగులకు మాత్రం శుభవార్త చెప్పింది. అర్హులైన ఉద్యోగులందరికీ 100 శాతం వేరియబుల్ పే చెల్లింపులు చేస్తామని తెలిపింది. కంపెనీ వెల్లడించిన వివరాల ప్రకారం ఈ నిర్ణయం వల్ల దాదాపుగా 70శాతం మంది ఉద్యోగులు లాభపడనున్నట్లు సమాచారం. ఐటి రంగంలో అత్యుత్తమ కంపెనీగా కొనసాగుతున్న టిసిఎస్, మిగిలిన 30శాతం మంది ఉన్నతాధికారుల పనితీరు ఆధారంగా వేరియబుల్ వేతనాన్ని ప్రకటించింది. ఉన్నతాధికారుల పనితీరు అద్భుతంగా ఉంటే 100 శాతానికి పైగా చెల్లింపు చేయాలని కంపెనీ నిర్ణయించినట్లు సమాచారం. ఆపరేటింగ్ మార్జిన్ సమస్య ఉన్నప్పటికీ, రెండవ త్రైమాసికంలోనూ టిసిఎస్ తన ఉద్యోగులకు 100శాతం వేరియబుల్ పే చెల్లించింది. టిసిఎస్ కంపెనీ ఆటుపోట్లు ఉన్నప్పటికీ తన ఉద్యోగులకు రెండు త్రైమాసికాల్లోనూ 100 శాతం వేరియబుల్ పే చెల్లించాలని నిర్ణయించింది. అయితే అదే సమయంలో ఇన్ఫోసిస్ తన ఉద్యోగులకు 65శాతం వేరియబుల్ పే మొత్తం లభిస్తుందని, సి3ఎ కేటగిరీ, అంతకంటే ఎక్కువ ఉన్న ఉద్యోగులకు వారి పనితీరు ఆధారంగా బోనస్ ఇవ్వబడుతుందని కంపెనీ మానవ వనరుల డిపార్ట్‌మెంట్ పంపిన అంతర్గత మెయిల్‌లో వెల్లడించింది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో రోజు నష్టాల్లోనే ముగిసాయి. ఆరంభంలో పాజిటివ్‌గా ఉన్నప్పటికీ ఎఫ్‌అండ్ఒ కాంట్రాక్ట్‌ల గడువు ముగియనున్న నేపథ్యంలో ఎఫ్ఐఐల భారీ విక్రయాలతో లాభాలు ఆవిరైపోయాయి. రోజంతా ఊగిసలాడిన సెన్సెక్స్ చివరికి 147 పాయింట్లు క్షీణించి 59,958 పాయింట్ల వద్ద నిలిచింది. అదే విధంగా నిఫ్టీ కూడా 38 పాయింట్లు నష్టపోయి 17,858 పాయింట్ల వద్ద స్థిరపడింది. మరోవైపు ఐటి దిగ్గజాల డిసెంబరు త్రైమాసిక ఆదాయాలు, యుఎస్ ద్రవ్యోల్బణ డేటా అంచనాలపై ఇన్వెస్టర్లు అప్రమత్తత కొనసాగుతోంది. అల్ట్రాటెక్ సిమెంట్, ఎస్‌బిఐ లైఫ్, లార్సెన్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, జెఎస్‌డబ్ల్యూ స్టీల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, దివీస్ ల్యాబ్స్, బిపిసిఎల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



## 11% క్షీణించిన రత్నాభరణాల ఎగుమతులు

**న్యూఢిల్లీ, జనవరి 12:** గతేడాది డిసెంబర్‌లో మొత్తం రత్నాభరణాల ఎగుమతులు 11.25 శాతం తగ్గి రూ.19,432.88 కోట్లుగా నమోదయ్యాయని జెమ్స్ అండ్ జ్యుయెలరీ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ (జిజెఇపిసి) తెలిపింది. ధరలు పెరగడం, జీవనవ్యయంపై ప్రభావం చూపడం వంటి కారణాలతోనే ఎగుమతులు పడిపోయాయని కూడా జిజెఇపిసి ఒక ప్రకటనలో తెలిపింది. అంతకుముందు 2021, డిసెంబర్‌లో రత్నాభరణాల ఎగుమతులు రూ. 21,896.46 కోట్లుగా ఉంది. అలాగే 2022 ఏప్రిల్-డిసెంబర్ మధ్య కాలంలో మొత్తం ఎగుమతులు 6.28 శాతం పెరిగి రూ.2,27,534.50 కోట్లకు చేరాయి. గతేడాది ఇదే సమయంలో రూ.2,14,087.94 కోట్ల విలువైన రత్నాభరణాల ఎగుమతులు నమోదయ్యాయి. గతేడాది తొమ్మిది నెలల కాలంలో మొత్తం ఎగుమతులు సానుకూల ధోరణిని సూచిస్తున్నాయి. కానీ డిసెంబర్ నెలకు



సంబంధించి గణాంకాలు ద్రవ్యోల్బణం, ఇతర అంతర్జాతీయ ప్రతికూల పరిణామాల కారణంగా తగ్గాయని జిజెఇపిసి చైర్మన్ అన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.